ఆంధ్రపత్రికా కార్యాలయమున దొరకు

గ్రంథములు

హిందీ బాలశిక్ష (తెనుఁగు తెలిసినవారందఱు స్వయముగ హిందీ నేర్చుకొనవచ్చును.)	0-6
హిందీ మొదటివాచకము డిటో	0-[illegible]
హిందీ ప్యాకెటు డిక్షనరీ డిటో	1-0
ఆంధ్రోద్యమము (మొదటి అయిదు ఆంధ్రమహాసభల ఆహ్వానసంఘాధ్యక్ష అధ్యక్షకోపన్యాసములు తీర్మానములు చిత్రపటములు కలిగినది.)	1-8
శ్రీరామవిజయము (నాటకము)	0-8
శారదాంబ (స్త్రీధర్మబోధిని నాటకము)	0-4
ఆరాధనవిధి	0-4
ఆత్మజిజ్ఞాసాసంఘము (శరీరము విడిచినతరువాత ఆత్మస్థితి)	0-8
సత్యవత్యుపాఖ్యానము (పద్యకావ్యము కవిత్వము కడురసవంతమై ముద్దులు మూటగట్టుచున్నది.)	1-0
శ్యామాసుందరము	1-0
సకల నీతిసమ్మతము	1-8

నవచోళ చరిత్ర

శివభక్తి ధురంధరు లగు తొమ్మండుగురు

శైవచక్రవర్తుల చరిత్రలను దెలుపు

ద్విపదకావ్యము

గ్రంథకర్త

పోశెట్టి-లింగనకవి

ప్రకాశకులు

ఆంధ్రపత్రికాధిపతులు

చెన్నపురి:

ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము

౧౯౨౩

Price 12 Annas

వెల ౧౨ అణాలు

PRINTED AT THE
ANDHRA PATRIKA PRESS,
6, 7 THUMBU CHETTY STREET
MADRAS.—1923.

నవచోళచరిత్ర పీఠిక

శ్లో. భక్తిర్భవే నవిభవే వ్యసనం శాస్త్రే న యువతి కామాస్త్రే
చింతా యశసి నవపుషి ప్రాయః పరిదృశ్యతే సతాం చరితమ్.

అని యొక మహాకవి చెప్పిన సుభాషితరత్నము కలదు. భక్తి అనగా అనన్యభావముతో భజించుట. భవవిషయమునందే కాని (ఈశ్వరునివిషయమునందె కాని) విభవవిషయమునందు కాదు. వ్యసనము - అనగా నిరంతరము అత్యాసక్తి శాస్త్రవిషయములందే గాని యువతీజనేచ్ఛావిషయములందుమాత్రము కాదు. లేదుగదా యనునట్టి విచారము కీర్తివిషయమునందే కాని శరీరపోషణవిషయమునమాత్రము కాదు. ఈ విధముగా సజ్జనులజీవితకాలము లన్నియును వైభవవ్యసనోదరపరాయణత్వాది దుర్విషయములతో గాక, ఈశ్వరు ననన్యభావముచేత భజించుటయును నతని బోధించునట్టి శాస్త్రములందలి యర్థము నత్యాసక్తితో నెఱుంగుటయును కీర్తిచింత గల్గియుండుటయు నను నీ సద్గుణములతోడ నెల్లప్పుడును నిండియుండును.—అని పై సుభాషితపు తాత్పర్యము. ప్రస్తుతము మనము చదువఁదలఁచిన నవచోళచరిత్రము ఈపైని పేర్కొన్న సజ్జనచరిత్రములను వ్యక్తీకరించుటలో సర్వవిధముల తార్కాణ కాఁగలదు.

చరిత్రరచనము భారతీయుల కపరిచిత మగు కళ యని కొందఱు పాశ్చాత్యులును తదనుసారు లగు భారతీయులును పల్కుచుందురు. కాని యిది యవిమృష్టవచనము. తొలుదొల్త ప్రపంచమున కంతకును చరిత్రవిషయమున మార్గదర్శకులు భారతీయులే. దినదినమును పరివర్తనమున కాటపట్టైన కాలగర్భమునందు అయ్యవి యన్నియును లీన

ములై పోయినవి. ఆ కారణమున తమకంటె నెన్నియేండ్లో ముందు కాల గర్భమున నణాగిన ప్రపితామహాదులకు అస్తిత్వమును శంకించు నర్భకులఁ బోలి ఇప్పటి పిన్నవిమర్శకులు చరిత్రరచనాసంప్రదాయము మనలో నున్న నేదీ? యని హస్తావలేపనముల నొనర్చుచున్నారు. కాని ఇప్పటికిని నిలిచియున్న వైదిక పౌరాణికాద్యార్యవాఙ్మయ గగనరంగమున ఇందులకు తార్కాణలు - కొన్నిటికిఁగొన్ని - తారకాప్రాయముగ - రాజిల్లుచునే యున్నవి. రాజతరంగిణీత్యాదు లిట్టివియే!

కాని పాశ్చాత్యలోకమునకును ప్రాచ్యలోకమునకును తక్కిన యన్ని విషయములందువలెనే చరిత్రరచనావిషయమునందును చాల భిన్నభావము గలదు. వారికి చరిత్రరచన మనగా- కేవలము జననవియః ప్రాదుర్భావమరణాది కాలములను తిథివారాది సంఖ్యా నిర్దేశములతో ఘటికావిఘటికాద్యాంతరంగిక నాడివివరణోద్ఘాటనలతో జృంభణమజ్జనోన్మజ్జన భోజనవిహారాది విషయప్రకారములను వివరించుటయే. ఐహికప్రధాన మగు పాశ్చాత్యజనత కిట్టిప్రణాళికయే యుండ తగినది. కాని ప్రాచ్యహృదయ మాముష్మికవ్యగ్రము. వారికి ఐహికము లగు జృంభణ మజ్జనోన్మజ్జనాదు లంత ప్రాముఖ్యమును బడయ గలవి కావు. వారిదృష్టియందు ఈ పరిదృశ్యమాన మగు భౌతిక ప్రపంచ మంతయును అస్థిరము. అగ్రాహ్యము. ఒకవేళ ఎప్పుడైనను గ్రహింపవలసివచ్చినను "గ్రామం గచ్ఛన్ తృణం స్పృశతి"—లా టిది వారి ప్రవృత్తి. కనుకనే ఒక మహాకవి భౌతికప్రపంచవిషయమునందు తనభావమును సిద్ధాంతరూపమున నిట్లు వ్యక్తీకరించినాఁడు.

శ్లో. మరణం ప్రకృతి శ్శరీరిణాం వికృతి ర్జీవిత ముచ్యతే బుధైః
క్షణ మప్యవతిష్ఠతే శ్వసన్ యది జంతు ర్నను లాభవా నసౌ. అని.

కనుక భౌతికప్రపంచము అనిత్యమనియును నగ్రాహ్యమనియు ననెడి పరిస్థితులందు పుట్టి పెరిగిన భారతీయహృదయమునకు చరిత్ర రచనమునందు సైతము- జననమరణవయఃప్రాదుర్భావాది కాలవ్యత్య

యవివరణములపైని అంతగా దృష్టి ప్రసరింపకపోవుటయేగాక, పై పెచ్చు కేవలము—

శ్లో॥ యజ్జీవతి క్షణమపి ప్రథితం మనుష్యై
ర్విజ్ఞానవిక్రమయశోభి రనింద్యమానమ్
తన్నామ జీవిత మిహప్రవదంతి విజ్ఞాః—

అను మార్గము అవలంబన మైనది. కనుకనే భారతీయులు రచించిన చరిత్రములందు వివరింపదగినయంశములలో ప్రప్రథాన మైనది విజ్ఞానము. రెండవది విక్రమము. మూడవది యశస్సు. ఈ మూడంశములును తాము చిత్రింపదలచిన జీవితములందు— స్పష్టముగా— శంకకు తావులేకుండ - ఎవ్వరు - ఎప్పుడు - ఏకాలమున - పరీక్షించినను ప్రస్ఫుటము లగున ట్లుండవలయును. కాబట్టియే ఆతడు వ్రాయు జీవితచరిత్రములందు ప్రప్రథానముగా నావ్యక్తులకు గల పారమార్థిక మగు విజ్ఞానమును అన్వేషించుటకును, సాధ్య మైనంతటి యుత్కృష్ట ధర్మముతో దానిని లోకులకు వివరించుటకును, పూనుకొనుచుండును. ఈ స్థితివిశేషములను గుర్తింపజాలక - వెఱ్ఱి మొఱ్ఱి వేదాంతములతో భారతీయుల చరిత్రరచనములు నిండియుండు నని - ప్రాజ్ఞంమన్యు లగు పాశ్చాత్త్యులును - తదనుసారు లగు భారతీయులును అనుకొనుట యును ఆదరింపకపోవుటయును గల్గుచున్నది. ఇయ్యది చింతాకరము.

భారతీయ జాతులలో నాంతెరజాతు లగు - వంగమహారాష్ట్ర ఘూర్జరాది జాతులవారివలెనే ఆంధ్రులును సర్వవిధముల నార్యతను గడించినవారు. హృద్యములును అనవద్యములును విజ్ఞానభరితములును అగు భారతీయపద్యలమునందు ఆంధ్రులు పదార్పణము చేయని తావులు లేవు. వారిప్రతిభల కందరాని విజ్ఞానాంశములు లేవు. వారి తోడ్పాటును గొనని ఐహికాముష్మికములును లేవు. వారి ప్రోత్సాహమును పొందని సత్కార్యములును లేవు. ఇంత యేల? వారు లేని

ప్రమేయమే లేదు. కనుకనే ఆర్యవాఙ్మయ మగు సంస్కృతము తర్వాత పలుకుబడిలోనేమి- ప్రాభవములోనేమి- పారమార్థికదృష్టిలోనేమి- భావవైశాల్యప్రదర్శనములో నేమి- సర్వవిధములను సంస్కృతమంతటి ఆంధ్రుల ఆంధ్రభాష. కనుకనే ఆంధ్రభాష నాగార్జును నంతటివానిని బయలుదేరదీసి రసరసాయనాదు లగు అతిగహనములైన సిద్ధాశ్రమ మర్మములను వెలువరింపజేసినది. మత్స్యనాథ మీననాథాదు లగు నవనాథులచరిత్రములను కరికాళచోళుడు మున్నగు నవచోళచక్రవర్తుల చరిత్రములను వ్రాయించినది. ప్రత్యేకముగా నామగ్రహణముచేసి చెప్పదలచినచో ఇట్టి వెన్నియో అనంతములు గలవు. అట్లు చెయుట కిది తావును గాదు, కనుక ప్రస్తుతమును ప్రస్తుతించెదను.

నవచోళచరిత్ర మను నీ ద్విపదకావ్యము - దక్షిణదేశమునందు నిరుపమాన మగు సామ్రాజ్యమును స్థాపించి కీర్తిమూర్తులై శాశ్వతముగ కైవల్యమును చూఱగొన్న తొమ్మండుగురు చోళచక్రవర్తుల జీవనవృత్తాంతములను వివరించునట్టి గ్రంథము. ఈ గ్రంథమును రచించిన కవి పోశెట్టి లింగకవి. పదునైదవశతాబ్ది చివరివాడు. ఈయన శంకరదాసమయ్య చరితము వీరసంగిదేవచరితము మల్హణచరితము శివప్రబోధనము మున్నగు గ్రంథములను రచించిన శివకవి. ఈ వృత్తాంతమును ఈ గ్రంథమునందలి మూడవపేజిలోని 21, 24 వ పంక్తులు వివరించుచున్నవి.

లింగకవి కులగోత్రాదికము చక్కగా తెలియబడదు. ఏల యనఁగా శైవమతానుయాయులకు- తత్రాపి భక్తివీరపరాకాష్ఠచు ప్రకటించు వీరశైవులకు- సకలచరాచరకర్త యగు శివు డొక్కడే పిత. పార్వతియే తల్లి. సమస్తప్రపంచమును వారి కుటుంబమే. అయినను లింగకవియొక్క కులగోత్రాదికము నొక్కింత తెల్పఁజాలిన బంతులు మూడవపేజిలో దొలుదొల్త నున్నవి

సాధారణముగా తక్కిన కవులందఱును పేర్కొన్నట్టులుగా గాక ప్రతిచోటునను శరణవంశజుడ శరణగోత్రజుడ అని యిట్లు ప్రపత్తి సూచకముగా ప్రయోగించిన పదములు ఈయనయొక్క వీరశైవోత్తమత్వమును వెల్లడిసేయుచున్నవి. లింగకవి, కులగోత్రముల కతీత మగు వీరశైవ కుటుంబమువాఁ డైనను ఇంటిపేరగు పోశెట్టి యనుపదము "ఇతడు ఆంధ్రదేశమునందలి కుమ్మరుల వంశములకు జెందినవా డని" సూచించుచున్నది. శెట్టిపద మిప్పటికిని కుమ్మరులలో అనూచానముగ వాడబడుచు వచ్చుచున్నది. పైగా పోశెట్టివారు కుమ్మరులలో తప్ప మా యెఱింగినంతదనుక నితరవర్ణములవారిలో లేరు. ఇందుకు ఈ యన గ్రంథమునందే మఱియొక్క చిన్నయాధారమును గలదు. గ్రంథారంభమున భక్తగణస్తుతిని జేయుచు పురాతనులును ఆదియుగములకు జెందినవారు నగు నందీశ్వరుని భృంగీశ్వరుని పేర్కొన్న తరువాత- వీరశైవులలో మిక్కిలి ప్రసిద్ధిని గడించినవారు- అన్నివిధముల రెండవ ఈశ్వరమూర్తు లని పేర్కొనఁదగినవారు - అగు- బసవేశ్వరుఁడు పండితారాధ్యుఁడు మున్నగువార లెందఱో యున్నను తొలుదొల్త భక్తగణస్తుతిని కుమ్మరగుండయ్యతో ఆరంభించుచున్నాడు. చూడుడు—

> శ్రీనందినాథుని శ్రీభృంగినాథు
> మానకంజారు కుమ్మరగుండ విభుని
> శంకరదాసయ్య శమవారిమరుళు—ఇత్యాది

ఎంత వారికిని స్వకులప్రశంస అవశ్యకార్యము కదా! కాగా పైని వివరించిన దానివలన లింగకవి కుమ్మరికులమునందు జనించినవాఁ డనియును, శంకరదాసునివంశమునందు జన్మించినవాఁ డనియును తెలుచున్నయది. లింగకవి గార్లపాటి లక్ష్మణకవిశిష్యుడు. చకిలాల లింగిప్పకు ప్రియమిత్రుడు. లక్ష్మణకవి మన కీకాలమున నంత పరిచితు డని చెప్ప వీలులేదు. కాని లింగకవి వ్రాసిన వాక్యములను బట్టి ఆయన వీరభద్రేశ్వరుని విజయసాహసములను వీరరసమున వివరిం

చిన కవిశేఖరుడు. దాత. భక్తిపరుడు. భక్తులకెల్ల ననుసరింపదగిన భక్తిమార్గముల వర్తించువాడు.

లింగకవి ఈ కృతిని చకిలాల లింగప్ప ప్రేరణచేత శ్రీరాముపల్లి నివాసి యగు మృత్యుంజయస్వామి కంకితముగా రచించినాడు. శ్రీరామపల్లె యనునది ఈ గ్రంథమునందు 'రామపల్లి' 'శ్రీరామపల్లి' 'బగిరాముపల్లి' అను పేరులతో ననేక విధముల పేర్కొనం బడుచున్నది. బగిరాముపల్లి యనునదియే సరియైనపాఠము కావచ్చును. కాని సరియైన మాతృక లేనందున దీనిని తేల్చుటకు వీలు కలిగెడి కాదు. బగిరాముపల్లి యొక దివ్యక్షేత్రము. ఈ క్షేత్రమునందు వెలసినవాడు మృత్యుంజయేశ్వరుడు. ఈయనకు ఈ కృతిని అంకితము సేసినాడు. కాని తక్కిన కృతిప్రదాతలవలె గాక, గ్రంథమునందలి కథనంతను లింగప్పను సంబోధించియే కవి వర్ణనచేసినాడు. గ్రంథమధ్యమున కృతిపతిని సంబోధించు నాచారమే కాని కృతిప్రేరకుని సంబోధించు నాచారము మనలో నంతగా కానరాదు. అయినను ఇట మృత్యుంజయలింగమునకును చకిలాల లింగమునకును అభేదమును అధ్యవసాయించెనేమో యెఱుగరాకున్నది. చకిలాల లింగకవి మన పోశెట్టి లింగకవిని కృతిసేయ ప్రోత్సాహము చేసిన వాక్యములను మూడవపేజియందలి 7-12 పంక్తులలో చూడవచ్చును.

ఈ వాక్యములను బట్టి కృతికర్త యగు లింగకవియును కృతిప్రేరకుడగు లింగప్పయును ఇర్వురును గూడ కుమ్మరకులమువారే యని దృఢ మగుచున్నది. ఇర్వురును దురితమదేభసందోహపంచాస్యులే. నిరుపమజ్ఞానపూర్ణతనులే. హరగురుభక్తినిస్తాపరాయణులే. జంగమతీర్థప్రసాదసేవకులే. కనుకనే "యత్కరోషి యదశ్నాసి తత్కురుష్వ మదర్పణం"- అన్న న్యాయము ననుసరించి ఈశ్వరార్పణముగా కృతి సేయుమనుటకును, చేయుటకును పూనుకొన్నవారు. అనన్యమగు భక్తి

యున నిదియే. మన పోశెట్టి లింగకవి రచించిన నవచోళచరిత్రము స్వతంత్రముగా రచించినది కాదు. కన్నడగ్రంథమునకు తెలుగుసేత. అదియైనను ఎవ్వరు రచించినదో స్పష్టీకరింపక కృతిప్రేరకు డగు చకి లాల లింగప్పగారు —

> 'రసికులు నవచోడరాజులు మున్న, నసలారం బూజించి యాఖ్యాతి మించి
> వలనొప్ప మోక్షంబు వడసిన మహిమ, నలగన్నడము చేసి రాద్యులు మున్న
> వెలయంగా నీవును విజ్ఞానమునను, తెలుంగున నద్దాని ద్విపద గావించి.'

అని సాముదాయికముగా జెప్పుచున్నాడు. కాని కన్నడగ్రంథము ఇప్పుడు కన్పింపదు. జీర్ణమై యుండవచ్చును. ఇది నాయూహ.

నవచోళరాజుల చరిత్రమును సాసలపురాధీశ్వరుం డగు భైరవ రాజునకు పండితారాధ్యులు చెప్పినట్లుగా ఇందు ప్రాతిపదికము ఏర్ప రుపంబడినది. కాని పండితారాధ్యులకాలమున భైరవరాజని సుప్ర సిద్ధుడగు రా జున్నట్టులు వినికి లేదు. ఆయన వెలనాటిచోడునికాలము వాడు. వెలనాటిచోడుని యాస్థానమునందు జైన పండితులతో ప్రతి ఘటించి హోరాహోరిగ పోరి, శివమహిమానుభావములను ప్రత్య క్షముగా గనంబఱచి విజయముగొన్నమేటి. ఆ మహామహిముని దివ్య చరిత్రములన్నింటిని పాల్కురికి సోమనారాధ్యుండు పండితారాధ్య చరిత్ర మనుపేరం గూర్చినాడు. సోమనారాధ్యుండు అష్టభాషాకవి. ఇందుల కతని వృషాధిపశతక పండితారాధ్య చరిత్రాదులే మంచి తార్కాణలు. కాని ఆయనయైనను ఈ భైరవరాజును పేర్కొనుటగాని ఆరాధ్యులువారు భైరవరాజునకు నవచోళరాజుల కథలు విన్పించుటను గాని పేర్కొనియుండలేదు. అయినను అమూలమని దీనిని కాదనుట కును వీలులేదు. ఇంక నేమనంగా పండితారాధ్యులు భైరవరాజునకు చెప్పినట్లుగా ఆకాలమున జనశ్రుతి యుండియుండును. దాని నాధార ముగా చేసికొని ఈ కవి యీ చరిత్రములను కూర్చియుండవచ్చును.

నవచోళచరిత్రమునందు కరికాళచోళుడు విక్రమచోళుడు ఉత్తుంగచోళుడు మనుజేంద్రచోళుడు వీరచోళుడు ఉత్తమచోళుడు మున్నగు తొమ్మండుగురు చోళచక్రవర్తులయొక్క శివభక్తిప్రపూర్ణములగు మహిమానుభావములు వర్ణింపబడియున్నవి. ఈచరిత్రము లన్నియును నాల్గాశ్వాసములలో నిముడ్పఁబడినవి. ఐదవ ఆశ్వాసమునందు భైరవరాజుకథయును నతని లింగైక్యమును వర్ణింపబడి యున్నయవి. మొదటి నాల్గాశ్వాసములలోను వర్ణింపబడిన కథలలో మొదటి యాశ్వాసమునందు కరికాళచోళుని చరిత్రమును రెండవ యాశ్వాసమున విక్రమచోళుని కథయును, మూడవ యాశ్వాసమున ఉత్తుంగచోళుడు అహివరచోళుఁడు వరధర్మచోళుఁడు సత్యేంద్రచోళుఁడు నను వారి కథలును, నాల్గవ యాశ్వాసమున మనుజేంద్రచోళుఁడు వీరచోళుఁడు ఉత్తమచోళుఁడు నను వారి కథలును వర్ణింపబడియున్నవి. వీనిలో కరికాళచోళుని చరిత్రమును విక్రమచోళుని చరిత్రము మాత్రము విపులముగ గూర్పఁబడినవి. కరికాళచోళుఁ డనఁగా తిక్కనసోమయాజి తన నిర్వచనోత్తరరామాయణమునందు కృతిపతి వంశావతారాభివర్ణనఘట్టమునందు.—

శా. చేసేతన్ బృథివీశు లందుకొనఁగా గాశీ సింధుతోయంబులన్
జేసె న్మజ్జన మింగుటంబున హారించె న్బల్లవోర్వీశు న
ల్లాసం బొందఁగ ఫాలలోచనములీలం గట్టెఁగా వేరిహే
లాసాధ్యాఖిలవిఘ్నుఖుండు కరికాలక్ష్మావిభుం డల్పుఁడే.

అని ప్రస్తుతింపబడినవాఁడే. ప్రస్తుత మీగ్రంథమునం దితనిచరిత్రమునందు వర్ణింపబడిన కథాంశము కావేరిని గట్టుటయే. ప్రసక్తానుప్రసక్తముగ నిందు భాస్కరచోళుడు ముక్కంటిచోళుడు ననువారి చరిత్రలుగూడ కొంత వర్ణింపబడినవి. ఈ ముక్కంటిచోడుడే త్రినయనచోళుఁడు. చదువరుల సౌకర్యార్థమై కథాంశము లిట సంగ్రహించెదను.

కరికాళచోళుని కథ—ఈయన చక్రవర్తియై శివభక్తిధురంధరుడై ఎదురులేకుండ రాజ్యమును పాలించుచునప్పుడు ఒకనాడు కావేరీతీరమునందలి యరణ్యములకు మృగయార్థ

మరిగి యొకచోట విశ్రమించుటయును, అచ్చట కావేరీమాహాత్మ్యమును ప్రదర్శింపగల యొక చిత్రకథ జరుగుటయును, దానిని కన్నులార జూచి ఈయన కావేరికి కట్ట గట్టించి తటాకనిర్మాణజనిత మగు పుణ్యమును (అనగా సప్తసంతానములలో నొకటి) పొందగోరి, రాజన ముట్టిపమన్నట్లు వివిధదేశముల నుండు సామంతులను కావేరికట్టను గట్ట పిల్వనంపుటయును రాజులందఱును ఈయనయానతిని శిరసావహించి వెట్టి జేయ వచ్చుటయును, భాస్కరచోడ ముక్కంటి చోడాదులవంటివారు అభిజాత్యాదికారణములను పురస్కరించికొని రాకపోగా వారిపైకి దండయాత్ర వెడలి జయించి వశపఱచికొని వారిచే వెట్టి చేయించి కావేరికట్టను పూర్తిసేయించి వెలయుటయు నిందలి సారము.

గి. కనసచోళుని కథ— ఈయనయును కరికాళునివలెనే యెనలేని శివభక్తితోను విక్రమముతోను విలసిల్లుచు రాజ్యపాలనము చేయుచుండి ఒకమాఱు దిగ్విజయయాత్రకు బయలువెడలి కొంతదూర మేగిన పిదప ఒక ఘనారణ్యములో పూజాపురస్కారములు లేకుండ నుండిన శివలింగమును చూచి భక్త్యుత్కర్షముచేత వివశుడై అచట శివప్రీత్యర్థము ఆలయనిర్మాణాది కైంకర్యములను చేయించి చివఱకు ఈశ్వరుని ప్రత్యక్షము చేసికొని తనపురమున నెలకొని ప్రత్యక్షుడుగా పూజల గొనునట్లు వరమునొందుటయును అనంతర మొకమాఱు మఱియొక శివభక్తునియొద్ద నుండుటచేత తన విక్రమచోళునకు ప్రత్యక్షత లేక పోగా విక్రము డలిగి గండకత్తెర వేసికొన దలపడగా శివుడు ప్రత్యక్షుడై అతనికి సాయుజ్య మొసగి గౌరవించుటయును ఇందలి కథాసారము.

ఉత్తుంగచోళ అహివరచోళ వరధర్మచోళ సత్యేంద్రచోళుల కథలసార మిది:—

ఉత్తుంగచోళుడు సంతానార్థియై చిరకాలము తపము సేయుటయు చివఱకు అహివరచోళు డను కుమారుడు కల్గుటయును అతడు విశృంఖలలగు మదపుటేనుగుల నయితము నిగ్రహింపగల విక్రమము గలవాడగుటయును పిమ్మట అహివరునికి పట్టము గట్టుటయును, అహివరునకు శైవమతాసక్తియు నీశపదభక్తియును హెచ్చగా కోటి లింగార్చనానియమమును పెట్టుకొనుటయు నీశ్వరు డతనిని పరీక్షించి కైవల్య మొసగుటయును అనునది ఉత్తుంగచోళ అహివరచోళుల కథలలోని సారము. వరధర్మచోళుడు తిర్యగ్జంతువులకైనను శివసాక్షిగా ధర్మము తీర్చెద నని గంటకట్టుటయును వరధర్మని కుమారుడు బాహ్యాళి కేగుసమయమున నాయులజడిలో నన్యాయముగా తన వత్సమును గోల్పోయిన ఆవు ఒకటి ధర్మాసనమునకు వచ్చి తగవు దీర్ప వేడుటయును, వరధర్మ చోళుడు క్రమముగా విచారణసేసి కుమారుడైన సత్యేంద్రచోళునిని చేసిన యపరాధమునకు తగినట్లు ప్రాణదండన విధించుటయు నీవార్త దెలిసి సత్యేంద్రుడు తనంత దానే తెగు

టయును, క్రమముగా మంత్రి తత్పుత్రాదులు తెగుటయును ఇది విని వరధర్మచోళుడు సైతము గండకత్తెర వైచుకొన యత్నింపగా ఈశ్వరుడు ప్రత్యక్షమై అందఱను కైలాసమునకు గొంపోవుటయును ఇందలి కథాంశము.

వీరచోళ ఉత్తమచోళుల కథాసారము:—

వీరచోళుఁడు పరమశైవుఁడై సహస్రపుష్పార్చననియమము జరుపుకొనుచుండుట యును, ఒకనాఁడు ఈశ్వరుడు అతనిని పరీక్షింపనెంచి వేయిపుష్పములలో నొకదానిని తగ్గించుటయును, వీరచోళుడు నియమభంగమునకు వగచి స్వశిరఃకర్తనమును చేసికొన బూనుటయును అంతట నీశ్వరుడు ప్రత్యక్షమై కైలాసమునకు గొంపోవుటయు నితని కథయందలి సారము. ఇకను ఉత్తమచోళుఁడు తనయేలు రాజ్యంబునందు క్షామడాంబ రాదికములు రాకుండ పాలింతునని శపథమూనుటయు నీశ్వరుఁ డతనిని పరీక్షించుటకై తపసిరూపమున వచ్చి తాను రోగపీడితుఁడ ననియును తనరోగము మాన్పుమనియుఁ జెప్పు కొనగా భక్తిమహిమానుకీర్తనము సేయుచు తనచేతిలో నిమిడి యాతని వ్యాధిని పోద్రో లుటయు నంత నీశ్వరుడు ప్రత్యక్షమై అతనిని కైలాసమునకు గొంపోవుటయు నిందలి కథాసారము.

భైరవరాజు కథ—ఇట్లు నవచోళ చక్రవర్తులయొక్క వీరమాహేశ్వరాచారవైభవ పూర్ణము లగు కథలను వినుచు చివఱకు తనకును కాల మాసన్నమైన దని యెఱింగి ఈశ్వరనిదేశమున దీక్షగొనుటయును, నతనిని పరీక్షింప నెంచి ఇంద్రాదులు ఘోరముగా వర్షించుటయును, ప్రసక్తానుప్రసక్తముగ కైకూలి కేలయ్య మున్నగు భక్తవరుల చరిత్రల నుపన్యసించుటయును భైరవరాజు వీరశైవవిభవములను ప్రదర్శించి గణార్చనాదులను జరిపి కీర్తిగొని ఈశ్వరుని ప్రత్యక్షముచేసికొని కైవల్యము నొందుటయు నిందలి కథాంశము.

నవచోళచరిత్రము చారిత్రికదృష్టితో సమీక్షించువారల కెట్లు గన్పట్టినను గన్పట్టుఁగాక. శాస్త్రీయదృష్టితో జూచినచో మాత్రము రా[illegible]ము ఆముష్మికపరాయణత మున్నగు నమేయవిజ్ఞానవిషయములతో నిండినదై, సాటిలేని యుత్తమోత్తమ మగు గ్రంథముగా గన్పట్టక తప్పదు. పరిణతబుద్ధులకు సైతము గహన మనిపించు శాస్త్రవిషయ ములను వెలువరించుటలో నియ్యది అద్వితీయమగు గ్రంథము. పాల్కురికి సోమనారాధ్యుని పండితారాధ్యచరిత్ర గ్రంథము తర్వాత చక్కని శైలి యును, మనోహరమగు విషయవివేచనాపరిపాటియును, ఉత్తమ మగు

దార్శనికసిద్ధాంతవివరణమును భక్తినిష్ఠాపరత్వమును వెల్లడించు శైవ
గ్రంథములలో నియ్యది మేటి యగు గ్రంథము. శాస్త్రీయవిషయము
అను వివేచన సేయుటలో నీ కవికి గల శక్తి యసాధారణ మైనది. ఉదా
హరణార్థ మొకకొంత యోపికతో 54 నుండి 60 పేజీలను చిత్తగింప
గోరెదను.

ఈ యుదాహరించిన గ్రంథసందర్భములవలన కవికిఁ గల ఆగమ
జ్ఞానమును ఆధ్యాత్మికానుభవమును వెల్లడియగుచునే యున్నవి. ఇట్టి
ఘట్టము లీగ్రంథమునం దెన్నియో కలవు. విస్తరభీతిని వదలుచున్నాను.

ఇక నీ విషయము నిట్లుంచి- నవచోళచరిత్రము కావ్యశిల్పము
నందు కూడ అద్వితీయ మన్న మాటకు అనేకము లుదాహరణములు
గలవు. కల్పనావైచిత్రికై ఎన్మిదవపేజిని చిత్తగింపగోరెదను. ఇందు
వర్ణింపబడినది కావేరినది. కవి తనకు గల భావనాబలమున కావేరినది
యందు విశ్వరూపసందర్శనమును చేసి మనకు సయితము చేయించు
చున్నాడు. ఆహా! ఎంతమనోజ్ఞ మగు ఘట్టము.

ఇట్టి చమత్కారపూర్ణము లగు వర్ణనసందర్భములు గల సంద
ర్భములు ఈ గ్రంథమునం దనేకములు గలవు. వానినన్నిటిని ప్రత్యేక
ముగా నుద్ఘాటించి గ్రంథమును పెంచుటకంటె నాయాయి సందర్భ
ములను చదువరులు స్వయముగా కటాక్షవీక్షణములను బ్రసరింపఁజేసి
చిత్తగించి ధన్యుల జేయ నర్థించెదను.

ఈ గ్రంథమును చెన్నపురి ప్రభుత్వమువారి గ్రంథాలయమున
మిక్కిలి జీర్ణావస్థలో నుండగా తొలుదొల్త చదివి దానిని ప్రకటింప
వలయు నని యత్నించినవారు శ్రీయుతులగు డాక్టరు బుర్రా శేషగిరి
రావు పంతులు ఎమ్. ఏ. గారు. కాని ఏ కారణముననో వా రప్పుడు
(చెన్నపురిలో యూనివర్సిటీ రీడరుగా నున్నప్పుడు) ఈ యత్నమును
ఉజ్జగించుకొనిరి. తరువాత నేను శ్రీయుతులను దేశబాంధవులు నగు

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారికొఱకై దీనిని మఱల కాపీ చేసితిని. ఇదియును గడచి నాల్గేండ్లయినది. మధ్యమధ్య దీని నెట్లయి నను అచ్చువేయవలయు నని ప్రయత్నించితినిగాని విజ్ఞానవిభవములందొ రెండింటను పూర్ణానుస్వారమును యోగ్యతగా గడించిన నావలన ఆ పని కాజాలదయ్యెను. అయినను అంతటితో నూరకుండక శ్రీ నాగేశ్వర రావుపంతులుగారిని సమయము దొరకినప్పుడెల్లను దీనిని ముద్రింపు డని బాధించితిని. వా రెట్టకేలకు దీని కంగీకరించి ముద్రించి లోకము నకు సమర్పించినారు. ఇందుల కెంతయును వారియెడలఁ గృతజ్ఞతఁ జూపుచున్నాను.

ఈ గ్రంథము ముద్రణమునం దుండునప్పుడు శ్రీ శేషగిరిరావు గారినే పీఠికను వ్రాయుమని కోరితిని. కాని కార్యాంతరవ్యగ్రు లైనం దునఁ గాబోలు వా రీపనిని తలపెట్టఁ జాలరైరి.

ఈ గ్రంథమును అచ్చువేయునప్పుడు ప్రాయశః నేను మాతృ కానుసారముగనే వర్తించితిని. ఏమియును మార్చనూ లేదు. చేర్చనూ లేదు. ఒకరిద్దరు ప్రాజ్ఞులు దీనిని ప్రూఫులలో చూచి అనేకలోప ములు గల వని వెల్లడించిరఁట! సరియగు మాతృక లేకపోవుటయు, ఉన్నదైనను శిథిలతమమై యుండుటయు, వీని నన్నింటిని మించిన నా యప్రయోజకత్వము, కలసి వారు చెప్పిన లోపమునకు కారణములు కావచ్చును. చదువరులు ఇందులకు క్షమించి దోషములున్నచో నావి గాను గుణము లున్నచో అవి లింగకవివిగాను గ్రహించి కృతార్థుని జేయుదు రని విశ్వసించుచున్నాడను.

దుందుభి పుష్య బ॥ ౧౦

విజ్ఞాపకుడు,
పంచాగ్నుల - ఆదినారాయణశాస్త్రి.

నవచోళచరిత్ర - విషయసూచిక

ప్రథమాశ్వాసము— పేజీ ౧ మొ. ౪౧ వఱకు

ద్వితీయాశ్వాసము — పేజీ ౪౨ మొ. ౬౭ వఱకు

తృతీయాశ్వాసము — పేజీ ౬౮ మొ. ౮౭ వఱకు

చతుర్థాశ్వాసము — పేజి ౩౭ మొ. ౧౦౬ వఱకు

పంచమాశ్వాసము— పేజీ ౧౦౭ మొ. ౧౩౨ వఱకు

శ్రీ

నవచోళచరిత్రము

ద్విపదకావ్యము

ఇష్టదేవతాస్తుతి

శ్రీగురుమూర్తి బ్రా♦జితయశస్స్ఫూర్తి - ఆగమార్థవిచారు ♦ నఖిలోపకారు
దేవీమనోల్లాసుఁ ♦ ద్రిభువనాధీశుఁ - బావనచరితు స♦ద్భావనోపేతు
శారద గోక్షీర ♦ చంద్ర మరాళ - తారహారపటీర ♦ ధవళాభ్రవర్ణు
విశ్వైకనుతచరణు ♦ వృషభేంద్రగమను - శాశ్వతాకారు ని♦ర్జరగణాధారు
హాటకాచలచాపు ♦ నఖిలస్వరూపు - కోటిభాస్కర తటి♦త్కోటిసమతేజు
కమలాసనస్తోత్రు ♦ కారుణ్యనేత్రు - ప్రమథగణాధ్యక్షు ♦ భర్గునిఁ ద్ర్యక్షు
హరినేత్రపూజితు ♦ నమరేంద్రవినుతు - శరణాగతత్రాణు ♦ శరణధురీణు
భృంగినాట్యవినోదుఁ ♦ బ్రియనయవాదు - నంగజమదహరణు ♦ నహివరాభరణు
సామజాజినచేలు ♦ షాడ్గుణ్యశీలు - సోమార్ధశేఖరు ♦ శుభకరాకారు
వరకరస్థలపద్యు ♦ వాసు మహేశుఁ - బరమేశు నాత్మలోఁ ♦ బ్రస్తుతిఁ జేసి

గుర్వాది ప్రార్థనము

అజ్ఞానతిమిరంబు ♦ నడలించి విమల - సుజ్ఞానమున నాత్మ ♦ శోధించి భక్తి
తలఁప భవాంబుధి ♦ దరిఁ జేర్చువాఁడు - నలిధ్యానమూలము♦నను గుర్వమూల
మిల మంత్రమూలంబు ♦ నెన్న మోక్షార్థ - మూలంబులకుఁ దానె ♦ మూలమై యున్న
నభినవమల్లేశు ♦ నఖిలైకగురుని - నభిమతసిద్ధిగా ♦ నాత్మలో నిలిపి
అళిసముదయవేణి ♦ నంబుజపాణి - సలలితపికవాణి ♦ సైకతశ్రోణి
వనరుహదళనేత్రి ♦ వైభవగాత్రి - వినమితమహదాది ♦ విశ్వైకజనని
సర్వమంగళ హిమ♦శైలతనూజ - శర్వాణి నాత్మలో ♦ సన్నుతిం జేసి
మన్మనోమిత్రుని ♦ మహాదేవపుత్రు - షణ్ముఖు నర్చించి ♦ సద్భక్తి నిలిపి
ప్రణుతింప విఘ్నేభ♦పంచాస్య మనఁగ - గణన కెక్కినయట్టి ♦ గణనాథుఁ గొలిచి

న వ చో ళ చ రి త్ర ము

కూరిమి నాత్మలోఁ • గోర్కు లీడేర్చు - వీరభద్రుని రాగ•విదళుఁ బ్రార్థించి
ధర్మంబు నాల్గుసా•దంబుల నిలుపు - ధర్మదేవత యనఁ • దా నుతి కెక్కు
సుషమ దివ్యశరీరు • శుభనయాకారు - వృషభేశ్వరుని జగ•ద్విభుని గీర్తించి.

భ క్త గ ణ స్తు తి

కోరి ఏకోరామ • గురుని శ్రీపండి - తారాధ్యదేవుని • నఖిలైకనుతుని
శ్రీశివుండౌ మరుళ • సిద్ధనరేవ - ణాసిద్ధదేవుని • నమ్మి సేవించి
శ్రీనందినాథుని • శ్రీభృంగినాథు - మానకంజారు కు•మ్మరగుండవిభుని
శంకరదాసయ్య • శమనారి మరులు - శంకరదేవయ్య • చారమ ముసిడి
చౌడయ్య నమిసంది • సాంఖ్యతొండయ్య - ఏలేశుకేతయ్య • నేణాధినాథు
మాళిగమారయ్య • ముఖ్యనయనారు - కిన్నరబ్రహ్మయ్య • కల్లిదేవయ్య
కన్నప్పదేవర • కాటకోటయ్య - హొన్నయ్య మేదర • చెన్నయ్య వోడయ
సబ్బణ్ణ సదరద • సాచయ్యగారు - కెంబాగిభోగయ్య • శంభుసన్మూర్తి
వోహిళదేవయ్య • వూగదస్వామి - మాహేశుమడిపాలు • మాచిదేవయ్య
పొడ్డలబాచయ్య • సోమలదేవి - గుడ్డవ్వ పిట్టవ్వ • గోడగూచియును
సామవేదులనూర•సాని బెలిదేవి - వేమనారాధ్యులు • వీరాది యైన
ప్రకటనూతనభక్త•వరుల భజించి - సకలపురాతన•సంఘంబుఁ గొలిచి

పం డి తా రా ధ్య స్తు తి

బసవేశు శ్రీపాద • పద్మషట్పదుఁడు - అసదృశభక్తి యో•గానందమూర్తి
భవిసమాచరణ సం•భావవర్జితుఁడు - నవిరళనిశ్వాస•త్యాగయుతకీర్తి
బసవేశ్వరుని గద్య•పద్యసత్కృతుల - రసికతఁ గొనియాడు • రాజితైశ్వర్యు
గురుమూర్తి శ్రీపాల•కురికి సోమేశు - పరమశివాచార•పదచక్రవర్తి
వరుఁడైన ఇష్టార్థ•వరము లొసంగు - చరణంబులకు చక్కఁ•జాఁగిలి మ్రొక్కి
వీరభద్రేశ్వరు • విజయసాహసము - వీరరసంబున • విరచించి తాను
పాత్రయై కవులకు • ధాత్రిలో నుత వి - ధాతయై మతి సెఱ•దాతయై మిగులఁ
చాటుల సద్భక్తి•పరులు నుతిసేయఁ - బాటి కెక్కిన గార్ల•పాటి లక్ష్మణుని
వెలయఁగా వినుతించి • విజ్ఞానమునను - గలుగు నాదిమశివ•కవుల భజించి
విమలశివాచార • విభవసంప్రీతి - విమలమౌ నవచోడ•విభవంబు లెల్ల
నిర్ణయంబుగఁ జేసి • నిపుణత మెఱసి - వర్ణించునట్టి నా•వంశ మె ట్లనిన.

కవివంశవర్ణనము

శ్రుతిని "మాతా హిమ♦గిరిసుతా" యనఁగ - నతిశయరీతి 'పి♦తా రుద్ర' యనఁగ,
బాంధవుల్ శైవులు ♦ భక్తు లౌననఁగ - ....
శంకరదాసయ్య ♦ శరణవంశజుఁడ - శంకరదాసయ్య ♦ శరణగోత్రజుఁడ
మూలమౌ శ్రీగురుఁ♦బూజించు శ్రీల - లీలమను పోరెట్టి ♦ లింగము నాఁగఁ
బరఁగినవాఁడ స♦ద్భక్తులకరుణ - స్థిరభక్తిమహిమలఁ ♦ జెందినవాఁడ
బ్రాకటవరబుద్ధిఁ ♦ బరఁగి శ్రీఁబూను - నీకథావృత్తాంతి ♦ మిది యెట్టి దనిన :—
పరసమయాచార ♦ నిరసనోదార - బిరుదుచే విఖ్యాతిఁ ♦ జేరైనవారు
జంగమవ్యాపార♦సారసమ్మతులు - లింగగంభీరులు ♦ లింగనైష్ఠికులు
పారునకును సమయ ♦ హస్తంబుఁ లొసఁగి - బిరుదు చెల్లించి మె♦ప్పించిన భక్తి
పరులు శ్రీగుండయ్య ♦ బ్రహ్మయ్యగారు - దురితమదేభసం♦దోహపంచాస్య
లమితులు వారిని♦జాంశంబునందు - ప్రమథేశ్వరధ్యాన ♦ భావసంధాన
స్థిరశుద్ధసిద్ధ ప్ర♦సిద్ధ ప్రసాద - పరిపూర్ణదేహుండు ♦ భక్తిఫలదుండు
నిరుపమజ్ఞానపూ♦ర్ణతనుండువాఁడు - హరగురుభక్తి ని♦ష్ఠాపరాయణుఁడు
జంగమతీర్థ ప్ర♦సాదసేవకుఁడు - మంగళసత్క్రియా♦మార్గంబువాఁడు
భక్తులసద్గోష్ఠిఁ ♦ బాయనివాఁడు - భక్తి మనస్సున ♦ ఫలియించువాఁడు
ధర్మార్థపరుఁడు ని♦ర్దంబగుభక్తి - నిర్మలచిత్తుండు ♦ నీతివర్తనుఁడు
పరమాత్మఁ డుద్దామ ♦ బగిరాముపల్లి - గురుపదధ్యానుండు ♦ గురుపూజనతుఁడు
సంగీతభక్తిభా♦వజ్ఞుఁడు చకిలాల - లింగప్ప సద్భావ ♦ లీలల నొప్పు

కృతి సేయఁ బ్రోత్సాహపఱచుట

నన్ను రావించి మ♦న్నన గారవించి - మున్నుగా భూతితాం♦బూలంబు లొసఁగి
విరివొప్ప నీవుల ♦ వేడ్కతో నొసఁగి - హర్షంబుతో పంత ♦ సప్పు డిట్లనియె
"ఇరవొంద మును ముక్తి ♦ నీశుఁ గామేశు - వరలాభమున భక్త♦వరు లసఁగనఁగ
కర మర్థి వెలయుఁ శం♦కరదాసమయ్య, - చరితంబు నవ్వీర♦సంగయ్యదేవు
చరితంబు మల్హణ♦చరితంబు మఱియు - హర్షంబుఁ దనర శి♦ష్యప్రబోధనము
నచలితరీతిఁ బర♦మానురాగమున - రచియించితివి భక్తి♦రచన నింపొందఁ
గావున నట్టిసం♦స్కారివి గాన - భావజ్ఞు లగు భక్తి♦పరులు గారవులు
రసికులు నవచోడ♦రాజులు మున్ను - నసుగాఁ బూజించి ♦ యోగ్యత మించి
వలనొప్ప మోతుంచి ♦ వడసినమహిమ - నలఁ గన్నడమునఁ జేసి ♦ రాద్యులు మున్ను
వెలయఁగా నీవును ♦ విజ్ఞానమునను - దెలుఁగున నద్దాని ♦ ద్విపద గావించి

నవచోళ చరిత్రము

సిరిగురుమూర్తి దే♦శికచక్రవర్తిఁ – బరమాత్ము శ్రీరాము♦పల్లె నివాసి
దృఢయశస్కుఁడు మృ♦త్యుంజయేశ్వరుఁడు – నవిరళభక్తిసా♦మ్రాజ్యభాజ్యుండు
సద్గుణగణనిధి ♦ సత్యసంధుండు – మద్గురునాథుండు ♦ మన్మనోహరుఁడు
అనురక్తి నట్టిమ♦హాత్ముని పేర – తనరారఁగా నంకి♦తము సేయవలయు"
అని యానతిచ్చిన ♦ నమ్మహామహుని – వినయోక్తులను నిట్లు ♦ విన్నవించితిని
గురుభక్తిపరుఁడవు ♦ గురి నెన్నఁదగిన – గురుపదధ్యాన స♦ద్గుణబోద్ధ వీవు
రాజితనవచోడ♦ రాజుల చరిత – భ్రాజితమహిమ స♦ద్భక్తులై ననఁగ
భువికీర్తితోడ మృ♦త్యుంజయుపేర – భవహరు పేర స♦ద్భాగ్యసన్మహిమ
రచియింపు మని యను♦రాగంబుతోడ – నచలితప్రీతిచే ♦ నానతిచ్చితివి.
గురుశక్తి నీకబ్బెఁ ♦ గూర్మి నీకబ్బె – పరతత్త్వసంపద ♦ ఫలియించె నీకు
నలి నెన్న నీకారు♦ణంబున మాకు – ఫలియించె గురుభక్తి ♦ భజనామృతంబు.
కరుణాత్మ! మిమ్ముండి ♦ గలిగెఁగా మాకు – శరణులఁ గొనియాడు ♦ సచ్చరితంబు.
శివపదాంబుజభృంగ! ♦ శీలాంతరంగ! – అవధరింపుము పూర్వ ♦ మనఘప్రసంగ!

కృతిపతి ప్రస్తావన

శాంతంబుఁ బ్రియమును ♦ జయమును సత్కృ – పాంతరంగంబును ♦ హర్షంబుఁ బ్రజాల
కారిమి సత్యవా♦గ్గోచరగోష్ఠి – తీరును బుద్ధియు ♦ దివ్యతేజంబు
వచనప్రమాణంబు ♦ వాక్యార్థసిద్ధి – అచలమానసము శి♦వానుభావంబు
వేదాగమార్థవి♦వేకమూలంబు – నాదిశివాచార ♦ మవిరళభక్తి
ధరఁ బ్రియజ్ఞానవి♦ద్యాదీక్ష తెలిమిఁ – గరము గుణగ్రాహ♦కంబు యోగంబు
నరుదందఁగా సచ్చి♦దానందనిత్య – పరిపూర్ణభావంబుఁ ♦ బరమార్థసిద్ధి
కలిగి నెంపొంది వి♦ఖ్యాతసన్మహిమ – నెలవుగఁ జరియించు ♦ నేర్పు వహించి
సలలితసువిచారి ♦ సత్యప్రచారి – కలుషసంహారి ప్రా♦క్తనశివాచారి
బలు ఖ్యాతకాన్య♦విస్ఫూర్తి యనఁగ – లలి సచ్చిదానంద♦లక్షణం బనఁగ
నల 'శివా దన్యత్తు ♦ నైవాస్తి' యనఁగ – సలలిత 'భక్తవహే♦శాన' యనఁగ
అష్టపరాత్పరం ♦ డభవుండు పరమ – పిట్టాంకుండు నా ♦ ప్రముఖైకమూర్తి
రోగైకమూర్తి శ్రీ♦గౌరీభాగ' మనఁగ – జగతి 'గురులింగాంగ ♦ జంగమం' బనఁగ
శివుఁడు పరాత్పరుఁడు ♦ శిష్టపావనుఁడు – తవిలి భక్తులహృద♦యంబుల నెలమి
నిలింగఁ గొనియాడ ♦ నేతైనయట్టి – పరమశివాచార ♦ పట్టభద్రుండు
అంగ మాచారమ్ము ♦ నలరించి యంతి – రంగంబునందు ని♦రంతరం బెఱుక
వానరై భక్తులఁ ♦ దరిఁ జేర్చువాఁడు – ఘనసి సద్భక్తులఁ ♦ బోషించువాఁడు

ప్రథమాశ్వాసము

కలయఁ ద్వ్యాగాంగభో♦గాంగయోగాంగ - ముల నెన్నఁ బ్రఖ్యాత♦మునను పొంపొంది
బలిసి యిష్టప్రాణ ♦ భావభేదముల - నిలుకడఁ దెలిపి శ్రా♦నిక శిష్టవరులఁ
దలకొని రక్షించు ♦ దాత దైవంబు - షడ్విధభక్తుల ♦ షడ్విధాంగముల
షడ్విధాసనముల ♦ షడ్విధలింగ - ముల సావధానంబు ♦ మూలంబుఁ దెలిసి
నెలమి భక్తులను ర♦క్షించుపావనుఁడు - శిలసంపాదన ♦ చిత్తుఁడై త్యాగ
మున బసవస్వామి♦యన నుతికెక్కి - ఘనభక్తవరుల దీ♦క్షాప్రకారములఁ
దనరారఁ బండిత♦త్రయమున నొంది - ఘనత వహించిన♦ గణ్యుండు నగుచు
నమ్మిక భక్తజ♦నము ప్రసన్నతను - నిమ్మహి వెలయుఁ బ♦రేశుఁడో యనఁగ
సాక్షాత్కరించిన ♦ సద్గురుమూర్తి - యక్షయవిభవుండు ♦ నఖిలైకనుతుఁడు
భవ్యుఁడు నద్దాము ♦ బగిరాముపల్లి - దివ్యక్షేత్రనివాసు ♦ త్రిజగత్ప్రకాశు
మర్త్యులభక్తిస♦న్మార్గులఁ జేయు - మృత్యుంజయుండను శుభ♦మూర్తిగావునను
కొనసాగ నమ్మహుఁ ♦ గృతిపతిఁ జేసి - పనిగొని నవచోడ ♦ పార్థివకథల
వర్ణింతు శివకవీ♦శ్వరు లౌ ననంగ - వర్ణింతు శివభక్తి ♦ వాక్శుద్ధి నిరతి
సతతశివాచార ♦ సారసత్కీర్తి - వితరణ నీ కొప్పు ♦ వినుము లింగప్ప!

సానలపుర వర్ణనము

భ్రాజితంబై జగ♦త్ప్రఖ్యాతిమహిమ - రాజీవకాదుల ♦ రాజిలుచుండి
ఉత్తుంగభంగభీ♦మోగ్రనాదములఁ - బిత్తరి తుంపిళ్లు ♦ బెరియుచుఁ గూయు
పశ్చిమవారాశి ♦ ప్రాంతింబునందు - నిశ్చలమోదంబు ♦ నిజములఁదంబు
సానలపురము వి♦శ్వంబున ఘనము - ...సిల్లు శుభదంబు ♦ ప్రమదాలయంబు
రాజీవచుంబక ♦ రాజహంసముల - భ్రాజిల్లి వికసిత♦పక్షిసందముల
భువనముల్ రంజిల్ల ♦ భూరికాసార - నివహంబులను మూర్తి ♦ నిష్ఠలఁ గలుగు
దేవాలయముల వ♦ర్ధిల్లి ఫలించు - దేవభూషణంబులు ♦ శివతాపసులు
సురధేనుగములఁ బ్ర♦శస్తరత్నరచిత - వరగోపురములు ది♦వ్యప్రకారములు
కలశంబు లమరుఁ జూ♦క్కలసంగడమున - నలరుచు వెలుఁగొందు♦నట్టికోటలును
కరమర్థి నాగలో♦కముఁ గానవచ్చు - ధరను వీక్షింప లోఁ♦తగు నగర్తలును
గాంచనపద్మరా♦గముల సత్కాంతి - మించి వెలిఁగెడి మంచి♦మేడ లత్యర్థి
శాదైనపుణ్యనా♦దంబులో! యనఁగ - వాడల భోజన♦వైభవంబులును
ఎక్కడఁ జూచిన ♦ నిల యజ్ఞశాల - లక్కడక్కడ మంచి♦యన్నసత్రములు
నిలిచినయచ్చట ♦ నిక్షేపములును - గల్గుచు నాపురిని నే♦కామ్యంబు లయిన
వెలసిన నచ్చోట ♦ వర్ధిల్లుచుండు - ఫలితపరా సన్మనో♦భావంబు లలరఁ.

తెఱుచు నన్నగరాన ♦ ధాన్యరాసులును – వరధర్మశాస్త్రార్థ♦వాదశాలలును
బంగారు టుయ్యెలల్ ♦ పద్మరాగముల – సంగతంబైన వి♦శాలదీర్ఘికలు
పచ్చతోరణములు ♦ భవ్యసంపదలు – నిత్యకల్యాణములు ♦ నిత్యసేవములు
నయమార్గములు శుభ♦నవనిధుల్ గలిగి – జయముల కాకరము ♦ సాసలపురము.

చాతుర్వర్ణ్యప్రశంస

వేదవేదాంతసం♦పాదితమహిమ – పాదుకెక్కినయట్టి ♦ బ్రాహ్మణోత్తములు
ధాత్రి సెన్నొందగు ♦ దశరథాత్మజుని – క్షాత్త్రంబుగలిగిన ♦ క్షత్త్రియోత్తములు
సప్తసాగరముల్ ♦ జట్టిగాఁ గొనను – బ్రాప్తులు వైశ్యు ల♦ప్పట్టణంబునను
పురుతవలే నిజ ♦ భోగభాగ్యముల – స్ఫురణమై వెలసిన ♦ శూద్రసంతతియు
బిత్తరిచూపుల ♦ బిగిచన్నుఁగవల – మత్తేభయానముల ♦ మందహాసముల
నరయఁ గాముని మోహ♦నాస్త్రంబు లనఁగ – బరఁగిన మెరవళి♦పాత్ర లాపురిని
దుంబురనారదా♦దుల కింపుఁ జూపు – గంభీరస్వరముల ♦ గాయకోత్తములు
పోటుమెంటునె దూరి♦పోవఁగాఁ గల్గు – నాట్టహాసికు లగు ♦ నసహాయకులును
కొండలు నడకల్ ♦ గూడినరీతి – వేదండతండముల్ ♦ వెలయుచునుండు
సలలితానిలరథా♦శ్వంబులకంటె – మెలఁకువఁగలయట్టి ♦ మేటియశ్వములు.

భైరవేంద్రుఁడు

ఆపట్టణం బేలు ♦ నవనీశ్వరుండు – దీప్తైశ్వర్యుండు ♦ ధీమదగ్రణియు
భైరవేంద్రుండు వై♦భవచరిత్రుండు – వైరివర్గము లేక ♦ వసుధఁ బాలించు.
అతనిప్రియసతి ♦ యగుమహాదేవి – భూతేశుపదభక్తి ♦ పూర్ణైకశీల
పూనిక నిద్దఱుఁ ♦ బుణ్యశాంతముల – మాన్యతఁ జెలఁగ స♦మ్మతి నొక్కనాఁడు

పండితారాధ్యు లేతెంచుట

వేదశాస్త్రపురాణ ♦ వివిధాగమములఁ – బాదుగాఁ దెలిసిన ♦ భావగమ్యుండు
పండితారాధ్యుండుఁ ♦ బరఁగ నేతెంచి – మండలేశ్వరుని స♦మ్మతిఁ గాంచె నంత.
అవనీశ్వరుఁడు లేచి ♦ యతనిఁ దోడ్కొనియు – నవిరళంబుగ నాస♦నాసీనుఁ జేసి.
ప్రవిమలభక్తివై♦భవము కొనర్చి – అవనితలాధీశుఁ ♦ డప్పుడి ట్లనియె.

భైరవుని ప్రశ్నము

పండితారాధ్య! వై♦భవ భవవైద్య! – పండితసర్వజ్ఞ! ♦ పండితస్వామి!
మార్గంబు దనర ధ♦ర్మార్థంబు లన్ని – దెఱఁ గొప్ప బుధులచేఁ ♦ దెలిసినవాఁడ!
శివభక్తినిరతులై ♦ శివునిఁ బూజించి – శివుని మెప్పించిన ♦ క్షితితలేశ్వరుల

కల రేని వారల ♦ ఘనమహత్వంబుఁ - దెలుపంగవలె నన్న ♦ ధీయుక్తి మెఱసి
అపారాశిరం ♦ బనురాగ మొప్ప - నప్పార్థివునితోడ ♦ నప్పు డి ట్లనిరి.

పండితారాధ్యుని ప్రత్యుత్తరము

నవళిపై నవచోడ♦రాజులు మున్ను - శివభక్తులై కాదె! ♦ శివుని మెప్పించి
ప్రమథేశసన్నిధిఁ ♦ బ్రమథత్వమునను - ప్రమదంబుతో వారుఁ ♦ బాయ కున్నారు
అన విని భూనాథుఁ ♦ డా పండితేంద్రు - ననురాగహృదయుఁడై ♦ యప్పు డి ట్లనిరి.
ఆచోడరాజు లె ♦ ట్లభవునిఁ గొలిచి - ఏచందమున నరిగి ♦ రీశ్వరుపురికి?
ఎలమిఁ బోకడ లెల్ల ♦ నేర్పాటుఁ జేసి - తెలియఁగాఁ జేయుము ♦ దేశికస్వామి!
అనినఁ బండితగురుఁ ♦ డవనీశ కపుడు - వినిపింపఁ దొడఁగె నా♦వినుత మి ట్లనుచు.

కరికాళచోళుని చరిత్ర

మహనీయమగు చోళ♦మండలంబునను - మహిమాభిరామమ♦హానుభావుండు
విదళితాంతర్వర్గ♦విక్రమశాలి - సదయుండు సత్యభా♦షాధురంధరుఁడు
నిరతశివధ్యాన♦నిర్మలజ్ఞాన - భరితుండు భక్తిస♦చ్చరితుండు లింగ
జంగమసంస్కార♦సత్క్రియాచారి - మంగళమూర్తి చి♦న్మయుఁడుఁ గరికాళ
చోడావనీశుండు ♦ శుభచరిత్రుండు - వేడుక సద్భక్తి ♦ వెలసినవాఁడు
ప్రకటమౌ సకలసా♦మ్రాజ్యవిభవంబు - నకుఁ గర్తయైన యా♦నందాత్ముఁ డయ్యెఁ
జతురంగబలములు ♦ సమ్మతిఁ గొలువ - హితబుద్ధి రాజ్యంబు ♦ నేలుచు నుండె.
అతనికిఁ బ్రియరాణి ♦ యలికులవేణి - నీతిమార్గవిచార ♦ నిర్మలాకార
నాగురుభక్తి♦చయంబు నయంబుఁ - జిరమతి నాత్మలోఁ ♦ జేర్చుపావనియుఁ
బ్రణుతింప నిత్యసం♦పాదన యనఁగ - గుణశీల యను పేరఁ ♦ గొమరొప్పుచుండె.
సతిపతు లిద్దఱు ♦ సమరసాన్యోన్య - హితి మాచరింపుచు ♦ నెనయ నొకనాఁడు

కరికాళుఁడు వాహ్యాళి కేగుట

ఘనపీఠిఁ దలఁచియు ♦ వసుధేశ్వరుండు - ఘనమంత్రివరులును ♦ దండనాయకులు
రాహుత్తులును బరా♦క్రమవిశాలురును - సాహసోద్యోగులు ♦ సైన్యాధిపతులు
హితులు పురోహితుల్ ♦ హితసభ్యవరులు - మతిమంతు లలఘులు ♦ మండలేశ్వరులు
కరితురగాందోళి♦కారథంబులును - బరికొని రాజు లు♦బ్బుచుఁ జేరి కొలువ
కవులు విద్వాంసులు ♦ గాయకుల్ బుధులు - ప్రవిమలహృదయులై ♦ ప్రస్తుతి సేయ
ధవళాతపత్రముల్ ♦ ధవళశంఖములు - నవిరళ పంచ మ♦హాశబ్దములును
దనరఁ బేనినిఁ గూడి ♦ ధరణీశ్వరుండు - ననురక్తి వాహ్యాళి ♦ కరిగినయంత.

వనవర్ణనము

జంబీర కృతమాల ♦ శాల్మలీ పూగ - నింబ మధూకతరు♦ నేమికందరాళి
సురతరుమలయజ♦ చూతహింతాల - తరువు లాదగు బహు ♦ తరువులు గలిగి
వాసికెక్కు చిగుళ్ల ♦ వర్ణముల్ గలిగి - ప్రసవంబులను మంచి♦ పక్వఫలములను
తరువులఁ బొదలు చి♦త్తరువులో యనఁగ - విరివి పెంపొందు నా♦విపినమార్గమున

సరోవర వర్ణనము

పుండరీకానేక ♦ ఫుల్లనీలాబ్జ - షండ సంవర్తికా♦సారమకరంద
పానముల్ సేయుచు ♦ భ్రమరమిథునములు - నానందమున ఝుమ్మ♦ని మ్రోయు నందు
కేకీమరాళికా♦కీరకలకంఠ - కాకకోయష్టిక ♦ కాదంబములును
బకకుక్కుటాదులౌ ♦ బహువిహంగముల - సకలంకమై సదా♦నందమై పకి
జీవుల కెల్ల సం♦జీవనం బయ్యె - భువనముల్ రంజిల్ల ♦ భూరికాసార
వనములు భువనపా♦వనములో! యనఁగ - వనకేళి సల్పుచు ♦ వసుధేశ్వరుం.
పరివారములు గొల్వఁ ♦ బరువడి మెఱసి - యరుగంగ నరుగంగ ♦ నంత నక్కడను.

కావేరీ వర్ణనము

క్షిప్తతరంగముల్ ♦ చిందులువారఁ - గట్టినపురిఁ బట్టుఁ♦గాసెయుఁ గాఁగ
స్థిరకర్గం బగు మేటి♦తిరుపులు మేనఁ - బరఁగఁ దాల్చినచక్ర♦బటువులఁ గాఁగ
హార్షంబు దసర మృ♦ణాళజాలంబు - వరుస పీడిన జటా♦వళులునుఁ గాఁగ
బ్రణుతాబ్జదళము లా♦ఘరణముల్ గాఁగ - ఫణిఫణామణిగణ♦ప్రభలునుఁ గాఁగ
స్ఫుటతరరక్తాబ్జ♦ములు నెన్నఁబడిన - నిటలతటాంబకో♦త్కటవహ్ని గాఁగ
వెలినురుఁగులును వా♦విరి నెన్నఁబరఁగు - పలుచని నెఱపూతి ♦ భస్మంబు గాఁగ
ప్రస్ఫురన్మృదుజలము ♦ ప్రబలి యా ననఁగ - సరవిఁ గప్పిన కరి♦చర్మంబుఁ గాఁగ
రాకీర కలకంఠ ♦ రాజహంసాది - మూకలుఁ బూజించు ♦ మునులునుఁ గాఁగ
విరిదమ్మి కెందమ్మి ♦ విరు లర్థి నెన్న - విరివిఁ బూన్చు ప్రసాద♦విరులునుఁ గాఁగ
సలలితపద్మర♦సంబుఁ గ్రోలు - కలతుమ్మెదలు నీల♦కంఠముల్ గాఁగ.
బుద్బుదజాలంబు ♦ భువి నెన్న నలిమ - సద్భూతస్ఫటికాక్ష♦మాలికల్ గాఁగ
నది యొప్పెఁ విశ్వ♦నాథుండు ననఁగ - సదమలాత్మకుఁడు భూ♦జనవరేణ్యుండు.

కరికాళుఁడు కావేరీతీరమున విహరించుట

ఆవేల్పునదిఁ గాంచి ♦ హర్షాబ్ధిఁ దేలి - భావజ్ఞుఁ డానదిఁ ♦ బార్థివేశ్వరుఁడు
అర్థిమై గుణశీల ♦ యనుదేవి తాను - కీర్తికెక్కిన నిత్య♦క్రియ లొనరించి

ఈ త్తమాశ్వంబుల ♦ నొప్పుగా నెక్కి - న త్తరుణియుఁ దాను ♦ నవనీళ్వరుండు
వనకేళి సల్పుచు ♦ వావ్యాళియందుఁ - జనుచును నందు సం♦చారంబు సేయు
హరిశరభశంబర♦వారణగోకర్ణ - కరికులశార్దూల♦గండభేరుండ
ఘీంకారఘుర్ఘుర♦ఘీటఘీటోత్కీర్ణ - హుంకారరవముల నొప్పిదం బయ్యె
తలకొని చూడ వి♦స్తారంబుఁ బర్వి - యలరారుచున్నట్టి♦యావిపినమున
చోడావనీశుండు ♦ సుపతియుఁ దాను - వేడుక నెఱపుచు ♦ విడక తన్ గొల్చు
సేనలు నటుమీఁదఁ ♦ జనుదేర నంతఁ - గనకమయంపుఁ బ్రా♦కారమార్గములు
మణిమంటపంబుల ♦ మణిగోపురముల - గణనకెక్కిన వజ్ర♦గణక రాటముల
విలసితమహిమల ♦ విరివియై చాల - నలరారుచున్న శి♦వాలయముఁ గాంచి
సతిపతు లిద్ద ఱ♦చ్చట మహాదేవు - హితమతి భృత్యులై ♦ హిత మొనరించి
ఆదేవతారాధ్యు ♦ నఖిలైకగురుని - బాదుగా నాత్మలో♦పలఁ బ్రస్తుతించి
హర్షంబు దైవాఱ ♦ నాదంపతులును - విరివొంద నచ్చటు ♦ విహరింప నంత.

రాజు కావేరిమాహాత్మ్యమును గనుట

కోపన దుష్టయుఁ ♦ గుత్సితురాలు - పాపపుంజంబు ♦ పల్లాకిబీజంబు
అప్రతిష్ఠితురాలు ♦ నజ్ఞానశీల - విప్రునిసతి దుర్వి♦వేకిని యొకతె
అన్యపురుషునికిఁ దా ♦ ననురక్తి వలంచి - సన్నలచేఁ జిక్కిఁ ♦ జాలఁగఁ జొక్కి
రతిసుఖంబులఁదక్కి ♦ రచ్చల కెక్కి - మతిఁ దప్పి చాల దు♦ర్మతి కీడు కొప్పి
తనమిండగనితోఁ ♦ దా నిట్టు లనియె - ననుఁ "బాయకుండు మె♦న్నఁటికైన నేను
నినుఁ బాయఁజాలను ♦ నీకును నాకు - నొనగూర్చె దైవంబు ♦ నొప్పుగను. మఱియు
గద్దరిపురుషుఁ డొ♦క్కఁడ వానిఁ జంపి - ఇద్దఱ మొకచోటి ♦ కేగంగవలయు"
ననుచు వానికిఁ జెప్ప ♦ నాకీడుజనుఁడు - నొనగూర్చునామాట ♦ కొప్ప యి ట్లనియె:
"రతిసుఖంబుల ననుర క్తిఁ బుట్టించి - వితరణ నలయించి ♦ వే నిద్రఁ జనినఁ
గరవాలమున శిరము ♦ ఖండించి మించి - పరుగున నన్నుఁ ద♦ప్పక కూడినంత
నిద్దఱ మొకచోట ♦ కేగియుఁ జాల - నొద్దిక నుందము ♦ ఊవిదరో!" యనిన
విటుఁడు సెప్పినరీతి ♦ వేవేగ వినియుఁ - దటుకునఁ దనగృహాం♦తరమున కేగి
పనులఁ గావించి త♦ప్పక తనవిభుని - ఘనులెల్లఁ దీర్చి యా♦పాపాత్మురాలు!
రవి యస్తమించె తమి♦రం బంత మించెఁ - దవిలి నక్షత్రయూ♦థంబు దివి నిండె.
అపరిమితంబైన ♦ హాత్య నత్తించి - కపటాత్మురాలు చక్కఁనఁ ♦ దనయింటి
పన్పుపై విభునితోఁ ♦ బవ్వళించియును - దర్పకుకేళికా ♦ తనియించి వలువ
నోలఁగించి విభుని మ♦త్తునిఁ జేసి కూడి - యలయించె నంత ని♦ద్రావస్థఁ జెంది

తను మఱచి నిద్రించు♦తఱి నంత నెఱసి – తనకోక విభునిపా♦దంబులఁ బగిలి
రెసఁగొన్నఁ జూచి మేల్కాంచిగ♦రాఁ డివియఁ – బని యేమి యిందుకుఁ ♦ బంచాస్య మితనిఁ
ఖండించి పోవలువఁ ♦ బుచ్చుకోవలయు – కందువ నని ♦ పాపకర్మంబునకును
నోడక కరవాల ♦ మొకచేతఁ బట్టి – కీడుదుర్జనురాలుఁ♦ గినిసి యావిభుని
దలవెండ్రుకలఁ బట్టి ♦ రతితతియనుచు – తలఁద్రుంప బ్రహ్మహ♦త్యయుఁ బ్రకోపించె.
పట్టీన బ్రహ్మహత్య♦పట్టునఁ జేసి – పట్టాని ఖడ్గాన ♦ బ్రాహ్మణుశిరము
విడిచిన విడక వా♦విరి చేత నంటి – కడుఁ జిత్రమై యున్న ♦ కంప మిత్తించి
పాతకంబునఁ బట్టు♦వడి మిండగీని – రోత బీభత్సస్వ♦రూపంబుచేత
'కట్టుము కలువ యీ♦కటిమీఁద' ననుచు – పాటికాలెండెదఁ♦బట్టినవాఁడు
"కడుఁ గష్టంబు నఁ బొంది ♦ కళవళంబంది – గడగడ వడఁకుచు ♦ గదియఁగాఁ జేరి
తల కరవాలు హ♦స్తంబుల విడువు – మొలచినఁ గట్టుకు ♦ ముదితె నీ" కనుచు
నాయఘోరపురూపు ♦ నది చూడ నోడి – యాయెడ నిలువక ♦ యాపాతకుండు
వేఱుగ నుఱుకంగ ♦ వెంటఁ దా నంటి – యరుగుదెంచుచు నున్న ♦ యతివను జుఱితి
ద్రోహాత్మ పాపిష్ఠి ♦ దుర్మార్గురాలు – సాహసంబున విభునిఁ ♦ జంపిన తులువ
అతిఘోరరూపమున ♦ నరుగేరఁ జూచి – అతిభయాతురుఁ డయ్యె ♦ నంతంతఁ జేరి
దా వంతఁ బడక పా♦తకురాలు గూడి – భావింపరా నట్టి ♦ బలువైన కాన
నయిఁ జొచ్చి దప్పచే ♦ నలిగి నోరెండి – కమికెఁడు నీటికై ♦ కళవళం బంది
నదిఁ గానలేక భువ♦నంబులకొఱకు – నదరులపడి చాల ♦ నలసట నొంది
బలువైనయండల ♦ బొరకఁబులును – నేలమైవాలువు ♦ నింపారఁ జూచి
కోముల మస్తక♦ఖడ్గముల్ విడక – చరణంబులను నిసుము ♦ సరసరఁ దీసి
చెలమఁ గావించి చె♦చ్చెర వక్త్రమునను – జలములఁ గ్రోలి ♦ యచ్చటునుండి చనఁగ
కరకరి శబరుఁ డొ♦క్కరుఁడు హరిణములఁ, దఱిమిన వానిక్రో♦ధంబునఁ బడక
నురువడి వచ్చి ద♦వ్వులఁ జెలమఁ గాంచి – గరిమ నొక్కటి ద్రావ ♦ ఖడ్గంబు ద్రావతె.
కలసి యారెండవమృ♦గంబు ద్రావిననుఁ – గలహస్తమున మస్త♦కంబు ను జాటె
నట్టిపాతకురాలు ♦ ఆమిండగీని – పట్టుకోవచ్చి సా♦పంబున మాని
మొల వానిపైఁగల ♦ వలువఁ దాఁ దాల్చి – తెలకొని యిద్దఱం♦తటు పఱచ్చాయు
కరిగి రలసటు దీఱ ♦ నచ్చటు నున్నఁ – గరికాళిచోడభూ♦కాంతుఁ డద్దాని
తుద మొదల్ దెలిసి ప్ర♦స్తుతముగా నపుడు – నిదివారి రప్పించి ♦ యేర్పడఁగాను
తెలియంగవలె నని ♦ ధీయుక్తి మెఱసి – కులసతి యైన తన ♦ కులశీల తాను
మనసునఁ దలపోసి ♦ మక్కువ మెఱసి – పనుపడి వారిని ♦ బట్టి తెప్పించి
ఆదురాత్ముల పూర్వ ♦ మడిగిన వాఁడు – నిది యాక్రమం బని ♦ యొఱుఁగఁ జెప్పుటయు

విని మనుజేశుండు ♦ విస్మయం బంది - దనమంత్రివరులనుఁ ♦ దనప్రియసఖులఁ
గవుల విద్వాంసులఁ ♦ గరమర్థిఁ బిల్చి - యవనితలాధీశుఁ ♦ డప్పు డి ట్లనియె.—

కరికాలుఁడు కావేరిఁ గట్టుటకై మంత్రులతో ఆలోచించుట

పితునిఁ గూడియుఁ దన♦విభుని యీదుష్ట - కఠినచిత్తంబున ♦ ఖండించె నంత
శిర మొక్కచేతను ♦ ఛేదించినట్టి - కరవాల మొకచేతఁ ♦ గరకరిఁ బట్టు
విడువక తల నెరుల్ ♦ విడ దిగంబరము - తోడన విటు వెనుఁ♦ద్రొక్క వచ్చుచును
ఈకాననముఁ జొచ్చి ♦ ఈనదిఁ గాంచి - తాఁ గడు నోరెండఁ ♦ దప్పికఁ గలఁగి
కడచెడినీటికై ♦ కళవళం బంది - తడఁబడి యిట్టిట్టుఁ ♦ దారాడి యెచట
నుదకముల్ లేమిన్న ♦ నురువడి నపుడు - ఎదపడి యీచెంత ♦ కేతెంచి రెండు
కరముల మస్తక ♦ ఖడ్గముల్ విడక - చరణంబులను నిసుక ♦ సరసరఁ దివిసి
చెలమఁ గావించి యా♦సించి వక్త్రమున - జలములఁ గ్రోలి యా♦చ్చటనుండి చనఁగ
కరకరి శబరుఁ డొ♦క్కరుఁడు వేటాడి - హరిణముల్ దఱిమిన ♦ నవి క్రేళ్లు నుఱికి
నురువడి వచ్చి య♦య్యుదకముల్ గాంచి - గరిమ నొక్కటి త్రావ ♦ ఖడ్గంబు వ్రాలెం
కలసి యారెండవమృ♦గంబు ద్రావఁగను - కలహస్తమున మస్త♦కమ్ముఁ దా వ్రాలె.
ఈమహిమం బేమి ♦ యేర్పాటుగాను - ధీమంతులీ రాన♦తిం డని యనిన
విని వారు మిక్కిలి ♦ విస్మితు లగుచు - మనసునఁ దలపోసి ♦ మఱియు ని ట్లనిరి.

మంత్రుల విన్నపము

ఏమని చెప్పుదు ♦ మీమహామహిమ - స్వామికే తెలియదు మా♦చంద మంతయును
ఈనదిమహిమ తా ♦ నెన్న గోచరమె! - భూనాథ యీనదివి♦పుణ్యతోయములు
ఘనుడౌ కుంభోద్భవు♦ కారణమునను - ననఘాత్మ ధాత్రి నీ♦యంబు పూరంబు
పావనంబై జగ♦త్ప్రఖ్యాత మయ్యెఁ - గావేరి యనఁగ లో♦కంబుల వెలసె.
ఈపుణ్యనదిమహిమ ♦ నేర్పాటుగాను - ఏప్రునఁ గొనియాడ ♦ నెవ్వరివశము?
తనమాఁతుఁ గవయు దురి♦తంబుకై మునిఁగి - వనజసంభవుఁడు పా♦వనుఁ డయ్యె నిచట.
గురుపత్నిఁ గవయు దు♦ష్కృతము పో మునిఁగి-వరసుధాకరుఁడు పా♦వనుఁ డయ్యె దీన
మునిపత్నిఁ గవయు న♦ఘములు వాయ మునిఁగి-తనరనింద్రుఁడు కృతా♦ర్థతనొందె నిచట.
స్థిరత గా నట్టి స♦దీతీర మిదియు - వెరవొప్ప నెంచఁ గా♦వేరి సమంబు.
అది గాక శివుని య♦గార మిచ్చటను - సదయాత్మ శివుని యా♦శ్రమము సన్నిధిని
నణుమాత్రమంత పు♦ణ్యంబుఁ జేసినను - గణుతింపఁగా మేరు♦పర్వతం బంత
ఫలమిచ్చు బ్రహ్మాధి♦పతియైన శివుఁడు - నలరార నది యెట్టు ♦ లని యంటిరేని

అలరఁ ‘శుల్య’ ‘దీర్ఘ ♦ కాకాసి’ యనియు-వలనుగా ‘పంచశి ♦ వాశ్రయా’ యని పొ
పలలిత ‘సప్తక ♦ సంయుక్త’ యనియు - నెలమి ‘శివలోకే మ♦హేశ్వరి’ యనియుఁ
గావున శ్రుతులు నా♦గమములు మ్రోయు - దేవతారాధ్యుని ♦ దేవదేవు
నిలయంబునెదుటఁ బూ♦నిక నిమ్న మెఱసి - బలుదీర్ఘికారు లౌ ♦ బావులఁ ద్రవ్వఁ
దాను నిర్వదించడు ♦ తరములవారుఁ - బూని కైలాసమునఁ ♦ బూజ్యత నొందు.
కాలనైనను నేమి ♦ కరచున నేమి - శ్రీ లలరంగఁ జెలువఁ ♦ కేసినా రంగె.
చేసినదోషంబు ♦ చేసేతఁ బోవు - నీశివస్థాన♦మీపంబునందు
నేమనుష్యుండైన ♦ నేమృగంబైనఁ - గామించి వచ్చి యుద♦కముఁ ద్రావె నేని
....
చెలమ చేసిన మహిమఁ ♦ జెప్పంగఁ దరమె - ....
రతి “లావుకస్య వ♦రాహాస్య” యనఁగ - రతిచే ‘మహిమకుంజ♦ర గా’ నఁగ
తలఁప “నుపకారేచ ♦ దాతార” యనఁగఁ - గల “పడేతే స్వర్గ ♦ గామిః” యనఁగ
మఱిఁ బక్షికీటకరి ♦ మహిప ప్రధాన - ధరణీశులకు ముక్తి ♦ ధాత్రిఁ జెంపొంద
నొకతటాకంబును నొగి నొక్కచోట - మక్కువఁ గావించు ♦ మాత్రాన వచ్చు
నందుల కివి సాక్షి ♦ యవనీతలేశ! - కందువ రెండుమృ♦గంబులు దాహ
మంది యాసలిలంబు♦లను గ్రోలినంత - బంధురంబగు వాత్యఁ ♦ బాయుట కింత
కరముల మస్తక♦ఖడ్గముల్ సాక్షి - ధరణీతలాధీశ! ♦ తగ నొప్పు వినుము:

తటాకము త్రవ్వ బ్రోత్సాహపఱచుట

ఇది శివస్థానంబు ♦ ఈస్థలంబునను - నది వెన్నఁ గలుగు పు♦ణ్యంబుల రా.
శివకరంబుగ నిచటఁ ♦ జేయుపుణ్యములు - చవిలి జాజులు ప్రసా♦దంబులైనటులు
పరికింప నీశ్వరా♦ర్పణముగా నిచట - గరిమఁ దటాకంబుఁ ♦ గావింపవయ్య
అనవిని భూనాథుఁ ♦ డావాక్యములకు - ననుమ సాహించి ♦ మఱియు నిట్లనియె.
పుణ్యపాపంబులుఁ ♦ బోరగు నియట్టి - మనుష్యలుత్తములుఁ కృ♦తార్థులు చక్క
నివి పుణ్య మని సేతు ♦ రపుణ్యములను - దవిలి పుణ్యములకుఁ ♦ దార్తలించుచును.
.... మొందిన♦కర్మంబు గలదు - అధికకర్మంబుల ♦ కైభవము పెత్తు.
భవములు పెక్కులు♦పాయముల్ గుణము - లవియు సిద్ధించును ♦ సాగుణంబులను
కోర్కమైఁ దనరి వ్యా♦కులతను నొందుఁ - దర్కింప వ్యాకుల♦త్వమున మోహంబు
నలరార సిద్ధించు ♦ నట్టిమోహమున - వలనొప్పఁగా మనసు ♦ వశతను బుట్టు
నట్టి మనోధీంద్రి♦యంబుల నొక్క - పట్టఁగా నశ్వత్థ♦పర్ణంబు క్రియను
జలియించు నిరతంబు ♦ చంచలత్వమున - నలర.............లమ్మ గాపన్న

ఫలములు దప్ప వే♦పద్ధతినైన - భవహేతుగుణపుణ్య♦...............వియె
శివుఁ గొల్చి చేసిన ♦ చేత లన్నియును - శివుని కర్పించు............ములు
నటుగాన పాపపు♦ణ్యము లవి యేల - నిటలాక్షుభక్తులు ♦ నిలుకడఁ దెలిసి
భావించి యిది శివా♦ర్పణబుద్ధిఁ జేసి - కావేరికిని గట్టఁ ♦ గావింతు నిచట
అని చోడభూనాథుఁ ♦ డవిరళప్రీతి - మనమునఁ దలపోసి ♦ మఱియు నిట్లనియె.

కరికాలుఁడు సామంతులఁ బిల్వఁబంపుట

పరువడి నాయేలు♦బడియందుఁ గల్గు - దొరల నాయకులను ♦ దొరంపుఁ బ్రజలఁ
బగమపుణ్యాత్ములఁ బ్రతిభ♦ధర్మార్థ - పరులను గ్రామాధి♦పతులను నంగ
లాటమాళవ♦లాటకర్ణాట - భోట కళింగకాం♦భోజాదిరాష్ట్ర
పతులఁ సహాయుల్లఁ ♦ బరఁగ రప్పించి - హితబుద్ధిఁ బనిగొందు ♦ నిదియును గాక,
చెప్పన్న దేశములఁ ♦ జెప్పంగఁ బరఁగు - నప్పరులకు నీవు ♦ లొప్పగాఁ బంపి
రప్పించి పనిగొందు ♦ రాజసంబునను - తప్పక సేతు నీ♦ధర్మకార్యంబు
కులగండకుల నిల్పి ♦ కొని లోహకారి - కుల సనాతంబుగఁ ♦ గొమరు దీపింప
రప్పింతు నే నను♦రాగంబు మెఱయ - నప్పరమాత్ముని ♦ యానతిం జేసి
అని చోడభూనాథుఁ ♦ డప్పు డూహించి - తననిజభృత్యులఁ ♦ దండతండముగ
ననురక్తి రప్పించి ♦ యప్పు డిట్లనియె.......................................

....
స్థిరకీర్తి చెప్పన్న♦దేశాధిపతుల - నరుదెంద నేతెంచుఁ ♦ డని లేఖ లంప
నాలు చోడభూ♦వరు నాజ్ఞ నేగి - ధరణీపతుల ను♦ద్దండత మెఱసి

కరికాలు నాజ్ఞచే రాజులు వచ్చుట

నక్షత్ర చోడభూ♦రమణుని యాజ్ఞ - సమ్మతి ధరియించి ♦ చనుదెంచువారుఁ
పరువునఁ గొంద ఱు♦ప్పుతలకై యేగి - ఇసుకొండఁ గట్టనంబు ♦ లిచ్చి రమ్మనిన
మునుకొని పాతాళ♦ములు ముట్టఁ ద్రవ్వి - ఘనమృత్తికలఁ దివిసి ♦ గగనంబు ముట్ట
గట్టిలఁ బర్వతా♦కారంబు గాగ - బట్టుగా నేయు న♦ప్పరులును జాల
దిక్కు దిక్కులనుండి♦..........వారు - ....
కలయఁ బాషాణభే♦దులు లోహకారు - లిలనాథునాజ్ఞల ♦ నేతెంచువారు
గమిగూడి చోడభూ♦కాంతుఁ గాంచినను - ప్రమదంబుతోడ న♦ప్పార్థివేశ్వరుఁడు
పనులవారలఁ గూర్చి ♦ పనులఁ గొనుపట్టి - పనులవారల నధి♦పతులఁగాఁ జేసి
గ్రామముల్ కట్నములు♦కర వర్తివృత్తి - భూములు లాభరణముల్ ♦ పూర్వాత నొసఁగి

మదనారిభక్తుఁ డా♦మహీపాలకుండు - ఇది శివార్పణముగా ♦ నీతటాకంబుఁ
గావింపు మనుఁడుఁ బ్ర♦ఖ్యాతితో మెఱసి - భూవలయేశుండు ♦ పూనినయంత.
వావిరి నట్టి భూ♦వరుని దివ్యాజ్ఞ - కావునఁ దలమోచి ♦ ఘనతటాకంబుఁ
బాయుగఁ బెక్కు ను♦పాయములచేత - వేయు సామర్థ్యంపు ♦ విధ మెట్టి దనిన.

కావేరికిఁ గట్టఁ గట్టుట

కరమర్థిఁ జేయెత్తి ♦ గడ్డపాఱలను - వరభుజబలమున ♦ వడి నెగురవైచి
వడి భూమి గర్జిల్ల ♦ వదిఁ గాడవైచి - బెడిదముగ............లా దివిచి
పాఱలఁ జిమ్మించి ♦ పరువడి మించి - పూరంబుగాఁ దట్ట♦పుటికలయందు
నించఁగఁ గొందఱు ♦ నిల్చి పై వంచి - కొంచక తలలపైఁ ♦ గొని యెత్తువారు
అడుగడుగులకు నంచె ♦ లందిచ్చువారు - నుడుగక కట్టల♦ నొగిఁ బోయువారుఁ
దెలిఁగొప్ప ఛప్పన్న♦దేశాధిపతులుఁ - గరికాళచోడభూ♦వరు నాజ్ఞ మెఱసి
కరితురగాంబోళి♦కలరథంబులను - బలు తెంచి యాసార్వ♦భౌముని గాంచి
ఘనతటాకముఁ గట్ట♦గాను నుత్తములఁ - బరిచారకుల నిచ్చి ♦ పంపించి కొనియుఁ
జనుచుండు రాజులుఁ ♦ జనుదెంచునట్టి - మనుజవల్లభులును♦...... ..దెంచి .
మెప్పైన కానెల ♦ మేటియుప్పరల - నొప్పించి రాష్ట్రముల♦.........వారు
తనయేలుపట్టణాం♦తరములఁ గలుగు - జనులను రాష్ట్రంపు♦జనులు నింటింటి
వారునుఁ దమతమ♦వంతు నిత్యంబుఁ - గూరిమిఁ దప్పక ♦ కొదవఁ గానీక
కావేరినదిఁ గట్టఁ♦గా వచ్చువారు - భావింపఁ జోడభూ♦పాలునియాజ్ఞ
నెక్కుడఁ జూచిన ♦ నక్కజంబుగను - పెక్కు కోలములఁ బెట్టి♦ పెం పెక్కు లోవ
వారలు రాత్రిబ♦వళ్లును లేక - ప్రారంభమున గడ్డ♦పాఱలు నెలఁగ
పాఱలు చేసి ర♦పారంబుగాను - నారూఢముగ నిన్ని♦యన్నియు నాక.
ఘనముగా మును ద్రవ్వ♦గడ్డపాఱలకు - మొనలు రాఁజూచుచు♦మునుపటి నెలఁగ
పాఱలకును మట్లుఁ♦ బాదు సేయుచును - బేరైన పాషాణ♦భేదుల కుక్కు
మొనలు గాపింపుచు ♦ మోసులపనుల - నలవడఁ జేయు క♦మ్మరు లపారముగఁ
గొండలఁ గ్రియను మా♦ర్కొనియున్న గుండ్లు - ఖండించి చిలుపలు♦గాఁ జేయువారు
మించి శకటంబుల♦మీఁదను శిలలు - కొంచువచ్చెడివారుఁ ♦ గొమరుకీపింప
రమణ నెన్నఁగఁ గొండ♦రాలను మీటి - కరమర్థిఁ దూములఁ ♦ గట్టెడివారు
మునుకొని పాతాళ♦మును గాఁడి పాఱఁ - దనరఁ గోవులఁ బట్టి ♦ త్రవ్వెడివారు
ఘనసముద్రపుఁ దరంగ♦గంబులకంటెఁ - బెనిగొని గంగలో♦పలి నిసుముకంటె
ననురక్తి గణితంబు ♦ కగ్గలంబైన - ఇనుపదుద్దెలమీఁద ♦ నిండ్లమీఁదటను

పూ..................♦ పుటికలతోను - మానుగాఁ దెచ్చు మృ♦ణ్మయ భాండములను
గట్టి...............♦ కాళంబు ముట్టఁ - గట్టిమీఁదనురాసి ♦ గాఁ బోయువారు
ఆకట్టు పఱపు శి♦లామయముగాను - కట్టు గట్టుగ దెట్టెఁ ♦ గట్టెడివారు
నెల్లెడఁ జూచిన ♦ నెన్నిక మీఱ - నల్లలకణుకు ఉ♦న్నతముగా మెఱయు
బలువైన సున్నంపు ♦ బట్టీలుఁ జాల - నలి వెన్నఁదగిన సు♦న్నపు విసరురాళ్లు.
తరిఁదరి సప్తపా♦తాళములు ముట్ట - దరలక నలుగులుఁ ♦ ద్రవ్వెడివారు
ఖంగుఖంగున రాళ్లు ♦ ఖండించువారు - ముంగిలిధ్వనులు నిను♦ములు సాఁగ్రేయుం
పమ్మెటుధ్వనులు భూ♦స్థలి గాఁడినటుల - ప్రమ్మిన యా గడ్డ♦పాఱల నవము
రమ్మనువారును ♦ పొమ్మనువారు - తెమ్మనువారును ♦ గొమ్మనువారు
ఈర్మెడ నాలసెం ♦ బేటికిఁ బనులు - చేయుఁడు చేయుఁ డని ♦ చెప్పెడివారు
చేసెడివారినిఁ ♦ జేయనివారిఁ - జూచి యెఱుంగరు ♦ చోద్య మనువారు
వేత్రిపరంపర ♦ వేర్వేఱ గూడి - చిత్రముగాఁ బనుల్ ♦ చేయించువారు
నామహామహుఁడైన ♦ యవనిపాలకుఁడు - కామారిభక్తుండుఁ ♦ గలువజయుండు
నక్కడఁ బ్రమథాల♦యం బను పురము - నక్కావఁ గావించి ♦ మన్ననల మించి.

సిరికాళుఁడు కావేరికట్టఁ గాంచుట

తనదేవియును దాను ♦ దాత్పర్యలీలఁ - జన నిజమందిరాం♦తరమున నుండి
కరమర్థి లింగజం♦గమములఁ గొల్చి - పరమప్రసాదసం♦పద నోలలాడి
వారి యానతి వడసి ♦ వసుధేశ్వరుండుఁ - గూరిమిఁ దనదేవి ♦ గూడి యేతేఱ
వరవజ్రమౌక్తిక ♦ వ్రజమయంబులను - బరఁగిన ధవళాత♦పత్రములతోను
వరకీర్తివంటి పా♦వనమూర్తి యనఁగ - సరిలేని వృషభధ్వ♦జంబులతోను
కరమర్థి నుభయభా♦గంబుల నేది - రమణ నొప్పెడు చా♦మరంబులతోను
కరిరథఘటతురం♦గంబులు మెఱసి........................
విహితంబుగాఁ ♦ గొల్చి వినయులై వచ్చు - మహినొప్పు రాజకు♦మారులతోడఁ
దవిలియుఁ బసిఁడిబె♦త్తంబులతోడ - రవదూలు వేత్రప♦రంపరల తోడ
"స్వస్తి! కుశలమస్తు ♦ జయతు చిరాయు - రస్తు" మీ కను భట♦వ్రాతంబుతోడ
గుభులుగుభుల్ సది♦క్కులు పిక్కటిల్ల - నభమందు భేరీని♦నాదంబు తోడ.
మంత్రులు హితులు సా♦మంతపరివార - తంత్రంబు గొలువ ను♦ద్దండత మెఱసి
వరగజా♦రూఢుఁడై వసుధేశ్వరుండు - నరువడి నేతెంచి ♦ ప్రఖ్యాతి మించి
కట్ట నొప్పుగ నెక్కి ♦ ఘనత పెంపెక్క - గట్టగట్టెడి యా ప్ర♦కారంబుఁ జూచి
మదిలోన వెఱఁగంది ♦ మానవేశ్వరుఁడు - ఇది శివార్పణ♦మని హితబుద్ధిఁ దలఁచి

పనులవారలకుఁ దె♦ప్పలు తెలునట్లు – ధనధాన్యవస్త్ర వా♦హనముల నొసఁగి
తనభృత్యవితతి నం♦తయును రప్పించి – అనురాగ మిగురొత్త ♦ నప్పు డిట్లనియె.
రమణ నీధాత్రిపై ♦ రాజులలోనఁ – గ్రమ మెప్ప నీతటా♦కంబునుఁ గట్టి
రాక తిరుగఁబడిన♦ రాజులుఁ గలరె? – ప్రాకటంబుగ వినఁ♦బడఁ జెప్పుఁ డనిన
ధీయుక్తి మెఱసి ప్రా♦ర్థింపుచు నపుడు – ఆయన భృత్యులు ♦ నంద ఱిట్లనిరి.

భాస్కరచోడునికథ ప్రారంభము

"మీయాజ్ఞఁ దలమోసి ♦ మేదినీశ్వరులుఁ – బాయక తోడితేఁ ♦ బనివినివచ్చి
నారు కొందఱు వచ్చి♦నారయు మేము – వారక మాదగు ♦ వాక్యముల్ వినఁడు.
దేవరదివ్యాజ్ఞ ♦ దేశాధిపతులు – వావిరిఁ జేకొని ♦ వచ్చి రందఱును.
కర మర్థి వినఁడు భా♦స్కరచోడనృపతి – ధర వెలయ లోకబాం♦ధవునకు నిత్య
పసిఁడిపళ్లెరములఁ ♦ బండ్రెండువేల – రసికతఁ గావించి ♦ రసరసాన్నములు
నెసఁగంగ పసిఁడిప♦ళ్లెములను నింపి – యసలార సూర్యుని♦కై నివేదించి
జాముప్రొద్దెక్క భా♦స్కరుఁడు రాఁగనియుఁ – గామించి యంతభా♦స్కరచోడనృపతి
నాపద్మబాంధవు ♦ నలరఁ బ్రార్థించి – ఏపున పళ్లెరా ♦ లెగవైచినంత
ఆపంద నట్టిప♦ళ్లెరములు నొసర – సరసిజాప్తునియెదుటఁ ♦ జక్కఁగా నిలువ
నాసువర్ణపుఁబాత్ర ♦ లందులఁ గలుగు – రసరసాన్నంబులు ♦ రమణ నర్పింప
నాసూర్యుఁడును వాని ♦ నలరి కైకొన్న – వాసిగా భూనాథు ♦ వద్ది కేతెంచు.
అనుదినం బీరీతి ♦ నవనీశ్వరుండు – పనిగొని భాస్కరో♦పాసనఁ జేసి
ఘనరాజసంబున ♦ గర్వంబునొంది – మనుజేశు నెడల మా♦ఱ్మసలి యున్నాఁడు"
అనవిని భూనాథుఁ ♦ డతులకోపమున – తనదుభృత్యులతోడఁ ♦ దానిట్టులనియె
భాస్కరచోడుని ♦ పౌరుషం బడఁచి తి – రస్కారముగఁ జేయ ♦ రయమున మీరు
ఈమాటు చని యిచటి ♦ కేతెంచుమనుఁడు – కామిడంబున రాక ♦ కారులాడినను
ఆరవి యుదయాద్రి ♦ నటు నందులోన – వారక నేతేర ♦ వలయు ననుఁడు
ఆరాజు పంపిన ♦ యన్నపానముల – నారగింపకుఁ డని ♦ యపుడు మాయానఁ
బెట్టుఁడు. అన్నృపతి ♦ భీకరం బెంతొ – గట్టిగా మీకును ♦ గనుపించునదియు
ననుచు చారుల ♦ నచటి కనిపినఁ బోయి – మనుజవల్లభుని ♦ సమ్మతి నిట్టు లనిరి.
"జననాథ! మీయట్టి ♦ జననాయకులనుఁ – జనుదెంచినట్టి యా♦సార్వభౌమునకు
పరిచారకంబులఁ ♦ బలసియున్నారు – చనుదెమ్ము నీకింత ♦ సాహసంబేల?"—
అనవిని రాజు ని♦ట్లనియె వారలతోఁ – బనిగొను రాష్ట్రాధి♦పతి నేన యయ్యు
వెలయ సూర్యునితోడి ♦ విశ్వాసగరిమ – గలవాఁడనయ్యు వి♦ఖ్యాతసన్మహిమ

జాలిగొయిఁజాలని ♦ జగదీశుఁడు గలఁడె – ఈలోకమున కిది ♦ యెన్నిక గాదె
తపసాంశిరాజును ♦ తనకు నన్నిట్టి – పనులకు రమ్మనఁ ♦ బౌరుషం బెంత?
రాను పొమ్మనుచు వై ♦ రంబునుఁజేసి – పోనాఁడె నంత నే ♦ పున మాఱు మలసి
కరికాళచోడభూ ♦ వరభృత్యవితతి – మఱునాఁడు రవ్యుదయ ♦ మహీధరం బెక్క-
నరుదొంద సహస్రకిర ♦ ణావళిఁ దనరి – కరమర్థి నేతేరఁ ♦ గా నిట్టు లనిరి.
“పసిఁడిపళ్లెరముల ♦ భాస్కరుఁ డంపు – రసరసాన్నముల ♦ పూరముఁ గొంటివేని
సరసీరుహాప్త భా ♦ స్వరదిననాథ – కరికాళచోడభూ ♦ వరు నాన నీకు ”
అని యానఁబెట్టిన ♦ నంతలోపలను – మనుజేశ్వరుఁడును నియ ♦ మముఁ దప్పకుండ
నాదిత్యుఁ బ్రార్థించి ♦ యర్ఘ్యపాద్యాదు – లాదట సమకూర్చి ♦ యత్యంతప్రీతి
గసరసాన్నంబులు ♦ రాజితమహిమఁ – బసిఁడిపళ్లెరములఁ ♦ బంపినయంత.
భానుండు పరమస ♦ ద్భక్తులయొక్క – ఆనకు మీఱిన ♦ నది తప్పు మున్ను
శివుని యాజ్ఞకుఁ దప్పి ♦ చేసినక్రతువు – గావ వచ్చిన దేవ ♦ గణముల నెల్ల
నొక్క గణాధ్యక్షుఁడు ♦ ఉక్కడంగించి – చక్కఁగాఁ జేసిన ♦ చందంబు నెఱిఁగి
యాన సేయకయున్న ♦ నది తప్పు నాకు – మానుగా ననుచు స ♦ మ్మహిపాలకుండు.
పంపిన యాపసిఁడి ♦ పళ్లెంబులను – నింపు మీఱినయట్టి ♦ యిష్టాన్నపాన
ముల దృష్టిఁబెట్టక ♦ ముట్టక చనిన – నలరఁ గనకపుఁబాత్ర ♦ లాకాశవీథి
తెరలియు నట్టె భూ ♦ స్థలి వ్రాలె నంత – ధరణీశ్వరుఁడు పరి ♦ తాపంబు నొందె
కటకటా! నేఁడేమి ♦ క్రమమున మఱియు – హాతముఁ జేయుచు నిట్టు ♦ లన్నపానములఁ
జెల్లింపఁడయ్యె నేఁ ♦ జేసినయట్టి – కల్ల యేమియొ నాకుఁ ♦ గానంగరాదు.
కర్మసాక్షివి నీవు ♦ గరిమ నేఁ జేయు – కర్మంబు లేమి ని ♦ క్కము నీవె సాక్షి
నానేరములు దెలిపి ♦ ననుఁ బ్రీతి నిలిపి – పూని రక్షింపు మో ♦ బుధజనాధార !
నను నెగ్గుసేయక ♦ నెమ్మి నేఁజేయు – ఘనముఁ జేకొనుమయ్య ♦ కమలబాంధవుఁడ!
గసరసాన్నంబులు ♦ రసనమై నించి – పసిఁడిపళ్లెంబులఁ ♦ బండ్రెండు వేలు
నిత్యనియమంబుగ ♦ నే ననుపునంతఁ – బ్రత్యక్షముగను న ♦ ర్పణఁజేసి నాఁడు
నేమంబుఁ జెల్లించి ♦ నిఖిలైకనాథ – ఈమేఱ దప్పించు ♦ టిది నీకు ఘనమె ?
కమలబాంధవ యహ ♦ స్కర జగచ్చక్షు – మముఁ గటాక్షించు నే ♦ మంబు నొనగూర్చు
మను మటఁ బ్రార్థనఁజేయ ♦ నబ్జబాంధవుఁడు – మనుజేశుతోఁడ స ♦ మ్మతి నిట్టుఁ బలికె.
“జగమున సద్భక్తుండు ♦ పాపసంహారి – కరికాళచోడభూ ♦ వరుఁడాఁ గావేరిఁ
గట్టఁగట్టను నీట ♦ గంగలఁ గలుగుఁ – బట్టుపరాజులఁ ♦ బట్టి తెప్పించె
కట్టఁ బట్టుగఁ గట్టఁ ♦ గా నంపకముఁ – బెట్టియు నాచహా ♦ పృథ్వీశుచేత
నంపించుకొని కెళ్ల ♦ నవనీశ్వరులును – నింపుగా నపటి కీ ♦ వేగకయున్న

వాసిగా మిముఁ బిల్వ! ♦ వచ్చినవార - లాసార్వభౌముని ♦ నాజ్ఞఁ బెట్టినను
నిలనాథ! నీ వంపు ని ♦ ష్ఠాన్నపాన - ములఁ గొనరాదు అ ♦ ముక్కంటిభక్తి
నాన విడిచినవెనుక ♦ యవనీతలేశ - ఏ నేరములు లేవు ♦ ఇది ప్రస్తుతంబు
అని ప్రభాకరుఁ డిట్టు ♦ లాడు వాక్యముల - వినుచు భాస్కరచోడ ♦ విభుఁడు గరిక
భూవరేంద్రుని నిజ ♦ భృత్యుల కనియె - "ఎవరు నీమాటల ♦ కెదు రుత్తరంబు
నీయ సమర్థులు ♦ నీక మేఁటిఁ దప్ప - నయ్యెడ కేతెంతు ♦ నానవహోమహుఁడు
చెప్పిన కార్యంబుఁ ♦ జేయుచు నుందు - తప్ప నానియమంబుఁ ♦ దప్ప గాదండ
ననురక్తి నే నంపు ♦ నన్నపానములు - గొనఁగ మీయానఁ జే ♦ కొని ప్రభాకరుని
మానుగా మీదు సం ♦ ప్రమతిఁ బెట్టినట్టి - యానను విడుఁడు ప్రి ♦ యంబున ననుచు
నానను విడిపించి ♦ యనురక్తి మించి - యానీరజాప్తుని ♦ కానందలీల
నెలమి మునుపటిరీతి ♦ నిష్టాన్నపాన - ముల నొసఁగుచుఁ బ్రియ ♦ మునఁ బొ[illegible] కాడఁ
గరికాళచోడ భూ ♦ కాంతుసన్నిధికి - నరుదెంచి సద్భక్తిఁ ♦ డ[illegible] రాజుఁ [illegible]ంచి
కొమరొప్పఁ బరిచార ♦ కులనుఁ గావేరి - సమతీరఁగా గట్టఁ ♦ జాలినవార
తండతండముల న ♦ ద్దండత నొసఁగి - మండలాధిపుఁ డా ♦ మహీపతిచేత
వరరత్నభూషణా ♦ వళులఁ జేకొనియు - మురియుచుఁ దనరాజ్య ♦ మున కేగె నంత.

ముక్కంటిచోడుని కథ

శివభక్తినిరతుండు ♦ శీలవ్రతుండు - భవపాశరహితుండు ♦ భక్తమాన్యుండు
కరికాళచోడభూ ♦ వరుఁ డొక్కనాఁడు - కర మర్థి తన నిజా ♦ గారమున నుండి
చతురంగబలములు ♦ సమ్మతిఁ గొలువఁ - బ్రతిభతో నేతెంచి ♦ పార్థివేశ్వరుఁడు
కట్ట నొప్పఁగ నెక్కి ♦ ఘనలి వెంపెక్కఁ - గట్టఁ దదున్నతా ♦ కారంబు నిడుపు
ధరఁ జక్రవాళప ♦ ర్వతముఁ బోలి - ఇరవొందఁ దుది మొద ♦ లిది యనరాక
ఎక్కడఁ జూచిన ♦ నక్కజంబైనను - లెక్క కగ్గలమయి ♦ మిక్కిలి పనుల
నేయు వారలఁ జూచి ♦ క్షితితలాధిపుఁడు - ....ఐ ♦ భ్రాంతి నున్నంత.
అనురక్తముగ తన ♦ సేనానిఁ జేసి - మనుజేశ్వరులఁ బిల్వఁ ♦ బనిచిన వారు
పరువడి రాష్ట్రాధి ♦ పతుల రమ్మనినఁ - గరికాళచోడభూ ♦ వరు నాన మెఱసి
రాజు లేతేర నా ♦ రాజుల లోన - రాజిల్లు ముక్కంటి ♦ రాజచోడుండు
తనప్రతాపము మించ ♦ తా ధిక్కరించి - కొనకొని యున్నాఁడు ♦ కుశలంబు గాను

ముక్కంటిచోడుని జన్మవృత్తాంతము

శివునికుమారుండు ♦ శివుని భృత్యుండు - నవిరళభక్తిసా ♦ మ్రాజ్యవిభవుండు
నట్టిచోడుఁడు కాళ ♦ హస్తిలోపలను - పట్టణస్త్రీలు సం ♦ భ్రమముతో వచ్చి

బ్రహ్మాధిపతి యా• బ్రహ్మస్వరూపు – జాహ్నవీధవుని సం• స్తవములఁ జేసి
శిర మొప్పఁ గాంతలు • కడు వేడ్కతోడ – పరమపావనుని శివ• పరునిఁ బూజించి
ఇష్టార్థసిద్ధుల • నిమ్ముగాఁ గనియు – శిష్టవర్తనచేతఁ • జెలఁగుచునుండి
అంజలిఁ బట్టిన • నపుడు పూజార్లు – కంజదళాక్షుల • కరపద్మములను
బూని ప్రసాదంబుఁ • బొసఁగఁ బెట్టినను – ఆ నళినాక్షులు • నందఱుఁ గూడి
తమ మఱఁదలిఁ జూచి • తరళాక్షు లనిరి – కొమరొప్ప నీచిన్ని • కోమలి కిపుడు
గమనమై పుత్రుని • రక్షించితేని – ....
ఈ దేవదేవుని • కిభచర్మధరున – కా దివ్యదేవున • కత్యంతప్రీతి
జలములఁ బట్టెదు • చక్కఁగాఁ దెచ్చి – విలసిల్ల దీపముల్ • వెలిఁగింతు మనుచు
నపుడు పూజార్లచే • నా ప్రసాదంబు – చపలాక్షి కిప్పించి • సాగుచుఁ జనిరి.
అతివకు గర్భము • నా ప్రసాదమున – ప్రతిదివసంబును • ప్రబలఁగాఁ బెచ్చె
అటి సహోదరులు బాం•ధవులును గూడి – ఎల్లవారలు నెఱిఁగి • రద్భుత మంద
చెల్లఁబో! ఇది యేమి• చిత్రంబో! అంచుఁ – దల్లియుఁ దండ్రియుఁ • దరుణి నడుగదము
అని మనస్సునఁ గూడి• యనుమానహృదయ – మున బాలికను • బిల్చి ముదమున ననిరి
"బాలవు నీవు గ•ర్భంబు గల్గుటయుఁ – జాల ననుమానమౌ • నడి గనుపించె
వాసనగల పాల•వంటి వంశమున – వాసన దప్పె నీ•వలన నిట్లుండ-
నేమి సేయుదు మింక • నెవరి నేమందు – మేమని యుత్తరం • బీనోపు చెప్పుము!"
అని యిట్లు తమబిడ్డ • నడిగినఁ బాలికను జెప్పె తలిదండ్రి • కట్టెదు రిట్లు.
అరుదెంచఁగా కాళ•హస్తీశ్వరుని – దర్శనంబునకు ము•త్తైదువస్త్రీలు
పెక్కండ్రు నేఁగి సం•ప్రీతి నర్చించి – ఒక్కమనస్సున • నొగిఁ బ్రసాదంబుఁ
జేకొనునపుడు నేఁ • జెయిఁ జాపు నంత – నంకతో మావదిన • లందఱుఁ గూడి
వారుఁ బుత్రుండైన • నాఁ డర్థి మెఱసి – ఏను బట్టెదు నిర్ణ • శుభచరిత్రునకు
నెట్టనఁ దెచ్చి పూ•నికను దీపములఁ – బెట్టుదుమని చాలఁ • బ్రియపూర్వకముగ
నన్ను హాస్యముఁ జేసి • నంబులచేత – నంటిటు దత్ప్రసా•దంబుఁ బెట్టించి
రది మొదలుగ గర్భ•మగుట నిశ్చయము – ఇది నమ్మకుంటిరే • నీశుఁడే సాక్షి
కపటంబునను నేను • గల్పించుకొనను – నా వాదమున నిజా•చారంబు నెనును
శివుపై లోకపా•టే యుం గాదు – గాముని చదయించు • గ్రాహుండె నని
ఆశరథమూర్తి క•టాక్షింపవలసి – వాసిగా ... పే•వా పరనిశని
మిక్కిలి జగమున • మేటి నోనఁ బరఁగి – ముక్కంటి గలుగు గల • మూర్తియై పుట్టు
అని తలిదండ్రుల • కెను ... – ... ంతే • వారును పొద మండి
పరితాప మొందక • ... – ... • ...

నవచోళ చరిత్రము

తొమ్మిది నెలలుఁ బ్ర♦స్తుతముగా నిండ - సమ్మతి నుదయించె ♦ సత్పుత్రుఁ డొకఁడు
సవిశేషముగఁ ద్రిలో♦చనములఁ గలిగి - భువి నుద్భవించిన ♦ పూజ్యచరిత్రుఁ
బాలునిఁ ద్రిభువన♦పాలుఁడో యనఁగ ♦ బాలుని గని తల్లి ♦ ప్రఖ్యాతమహిమ
ప్రతిభలఁ జేకూరి ♦ పరమహర్షమున - సుతునిఁ బ్రస్తుతులఁ బెం♦చుచు నుండుతఱిని
సరవి దివసంబు వ♦ర్ధముగ నీడేర్చి - కరమర్థిఁ బుత్రుని ♦ ఘనునిఁగాఁ జేయ,
బుద్ధికుశలత నొంది ♦ పుత్రుండు తల్లి - యొద్దకు నేతెంచి ♦ యొనర నిట్లనియెఁ.
తండ్రి యెచ్చోటఁ గలఁడు ♦ తెల్పి నీవు - తండ్రులు లేకట్టి ♦ తనయు లున్నారె!
ఆనతి యిమ్మన్న ♦ నంబుజనేత్ర - ఆనందమున సుతుని ♦ కప్పు డిట్లనియె
అనఘాత్మ బాల్యమున ♦ నాటలాడు మను - చని కాళహస్తిఈ♦శ్వరుని దివ్యప్ర
సాదంబు వడసిన ♦ జయమున నా ప్ర - సాదంబు నీవె యై ♦ సమకూరినావు
కావున నీకు నీ♦కారణంబునకు - దేవదేవుఁడు మహా♦దేవుఁడైనట్టి
శ్రీకాళహస్తి ♦ చిదాకాశమూర్తి - లోకైక జనకుండు ♦ నిఖిలంబు నెఱుఁగు
నని యానతిచ్చిన ♦ నాకుమారుండు - ననురక్తి శ్రీకాళ♦హస్తి ఈశ్వరుఁడె
తనజనకుఁ డని ప్రియ♦త్వంబున నేగి - వినమితాంగుఁడు నయి ♦ విభున కిట్లనియెఁ.

ముక్కంటిచోడుఁ డీశ్వరు నుతించుట

దేవ మహాదేవ ♦ దేవతారాధ్య! - భావజసంహార ♦ భక్తమందార!
మహితజగన్నాథ! ♦ మత్ప్రాణనాథ - యహిరాజ ♦ కేయూర కాంచితాకార
నీప్రసాదంబున ♦ నేను జనించి - భూపదమున నిట్టు ♦ పూజ్యత లేక
మహనీయ నే మనుజ ♦ మాత్రతతోడ - సహజమా చరియింప ♦ సదయాత్మ యనుచు
బహువిధోపాయములఁ ♦ బ్రస్తుతిఁ జేసి - మహి నెన్ని యాశని ♦ బ్రాహ్మణులఁ బూజించి
త్రికరణం బొక్కటై ♦ ధీయుక్తి మెఱసి - అకలంకమున వేఁడ ♦ నమ్మహాత్ముండు
కరుణాకటాక్షవీ♦క్షణమునఁ జాల - వరదుఁడై యాశివ్య♦వరునకు నపుడు
రమణ నెన్నఁగ నవా♦గంబైనధనము - బ్రచురంబుతో నొసఁగి ♦ పట్టణం బచటఁ
గావించి వేవేగ ♦ ఘనకీర్తి మించి - భావింప కరిరథ♦భటతురంగములు
కలిగియు రాష్ట్రాధి♦కారంబుతోను - వెలసితకీర్తిచే ♦ వెలయు తీ వనుచు
అర్థార్థిసఖుఁడైన ♦ యామహామహుఁడు - స్వర్ణంబు నొసఁగిన ♦ యట్టి ముక్కంటి
చోడరాయఁడు మహా♦శోభితమహిమ - తోడను బరమసం♦తోషాబ్ధిఁ దేలి
కోటలకొమ్మలఁ ♦ గోపురంబుల క-వాటముల నట్టిళ్ళ ♦ వైభవం బలర
వాడలమేడల ♦ వలనుగా నుపరి - మేడలు గలయట్టి ♦ పేటపట్టణముఁ
గావించి భూములు ♦ గలయ సాధించి - దేవదేవుని మహా♦దేవు కృప వడసి

ప్రవిమలభక్తి సం•పన్నత్వముగనుఁ - గువలయాధీశుఁడై • కొమరొప్పుచుండె
తక్కిననరాజులు • తన్నుఁ బ్రార్థింప - ముక్కంటిచోడుఁ డి•మ్ముగ నుండె నంత

ముక్కంటిచోడుని కావేరికట్ట గట్టుటకు రమ్మనుట

కరికాళచోడభూ•వరు నిజభృత్య - వరులు సేతెంచి యా•వసుధీశుఁ గాంచి
కావేరిగట్టను • కరికాళచోడ - భూవరశేఖరుండును • భూవర మిమ్ముఁ
జనుదెంచు మనుచు ని•చ్చటికిని మమ్ము - పనిచినవాఁడు నా•పార్థివేశ్వరుఁడు
చనుదెండు • మీయట్టి సాటిరాజులును - అనురక్తి సేతెంచి • యచట నున్నారు
అన విని ముక్కంటి • యాచోడరాజు - మనమునఁ గ్రోధించి • మఱియు నిట్లనియె

ముక్కంటిచోడుని ప్రత్యుత్తరము

శర్వాని శ్రీపాద • జలజ షట్పదుఁడ - సర్వేశ్వరుండ నే • నూర్ధ్వలోచనుఁడ
నాకెదురేరి భూ•నాథులలోన - నాకరికాళచో•డావనీశుండుఁ
దన్నుఁ దా నెఱుఁగక • తనయింటపనికి - నన్ను రమ్మని పంపె • నా పరాక్రమము
మును విని యెఱుఁగఁడా? • ముక్కంటిచోడ - మనుజవల్లభుని • సామర్థ్య మిట్లను నె
పనుపుఁడు భృత్యుల • పని యేమిపనియొ - సుప్పించి మిమ్ములఁ • గోపింపరాదు
ఊరక పొమ్మన్న • నుచితంబు మెఱయ - నారాజవగు దూత • లప్పు డిట్లనిరి

దూతల సమాధానము

రుద్రుని మాఱట•రూపమో యనఁగ - భద్రమై వెలసిన • పట్టభద్రుండు
ఆమహామహిపాలు • నవిరళమహిమ - భూమిపాలురకు స•ఖ్యాతచరితంబు
ఆవనధికి సాటి•యై మెఱసి వారు - కావేరి నరికట్ట•గా నెట్టి దేవ
దానవమానవా•ధ్యక్షులకైన - .... కావేరి యతని
ఘనశక్తిమహిమచేఁ • గట్టువడెఁ గాక - మునుకొని యారాజ•ముఖ్యుని కీర్తి
వనజభవాదులు • వర్ణింపలేరు - మనుజేశ యతనితో • మత్సరం బేల?
శివభక్తుఁ డతఁడు సు•స్థిరయుక్తుఁ డతఁడు - నవనిరాజుల కెల్ల • నాద్యుం డతండు
అతనియానతి వచ్చు • నతనికి మెచ్చు - నతనితో విరసంబు • నతినీరసంబు
ఇలనాథ నీ కేల యీ•మత్సరంబు - నలరారఁ జనుదెంచుఁ • డనిన భూవరుఁడు

దూతలను వెడలఁగొట్టుట

కోపంబునను బూని•కొని కరికాళ - భూపుని భృత్యులఁ • బొడవేది యపుడె
దూతలచేతను • ద్రోయించె నంత - నత్తఱివారును నా•భూమి వెడలి
చనుదెంచి కరికాళ•జననాథుఁ గాంచి - వినయంబుతో భృత్య•తతి యి ట్లనియె

నవ చోళ చరిత్రము

“అనఘ భూపతులు మీ♦యానతు లాని – చనుదెంచి రందఱు ♦ సమ్మతి మెఱసి
చూడఁగా ముక్కంటి♦చోడభూవరుఁడు – రాఁడు మీకెదురు గు♦ర్వాగి యిట్లనిరి
“ఉర్వీశ్వరుండ నే ♦ నుగ్రలోచనుఁడ – శర్వుని శ్రీపాద♦జలజసేవకుఁడ
నాకెదు రా ♦ జననాథు లందఱును – వీ కెఱుఁగరు పొందు ♦ వేవేగ యనుచు.
వేత్రులచే నమ్మ ♦ వెడలఁ ద్రోచినను – ధాత్రీశ వస్తి మిఁ♦త్రయు సిద్ధ మనినఁ
గావేరికట్టు శ్రీ♦కంఠునియాజ్ఞ – భూవలయేశు లి♦ప్పుడు వచ్చినారు
శివహితార్థంబుగాఁ ♦ జేసినచేతఁ – దవిలి నాకెదిరి యు♦త్తర ♦ మీయఁ దగునె?
ఎక్కువకన్ను శివుఁ ♦ డిచ్చినందులకు – నక్కటు రాక యెదు రాడుట ♦ కాదె
ఈగర్వ మించిన♦ నిది కాదటనుచు – శ్రీగౌరినాథుని ♦ చిత్తజాంతకుని
దేవతారాధ్యుని ♦ దేవదేవేశుఁ – గైవల్యనాథునిఁ ♦ గాలకంధరునిఁ
ప్రార్థించి ♦ ప్రత్యక్షపదముగాఁ బడసి – అర్థిమై సేవించి ♦ య[illegible]డి ట్లనియె

కరికాళు డీశ్వరున కాన వెట్టుట

“ముక్కంటిచోడునకు ♦ మురిపెంబుగాను – నెక్కువకన్ను నే ♦ నిచ్చుటఁజేసి
మాయాక్ష మీతి మా♦ర్మలసియున్నాఁడు – ధీయుత సర్వజ్ఞ ♦ త్రిభువనాధీశ
నెఱి నెన్న మూఁడవ♦నేత్రంబు వడసి – పరమాత్మ మీకు మా♦భక్తులయాన
అని కరికాళచో♦డావనీశుండు – పనుగొను రాజుల♦ప్పనములఁ గొనుచు
కట్ట రాసులుబోయు♦గములు చూచుచును – తెట్టెఁ గట్టెడునట్టి ♦ తెఱఁగు లడుగుచును
పనుల నెసమున సంభ్ర♦మంబున జాల – మునుకొను సంతోష♦మున నుండె నంత

చోడుని మూఁడవకన్ను అంతరించుట

అలర ముక్కంటిచో♦డావనీనాథు – దనరు లలాటనే♦త్ర మదృశ్య మయ్యె
అప్పుడు ధాత్రీశుఁ ♦ డద్భుతం బంది – అప్పరమాత్ముని ♦ నఖిలైకగురుని
విశ్వనాథుని జగ♦ద్విభుని శాశ్వతుని – ఈశ్వరు నీశాను♦నిభచర్మధరుని
.... – మనసునఁ దలపోసి ♦ మనుజేశుఁ డనియె

చోడుఁ డీశ్వరుని ప్రార్థించుట

పరమాత్మ నీ విచ్చు ♦ ఫాలనేత్రంబు – పరికింప నిట్లెడఁ♦బాయుట యేమి?
ఇట్టిచిత్రంబు నా♦ [illegible]గింపరాదు – ఎట్లు తరింతు నే ♦ నేణాంకమౌళి!
పట్టభద్రుండవు ♦ బ్రహ్మాధిపతివి – ఇట్టిమాయలఁ బెట్టు ♦ టిది నీకుఁ దగునె?
ముక్కంటిచోడుఁ డన♦ మూర్తిచే నేను – దిక్కుల వెలసితి ♦ దేవదేవేశ
ఈశ యింత బ్రదుకుట ♦ ఇది నాకుఁ దగునె? – యాకాశకేశ మ♦హాదేవ యనుచు

శ్రీకంఠుఁ బ్రార్థించి ♦ శిరమున శిలుగ – నాకాలకంధరుఁ ♦ డంబికానాథుఁ
డప్పరాత్మకుఁడు మ♦హాదేవదేవుఁ – డప్పుడు ప్రత్యక్షు♦డై యిట్టు లనియె.
ఎక్కువకన్న నీ♦కీయఁగా నాకు – శక్యంబు గాదు భూ ♦జనవరేణ్యుండు
మత్ప్రియభక్తుండు♦ మన్మనోహితుఁడు–మత్ప్రియుఁ డాఢ్యుఁడు ♦ మహానుభావుండు
కరికాళచోడ భూ♦కాంతుఁడు పూని – కరమర్థిఁ గావేరిఁ ♦ గట్టఁ గట్టుటకు
స్థిరమతి రాజుల♦చే పనిగొనుచు – కరకరి రాని భూ ♦కాంతు గర్వములు
అదలించుచును దాను ♦ ముదము దీపింప – నలరుచు బొంపొందు ♦ నా చోళనృపతి
అతని యానతిని స♦ధఃకరించుటకు ! బ్రతిభ మీఱఁగ నన్నుఁ ♦ బ్రార్థనఁ జేసె
నీకు నొసఁగిన ఫాల♦నేత్రంబు మఱలఁ – జేకొను మనుచును ♦ జేరి మాభక్తు
లొన్నఁ బెట్టిరి ♦ యకళీతలేశ! – అనవిూఱక నిట♦లాంబకం బిపుడు
బూనికతోడుతఁ ♦ బుచ్చుకొన్నాఁడ – ఈనేర మేఁ దప్ప ♦ నిఁకఁ గర్తఁ గాను
అభక్తవరునికడ ♦ కరిగిన మీకుఁ – బ్రాభవంబుగ నిచ్చు ♦ ఫాలనేత్రంబు
వరుగుము నీవనుచు ♦ నంబికాధవుఁడు – నిరవొందఁగా నదృ♦శ్యం బయ్యె నంత.

ముక్కంటిచోడుఁడు కావేరిగట్ట వచ్చుట

పరమదయాళుండు ♦ భాగ్యుండు – కరికాళచోడభూ♦కాంతుఁ డుత్తముఁడు
ముక్కంటిచోడని ♦ ముదము దీపింప – మక్కువ నెదురేగి ♦ మన్నన లొసఁగి
స్థిరభక్తి వాసనా♦సీనుఁగాఁ జేసి – పరమభట్టారకుని ♦ బ్రమథాధిపతినిఁ
బ్రార్థించి చోడభూ♦పతి యిట్లు పలికె – అర్థిమై భక్తుల ♦ యాన నీ వింత
ఘనముఁ జేసితివి నీ ♦ ఘన మెన్న వశమె – మనసిజసంహార! ♦ మన్మహాదేవ!
మీవారు భక్తు ♦ లే నెవ్వరివాఁడ – పావనమూర్తి మీ ♦ భక్తుల బంటు!
కంటకుండను గాను ♦ ఘనభక్తవరుల – నింటఁ బరువుడుపనుల ♦ నేఁజేయువాఁడ
కావేరి నాకొఱ ♦ కై గట్టినట్టి – భావంబు గాదు మీ ♦ భక్తులమహిమ
చెల్లించుటకును బ్ర♦సిద్ధంబు నిదియ – తల్లివి దండ్రివి ♦ దాతవు గాన
చెలిమియు బలిమి ని♦జంబుగాఁ గలదు – మలహార నీచను♦మానంబుచేత
నీభక్తవరులాన ♦ నీకుఁ బెట్టితిమి – అభినవగురువునా ♦ యఖిలైకనాథ
దంటవై! నంబిక ♦ తగ గమఁ దాల్చి – చంటిలోఁ బలికిన ♦ సర్వజ్ఞమూర్తి
ఆకాటకోటని ♦ కఖిలంబు నెఱుఁగ, – .... ♦ దరసినమూర్తి
కొంచక భక్తిచే ♦ గొని కలఁ డన్నఁ – గొంచెంబు లోపల ♦ గురి......
కలవేడ్కతోడ ము♦క్కంటిచోడునకు – నలర మునుపటి నిట♦లాంబకము చెలఁగు
అన విడిచితి భక్త ♦ లాన నీయాన – ఘనముగా ననిన శ్రీ♦మన్మహాదేవుఁ
డట్టి ముక్కంటిచో♦డావనీశునకుఁ – బట్టభద్రుండు వై♦భవచరిత్రుండు

నవచోళ చరిత్రము

హాలాహలాక్షుంబుఁ ♦ బ్రఖ్యాతి నొసఁగి – శైలజాధిపుకటా♦క్షుంబున నపుడు
ముక్కంటిచోడుఁడు ♦ మునుపటికంటె – మక్కువతో డంత ♦ మలయుచు నుండె
స్ఫురణమై ముక్కంటి ♦ చోడభూవరుఁడు – కరికాళచోడభూ♦ కాంతుఁ డిద్దఱును
భావంబు లేకమై ♦ పటుభక్తి మెఱసి – సావధానత నశే♦కప్రసాదముల
సేవించి భక్తవాం♦ఛితమున మించి – భావించి చూచుచు ♦ బరఁగ ముక్కంటి
కావేరిగట్టు ప్ర♦కార మంతయును – ....
వేడుక నెఱపుచు ♦ విఖ్యాతి మెఱసి – చోడావనీశుండు ♦ చోద్యతరముగ
కరికాళచోడభూ ♦ వరునియానతిని – వరుసడి తనరాజ్య ♦ పదమున కరిగె.

పిట్టవ్వగారి కథ

మెండియు నొకవా డ♦ఖండితయశుఁడు – నిండిన సద్భక్తి ♦ నిష్ఠఁ బెంపొంది
తన నియోగముఁ గొలువ ♦ ధాత్రీతలేశుఁ – డనురక్తిఁ గాంచి వి♦ఖ్యాతి సన్మహిమ
కట్టడివారలఁ ♦ గారవించుచును – పట్టభద్రుండు వై♦భవములఁ దనరఁ
జూచుచు నున్నంత ♦ శుద్ధసద్భక్తి – వాసన గలయట్టి ♦ వైభవగాత్రి
మహనీయ రుద్రాక్ష ♦ మాలికావళుల – సహజంబుగాను హ♦స్తములఁ గర్ణ
గళముల వక్షమున ♦ ఘనతగాఁ దాల్చి – పొలుపొంద భూతిత్రి♦పుండ్రములు ఫాల
మున హస్తమున మూర్ధ♦మున నాభి యూఁపు – లను గళచరణంబు♦లను నురస్స్థలిని
ధరియించి గురుమంత్ర ♦ మిరవొంద జిహ్వా–స్ఫురణమై నిచ్చఁ దలఁ♦పుచు నిరంతరము
పిట్టవ్వ సద్భక్తి ♦ ప్రియపూర్వకముగఁ – బట్టుగాఁ జరియించు ♦ ప్రఖ్యాత యగుచు
పూనిక నట్లను ♦ బోసి పెనమునను – పనఁగొని గావించి ♦ ప్రఖ్యాతముగను
అవియును నంగడివీథు ♦ లందుల నమ్మి – తవిలియు మొదటివి♦త్తం బట్టె నిలిపి
కాయికధర్మమునఁ ♦ గలిగినయట్టి – ఆయార్జనను జంగ♦మార్చనఁ జేయు.
జంగమవర్త్రింబు ♦ సాక్షాత్కరించు – లింగంబు రుచులఁ జె♦ల్లించు రసనంబు
గాన జంగమభక్తి ♦ కర్తవ్య మనుచుఁ – బూనిక నిష్ఠ నె♦ప్పుడుఁ బూజసేయు.
సలలితజంగమా♦ర్చనసేఁత లేక – ఎలమి లింగార్చన ♦ నెంతఁ జేసినను
కరులు మ్రింగిన వెలఁగ♦కాయచందమున – గురుభక్తియుక్తి చే♦కూడ దె ట్లనిన.
ఘనత "లింగార్చనం ♦ కర్తవ్య" మనుచు – జనును "కర్తవ్యంచ ♦ జంగమం" బనుచు
యుత 'లింగజంగమ♦యోర్మధ్య' యనుచుఁ – బ్రతిభ నాగరములఁ బ్రస్తుతిఁ జేయు.

ఈశ్వరుఁడు పిట్టవ్వకు బదులుగా వెట్టిఁ జేయ వచ్చుట

పూనిక జంగమ♦పూజ యుత్తమము – గాన పిట్టవ్వ య♦గణ్యసద్భక్తి.
తుర్యంబుతోడ న♦త్యంతశీలమునఁ – బరువమైయున్న యా♦పరమపావనికిఁ

కావేరిఁ గట్టను ◆ గట్టఁగా వంతు - రావలె నని చోడ◆రాజభృత్యులును
తరిమిడి పిలువఁగా ◆ ధవళాంగుభక్తి - పరురాలికై వెట్టి◆పనికిఁ దాఁ బూని
వలము దేహంబు పొలు◆పైన పాదములు ◆ వలములౌ నంగుళ◆ములు పెద్దనడుము
కురుచవెండ్రుకలు వె◆క్కులు వంకనడుపు - తఱుచు రోమములు త◆త్తఱపాటుచేత
లోవంకపిక్కలు ◆ లోఁతుచెక్కులును - లావయినచేతులును ◆ లావయిన సిరము
నల్లనిదేహంబు ◆ పల్లగడ్డంబు - నల్లనిగోంగడి ◆ నయముగాఁ దాల్చి
మొలకాసెతో దుక్కి ◆ మోటు వీఁ డనఁగ - నలరి మహాదేవుఁ ◆ డట్టివేషమున
చనుదెంచి పిట్టవ్వ ◆ సన్నిధిని నిలిచి - కనిపించికొని పలికెఁ ◆ గాలకంధరుఁడు.
అవ్వ నీకై వెట్టి ◆ కరిగెద నేను - జివ్వన నీ విపుడు ◆ చేసెడి యట్టి
తునుకలైనవి నాకు ◆ కొరకొని యొసగు - ఘనముగాఁ దునుకలు ◆ గాని యాయట్లు
నీసొమ్ము ఇదిమాట ◆ నిలిపితి వేని - చేసి వచ్చెద వెట్టిఁ ◆ జెప్పుమీ వేగ
నన విని పిట్టవ్వ ◆ యావేషధారి - మనసిజహారుని సం◆మ్మతి నిట్లు పలికె
వెట్టివంతున కిపుడు ◆ వేగంబ యరుగు - మట్లున్న భంగని ◆ ఏతెంచనంతి
అట్టితునుకలు నీకు ◆ ఆరగింపంగఁ - బెట్టుదుఁ బ్రియమునఁ ◆ బ్రీతి దలిర్ప
అనిన యాఁదటను 'దేం◆హో భృతరుద్రుఁ' - డనుమాన మేమిటి కంచు కావేరి
పని కేగి యొద్దె యుం◆ప్పరులతోఁ గలసి..........................

ఈశ్వరుడు మారువేషమున వెట్టిజేయుట

మలసి యేపనినైన ◆ మట్టుగాఁ బట్టి - బలవంతుఁ డితఁ డనఁ ◆ బనులం సేయుచును
అచోడభూనాథుఁ ◆ డమరక్తి మెఱసి - చూడంగ నారాజు చూడ్కులయెదురఁ
గనిపించుకొని హెచ్చు◆గాఁ బనులు సేయు-మనుజుఁడా వీఁడు మాన◆వుంతుఁడో! మఱియుం
లావుల కెల్ల బం◆లాఢ్యుఁ డైనట్టి - యా వాయునందనుఁ ◆ డన నతి కెక్కు
భీముఁడో ఇతఁడు! తెం◆బ్బిబ్బునఁ గాదు - ఈమనుజేశ్వరుఁ ◆ డెట్టు కావేరిఁ
గట్టువేసితి నంచు ◆ ఘనమహత్వంబు - నిట్టలంబుగఁ జూడ ◆ నేతెంచినట్టి
హరుఁడు గాఁబోలు నీ◆యందంబువాఁడు..........................
అని యట్లు పనులవా ◆ రర్థిఁ గొనియాడు - చును మ్రొక్కినట్టి ప్రం◆స్తుత వేళయందు
అటు వేషధారి నా◆కట్టనాయకుని ....నిట్టు లనియె
అఁకొని పనిసేయ ◆ నలస తుయ్యోడిని - వీఁకతో నే నిపుడు ◆ యొకయింటి కరిగి
ప్రాకటంబుగఁ గుడిచి ◆ పఱతెంతు నెలమి - చేకొను నామాట ◆ సిద్ధ మిదొప్పేటు
వా విని నాయకుం ◆ డావేషధారి - భావంబుఁ గని యిట్టు ◆ పలికె నంతటను.
ఉప్పరపనులకు ◆ నోడయఁడ వీవు - తప్పదు నీకు నాం◆ధాత్రికుచేత
మెప్పించి యీవుల ◆ నొప్పింతు నీకు..........................

కడు వేగమున రమ్ము ◆ కాంచెద ననినఁ - దడయక పిట్టవ్వ◆ధామంబు కరిగి
ఆవేషధారి శివుఁ ◆ డప్పు డిట్లనియె - నవ్వవ్వ నీతోటి ◆ యన్నట్టు చేసి
పని కేగి వచ్చితి ◆ భావింప నారుఁ - దునుకల యట్లున్ని ◆ తుదముట్ట నొసఁగు
మని యానతిచ్చిన ◆ యాభక్తురాలు - నింపొంద నట్లు నె◆నంబునయందుఁ
బోసినయట్లు అర ◆ పోత మిది యనఁగ - గాసిల్లి యవియు న◆ఖండములు కాక
న్నియు శకలంబు◆లై యుండె నంత - యన్నఁగఁ బిట్టవ్వ ◆ యతిభక్తి మహిమ
వాడినమాటకు ◆ నణుమాత్రమైన - నోడక పిట్టవ్వ ◆ యొసఁగిన తునుక
లన్నియు వడ్డింప ◆ నవి యారగించి - పన్నుగా మునుపటి ◆ పని కేగి యపుడు
అంచె లంచెల తట్టు ◆ లందిచ్చు సతుల - యంచెల కేగి హా◆స్యము చేయఁదొడఁగె.

ఈశ్వరుడు పనివారితో హాస్యము లాడుట

నీతల్లి మఱఁదలు ◆ నీకు మేనత్త - నీతల్లికిని మఱఁద ◆ లౌనో? కా దట్టో!
మేనత్తబిడ్డ పె◆ళ్లామును నీకు - దానికోడలు కొడుకు ◆ మనుమఁడో నీకు
అలరమాట నిజంబు ◆ నంతయు నిజము - దెలియకున్నను మఱి ◆ తెలియుము నీవు
అని చెవులదగ్గఱ ◆ కేఁరి చెప్పినను - విని పక్కలను వెగుర ◆ వైచి నవ్వుదురు
అటునుండి మఱియు నొ ◆ క్కటికిని నరిగి - తటుకున నొకయింతి◆పుటికఁ దీసికొని
ఇది వసంతపు పున్న ◆ మిది రామలార! - వదలక యీపున్న ◆ చల్లు లాడుదము
రండురండని మోయు ◆ నిండినపుటిక - నండఁగొనక చల్లు ◆ నందఱమీఁద
నటు పని కొందఱ ◆ నటు యెగ్గులాడు - పుటిక లిరుప్రేగులఁ ◆ బొడుగుగా జేయు
నాయొత్తుసొమ్ములు ◆ మాయత్తవారు - సేయింతు మన్నారు ◆ చెప్పకు మనుచు
కోయని గొంతెత్తి ◆ కూయుచునుండు - నాయొద్దఁ గొందఱ ◆ డాయంగ వచ్చు
నెద్దు నేఁ రోరి ◆ యనుఁగ నొకటి - నద్దిరా యది కల్ల ◆ యని యంటి రందు
రం డని పిలిచి చే◆రం గని యిట్లు - నిండిన మూకలో◆నికి వచ్చి యపుడు
దండిపై కోవంగ ◆ దాసరి ననుచుఁ - గొండెంగ గంతులఁ ◆ గొని వేయుచుండు
అంతట ముందటి ◆ కరిగి యొకవింత - వింతలు సేయుచు ◆ రంతు సేయుచును
తబ్బిబ్బు లగుచు నం◆దఱు విని నవ్వఁ - గొబ్బిళ్ల పదములఁ ◆ గోరి పాడుచును
మేకనల్లనఁ జేసె ◆ మెఱసి దోతోన - దోఁకయు నల్లన ◆ దోఁపించె శివుఁడు
ఏరీతి నున్న వాఁ ◆ డీరీతిఁ జేసె - ఓరోరి చూడు రో◆రోరి వేగ నుచుఁ
గావేరిఁ గట్టను ◆ గట్టెడి జనుల - భావింపఁగా నగు◆బాటు గావించు
సారెకు నిట్టి హా◆స్యముల నవ్వింప - వారలు నాగడ్డ◆పాఱల విడిచి
పనులు మానుచు వెంటఁ ◆ బరుగులు వారి - మునుకొని యేతెంచి ◆ మూకలు గూడి

కెవ్వున నవ్వుచు ♦ కేకల నిడఁగ – దవ్వులవా రెల్లఁ ♦ దవిలి యేతేర
కగు మర్థిఁ గావేరిఁ ♦ గట్టించునట్టి – దొరలు నాయకులును ♦ దోడ్తోడ భటుల
పురికొల్ప నప్పు డ♦ద్భుతముగా మెఱసి–గరిమ నా వ్రేకైన ♦ ఘనుని వెంటాడి
పనులు మానియుఁ నగు♦బాటుగాఁ దిరుగు – మనుజుల పైకొని ♦ మరి మాఱుమలసి
ఘన వేత్రములఁ బూని ♦ కనుపట్టి యపుడు – తనువుల జర్ఝరి♦తములు గా వ్రేయఁ
గా మెయిసేయక ♦ కారుహాస్యముల – కేమన నంచు తమ ♦ రెచ్చటఁ జూచి
కాదు వీరభద్రను మోద♦గా నిది మేగ – కాదు కాదని యహంర♦కను నుండరాదు
ఆ వెఱ్ఱి వెక్కురు ♦ నావేషగాని – కావరం బణఁచక ♦ కావు శోపనులు
అవి యుగ్రమున భటు ♦ లతివేగ గూడి – తవర హస్తముల వే♦త్రంబులఁ బూని

భటులు వేషధారియగు శివుని కొట్టుట

ఆ వేషధారి యై♦నట్టి యాశివుని – భావింప నేరక ♦ పరమాత్ముఁ డనక
వడి బెత్తముల నురు♦వడి వ్రేయ సేయఁ – బడిన బెత్తంబు దె♦బ్బలు తటాకంపుఁ
గట్టును గట్టు మా♦కలమీఁద నపుడు – నెట్టుగాఁ దుది మొద♦లిడి నడు మనక
కొట్టెడి బెత్తంపు ♦ కోలలయొక్క – పెట్టుకుం గావేరిఁ ♦ గట్టు మానవులఁ
దనువులు జర్ఝరి♦తంబుఁ గాఁ దగులఁ – బెనుబొబ్బ లిడుచుఁ ద♦బ్బిబ్బు నొందుచును
పెట్టు పెట్టునకు రం♦పిల్లుచుఁ గేతు – లట్టిట్టు నొడ్డుచు ♦ హా! స్వామి! యనుచు
తలలు పీడఁగ బారి ♦ తల్లడింపుమను – మోటు కేకల నిల్చి ♦ మొఱలు పెట్టుచును
కావు కావు మటంచుఁ ♦ గళవళింపుమను – యాకంతుపటయంచు♦ నార్భటించుటయు
కరి కాళ వోదభూ♦వరుఁ డప్పు డెఱిఁగి – పఱతెంచునట్టి యా♦న్భటు మేమి యనుచు
ఆనాయకులతోడి ♦ యాస్తావళిని – భూనాథుఁ డడుగ న♦ప్పుడు నిట్టు లనిరి.
ప్రభుమౌళి! ఒక వెఱ్ఱి♦ స్తోలికవాఁడు – కడుఁ జిత్రముగ నవ్వు♦కథలఁ జెప్పుచును
కందువ నీకట్టఁ ♦ గట్టెడివారి – నందఱ నవ్వించి ♦ నన బొండ్ల వరుస
నీతుల నవ్వించు ♦ హేతువై మించ – ఖ్యాతిగాఁ గల్గు మా♦యానతి మీఱి
పఱగక గాని వెను♦వెంటఁ దిరుగుచును – తరలకయున్నంత ♦ ధరణీతలేశ!
కలువు మేము బె♦త్తంబులఁ బూని – విడివడ నేసిన ♦ వెఱ పింత లేక
గడు పరైయై యున్నఁ ♦ గా దిది యనుచు – ....
ఉపహాస్యగానిని ♦ యప్పుడు గినిసి – యూహాపై బెత్తంబు ♦ లురువడిఁ బూని
విడివడ కప్పుడు చే♦విడి సేయ నేయఁ – బడిన బెత్తంబు దె♦బ్బల సరకుగొనక
చప్పటియట్లు చె♦ల్లింపుచున్నాఁడు – ఇప్పుడిందఱు బొబ్బ♦లిడుచును జాల
నప్పురము లెగయుచు ♦ నఱుకుచున్నారు – ....

ఇది యేమి చోద్యమో • యిలనాథ! యనిన-మదిలోనఁ దలపోసి • మానవేశ్వరు డా
అట్టి పరిహాసకు • నా వేషధారిఁ - జిట్టక కొట్టక • తెండు తెం డనిన
మట్టుగాఁ బిల్వక • మానవేశ్వరునిఁ - బట్టుక తెచ్చి యా • ప్రభుసాన్నిధ్య మెఱిఁగి
కొట్టెడు భటు లాగ • మండి రంతటను - అట్టి జనావళి • నారోద నడంచి
ప్రాణభయములు మాన్పి • పార్థివేశ్వరుఁడు-ప్రాణికిఁ గనుచు ను • గ్గించుచు నుండఁగా
వారికి మొదలె యురు • వడి దెబ్బలన్ని - వీరశైలలరీతి • వీఁపుల వెడలి
క్రమక్రమ మున్నయా • నోరది వీక్షించి - మమ్మారఁ దలపోసి • మానవేశ్వరుఁ డా.

ఇరి కాలుని వేషధారిపనుల కిచ్చురువంట

ఇది యేమి చోద్యమో • యిత్తఁ డెంత ఘనుఁడొ - అదిగాక ఇతఁడు మా • హానుభావుఁడొ
ఇది పరీక్షింపఁగా • నీ వేషధారి - తుద మొదలిది యని • తోఁచ దెవ్వరికి
ఈక్రమం బెఱుఁగఁగ గా • వలెని నీమాటు - డెంలోని మునుపటి • చందంబునఁ గూడ
చెదరక వీఁపు జ • ర్జరితంబుగాను - వెనుకబొంగలను ప్రవే • ల్మిడ నేయుడు దాని
కడిసి యా మాట లం • గ్రంబున మెఱసి - వడిము మాటంత మా • మామాయ-దాని
అని భటావళి చేతు • లారక బొంగులను ప్రేయునట్టి ఘా • లావైన దెబ్బ
లవి వీరు వారగన • కాసభమీఁద - నవరేశ్వరుఁడుఁ జూడ • నాబొంగు విరుగ
దెబ్బలు వీఁపునఁ • దేలెడి యట్లు - దెబ్బలు పడఁగ విన • వొబ్బల నిరుచు
చేతుల నొడ్డుమ • భీతి నొందుచును - కూఁతలఁ బెట్టుచు • గుంపులు గట్టి
కలికాలచోదభూ • వర కావు మనుచు - కెరలని ప్రముక్కు • నాసమయాన సత్త్వ
ఆదెబ్బ లటు మాచి • యవనీశ్వరుండు - వామహా మనసులో • వలఁ దలపోసి
ఇతఁడు మహాదేవు • డితఁడు సర్వేశుఁ - డితఁడు మానవుఁ డని • యే ప్రతి విప్పుడు
నాపుణ్యఫలమున • ననుఁ గటాక్షింప - నరమహావనుఁ • దేతెంచినా డు
ఇంక నిట్లు సెయఁగా • నేమిటి కనుచుఁ - బ్రకటింప నామహా • హానుభవుఁమ్మము
వమర్చి కీర్తించి • యష్టాంగ మెఱిఁగి - ఘనకర్త లలగ నా • కరికాళుఁ డనియె.

కరికాళుఁ డీశ్వరుని నుతించుట

ఓహో మహాత్మ! మ • హా విమలమహిమ - సాహసంబునఁ దెలియ • శక్యమే మాకు
ఆదిని బ్రహ్మాదు • ష్ణ్వాదులు నిదు - పాదమస్తకముల • భావింప లేరు
నామీఁదఁ గృప నుంచి • ననుఁ గటాక్షింపఁ - జనుదెంచినాఁడవు • సర్వజ్ఞమూర్తి
యనుచుఁ బ్రార్థన సేయ • సమ్మహామహుఁడు - కనిపించె నటు నిజా • కారంబుతోడ
ఆలీల బ్రహ్మాదు • ష్ణ్వాదులుఁ గొలువ - ఫాలనేత్రంబు సెం • గేల మృగంబు
తలలు సూర్చినపేరు • తల నొక్క యేఱు - నలగారు నెలబాలుఁ • డలుగులవాడు

భేరీపట్టునట్టు వల♦పల ఘూంతి బొట్టు – వలయు రంపెలవాలు♦మద మెచ్చు డాలు
వాసుకిహారమ్ము గ్రీ♦వము పసుపుకమ్ము – వాసవార్చితుండు శ♦ర్వాణీవల్లభుండు
పండెలుం గూడ లో♦కత్రయాసురుండు – నందివాహనముం బ♦నాకము నమరి
గిరిరాజపుత్రితోం ♦ గీర్వాణనుతుండు – నరుదొందం బ్రత్యక్షు♦డై యున్న యంత
మురియుచు నారాగ ♦ మొదమంది యపుడు – అణిలేక సాష్టాంగ మంది యిట్లనియె.

ఈశ్వరునిం గరికాసురుండు విన్నవించుకొనుట.

గిరిజామనోహర! ♦ ఇభముఖజనక! – చంద్రశేఖర! మహే♦శ్వర! విశ్వభరిత!
భక్తవత్సల! ఈశ! ♦ భర్గ! సర్వజ్ఞ! – భక్తజనాధార! ♦ భవ్యసాకార!
దేవ! దక్షాధ్వర♦ధ్వంస! దేవేశ! – భక్తేశపతుక! ♦ త్ర్యక్ష! మహేశ!
తనివిదీఱ పాదప♦ద్మంబులు మోడం – బ్రణిపులంబుగం గంటిం ♦ బ్రఖ్యాతి నుంటిం.
ఈశ యోదంబు [illegible] నీశ మద్వరద – కావఁగ నేతెంచు ♦ కారణం బేమి
అనిన మహాదేవుం ♦ డాకరికాళి – జననాయకుని జూచి ♦ సంప్రీతిం బలికె.

ఈశ్వరుండు కరికాసునితో ముచ్చటించుట

నట్టువ్వ యానంగ మ♦ల్లిపిరియాభక్తగాలు – నెట్టనంబుగ నాత్మ♦నిష్ఠం బెంపొంది
జంగమలింగని♦స్సారసద్భక్తి – జంగమారాధనం ♦ జేసి క్రాలుచును
ననిశంబు నానంద ♦ మందుచు నున్న – మనసునం జాయని ♦ సద్భక్తురాలు
అయమ్మకై వెట్టి ♦ కరుపెంచి పనులు – చేయంగవచ్చితిం ♦ జెన్నొంద నిపుడు
అని మహాదేవుం డీ ♦ ట్లానతిచ్చినను – విని చోడరాయండు ♦ వినయంబు నొంది

కరికాసురుండు పిట్టువ్వం జూపు మని కోరుట

పరమాత్మ విభాభక్తి♦పరిలమాహాత్మ్య – పరయు బ్రహ్మాదుల♦కైనను వశమై
నగను వచ్చితివి సం♦తానారుణ్యమునను – ....
చూపి నాకైం గల్గు ♦ వాంఛితంబునను – భాసురకీర్తిగై♦భవములు దనరం
గన్నులు పండువు♦గాం జూపవలయుం – బన్నగాభాయమ్మ ♦ భక్తివిస్ఫురణ
ననిన మహాదేవుం ♦ డభయముం డతుండు – వనజభవాదులు ♦ వర్ణనసేయ
నగపుత్రి.............................. – స్థిరమతితోడ నా♦తని దోడుకొనుచు
.... – నెట్టిన శరణంబు ♦ నిల్పి యిట్లనియె.—

కరికాసురుండు పిట్టువ్వను గొనియాడుట

పిన్నారుడు యీ మహా♦నీలకంధరుని – మన్నన గంటి నీ♦మహిమను గనుంగొంటి
ఈశ్వరమేశ్వరుం ♦ డెలిగించె నాన – నీపాదములు గంటి ♦ నిను గొనియాడంగంటి

నోఁపుదు భవదుఃఖ ♦ కూపంబుఁ గడప - పాపారి భక్తులే ♦ బంటు నే నైతి
నీకటాక్షంబు ప్రా♦ణికిఁ గల్గె గాన - శ్రీకంఠు భక్తుల ♦ ....ల్పు
దొఱకొనె నీదు పా♦దోదకవార్ధి - నఱలేక నే నోల♦లాడంగఁ గంటి
వెలి పేల యింక వేయి ♦ వేయింటికైన - కరబిల్వఫలము సం♦గతి మోక్ష [illegible]
నాతల్లి నాయక్క ♦ నాయుద్దపట్టి - ఖ్యాతిగా నినుఁ గంటి ♦ ఘనముఁ జేకొంటి
నీ డేంకి విశ్వవను ♦ నీపంపు పనుల - వాఁడను ఏ భక్త♦కవుల సేవకుఁడ
మాయమ్మ యాపర♦మాత్మనిచేతఁ - జేయించితివి పనులు ♦ చెప్పెడి దేమి!
నీభక్తితుర్యంబు ♦ నేర్పునఁ జూచు - ప్రాభవంబును గల్గెఁ ♦ బ్రఖ్యాతి గల్గెఁ
గూరిమి నిటు సమ♦కూరఁగాఁ జేసి - ఆరగింపఁగఁ బెట్టి ♦ హరునిఁ గావేరి
కట్టఁ గట్టంగఁ బంపు ♦ ఘనురాల వీవు - అని ప్రస్తుతులు సేయ ♦ నాభక్తు[illegible]లు
విని కరికాళుని ♦ వినయోక్తి నపుడు - ....

పిట్టవ్వ రాజును నీశ్వరుని నుతించుట

తండ్రివి నీవు నీ♦తనయను నేను - తండ్రీ నన్నింత ప్రా♦ర్థనసేయ నగునె?
తాఁ గన్నబిడ్డలఁ ♦ దల్లిదండ్రులును - ఏగతి రక్షింతు ♦ రదియె ధర్మంబు.
చెలువొంద నిన్నిట్లు ♦ స్తోత్రంబుచేయఁ - జాలను నన్నింక ♦ జెప్పనేమిటికి?
కరికాళచోళ శ్రీ♦కంఠుని బాల - శరణ సద్గుణలోల ♦ సత్యసంశీల!
అనుచుఁ బ్రార్థనఁ జేసి ♦ యాపరమాత్మఁ - గనుఁగొని మ్రొక్కి ♦ కర♦కంజములు మొగిచి
హర! పరమాత్మ! జ♦గత్త్రియాధార! - శంకర జనత్రాణ ♦ జలజాక్షబాణ
త్రిపురాసురాంతక ♦ త్రిదశేశవినుత - కృపచేసి నన్ను మి♦క్కిలి గారవించి
ప్రత్యక్షమై యిట్టి ♦ భాగ్యమంతయును - సత్యసదాచార ♦ నియతప్రచార
కరికాళచోళ భూ♦వరునుండి కాదె - హరహర త్ర్యంబక ♦ యాత్మ సర్వేశ
స్వయమైన భక్తి ని♦శ్చలకీర్తి మెఱసి - ప్రియమున నిన్ను మె♦ప్పింప నాకశమె
శైలాక్ష! భక్తకృ♦పాళు! ముముక్షు - పాలించు సచ్చిదా♦నందస్వరూప
నిగమాగమస్తోత్ర ♦ నిర్మలగాత్ర - అగణితవిభవ ఫా♦లాక్ష ముక్తిప్రభవ!
స్వయముగా నేతెంచి ♦ పనవున మించి - ప్రియమున నే నిడు ♦ పిట్టారగించి
వేవేగ వెట్టి గా♦వించిన తండ్రి - ఈవిభవంబు నా♦కిచ్చితి విపుడు.
నా యిష్టలింగంబు ♦ నా గురుమూర్తి - నా యంతరంగంబ ♦ నా యిలువేల్ప!
అనుచు నా పిట్టవ్వ ♦ యంగజహరునిఁ - దను వెల్ల జిహ్వలై ♦ తాఁ బ్రస్తుతింప
హరుఁడు గజాజినాం♦బరుఁడు లోకైక-గురుఁడు శాశ్వతుఁడు సు♦స్థిరయశస్కుఁడు
పిట్టవ్వ యిటుల సం♦ప్రీతితోఁ బలికె - పిట్టవ్వ భక్తియుఁ ♦ బ్రియమును మెచ్చి
పెట్టిన కుడిచి తిని ♦ నిచ్చేత నేఁడు..........................

అటు మున్న బిజ్జమ◆హాదేవి నాకుఁ - బటుభక్తి వెన్నయుఁ ◆ బొలుపుఁ జోసి
వాంఛితంబులఁ బెక్కు◆ వైభవంబులనుఁ - బెంచంగఁ బెరిఁగితి ◆ పెద్దకాలంబు
.........ముని పొదువు నాకు - నొతల్లి నిమహిమ ◆ నోరు లెన్నఁగలరె?
..........నన◆భక్తి మెఱవణికెక్క - నిచ్చెద వడుగుము ◆ యేవరం బైన (అనిన)
బిట్టవ్వ యప్పుడు సం◆ప్రీతితోఁ బరమ - భట్టారకునితోడఁ ◆ బరఁగ నిట్లనియె

పిట్టవ్వ వర మడుగుట

చరలింగముల పూజ◆సలుపుటకంటె - వరములు నాకొక్క ◆ వాంఛయే దేవ!
ఇహమును పరమును ◆ నేటికి నాకు - నిహపరాదుల ఫల ◆ మింతయుఁ గలిగి
పరసుల పొత్తు సం◆సారంబు సేసు - గురిఁ జేసి కోర్కులఁ ◆ గోరనిదాన
నాకేడేమి నేఁ డేమి ◆ నానాఁటి కేమి - పాటిగా నిన్నంటి ◆ పాయసంములకుఁ
బరమేశ! మీపాద◆పద్మముల సేవ - తరలకుండుటె నాకుఁ ◆ దగిన వరంబు
అనినఁ బిట్టవ్వకు ◆ నాశంభుమూర్తి - ఘనమైన ప్రమథలోకం బీయఁ దలఁచు
సమయమునఁ గరికాళ◆జననాయకుండు - పరమేశునకు మ్రొక్కి ◆ భక్తి నిట్లనియె.
భావజ్ఞ! సర్వేశ! ◆ భవ్యచారిత్ర! - దేవతారాధ్య శ్రీ◆దేవేశవినుత!
అవధారు దేవ! మ◆హాత్మసంభావ! - వివరించి నేఁ జేయు ◆ విన్నపం బిపుడు.
పిట్టవ్వ యింటను ◆ ప్రియపూర్వకముగఁ - గుట్టినఁ గుడిచిన ◆ కుధ్రనివాస!
ఇది మేరగాను మా◆యింట నిత్యంబు - సదయాత్మ! లింగావ◆సరముఁ జెల్లింపు.
ఈవర మొసఁగు మో ◆ యీశ! సర్వేశ! - భావజసంహార! ◆ భక్తమందార!
మఱి యొండు వరము ◆ మహాత్మ! నిన్నడుగ - నిరవొంద నీ వరం ◆ బిచ్చి రక్షించు.
అనినఁ బిట్టవ్వ స◆హాదేవదేవు - ఘనురక్తితో మ్రొక్కి ◆ యప్పుడి ట్లనియె.
సర్వజ్ఞ! సర్వాత్మ! ◆ శాశ్వతైశ్వర్య! - పర్వతకోదండ! ◆ బ్రహ్మేశ! యీశ!
భక్తులభాగ్యసం◆పన్నుని నిన్ను - భక్తి సేయుచుఁ బ్రాణ◆పదము గా నడచి
నీవు వేఁడినమాత్రి ◆ నిఖిలైకనాథ - ఈవచ్చు నీరాదు ◆ నీవస్తు వనక
ప్రాణంబు నిత్తురు ◆ పరువడి మెఱసి - మానంబు నిత్తు రను◆మానంబుఁ దిగిచి.
దేహార్థ మైన సం◆దేహంబు లేక - సాహసో మహాత్మ! యీ ◆ చొప్పింతు రెలమి
భక్తులు నీ కిట్లు ◆ పరమబాంధవులు - భక్తవత్సల! నీదు ◆ భాగ్య మెట్టిదొకో!
అరలేక తనువు శి◆వాలయముఁ జేసి - పరమాత్మ మీకు హృ◆త్పద్మమధ్యంబుఁ
బానుపుగాఁ జేసి ◆ భక్తసంపదను - నానంద మొందించి ◆ హరహరా! మిమ్ము
ధ్యానింతు నొందు చి◆త్తంబును మాని - పాన మేటికి భక్తి◆పరులు నీవారు.
వేమక నీతోడ ◆ విహరించువారు - [illegible]డి పాయని తోటి◆కూటమివారు.

కావున నిట్టి యీ ♦ కరికాళచోడ - భూపరమేశుండు ♦ పురహార మీగ
లారగింపను వేడె ♦ నట్టులుగాక - శోకము మది నొందు ♦ కోర్కెల నీకను.
అది గాక ఇలని హృదయంబున నీవె - పదిలుండ వై యిట్లు ♦ పరంగితి కాదె!
ఇది యవశ్యముc జేసి యీచోడుc బ్రీతి-మది యున్న యట్లు సమ్మదము వొలుకాడె
సదయాత్మ నిత్యావసరముc జెల్లించు - వదలకు మనిన శర్వాణీవల్లభుండు

పిట్టవ్వను కైలాసమునకు గొనిపోవుట.

కరికాళచోడభూవరుని వాక్యంబు - పరమార్థముగ నొప్పి ♦ ఫలములు నొప్పి
కరికాళచోడ భూకాంతు నచ్చటను - స్థిరతరంబుగ నిలిపి ♦ శివదేవుc డప్పుడు
వనజభవాదులు ♦ వర్ణన సేయ - ఘనమున సన్మునీశ్వరులుc గీర్తింప
నష్టదిక్పాలకులు ♦ అష్టవసువులును - ఇష్టార్థసిద్ధుల ♦ నెలమిc బ్రార్థింప
ప్రమథు లిర్వంకలc ♦ బ్రస్తుతులు సేయc - బ్రమథేశ్వరుండు [illegible]పార్వతి దాను
దేవదుందుభులును ♦ దివినుండి మ్రోయ - భూవలయమంతయుc బువ్వానc గురియc
బిట్టవ్వ నప్పుడుc ♦ బ్రియపూర్వకముగ - నట్టుగా దివ్యవిమాన మెక్కించి
కైలాసమునకు వా ♦ గరళకంధరుండు - శ్రీ లలరc దోడ్తెచ్చి ♦ శ్రితకీర్తు లలరc
గ్రమమొప్పc బిట్టవ్వ ♦ గారికి నపుడుc - బ్రమథులలోపలc ♦ బట్టంబుc గట్టి
ఆమహాదేవుండు ♦ నర్థితో మెఱసి - ధీమతిc గొల్చి వర్ధిల్లుచుండె.
కరమర్థిc బిట్టవ్వగారి ♦ మాహాత్మ్య - మిరవొంద వ్రాసిన ♦ నింపుతో వినిన
శ్రీమహాదేవుని ♦ శివునిసత్కృపను - క్షేమముతో నిష్టసిద్ధి నొందుదురు.
కరికాళచోడభూకాంతుండు భక్తి - నిరతుండు జంగమనిష్ఠాపరుండు.
కావేరిc గట్టి లోకమునc బ్రసిద్ధిc - గావేయునట్టి ప్రఖ్యాతిc బెంపొంది.
పట్టవ్వ భక్తి సంప్రీతి ♦ శివునకుముc - బిట్టారగింపంగc ♦ బెట్టి యాప్రమథ
పట్టంబుc బడసెను ♦ బ్రఖ్యాతి ననుచు - నెట్టనc దలపోచి ♦ నెమ్మిc గీర్తించి
హాటకనిర్మాలయమున ♦ కరిగియునపుడు - పరమేశ్వరునకుc దప్పని వైభవములc

కరికాళుడు లింగావసరము చెల్లించుట

గూరిమి మెఱసి గౌరీవల్లభేశ్వరుడుc - గూరగాయలc బెక్కుc ♦ గూర్చి సంప్రీతిc
బాకములc గావించి ♦ పరిమళంబుగను - చేకూరc బక్వములc ♦ జేయించి యపుడు
మెఱసి ముప్పందుము ♦ మిరియములతోను - మెఱసి చోష్యంబుc గావించియున్నట్లు
తీయావటిపుట్లమే ♦ లైనట్టి సన్న - వరిబియ్యమునను ♦ సువాసన లొదవ
అన్నంబు రసరసాయనములc జేసి - ఎన్నc గర్పూరమున ♦ కెవ్వదైన
వెన్నc గాచిన నేయి ♦ విశ్వేశ్వరునకు - ధనసఖునకు సముద్రం బిడి యొసగ

కొప్పెరల వింపించి • శ్లోకర్మ శైవాళి - చెప్ప నింపైనట్టి • మీఁగడ పెరుఁగుఁ
గుప్పతెప్పలు గాఁగ • గూర్చి కరికాళుఁ - డప్పరమాత్మున • కన్నివస్తువులు
వసులార గణియింప • వర్ణింపఁ దైన - పసిఁడిపళ్లెంబుల • బాగుగా నించి
తెరలుఁ గట్టించి పా•ర్థివుఁడు సంప్రీతిఁ - బెరచాటునను నిల్చి • దేవతారాధ్యుఁ
బరువడి నిట్లని • ప్రణుతింపఁ దొడఁగె - హర! యాశ్రితచరణ! • అహివరాభరణ!
.........మండిక • ప్రమథవిస్తార! - శరణు జనాధార! • శరభావతార!
గజదైత్యమథన................ - గౌరీశభూధరనిలయ • రాజశైలేశ్వర!
పరమాత్మ మీకృపా•పాత్రుండనైతి - ఇరవొందఁ గావించి • తీర మీకొఱకు
హితభక్తిఁ జెల్లించు • మీయవసరంబు - శ్రుతుల కగమ్యమై • శోధింపరాని
పరమపావన! విశ్వం•భరిత! సర్వజ్ఞ! - యిరవొందఁ జెల్లింపు • మీ యవసరంబు
నిబిడమై పొదలలో • నిమ్మత్రవ్వియుంటు - ప్రభురాయ! వేద్యు సం•గ్రహణఁ జేసినట్లు
అరయ వీరన్నసూ•రన్నగారింటు - గురుమూర్తి యన్నంబుఁ • గుడిచినయట్లు
పిరచోడప్ప వా•విరిఁ గుడుచు చేత - కోరలోఁ గాలుఁగంబు • గుడిచినయట్లు
పిట్టవ్వయింటను • ప్రియపూర్వకముగఁ - బిట్టును మీ గా•రగించినయట్లు
సల్లాపమున సురియ • చౌడయ్యయింట - కల్లు చేతికి నీయఁ•గా గ్రోలినట్లు
ఈమహాయవసరం • బీప్రొద్దు చెల్లింపు - సామజాజినచేల! • సత్యసంశీల!
అనుచుఁ గరికాళచో•డావనీశ్వరుండు - వినయోక్తులను బెక్కు•విధములఁ బొగడి
ఘనుఁ డపేక్షని•ష్ఠాపరత్వమున - నిరవొంద యుంటు వా•యింపుచున్నంత

ఈశ్వరుఁడు నివేదనము నారగించుట

భక్తిగలుగు పరమ•భక్తులయాజ్ఞ - చెల్లించుచున్నట్టి • చెల్వముతోడ
సర్వేశ్వరుండు ని•జస్వరూపమున - గుర్వుగా నేతెంచి • కొమరొప్పఁ జేరు
పరిపక్వమైనట్టి • షడ్రసపదార్థములు - నారికే వస్త్రించు • గారవాణిములను
చూచి హర్షించి ప్ర•స్తుతముగా నపుడు - లోచనత్రయుఁడుఁ ద్రి•లోకవందితుఁడు
నారఁ బప్పడములు • గరిసెలు వడస - బూరెలు వడలును • బులగంబు పాయసు
పాన్నంబుఁ గూరగా•యలును ఘృతంబుఁ - బన్నుగాఁ జోష్యంబు • బచ్చళ్లు మొగ్గ
రూపార్పణంబును • సుకర్పూరాంబు - గ్రాసగాఁ గుడిచి సా•ర్థంబుల గణియించి
త్రేనిచి యమ్మహా•దేవదేవుండుఁ - బానికిఁ దైలా•ప్రదము. కేఁగ
అప్పుడు రాజేంద్రుఁ • డఖిలైకగురుఁడు - చొప్పుగా నర్పించు • నప్పుడ్లు వినుతుఁ
బంచ స్తవంబులఁ • బ్రస్తుతింపుచుమఁ - బంచాననుని భక్తిఁ • బాయక నిల్చి
శ్రీమహాదేవుండు • శివుండు శంకరుఁడు - ఆనుహసైవేద్య • మందుటు నెంతేగి
అరితిఁ గరికాళుఁ • దర్శి నిత్యంబు - మారాంతకుఁడటు • మూర్గవసరములఁ

గావింపుచును భక్తి♦ఘనసంపదలను - గావేరికట్టయును♦ గణనఁ బెంపొందఁ
గట్టింపుచును పరా♦గంబున నుండిఁ - బట్టైన వ్రతముఁ ద♦ప్పనిభావమునను
వెండియు నొకనాఁడు ♦ విశ్వేశు డెదుర - దండితాఘుండు ను♦ద్దండవిక్రముఁడు
కరికాళచోడ భూ♦కాంతుండు భక్తి - నిరతుండు జంగమ ♦ నిష్ఠాపరుండు
పసిఁడిపళ్లెంబుల రస♦రసాన్నముల - మిసిమిసి యాజ్యంబు ♦ మీఁగడఁ బెరుఁగు
కారంబులును కూర♦గాయలును మినుప - గారె లప్పడములు ♦ గరిజలు పప్పు
బూరెలు పానకాల్ ♦ భూరిపచ్చళ్లు - వారగానుదకములు ♦ వస్తువులు నించి
హరునకు సాష్టాంగ♦మంది యిట్లనియె - "పురహర! సర్వేశ! ♦ భువనప్రకాశ!
హర్షమున నేఁజేయు ♦ నన్నపానముల - నిరవొందఁ జెల్లింప ♦ వేయిాళ! కృపను."
అని ప్రార్థనలఁ జేసి ♦ యవనీశ్వరుండు - ఘనమైన పిడిఘంట ♦ కరమునఁ బట్టి
వాయింపుచును నుతుల్ ♦ వరుసఁ జేయుచును - పాయకయున్న నా♦పరమేశ్వరుండు
"క్షితినాయకుండు తాఁ ♦ జేసితి ననుచు - బ్రతిభఁ బ్రజ్ఞల నిట్టు ♦ పలుకు పలుకులను
గరిమ నాతనివ్రతం ♦ బరయుటకొఱకు - స్ఫురణను కరికాళ♦చోడ భూవరుని
ధరణిఁ బ్రఖ్యాతుఁగా♦ మెఱయించుకొఱకు-హరుఁడు త్రిలోకైక♦గురుఁడు కారణుఁడు

ఈశ్వరుఁడు కరికాళుని పరీక్షించుట

మహితశివాచార ♦ మార్గప్రచారుఁ - డవిరళ సచ్చిదా♦నందమయుండు
..........................ఫలితుండుఁ బుణ్యపా♦పక్రియారహితుఁ
డల చతుర్విధఫలా♦పేక్షునిరసనుఁడు - కాల కర్మ విశాల ♦ కలుషవర్జితుఁడు
కాలకాలుండును ♦ కాలచేతనుఁడు,............................
అంగలింగ ప్రాణ♦లింగ సద్భావ - లింగత్రయాంగుండు ♦ లింగేంద్రియుండు
అష్టమదంబుల ♦ నద టుడఁగించు - నష్టపాశములఁజ ♦ య్యన నిరసించి
కామాదిగుణముల ♦ గర్వమడంచి - ధీమంతుఁ డూర్ముల ♦ తెఱువులుగట్టి
తామసంబును నిద్ర ♦ తగులును లేక - ధీమతి నున్నట్టి ♦ దివ్యస్వరూపుఁ
జెన్నగణాధీశుఁ ♦ జిదచిత్ప్రకాశుఁ - డున్న మందిరమున ♦ కుడురాజఘనుఁడు
చనుదెంచి యపుడుభా ♦ స్వద్భక్తి మెఱసి - అనురక్తితోడలిం ♦ గార్పణఁ జేయు
నవసరోచిత మెఱిఁగి ♦ యాపరమేశు - రూపును.......................నరసి
ప్రాపుగా నిష్టంబుఁ ♦ బ్రాణంబుఁ దృప్తి-లింగంబులకు నొసఁగి ♦ లింగేంద్రియుండు
సంగతి నిట్లు ప్ర♦సాదత్రైవిధ్య - మర్పితం బనుచును ♦ నానందమునను
సిద్ధప్రసాదసం♦సిద్ధిని యెఱిఁగి - హద్దుగాఁ గొనఁబోవు ♦ నతని హస్తంబు
తనకరంబునఁబట్టి ♦ ధవళదేహుండు - అనురక్తి నతని ♦ ప్రసాదంబు కరము

జంగమ లింగ వే♦షంబున నపుడు - మంగళమూర్తి ని♦ర్మలచరిత్రుండు
ఝట్టిలు ఝట్టించు ♦ ఝట్టిఝట్టికను - గట్టునఁ ద్రేవ్వుచు ♦ గౌరవంబునను
రుచి కాయ లడుగుచు ♦ రుచుల సొక్కుచును - నచలితభక్తి ♦ మోహాబ్ధిఁ దేలుచును
చెన్నయ్యతో సమర♦సించి చెయిపిడిచి - పన్నుగాఁ గూడి స♦ర్పణము సేయుచును
చెన్నయ్య నీపొత్తుఁ ♦ జెల్లించి తిపుడు - నన్నయ్య నీకృప ♦ నాకు సిద్ధించె
అని ప్రియం బలరను ♦ హాదేవదేవుఁ - డనురక్తిఁ జెల్లింప ♦ నంత నక్కడను

కరికాళుడు విచారము నొందుట

కరికాళచోడ భూ♦కాంతుఁ డీశ్వరునిఁ - బరిపరివిధములఁ ♦ బ్రస్తుతింపుచును
వేళ దప్పె నిదేమి ♦ విశ్వేశ్వరుండు - నేలొకో? చనుదేఁడు ♦ ఈయవసరంబుఁ
గొన♦డించుకయును నైనఁ ♦ గృపసేయఁ డెట్లు?-మన నైక్యముగ నన్ను ♦ మన్నింపఁడయ్యె.
తలఁప నైవేద్య♦పు♦దార్థంబులన్ని - చలిబడె రుచు లరు♦చ్యము లయ్యె నేఁడు
నాపాలిసర్వేశ ♦ నగజావిహార ! - పాపారి! నన్ గృపను ♦ పాలింపవేల ?
రక్షింపుమయ్య క♦టాక్షింపుమయ్య - దక్షదక్షాధ్వర♦ధ్వంస సర్వేశ !
అనెడినా సేవకు ♦ యాలింపుమయ్య! - యనుచుఁ గరికాళచో♦డావనీశుండు
శ్రీమహాదేవుని ♦ శివుని శాశ్వతుని - ధీమతితోడఁ బ్రా♦ర్థింపఁ [illegible]
చాటున నిలుచుండి ♦ చప్పళ్లు వినుచు - నేకైన తెఱఁ బుచ్చి ♦ సలచి మా మచును
హరహరా! యనుచు ♦ మహాదేవ యనుచు - ధరణీశ్వరుం డాత్మఁ ♦ దల్లడిల్లుచును
ఇట్టినైవేద్యము ♦ నీపదార్థములు - ముట్టఁడు మామాడఁ♦డభిముఖుఁడును గాఁడు
అర్పించువేళ దా ♦ నటు మీఱవచ్చె - నర్పితంబును గొనఁ ♦ డాయె శంభుండు
నారాజసం బేల? ♦ నాభక్తి యేల? - ఈరాజ్యపద మేల? ♦ ఈశ్వరునికొఱకు
ప్రాణంబు నిత్తుఁ ♦ దప్పనిభావమునను - మానుగా ననుచు నా♦మహిపాలకుండు
తెగువతోఁ గండగ♦త్తెఱతో శిరంబుఁ - దెగవైచికొన బోవ ♦ దేవదేవుండు

ఈశ్వరుఁడు కరికాళునకు ప్రత్యక్ష మగుట

చెన్నయ్య కెఱిఁగించి ♦ చెచ్చెఱ వచ్చి - అన్న రేంద్రునకుఁ ♦ బ్రత్యక్షమై యపుడు
ఇలతలాధీశ! నీ ♦ వీరీతి శిరము - కలుగ నేమిటికి స♦త్యంబు బిది వినుము
మత్ప్రియభక్తుఁడు ♦ మాన్యుఁడు మఱియు - సత్ప్రసాదాంగుఁడు ♦ సచ్చరిత్రుండు
మాదరచెన్నయ్య ♦ మందిరంబునకు - పాదుగా నేగి యా ♦ ప్రమథుని పొత్తు
నంబకవళముఁ గుడిచి ♦ యతనిసద్గోష్ఠి - నిం పలర సుఖియించి ♦ ఇటురాఁగ నింత
తడవాయె నీకు నం♦దంద మేమిటికి? - పుడమీశ! యనిన న♦ప్పుడు రాజవరుఁడు
మనసిజాంతకుని శ్రీ♦మన్మహాదేవు - ననురాగహృదయుఁడై ♦ యప్పు డిట్లనియె

కరికాలుడు మాదర చెన్నయ్య ఎవరని ప్రశ్నించుట

సర్వజ్ఞ! సర్వాత్మ! • శాశ్వతైశ్వర్య! - శర్వాణీహృదయేశ! • సచ్చిత్ప్రకాశ!
మాదర చెన్నయ్య • మహి నెట్టివాఁడు? - పాదుగా నతని సం•పాదనం బేమి?
అచ్చట నిరియింప • నచ్చితినండ - వచ్చుగా నతని మ•హాత్మ్యంబుఁ దెలిపి
ఆదరించి నిట్టి యీ•యవసరం బిప్పుడు - పరమాత్మ! యర్థింతు • పటుభక్తి మెఱసి
పట్టుగా నాతని • పాదపద్మములు - నెట్టనంబుగఁ జూతు • నేత్రోత్సవముగ
శ్రీమహాదేవేశ! • శ్రీపేన గూలిన - సోమార్ధధరుఁడు వా•నుకిభూవిభుండు
వాగనిభక్తిచే • భవముల వలదు - ధారుణీశ్వరునకుఁ • దా నిట్టు లనియె.
నీయశ్వమునుఁ బట్టి • పెయిచ్చునట్టి - కాయికలబ్ధమున • మానగుణుఁడుగను
జంగమంబులను బ్రీ•ణ్వాసంబులోన - భృగనికఁ గొల్చెడి • బుధజనసుతుఁడు
సాంఖ్యైశ్వర్యం బే•రాగవ్యాదయుండు - ఆదరించు మాహాత్మ్యుని నాత్మ నైన
కరమర్థిఁ గొనియాడఁ • గాజాల శివుఁడు - ....
అని యాకర్ణించియు • నా శంభుమూర్తి - ఘనుని సంతోష•భరితాత్ముఁ డగుచు
పరవిగానతని యుత•సగాను తెల్లింటి - నగనాథుఁ గోష్ఠిని • నగజాపవిభుఁడు

ఈశ్వరుండు కరికాలుని చెన్నయ్యయింటికి దోడి తెచ్చుట

మాదర చెన్నయ్య • మందిరంబునకు - పాదుగా దేవేశుఁ • డర్థివేశ్వరుఁడు
అతినివాస మల్లింటి గాంచి - హితభక్త పాష్టాంగ • మొఱఁగుచు వచ్చి
చెన్నగణాధీశు • శ్రీపాదములకు - నెన్నగా భక్తిఁ జాఁగి • పడియున్నఁ జూచి
చెన్నగణేశుఁ డా • క్షితిపాలపుత్రుని - నెన్నగా లేవెత్తి • చేతుల మోడ్చి
ఆదరించి గారవించి • నాలని కిట్లనిరి.— ....

చెన్నయ్య కరికాలుని నుతించుట

కరికాళచోళభూ • కాంత! మహేశ! - కరికాళభూనాథ • ఘనుండవు సన్నాథ
అవధారు భక్తిసా•మ్రాజ్యాన మెఱసి - కావేరీక్షేత్ర • పరుఁడవు నీ వెట్లు
కామితార్థంబులఁ • గడమట్టలేని - నా మహానంద్య భ్రమరాగ మేల?
కులజుండవు నీవు దుష్కులజుండ నేను - కులహితుఁడవు నీవు • మలినుండ నేను
శివదేవుఁడవు నీవు • జీవుండ నేను - భవసంహారుఁడవు నీవు • భవమూఢు నేను
శంకరుండవు నీవు • కింకరుండ నేను - సంకల్పి నేను నిస్సంకల్పి నీవు
దుశ్శీలుండను నేను సు•శీలుండ నీవు - స్వామివి నీవు • సాధ్వభావుఁడవు
బ్రహ్మకుల్లను • మూర్తివి నీవు - ఇక్కట్లు నన్నిట్టు • లలయింపఁ దగునె?
అనుచు నా చెన్న గ•ణాధీశ్వరుండు • వినుతించ నంత భూ•విభుఁ డిట్టు లనియె.
మాదర చెన్నయ్య! • మహనీయశ్యయ్య! - మాదర చెన్నయ్య! • మహాగణాచార్య!

కరికాళుని ప్రత్యుత్తరము

మాదర చెన్నయ్య • మహాదేవ నాయయ్య - మాదర చెన్న • మహాత్మ నాజియ్య!
ఒక జిహ్వఁ గొనియాడ • నోపర నేనెంత - ప్రకటింపఁగా నీదు • ప్రఖ్యాతమహిమ
నల గండువేల జిహ్వాల శేషుఁడైనఁ - లఁడె నీ ప్రస్తుతి • గడముట్టసేయ
నీ ప్రసాదముఁగొని • నీలకంఠుండు - నీ ప్రభావంబు నా • కెన్నఁగాఁ దరమె?
కులము మనుష్యులకు • మనుష్యులకేఁ గాక - మలలకుఁ దక్కి పక్షులకా కులము?
కలధాత్రి నొక్కటి జంగమస్థావరములకు - నిలయమై యుండుటను • నిలయంబునందు
జగము లేకయు • పక్షాలంబునందు - కులభేదముఁ జెన్నఁ • గూడునా యిట్లు
సమస్తధాతువులు • సమము పిండంబు - సహ మన్నపానములఁ • సంచరించుటయుఁ
సమమైన • నాత్మదేహములకు నాలుటయు నస్తము తోఁ జన్మ•పాపములఁబొందుటయుఁ
ఎండిలతగ్గు హెచ్చుగేర్పాటు సేయు - సందియ మెటులఁగ • సద్భక్తులకు
అదిగాక యోగులు • నశ్వముల్ కరులు - మొదలుగాఁ గల్గు • మృగంబులి ట్లెలమి?
తమజాతులనుఁ గాపఁ • దెసరయనుద్భవము - గమణ సేజాతి వర్గముల మానవుల
తమకొన జాతి భేదములు గూడినను - క్రమ మొప్పఁ బిండ మొక్కటి భేద మెద్ది?
కావున కులములు • కారణము గావు - అవిరళభక్తి మహానుభావమున
పాలింప సత్యసంపాదనుఁ డయ్యు - శివునిఁ జేరెడి శుద్ధచిత్తమే కులము
కులము ప్రధానమా? • గుణము లేకున్నఁ - గులమది యేపట్ల మహ•గుణము గల్గినను
పాలలోఁ బుట్టినా • బలువిషానలము - రాలలోఁ బుట్టినా • రత్నాలరాజు
నీటిలోపలఁ బుట్టి • నీటిలోఁ బెరిఁగి - నీటికి నంటక యుండు • నీరజమట్లు
తెలియ నలబిందు మహా•త్తికము బాయమ్య - నలఁగ నొల్లిటి నీటఁ •గలియనియట్లు
మలిన గింజన పోసి • మాధుర్యమునను - బలసి వెలియగు జేడి•ఫలము సంగతిని
అవనిభవారణ్య • మందులఁ బుట్టి - నవ్వడ వైతివి నిన్నుఁ • జెప్ప శక్యంబె?
మజబాపు చెన్నయ్య • మత్కులాచార్య! - మజబాపు చెన్నయ్య • మత్కులస్వామి
నీపాదములఁ గంటి • నినుఁ జూడఁగంటి - పాపారి! నితోడ • భాషింపఁగంటి
ఇదె నాకుఁ జేకూరె • నిహపరంబిపుడు - ఇదె నాకుఁ జేకూరె • నిష్టార్థసిద్ధి
అనుచుఁ జెన్నయ్య పా•దారవిందములఁ - గనుఁగొని కనుఁగొని • కరములు మోడ్చి
తను వెల్ల పొంగారె • తాఁ బ్రస్తుతింప - వనభువిఁ దమానుఁడు • పణిపై కరఁడు

చెన్నయ్య కేశ్వరునకు ప్రత్యుత్తరము

గట్టిగా కంగులఁ • గటిదేశమునను - కట్టి పులిపట్టు • కాసెయుతోను
కాలుని భీకర•కాలయములు ఝాని - కాలించు నీ త్రిశూలంబుతోను

తనపూర్వలిఖితముల్ • తాండవింపఁగను - రమ.....రావళులతోన
సురలయాఁకటిపంట • జూటంబుతోడ - మెఱుఁగుకెంజెడలలో • మిన్నేటితోడ
శిఖిమైఁ బుట్టఁ బా•ట్టిన సొమ్ముతోడ - సోమారి మరుని బెన•చినమాపుతోను
కరమొప్పఁ జలికొండ • కూఁతురితోను - నసమానదేహ భవ•శౌంగుఁడై పొలుచుఁ
బసవేంద్రగమనుఁడై • పాయకకొల్చు - ప్రమథులతోను వై•భవములతోను
హరుఁడు ప్రత్యక్షమై • యజహరుల్ గొలువఁ - గరిమను చెన్న•గణాధిపు కనియె.

చెన్నయ్యను ఈశ్వరుఁడు శ్లాఘించుట

భళిర మాచరచెన్న • భక్తిసంపన్న! - పరవి నీదివ్యప్ర•సాదంబుఁ గొన్న
నిజకడ మాకెన్న • నిజము మాయన్న - వలనొప్పఁ బ్రమథ • వర్గములలో నాది
ప్రమథుండవైతివి • భక్తి నసచితివి - విమలప్రచార • వివేకవర్ధనుఁడ
వనుచు మహాదేవుఁ • డనురక్తి మెఱసి - బనుగొనదేవిలోఁ • బలికె నిట్లను మ
కైలాసమునకైనఁ • గరమర్థి మేరు - శైలంబుమందా • శైలంబులైన
స్వస్థానములు గావు • సద్భక్తివరుల - స్వస్థానములు నిజ•స్థానములు మాకు
నావారుభక్తులు • సేవారియింటు - కావలివాఁడనై • కరమర్థిఁజంటి
బోలుఁ దేహంబుఁ • బనివాఁడనైతి - మూలమై సద్గురు • మూర్తినై లింగ
జంగమాకారమునఁ • జరయింతు వారి - సంగముఁ బాయ నో • శైలతనూజ!
చెన్న పురాతన • యూథంబలోనఁ - జన్నయ్య నాకు సం•పన్న శిరోమణుండు
అని జగదంబకు • శ్లాఘించుటయు - వినియును మాచరచన్న • విభుఁ జెట్లుఁ బలికె.

చెన్నయ్య ఈశ్వరుని వినుతించుట

అభవ యమాసుమ! • అద్వయానంద! - శుభమూర్తి నన్నింత • స్తుతి సేయఁ దగదు.
నీదానోదంబులై • నీకు ప్రస్తుతించి - నీవు భాషించియు • నెలుకడఁ దెలిసి
హితవున బోధించి • మతిపుంజుఁజేయు - మాత్రమున నే నేమి•మాన్యుడన! మఱియు
సుమఁడనా వీరొక్క . • గణములయింట-పనిఁజేసికొనియుఁ దిరి•గెముఁ జేసికొనియు
బ్రతికినవాఁడ మీ • భక్తులకృపను - శ్రుతిచుడనే స్వ•తంత్రత గల్గి నను.
నికటాక్షమే కాని • నేనెంతవాఁడ - నాకేల నింతట మ•న్మథమదోద్ధూత!
అని ప్రార్థనము సేయ • నభవుఁడా స్వాంతము - వన మలర దివ్యవి•మాన మెక్కించి.

కైలాసమునకు చెన్నయ్యను గొనిపోవుట

బ్రహ్మాదు లిరువంకఁ • బ్రస్తుతుల్ సేయ - బ్రహ్మాండమునా నైన • పరమేశ్వరుండు
చెన్నయ్యఁ గైలాస • శిఖరంబునకును - పన్నుగా దోడ్తెచ్చి • పరమేశ్వరుండు.

సరవిని బుష్పవ♦ర్షంబులు గురియ - తోరముగా దేవ ♦ దుందుభుల్ మ్రోయ.
మన్ననొసంగుచు ♦ మక్కువ మెఱసి - పన్నుగాఁ దోడ్తెచ్చె ♦ పరమేశ్వరుండు.
[చెన్నగణాధీశు ♦ శైవప్రమహిమ - సన్నుతిఁ వ్రాసినఁ ♦ జదివిన వినిన
భవభవాదులకు లోఁ♦గాక సద్భక్తి - శివకరమహిమలఁ ♦ జెలఁగుచుందురు]
అంతఁ గరికాళచో ♦ డావనీశుండు - శాంతసంహారునకుఁ ♦ గ్రమమునఁ జాల
సరవిగా నిర్మ్యావ♦సరముఁ జేయుచును - కరిమర్థిఁ గావేరిఁ ♦ గట్టించి యపుడు
తననియోగముఁ గొల్వఁ ♦ దాను సంప్రీతి - వినయంబుతో దేవ ♦ విశ్వేశుకడకు
నేతేర ధాత్రీశుఁ ♦ డెలమిఁ బ్రార్థించి - ఖ్యాతిగా శివుని సఁ♦క్కడ నిట్లు లనియె
గురుమూర్తి గురురాయ ♦ గురుదేశికేంద్ర - హరి యజార్చిత పర♦మాత్మ సర్వేశ!
శివకతంబుగ నేను ♦ జేయుసేఁతలను - భవహారునికె యర్ప♦ణములు సత్యంబు
చేతు లలయఁగఁ బూజ ♦ సేయుటే గాని - భాతిఁ గావించి...... నే నడుగ
నోరునొవ్వఁగ నిన్ను ♦ నుతియింతుఁ గాని - ఆరూఢముగ నిన్ను ♦ నపవర్గ మడుగ
ఆరూఢి భక్తిగ ♦ నాధ్యులయొక్క - చరణసేవకుఁడ మీ ♦ చరణసేవకుఁడ
నిన్నుఁ గాన నడుగ వ్రా♦రికను నీవొసఁగు - మన్నన లీవులు ♦ మహుఁడ! నీయాన!
అనుచుఁ బ్రార్థనఁ జేసి ♦ యఖిలేశ్వరునకు - ననురక్తితోడ న♦ట్లర్పణం బొసఁగి
నిజగృహంబునకుఁ బూ♦నిక నేఁగుచుండు - భుజగరాట్కంకణుఁడు ♦ భూతేశ్వరుండు
కరికాళచోడభూ ♦ కాంతునిమనసు - నొఱసియుఁ బ్రమథల్వ ♦ మొనఁగ నూహించి

వృషభరూపమున నీశ్వరుండు కరికాలుని పరీక్షించుట

ఆమహాదేవుండు ♦ నఖిలైకగురుఁడు - సోమార్ధశేఖరుఁడు ♦ సుభచరిత్రుండు
నుపమింప భావింప ♦ నూహింపరాని - యపరిమితమై వృష♦భాకారమునను
వాలముఁ ద్రిప్పుచు ♦ వడిశృంగముల కె - రలించి దిక్కులు ♦ చెవలి జిమ్ముచును
అక్కలించి బ్రహ్మాండ ♦ మిట్టిట్టు గాఁగ - అంబాలుగొంచు ♦ శ్రీవంబున మెఱసి
పాదఘట్టనల భూ♦భాగంబు నదుర - నాదిశేషుఁడు మ్రొగ్గ ♦ నష్టదిగ్గజముఁ
గలయంగ నిట్టూర్పు♦గములను దెసలు - వలనుగా నక్కొక్క ♦ వంకకు నొఱుగ
మొంగల లఘువులు ♦ జంఘాల గొరుచు - రంగరంగముకుఁ ♦ జనుదెంచె నట్టు
జనకులాధీశుని ♦ నేఁడలమిందఁ - జనుదేరఁగాదని ♦ నెస లెన్నియును
వత్స్యాగ్రమున భీక♦రాకారమునను - బ్రతిన వృషభేంద్రంబు ♦ వడి తెంచె నిదిగో!
ఈవృషభేంద్రుని ♦ కెదురేగి యుదటు! - తీంద్రించి యొక దండము ♦ చెప్పకపోదు
ఇక నెక్కడను వొలఁగ ♦ నేయుపాయంబు ♦ బ్రకటింప నింతలో♦పల మేలుకొనక
చక్రముల బాణములు ♦ శస్త్రములనెర - విక్రమంబున మెఱసి ♦ వేగ మీపశువు

వెల్వారంపక మతి • చా[illegible]గాని యూ — వెల్వగునే మనకు • కీర్తితోనాడేశ.
అనఁ గరికాళచో • నాపసీశ్వరుఁడు — నమస్క్రి [illegible] • కష్టఁ [illegible]నిరె
బసవేశ్వరుని[illegible] • ప్రత్యక్షు మయ్యెఁ — [illegible] మనవచ్చునే • భక్తిహీనతను
అసమాక్ష [illegible] • [illegible] — ముని [illegible]
ఎవరు మార్గంబున • నేతేర [illegible] — [illegible]
గవిసిపోల్గాడి [illegible] ప్రత్యేకింపఁ — [illegible]
నలరి [illegible] • [illegible] — [illegible]
ముప్పిడి [illegible] • [illegible] — [illegible] • [illegible]
మదిలోనఁ దలఁపఁ • మతియును [illegible] — ....
వచ్చునే ఇట బసవన్న స్వామి [illegible] — వచ్చునే [illegible] • మెచ్చు [illegible]
అని శాస్త్రమును [illegible] • [illegible] — [illegible]
పటపట [illegible] — [illegible] బసవస్వామి యప్పుడు
[illegible] • [illegible] — [illegible] • [illegible]
చవుడయ్య [illegible] • [illegible] — చవుడయ్యగారి [illegible] చరణములఁ [illegible]
వృషభేంద్రుఁ[illegible] • [illegible] — [illegible] ప్రణతులఁ • [illegible]
అటుమీఁదఁ [illegible] — [illegible] యనుచు
అవృషభంబు [illegible] — [illegible] • [illegible]
భయ మొకింతయును లేక • [illegible] — [illegible] • [illegible]
పాయక రాక పర[illegible]మాత్మ ని .... — [illegible] యప్పుడు
అరుదుగా సాష్టాంగ[illegible] మున [illegible] — [illegible] నున్న [illegible]
పంచవక్త్రములఁ [illegible] — పంచగోమయ[illegible] • [illegible]
తీయని[illegible] • [illegible] — [illegible] • [illegible]
[illegible] • [illegible] — [illegible] • [illegible]
[illegible] — జగదభి[illegible] • [illegible]
గారి[illegible] • కారుణ్యమున [illegible] — [illegible] • [illegible]
కరికాళచోడ భూకాంతుని [illegible] — నరుదొందఁ ప్రత్యక్షు • [illegible].

ఈశ్వరుఁడు కరికాళు నభినందించుట

కరికాళవక్రేశ • కల్మషవారి! — కరికాళచక్రేశ! • [illegible]!
మనము [illegible] • [illegible] — [illegible] నీవగు • [illegible] వరమె!
ప్రాపుగా [illegible] • [illegible] — [illegible]

ప్రాణంబునకు పోలిచి • బహుళ శ్రమాలన - బూన నిరతి భక్తిఁ • బూనితి నీవు
అదరక బెదరక • నట్టేట్లుగాక - సదయాత్మ రోయుదుగాఁ • బనుపెంచి యిట్లు
ప్రాణరాగము లేని • భక్తి చాపితివి - గానము నిపాటి • కరికాళచోళ!
మెచ్చితి నీభక్తి • మెఱిపడి కన్య - ఇచ్చెద నడుగుము • ఏమైన నన్నుఁ
గరికాళచోళుండు • గారవ్వ నణఁగి - పరువొంద సాష్టాంగ • మందుచు నపుడు.
దేవ! మహాదేవ! • దేవతారాధ్య! - పరమాత్మ! పరమేశ! పరతత్త్వమూర్తి!
అనుచుఁ బ్రార్థన సేయ • నంబికాధవుఁడు - ఘనముదితాత్ముఁడై • కరికాళు నెలమి

కరికాళుని కైలాసమునకుఁ గొంపోవుట

బహుముఖ విలసిత పుష్పకము నెక్కించి - విహితంబుగాఁగ బావుపుష్పములఁ గురియ
దొరకొని విద్యజ్ఞ • దుందుభుల్ మ్రోయఁ - బరువడి రంభాది • భామినుల్ వెల్లి
నర్తనై లాస్యంబు • లాడుచు రాఁగ - నర్ధేందుశేఖరుఁ • డంబికాధవుఁడు
కరికాళచోళుని • కైలాసమునకుఁ - బరువడి దోడ్తెచ్చి • భక్తిపరుఁడనఁ
బ్రమదంబు దనర దం • పతుల సంప్రీతిఁ - బ్రమథులలోపలఁ • బట్టంబుఁ గట్టె
శివకథామృతసేవ! • శివతత్త్వభావ! - ప్రవిమలగుణతేజ • భైరవరాజ!

ఆశ్వాసాంతము

అని పండితస్వామి • యారాధ్యేంద్రుఁడు - వినిపించె దత్కథా • విభవంబు మెఱసి
ధరను సద్భావ సంసిద్ధి శేశేంద్ర - స్థిరమూర్తి సాద పరంపరాభ్యంగ
సారభక్తి బసంగ • వర్ధిల్లెడిని!..

గద్య

ఇది పరమేశ మాహేశ్వర దివ్య - పదపద్మ మకరంద • పానసన్మధుక
భవ్యాంగ మలింగ • భక్తినిష్ఠైకశ్య - దివ్యసుధానంద • దీపితయుక్తి
కన్నడమత సహాంగారగురు శిష్య - సన్నుతసన్న ప్రసాదపటాక్ష
వరలబ్ధభాసుర • వాక్ప్రౌఢిఁ దనరి - నిరతమై శోభిల్లు • నిత్యసౌభాగ్య
సారశంకరదాస • సద్వంశజాత - వీరవ్రతాచార • వినయప్రభావ
మూలభక్తిశ్రీగురుఁ • బూజించుశ్రీల - లీలమున పోషించు లింగావమాత్య
నందితవరా వనవాండ • రాజుల చరిత - నవలితంబుగఁ బ్రథమాశ్వాస మయ్యె.

శ్రీ

నవచోళచరిత్రము

ద్వితీయాశ్వాసము

శ్రీ గురుపదభక్తి ♦ సేవానురక్తి! - భోగభాగ్యనిధాన ♦ ఘనతత్త్వజ్ఞాన!
త్రివిధప్రసాదాంగ! ♦ ధీజనసంగ - అకధరింపుము లింగ! ♦ యార్యప్రసంగ!
స్వామైనభక్తి వి♦శ్వాసఫలదుండు - భైరవనృపునకుఁ ♦ బండితస్వామి
పూని విక్రమచోడ ♦ భూనాథమహిమ - నానందహృదయుఁడై ♦ యానతిఁదొడఁగె.
స్థిరఘనమూర్తి శ్రీ♦కరయశఃస్ఫూర్తి! - పరమభక్తసమాజ ♦ భైరవరాజ!

విక్రమచోళునికథ

దురితవిదూరుండు ♦ ధ్రువచరిత్రుండు - కరకరి రిపుగజ ♦ కంఠీరవుండు
హరశైవవరశాద♦నందనరితుండు - విరహితసంసారు ♦ వీరావతారు
ఏకాంగమానసుఁడు ♦ హితచరిత్రుండు - శ్రీకరయశుఁడును ♦ స్థిరభక్తవశుఁడు
శుభమూర్తి విక్రమ ♦ చోడేశ్వరుండు - అభినవలీలల ♦ నలరుచుఁ జాల
నొప్పన్నభూముల ♦ జనవరేణ్యులును - అప్పనంబులఁ గొల్చు ♦ హర్షంబు దనర
పాయక యింతిఁ ♦ బార్థివేశ్వరుఁడు - ధీయుక్తి రాజ్యంబు ♦ స్థిరత నేయుఁ దాల్ప

విక్రమచోళుని దండయాత్ర

నంత నక్కడ నొక్క ♦ యవనేశ్వరుండు - పంతంబునను తిరుగుఁ♦బోటు గావరించె
అప్పనంబులఁ బంప ♦ కాగ్రహంబునను - మప్పిరిగొని పెక్కు♦మూకలఁ గూర్చి
ఆహవోద్యుక్తుఁడై ♦ యటు మోహరించియున్న - సాహసం బంతయు ♦ చారులచేత
విని మహాక్రోధమున ♦ విక్రమచోడ - మనుజవల్లభుఁడుమా ♦ ర్మలయుమ నపుడు
చతురంగబలముల ♦ సందడిగొనఁగ - నతివేగ మరిగి మ♦హాప్రతాపమున
నాపార్థివు జయించి ♦ యవనిఁ బాలించి - యేపున తనభూమి ♦ కేతెంచుచుండ

విక్రమచోళుఁ డీశ్వరలింగమును దర్శించుట

వడుమను ఘనవిపి♦నంబులలోన - గుడిగోపురంబులు ♦ కొలువు పూజరులుఁ
గానక ఒక మహా♦ఘనలింగమూర్తి - వెలుఁగొందుచున్న వా♦విభుఁడు వీక్షించి

ఈలీల నొక్కట ♦ నిట్టి పిన్నమున - నేలాగువను నంటి ♦ వీశ ! సర్వేశ !
గుడిగోపురములు మ♦ఱుక్కఁవ నెన్న నేవి?-కడు నర్థి సేవకుల్ ♦ ఘనతఁ బూజింప-
జొప్పడ రీరీతి ♦ సోమార్ధమౌళి ! - ఈపరమకానసం ♦ బెట్లు సహింతు?
ఎఱిఁగింపవే యీశ ♦ హితసత్ప్రకాశ ! - హరమూర్తి శ్రీకాళ♦హస్తీశ నట్లు
వెంచయిన నిన్నుఁ బూ♦జించుట లేదు - పంచినరీతి మృగ♦పంక్తులుఁ గాని
పఱతెంచి తమస్వయం♦భావముల మెఱసి - దర్శనంబును జేయు♦స్థలమును గాదు
ఈనిరాదరణచే ♦ నిట్లున్న నిన్నుఁ - గానక యేగుట ♦ ఘనతయే నాకు?

చోళుఁడు శివునికి కైంకర్యములు చేయఁబూనుట

నీభృత్యభృత్యుండ ♦ నీలింగజోడ - నీబంటుబంటును ♦ నీవారివాఁడ
కాయనిబలిమి త♦ప్పనియట్టిచెల్మిఁ - జేయుదు నేఁ జేయు♦సేవ లర్పణముఁ
గాఁ జేసికొనుమయ్య ♦ ఘనత నాయయ్య! - భ్రాజితభక్తి సై♦భవపుణ్యమూర్తి!
అనుచు విక్రమచోడుఁ ♦ డనురక్తి మెఱసి - తనబలంబులు గొలువఁ ♦ డా నచట నిలిచి
ఆరాత్రి శివరాత్రి ♦ కాఁగఁ బ్రఖ్యాత - చారిత్రుఁ డైనట్టి ♦ జనవరేణ్యుండు
స్నానవిధులను దీర్చి ♦ చయ్యన బుధుల-తో నేగుదెంచి సం♦తోషచిత్తమున
కరములఁ జరణములు ♦ ఘనత సంప్రీతి - హర్షంబు దనరఁ ♦ బ్రక్షాళనముఁ జేసి
తద్దయు శుభ్రవ♦స్త్రంబులు గట్టి - శుద్ధాత్ముఁడై భూత♦శుద్ధిఁ గావించి
భూనుతభసితత్రి♦పుండ్రములఁ దాల్చి - మానుగా రుద్రాక్ష♦మణుల విభక్త
ముగ శిరమాదిగా ♦ ముఖ్యతఁ దాల్చి - త్రిగుణాత్ముఁ డగు మహా♦దేవదేవునకు
ప్రతిభ దక్షిణపుది♦గ్భాగంబునందు - వ్రతనిష్ఠ దనర భ♦వ్యాత్ముఁడై యుపవిష్ట

శివపూజాప్రకారము

అరు దొందఁ గా బృసీ♦స్థానంబునందు - సరసిగాఁ గూర్చుండి ♦ సద్భక్తిఁ బూని
నమ్మికతోడఁ బ్రా♦ణాయామ మొకటి - సమ్మతిఁ గావించి ♦ సౌభాగ్యగరిమ
నప్పుడు గంగిమై♦లావులపాల - నొప్పుగా నాజ్యమం♦త్రముక్తంబుఁ జేసి
అగలార నదియు స♦హస్రములసంఖ్యఁ - బసిఁడికుంభములతోఁ ♦ బరువడి నింప
నగ నెన్న వస్త్రపూ♦తంబైన జలముఁ - బనుపడి మఱియుండు ♦ బంధముల నింపి
క్రమ మొప్ప గంధోద♦కములఁ బుష్పోద-కములను రత్నోద♦కముల మంత్రోద
కముల నిటువంటిప్ర♦కారములతోను - వరజలపూర్ణకుం♦భములను నిల్పి
ఆపూర్ణకుంభము♦లందును మఱియుఁ - బ్రాపుగాఁ గంధపు♦ష్పాక్షతల చిత్త
మర్పించి మఱియుఁ సా♦మాన్యభాండంబుఁ గూర్చి యచ్చట నిల్పి♦కొని యందు తోయ
ముల నుంచి యాభాండ♦ములయట్ల నర్చ - నల నొడఁగాఁ జేసి ♦ నోట్టితో నామముల

రమణతో మూలమంత్రమును మంత్రించి - మమతతో నష్టభిమంత్రించి జలము
సాక్షాత్కరించు పూజాద్రవ్యములను - ప్రోక్షించి యవియు సంపూర్ణ శుద్ధిఁ జేసి
సాధించి యర్ఘ్యాచమన సుపాద్యములు - నాదిగాఁ గలవాని కని వేఱువేఱు
పాత్రలఁ బెట్టి శుంభంబుగా నంటి - పాత్రలనిండఁ గాంచనముల నిల్పి
పాత్రంబుగా నప్డు పెఱఁగు సామాన్యపాత్రయు శ్రీశంఖపాత్రయు నిల్పి
పరఁగ జగములు నిత్యంబు పాత్రలంబందు - వరుదండ గంధపుష్పాక్షతల నిల్పి
ఆ యోగీశ్వరేశ్వరు వర్ణించు వేళ - సాయక గంధపుష్పాక్షతలు మఱియును
నాదిగాఁ బలు పూజాద్రవ్యములను - విధముగాఁ దనయొక్క విధనంబు కొలఁది
పూజించి యమనాభూతేశుఁ డిమ్మడి - రాజిలంబైన నిర్మాల్యంబుఁ దివియ
శ్రేష్ఠనదిమ్మనేల వెలుపుగ దర్భ - ప్రేలిసందున ముఖ్యంబిరులు పంధించి
నర్మిలి నయ్యమనాథుని శిరము - నిర్మాల్యమును భక్తి నిర్మించె బెంపొంది
తనరారు వెనుప్రేలఁ జెరివాతి వేల - ననురక్తిఁ దలఁచుచు హాస్యంబుతోడ
నా మహాదేవు నిర్మాల్యకుసుమములు - నేమంబుతోఁ దీసి నెత్తి వ్రేళ్ళసంధి
నిరుల వెన్నఁగ వట్టె నిర్మలభ్రూడు - శిరమున ధరియించెఁ జిత్తమునఁ బూని
తెలుపుగాఁ దలఁపుగా నాశీరియం దగ్ని - గరిమ సుద్యావమై ప్రజ్వలించినట్లు
ఘన శక్తితోడ మంత్రముల క్రియ మూలఁ - బరమేశ్వరుఁడు నిజంబైకొనవచ్చు
ఆట్టి మంత్రంబు హృదయంబున నిల్పి - పట్టుగా విశ్వాసపాత్రముఁ జేసి
అనేక తారాధ్య గణితైకసాధు - పాదుఁగా నిజభద్రకితునిఁ గాను
ఘన వద్ధి స్తోత్రప్రశంసింబుగాను - స్థిరమతితో నద్వితీయంబుగాను
మానసాబ్జమున సంస్మృతి నిష్ఠ నెఱపి - ధ్యానించి సతము నిత్యానందునకును
సాష్టాంగంబుఁ దనరఁ బుష్పాంజలి నిచ్చి - సుగవిగా నర్ఘ్యపాద్య వచనములు
గరిమ వస్త్రమును యజ్ఞోపవీతమును - తత్తచ్చి గంధాక్షతలఁ బ్రసూనములు
నుపహారములు పట్టి యుతయలింగమునను - నపరిమితేచ్ఛ శాస్త్రార్థములు నొసఁగి
తనరఁ యథాశక్తిఁ దమయోగి యపుడు - దనరార మూలమంత్రంబు జపించి
తెలుఁగొప్ప శ్రీమహాదేవునియొక్క - శిరమున పుష్పముల వాసిలుచుండు లునిచి
విభవంబు మెఱయ నావిర్భవచోదఁ - నభిషేకమును జేయ సాష్టాంగంబుఁ దన

వోఘుఁడు శివుని పూజించుట

నిలుకడతోఁ బ్రాణకేతులు వెరుఁగు - గలరారఁ దేనె మొంటిలు మధువులను
పంచామృతముల నా పార్థివేశ్వరుఁ గు - పంచాక్షరిని స్నానంభావితుఁ జేసి
స్ఫురణగా నటువిూఁద శుద్ధోదకములఁ - బరువడి పలుల స్నానములఁ జేసి

తొలువరంగఁ దనుపాటి ◆ తీయుష్ణోదకముల - మనసిల్లు హాయిమను ◆ మజ్జనం బొర్చి
కలయఁగఁ దరువాతఁ ◆ గంధోదకములఁ - జిలికించి యటుమీదఁ ◆ బుష్పోదకముల
మహి నెన్నఁదగిన సువర్ణోదకముల - మహిమఁ జెప్పఁగ నొప్పు ◆ మంత్రోదకముల
కర మర్థి నిట్లు క్రమక్రమంబునను - స్థిరమతితో నభిషేకంబుఁ జేసి
మూలమంత్రంబున ◆ ముద మొప్ప జేసి - మూలమంత్రంబున ◆ ముఖ్యతఁ దనర
నభిషేక మొనరించి ◆ యవనీశ్వరుండు - అభవున కప్పుడు శాస్త్రార్థసమ్మతిని
నలరార వస్త్ర శ్రీహాచ్యాచమనముల - నలువొందఁగా సన్నిహితంబులుఁ జేసి
రయమొప్పెడు నాసనం ◆ బొగి లింగమూర్తి - రమొప్ప కూర్చుండఁగా ◆ నొనర వినియమించి
ఆశివదేవున ◆ కఖిలాండపతికి - వాసిగా భసితంబు ◆ వలనొప్పఁ బూసి
సమవడి షణ్మహాపార్థివేశ్వరుఁడు - పరిపూర్ణసుజ్ఞాని ◆ భావమున మెఱసి

పూజోపకరణాదుల ప్రభావము

భూరివిమలయశముఁ గర్పూరంబు నగుచు - భూరిమి మెఱయుఁ ◆ గుంకుమ మొదలు గాను
ధర నెన్నఁ బరఁగు గంధద్రవ్యములను - బరఁగు గంధంబు సాంపర మేశు కొసంగి
కలయ శ్వేతంబు లఖండంబు లగుచు - వెలయు నక్షతలు సాంబవిభుని కర్పించి
యర్కపుష్పం బొకటి ◆ హరునిమకుటమున - నొక్కటిగా ధరియింపఁ ◆ గొనరొప్పునట్టి
తపము శీలంబు సంధ్యావర్తనఁ గలిగి - ప్రాప్తమైన యధ్యయనపరుల కర్థి
వాసికెక్కిన యాగసువర్ణములు కోటి - భాసితభాస్కరప్రఖ్యాతి మెఱసి

వివిధపుష్పార్చన మహిమ

ఇచ్చిన ఫలముల ◆ నిభచర్మధరుఁడు - ఇచ్చును తప్పఁడు ◆ ఇది యెఱుఁగ సత్యంబు
అలరారఁగా నట్టి ◆ యర్కపుష్పముకు - వెలఁగి వేయిటుఁ బూజచేసినయట్టి
ఫల మిచ్చుఁ గరవీరప్రసవ మొక్కటియుఁ - వెలయఁగాఁ గరవీరకుసుమల వేయింటు
పూజచేసినయట్టి ◆ పూర్ణఫలంబు - భ్రాజిల్లు మారేడుపత్ర మొక్కటియు
ఆబిల్వపత్రసహస్రములఫలముఁ - ప్రాభవంబుగ నిచ్చుఁ ◆ బద్మ మొక్కటియు
ఆపద్మపుష్పసహస్రములఫలము - ప్రాపుగా నొసఁగును ◆ బకపుష్ప మొకటి
పూలకింప బకపుష్పములసహస్రముల - ఫల మిచ్చు దుత్తూరప్రసవ మొక్కటియు
మానుగా దుత్తూరసూనములఁ వేయుఁ - గూర్చిన ఫలమిచ్చు ◆ బృహతిపుష్పంబు
రాణించు బృహతీసహస్రములఫలము - ద్రోణపుష్పం బొకటి ◆ దొరకొని యొసఁగు
పరికింప ద్రోణపుష్పములవేయింటఁ - గరమర్థిఁ బూజింపఁగా నెంతఫలము
అంతఫలం బిచ్చు ◆ నపమార్గ మొకటి - సంతసంబునఁ బ్రాన్ని ◆ పశుపతిఁ జేర్చి
నరవి నపామార్గసహస్రములఫలము - నరుసఁగా గుశపుష్ప మొక్కటి యొసఁగు

అల తుళసీపుష్పస♦హస్రములఫలము - ఇలి సెన్న నీలోత్ప♦లం బొకటి యొసఁగు
ఆనీలజలజ♦సహస్రంబుకంటెఁ - బూని చయ్యన భక్తి♦పుష్ప ముత్తమము
అటుగాన భక్తిచే ♦ నవనీశ్వరుండు - నిటలలోచనుని పూ♦నిక నిష్ఠ మెఱసి
కరవీర కలిగొట్టు ♦ కాంచన పొన్న - విరజాజి చామంతి ♦ వీరకృతమాల
ద్రోణ బృహతులు వద్ది ♦ గుత్తొంకములు - శోణ నీరేజ ప్ర♦స్తుతకందరాళి
విరు లాదిగాఁ గల ♦ విరులును మఱియు - మారేడు దవనము ♦ మామిడి జమ్మి
నేరేడు కలగర ♦ నెమ్మికుసుమముల - హర్షంబుతోడ స♦హస్రనామములఁ
బత్రములఁ బుష్పముల ♦ భక్తిఁ బూజించి - నేత్రత్రయునకు పూ♦నిక నిష్ఠ మెఱసి

దీపారాధనఘృతమహిమ

క్షీరత నెన్నఁగఁ గపిల♦ధేనువులఘృతము - నరుదొంద నుత్తమ♦మచ్చము తెలుపు
గోవులనెయ్యిఁ జే♦కొన మధ్యమంబు - భావింపఁ దక్కిన ♦ యావులనేయి
అధికనీరస మని ♦ యవనీశ్వరుండు - కదలిక నాకపిల♦గోవులనేయి
వారునిదీపంబుకై ♦ స్వర్తితో నొసఁగి - ఇవ్వొంద నిష్ఠాట ♦ యిరువదియైదు

నైవేద్యప్రమాణము

వలరుబియ్యపుగింజ ♦ లలరారఁ బట్టెఁ - డమరఁగా శుక్తియౌ ♦ నగుట నవి రెండు
గూడఁగాఁ బిడికెఁడౌ ♦ గొర్కెనా రెండు-పిడికిళ్లఁ గూడి ♦ నొప్పెడు చారెఁ డనఁగ
నట్టిచారలు రెండు♦నైనఁ గుడపంబు - నట్టికుడపంబులు ♦ నవి రెండుఁ గూడ
దోసిలి యనఁబరఁగు ♦ దొరకొని యట్టి - దోసిళ్లు రెండైనఁ ♦ దుది కుంచెఁ డగును
ఆరెండుకుంచంబు ♦ లవి యిరస యగును - వారూఢి నిరసలు ♦ నవి రెండుఁ గూడేఁ
తూమెఁడు నవియుఁ ప్ర♦స్తులముగా రెండు-తూము లిద్దుములు ని♦ద్దుములు రెండైన
నలుతుము యనఁ బరఁగు ♦ నలుతుము లైదు - నలరారఁ బుట్టెఁడు ♦ నవి రెండునైన
నిరుపుట్టు లనఁ బరఁగు ♦ నీశ్వరేశునకు - నరుదొందఁ జేయఁగా ♦ నైవైద్య మగును
అని యార్యు లెన్నదు♦రదియ యుత్తమము-సువతఁ బుట్టెఁడు చేయఁ♦గా మధ్యమంబు
అంతకుఁ దక్కువ ♦ యధమ మనఁబరఁగు - నింతగా నల్ప నై♦వేద్యములకును
భావింపఁ దూమెఁడు ♦ బరఁగ నుత్తమము - కావున నిట్లు నా♦గమయుక్త మగును
రమణ విక్రమచోడ♦రాజు హర్ష మునఁ - గ్రమమొప్ప నహిరాజ ♦ కంకణునకును

నైవేద్యాన్నభేదములు

అరసి నైవేద్య మ♦ఖండములుగాను - సరవి నడిపించిన ♦ సన్నబియ్యంబు
పాలును నందు త్రి♦భాగములు పాలు - పాలలో నర్ధంబుఁ ♦ బరఁగు తోయములు

మూలవరాన్నాతో య♦ములలోన సగము - పెసరబేడలును సం♦ప్రీతి పాకంబుఁ
బరువడిఁ జేసిన ♦ పరమాన్న మంద్రు - నరునొంద నుప్పు మిరి♦యంబును బసపు
జీలకఱ్ఱను గూర్చి ♦ చేయుపాకంబు - నారూఢముగ హారి♦ద్రాన్న మనఁ బరఁగు
వంచితంబుగ నచ్చ ♦ మావులపెరుఁగు - మంచిది పులుసుగా ♦ మక్కువఁ గలిపి
ప్రీతియుఁగా నపుడు ♦ బియ్యంపుఁ బిండి - ఖ్యాతిగా ద్విగుణాధి♦కంబుగాఁ గలిపి
ఘనత లవణము మాఱుఁ♦గాయయు నిడిన - ననురక్తి దధ్యన్న ♦ మని యనఁ బరఁగు
మొగి తండులార్ధములు ♦ ముద్గఖండములు - దగుపాటి నిర్మలో♦దకములఁ గూర్చి
పాయని యొఱుకచే ♦ పాయసముఁ జేసి - ధీయుక్తిగా మిరిచ♦తిలచూర్ణములను
మిళితంబుఁ జేసి నియ♦మించిన నదియు - నలరారఁ గృసరాన్న ♦ మని చెప్పనొప్పు
పాయసాన్నము ♦ రజతపాత్రంబు నించి - పాయసాన్నంబులో♦పల సగము నెయ్యి
పద నెఱిఁగి గుడ మిడి ♦ పాకంబుఁ జేయ - నది గుడాన్నం బని ♦ యార్యు లెన్నుదురు
పరఁగ బియ్యాంబులో♦పలఁ ద్రిభాగములు - గర మర్థితో ముద్గ♦ఖండములఁ గూర్చి
పాక మొందఁగఁ జేయఁ ♦ బరఁగు నన్నంబుఁ - నకలంకముద్గాన్న ♦ మని యనఁ బరఁగు
పరువడి వస్త్రపూ♦తం బైన యట్టి - జలములఁ గడిగిన ♦ సన్నబియ్యంబు
శుద్ధోదకముల భా♦సురముగా వార్వ - శుద్ధాన్న మంద్రు ప్ర♦శస్తముగా నెపుడు
కందులుఁ బెసలు సెన♦గలును మినుములును-పొందుగా సూపముకుఁ ♦ బూన నుత్తమము
ఎనయంగ నివి గాని♦యవి నైవేద్యమునకు నెప్పుడును ము♦ఖ్యంబులు గావు

నైవేద్యార్హము లగు శాకములు

కలయంగ గుమ్మడి♦కాయయుఁ బొట్టి - ములుక చిటిమొటి సూక్ష్మ♦ములును నాపిదప
దొండయుఁ జేమయు♦బీఱ దోసకాయలును - నరయఁగా నివి♦ మొదలుగాఁగఁ బ్రఖ్యాతి
నడరి శ్రుతిస్మృతు♦లను నిషేధింపఁ - బడని ద్రవ్యంబులుఁ ♦ బనుపడ వలయుఁ
గలయ మంచి జీర♦కర లవణములు - నేయి యావని♦మ్మలయందు నందుఁ
గలుప యోగ్యము లని ♦ ఘనులు సెప్పుదురు - ....
శృంగిబేరము కంద ♦ సురగికాయయును - సంగతిఁ బెండలము ♦ సరవిని నాల్గు
అరుదంద నివి శివార్పణ ♦ మని స్మృతులుఁ - గర మర్థిఁ గొనియాడుఁ ♦ గావున నష్ట
ధాత్రీశుఁ డెలమి శా♦స్త్రప్రసిద్ధముగఁ - బరువడి పూనిక ♦ బలసిన నిష్ఠ
క్షితిఁ బూర్వమున నందుఁ ♦ జెప్పంగఁ బరఁగు - నతుల శేషాన్నప♦దార్థంబు నెలమి
అప్పుడు పాకమై ♦ నలరు సుగంధ - మొప్ప నేత్రంబుల ♦ కింపు సొంపుగను
పసిఁడిపళ్లెములతోఁ ♦ బరమహర్షమున - నసలార నిడుచు చో♦డావనీశుండు
తెలివొందఁగాఁ గపిల♦ధేనువులఘృతము - నలరార నుత్తమం♦బది యగుననుచు

ధవళగోఘృతములు ♦ తనరమధ్యమము – దవిలి తక్కిన గోఘృతం బధమంబు
ధర వెన్న క్షీర దధులోపలను – గరిమ నుత్తమమైన ♦ కపిలధేనువుల
పెరుగును బాలును నేయి ♦ ప్రీతితో నిడుచు – ....
లవి పనస నారికేళము మాతులుంగ – ఫలలిత ఖర్జూర ♦ కదళికా ద్రాక్ష
ఫలములు చామ ♦ పర మేరువనము – పొలుపొంద బ్రోవుగా ♦ బోలయగా నునిచి
[illegible]మహోత్సవ ♦ తఖిలాధిపతికి – సోమార్ధజూటునకు ♦ శోభితాంగునకు

విక్రమ చోళుఁడు నైవేద్య మర్పించుట

అట్టి నైవేద్యంబు ♦ నలఫలములను – పట్టైన [illegible] కెంపు
మునకొని శిలంబు ♦ మురువు [illegible] – [illegible] క్రముకములు ♦ వనరువల్లీ[illegible]
[illegible] సహితంబుగా ♦ బరిగొని [illegible] – [illegible] నాగవల్లీదళంబులను
తాంబూల మాపరా ♦ త్పరునకు నర్థి – [illegible]
[illegible] ♦ [illegible] – [illegible] వెలుంగింప
[illegible] గంధికం [illegible] – [illegible] ♦ [illegible]

షోడశోపచారములు – లిఙ్గమహిమ

ధూమ[illegible] ♦ [illegible] – [illegible] వేసి
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
.......................[illegible] – [illegible]
[illegible] ♦ [illegible] వైభవం[illegible] ♦ [illegible]
అట్టి[illegible] ♦ [illegible] – [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] – [illegible]
[illegible] ♦ [illegible] – [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] – [illegible]
[illegible] ♦ [illegible] – [illegible]
[illegible] ♦ [illegible] – [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] – [illegible]
[illegible] ♦ [illegible] – ప్రాపుగా శివలోక ♦ [illegible]

దీపప్రభావము

దీపమాలికలు నాదేవదేవునకు - నేపుగ నొసఁగి ◆ మహోన్నత మెఱసి
పుత్తడికపువాసి ◆ పూజ్యతఁ దనర - నత్తఱి గోళకాకార మాలింగ
మాకారమై యూర్ధ్వ ◆ మావలయంబు - శ్రీకంఠు డైన యాశివలింగమునకు
కూర్మి నలరంగ నంగుళిత్రయముఁ బెంచి - పేర్మిశిఖామణి ◆ ప్రియపూర్వకముగఁ
ఆగోళకాగ్రము ◆ నందులనిల్పి - బాగొందునట్టి యాభరణంబు వెట్టి

ఆభరణధారణ వర్ణనము

వేడుక నట్లు సవిస్తారముగను - లింగంబు కొలఁది గల్గియుఁ బ్రకాశింపఁ
బంగారమునను బ్రభావృత్తునంగ - నాభరణముఁజేసి ◆ యటుమీఁద మెఱయ
హారునేరు నట్టి మహాభరణంబు - హర్షంబునను నిండి ◆ హాటకంబునను
పూనికతోఁ బద్మపుష్పములఁ జేసి - ఆనడిమిని మిగుల ◆ ననురక్తి మెఱయ
నవరత్నములఁ గూర్ప ◆ నవి పురాణోక్తి - నివలనతుంత్ర మాలికల్గాఁ జేసి
ఆవి వాకిటను ప్రదేశాంతరమందు - రవళిసూత్రములఁ దోరణములఁ గట్టి
స్ఫురణ మృగములు గరి ◆ సోఁకనియట్లు - నొరమిమృగవ్యాధుఁ ◆ డొడ్డెడునట్లు
నిరవొందఁగా సమస్తేంద్రియంబులను - మురిపెంబుతో నతని ◆ ముఖముగాఁ జేసి
అర్చనంబులుసేయు ◆ చతనితో మనసుఁ - గూర్చి పొరగలేని ◆ కూటమిసుఖము
జిగురంటువిడలి చిలుకనుబోలి శివుఁడు - తగులమైనట్టి యాధాత్రీశ్వరునకు
ఆవిశ్రుతినొనర్చ ◆ చాలింగమందు - నావిర్భవించి ప్రసన్నాత్ముఁ డగుచు
హర్షంబుతోడ ◆ విక్రమచోడునకును - హర్షంబు దనరఁగా ◆ నప్పు డిట్లనియె.

విక్రమచోడున కీశ్వరుఁడు ప్రత్యక్షమగుట

రమణ నీరాజ్యభారం బంత విడిచి - క్రమమొప్ప నాకొఱకు ◆ కాననంబునను
బాగొంద బ్రాకునఁ ◆ బ్రాఁకినయట్టి - తీఁగచందంబున ◆ ధీయుక్తి మెఱసి
అన్యథాగాక మోహంబులు మాని - నన్నుఁ బ్రార్థించుచు ◆ నణఁగి పెనఁగితివి
వలచి వలపించిన ◆ వశ్యులౌ భక్తు - లెలమి మీమహిమల ◆ నెన్నఁగాఁ దరమె
నీరాష్ట్రమునకు పూనిక నేగి మీరు - కూరిమి మెఱసి మఱపుకవశివాలయముఁ
గావింపు మచ్చట ◆ ఘనకీర్తు లలర - భావజ్ఞ! నీకు నేఁ ◆ బ్రత్యక్ష మగుదుఁ
బరమార్థ మిది నమ్ము ◆ భక్తినీసొమ్ము - మఱచిననైన నేమఱుసుమ్ము మిమ్ము
అని మహాదేవుఁ డిట్లానతిచ్చినను - జనవరేణ్యుఁడును భావస్వద్భక్తి మెఱసి

చోళుఁడీశ్వరునానతిని తనపురంబున కేగుట

ఖండేందుమౌళికిఁ ♦ గాంతుఁడై వాఁడు – దండప్రణామంబుఁ ♦ దగ సమర్పించి
అతనియానతిఁ జేసి ♦ యాతనిసద్భక్తి – రతిఁబూని తననిజ ♦ రాష్ట్రంబునకును
పఱతెంచి యట్టులా ♦ పార్థివేశ్వరుఁడు – హరునకు నంబికా ♦ ధవున కభవునకు
గిరిజాప్తునకు హిమ ♦ గిరినివాసునకు – కనకకాండములచే ♦ ఘటితమై తనరు
ఘనమైనకొమ్మలు ♦ గలప్రాకారములు – మేలిమికనకంపు ♦ మేడలు మెఱయఁ
గ్రాలుపతాకములు ♦ ఘనదర్పణముల – తోరణంబులను హా ♦ ద్దుగఁ బ్రకాశించి
సరసంబులైన న ♦ క్షత్రమాలికల – ....
కందువతోఁ జంద్ర ♦ కాంతంపుఱాల – సంధించుసోపాన ♦ సరణుల మిగిలి
భర్మరత్నంబుల ♦ ప్రభలు వెలుఁగొంద – పేర్మికెక్కినయట్టి ♦ బేరిశాలలును
ప్రమదంబు దైవాఱఁ ♦ బట్టణంబునను – ....

చోళుఁడీశ్వరుని వియోగమును సహింపలేక వగచుట

భార్గజ్ఞుఁడైన యా ♦ పార్థివేశ్వరుఁడు – హరుమూర్తి నచ్చట ♦ నలరారకున్న
నిరవొంద నిముసము ♦ నేఁడుగాఁ దోఁప – పరువడి నన్నపా ♦ నాదుల మఱచు
నతనిమోహంబు హృద ♦ యాబ్జముననిల్వ – నతనిఁజూడని క ♦ నులనాయాసమొందు
చిత్తంబు శివునిమీఁదఁ ♦ జేర్చి చింతించి – యత్తఱి రావైతి ♦ వా శివా! యనుచు
నిట్టూర్పులను మోము ♦ నెఱవాడియుండఁ – బట్టుగాఁ దమకించి ♦ పలుమాఱుఁదలఁచు
హరుమూర్తి కెడయైతి ♦ నహహా యటంచును – పొరిఁబొరినిట్టుతాఁ ♦ బొక్కుచు మఱియు
అలమహాత్మ్యం బేల ♦ యలయించె నన్ను – నిలిచినచోటను ♦ నిలువఁగారాదు
నమ్మించెనెట్లు మ ♦ న్ననపుచ్చెనెట్లు – నమ్మించి యిట్లు విడ ♦ నాడెఁగా నన్ను!
అతను ప్రత్యక్షమగు ♦ నంతలోపలను – రతిఁబూని సూదంటు ♦ రాతిచందమున
నతనిఁ గూడెడిగూర్మి ♦ యది గాననైతి – ప్రతిభతో నూనిచేఁ ♦ బట్టినయట్లు
అతనంటుఁబాయని ♦ యనువెఱుఁగనైతిఁ – దతముగా లక్కఫ ♦ త్తడిఁ బొరయున్నట్లు
అనియని లింగ ♦ దశావస్థలందు – మనుజేశ్వరుఁడును ని ♦ ర్మలచరిత్రుండు
మగ్నుఁడై లిప్తుఁడై ♦ మనసొక్కటుయ్యఁ – దగ్గఱి నతనిఁ ♦ బ్రార్థనఁ జేయునంత

ఈశ్వరుఁ డతని యనన్యభావమునకు సంతసించి చోళునిపురమున లింగాకృతితో నెలకొనుట

ఆమహాదేవుఁడు ♦ ననఘుఁ డవ్యయుఁడు – సోమార్ధధరుఁడు వా ♦ సుకికంకణుండు
భక్తాంతరంగుండు ♦ భక్తవత్సలుఁడు – భక్తాబ్ధిచంద్రుండు ♦ భక్తసాకారి

భక్తచింతామణి ♦ భక్తసురభియును - భక్తకల్పద్రుమము ♦ భక్తవిశ్వాస
ఫలదాయకుండు నా♦పరమేశ్వరుండు - విలసితంబుగ నట్టి♦ విక్రమచోడుఁ
డలరు తత్సేకని♦ష్ఠాపరత్వమునకు - నరుదందు కోటిసూ♦ర్యప్రకాశమున
జ్యోతిప్రకాశకా ♦ జ్యోతిర్లింగంబు - ఖ్యాతిఘనాకారుండు ♦ గావించునట్టి
హాటకమణిమయం♦బై ప్రకాశించు - హాటకంబైన శి♦వాలయంబందు
మహనీయ పరమసా♦మ్రాజ్యవిభవుండు - మహితబ్రహ్మస్థాన♦మందు విఖ్యాత
మందు లింగాకార♦మై నిలిచె నంత - కందువ నిట్టులు♦ గాఁగ నావిభుఁడు
మేనఁ బులకలుపొదువ ♦ మించినభక్తి - నానందబాష్పంబు ♦ లలుగులువాఱ
కిరమర్థి నారాజు ♦ కరములుమోడ్చి - తద్గణాధీశునకుఁ ♦ దడయక యపుడు
నిండిన సద్భక్తి ♦ నిష్ఠ దొలుకాడ - దండప్రణామంబుఁ ♦ దగ నాచరించి
పాశైవసద్భక్తి ♦ పరవశంబునను - నాదేవతారాధ్యు ♦ కిప్పు డిట్లనియె.

విక్రమచోళుఁ డీశ్వరుని స్తుతించుట

జయజయ హృదయేశ ♦ సత్యప్రకాశ - జయజయ భవనాశ ♦ సద్గుణోల్లాస!
జయజయ మన్నాథ! ♦ జయ జగన్నాథ - జయ భర్త జయ కర్త ♦ జయ లింగమూర్తి
హరిహరాదులకైన ♦ నందరానట్టి - గురులింగమూర్తివై ♦ యుద్భవించితివి
నీదయ యిది యెల్ల ♦ నే నెంతవాఁడ - నోదేవతారాధ్య ♦ యోభవారాధ్య
నమ్మినభక్తుల విడ♦నాఁడవు గాక - నమ్మ నాపాలి మొక్కో ♦ నగజాధినాథ
తల్లివి తండ్రివి ♦ దాతవు నీవె! - కల్ల గాదిదియు ని♦క్కంబు నిక్కంబు
అని పెక్కుభంగుల ♦ నాపరాత్పరుని - గర మర్థిఁ గొనియాడి ♦ కువలయాధీశు

చోళుఁడు షోడశోపచారముల నీశ్వరు నర్చింపనెంచుట

నలినెన్న కాలవే♦ళల ప్రమాణంబు - నిలుకడఁ దప్పక ♦ నిష్ఠ నేమఱక
అపరాత్పరునకు ♦ నఖిలైకపతికి - పావనునకు మతి ♦ భావజారికిని
సత్యసదాచార ♦ సంపద మెఱసి - నిత్యలింగార్చన ♦ నియతిఁ జెంపొంది

ఆవాహనార్ఘ్యాదుల ఫలవిచారణము

కర మొప్పఁగా శత♦క్రతువులఫలము - హర్షంబుతో నొసఁగు ♦ నావాహనంబు
సురపతిపట్టంబు ♦ చూరగా నొసఁగు - నిరవొందశివునకు ♦ నిచ్చు నాసనము
పాతకారిష్టముల ♦ బఱబఱఁజేల్చు - దాత్మ్యత్వ మాయను ♦ లగునట్టు నొసఁగు
కర మర్థి నసమానుఁ♦ గాఁ జేసి ప్రోవ - నిరవొందు శివునకు ♦ నిచ్చు నర్ఘ్యంబు
చలపోయఁగాను చి♦త్తంబు సుఖంబు - విలసితంబుగఁ జేయు ♦ వింజామరంబు

కరకరిఁ బూను రో♦గంబు లణంచు - హరునకుఁ జేసిన ♦ యభిషేక మెలమి
ఒరిమ దీర్ఘాయుష్య ♦ మొసగు వస్త్రంబు - ఇరవొంద నుపవీత ♦ మిచ్చు బ్రాహ్మతను
గణనాయకత్వంబుఁ ♦ గ్రక్కునఁజేయుఁ - బ్రణుతింపఁదగిన యా♦భరణంబు లెన్న
నక్షయసుఖ మొసఁగు ♦ నలగ గంధంబు - నీక్షితితత్త్వంబు ♦ నిచ్చు నక్షతలు
క్రయముగా స్వర్గభో♦గంబులు నిచ్చు - నయమొప్ప నొసఁగు నా♦నాప్రసూనములు
శాపహారంబుగాఁ ♦ బఱచు ధూపంబుఁ - జేపట్టి మృత్యువు ♦ జెఱచు దీపంబు
తిమ్మన సకలప♦దార్థమ్ముల తృప్తి - నమ్మికతో నొసఁగు ♦ నైవేద్య మెలమి
ప్రఖ్యాతమగు కీర్తిఁ ♦ బరువడి నొసఁగు - ముఖ్యపనంబు గా ♦ ముఖవాసనయును
స్థిరత శుద్ధాత్మని ♦ జేయంగ నేర్చు - నిరతమైనటుకంటి ♦ నీరాజనము
అమితప్రకాశత్వ ♦ మలరింప నేర్చు - విమలగోచులచేత ♦ వెలయు దర్పణము
ధ్రువముగాఁ బుత్రపౌ♦త్రులఁ గలుగఁజేయుఁ - బ్రవిమలంబగు పరి♦పక్వఫలములును
మెలఁకువ స్వర్గంబు ♦ మెఱుపడి నొసఁగు - నలపంచసౌగంధి♦కం బైన విడెము
తొడరి జన్మాదుల ♦ దోషంబు లార్చు - యదుగునఁ బోకార్చు ♦ నాప్రదక్షిణము
అన్నవతో దేహ ♦ మాద్యంతములును - నెన్ని రేణువ లంటు ♦ నన్నివర్షములు
కర మర్థి స్వర్గలో♦కమున భోగములు - నివొందఁగా నొసఁగు ♦ నీశ్వరునెదుర
నప్రతిమైన మ♦నస్సుతో నిడెడి - సుప్రసిద్ధంబగు ♦ సుప్రణామంబు
స్థిరకరంబుగ దివ్య♦దేహంబుతోను - స్ఫురణత నొసగు సం♦పూర్ణ్యావేదపము
మహి సేయునట్టి స♦త్స్తోత్రములు - బహువిధంబులఁ బాడు ♦ బహుపురాణంబు
నందికేశ్వరుసమా♦నంబుగాఁ జేయు - నిందుధరునకు నీడ ♦ నిచ్చిన గొడుగు
కర మర్థి వాయులో♦కమున వర్తించు - హరున కర్పించుచో ♦ నాలవట్టంబు
అలర మయూర గ♦ణాదీశు పేరి - మలహరుఁ గొలిచి ని♦ర్మలుండగు పవని

మయూర చామరాది సేవన విచారణము

శూరిమి నొసఁగు చే♦కొని శివున కచ్చు - సారస్యమైన మ♦యూరచామరము
కొమరారఁగా నూరు♦కోట్ల యుగములు - ప్రమథేశుసన్నిధి ♦ బాయనీదవి
ప్రమదంబుతో నొసఁగు ♦ ప్రేమతో కిడిన - చమరీమృగంబుల ♦ చామరంబులును
మక్కువ శివలోక♦మాన్యులఁ జేయు - ముక్కంటికి నొసఁగిన ♦ మృదువగు శయ్య
గరిమ సమస్తయో♦గముల నొసఁగు - గిరిజేశు కొసఁగు సం♦గీత కృత్యములు
మున్ను సంగీతంబు ♦ మొదలుగా లెస్స - వినికియు మొదలుగా ♦ విశ్వేశుఁ గొలుచు
ఖ్యాతిగా మనఁజేయు ♦ కలకాలములును - ప్రీతితో శివున క♦ర్పించు వాద్యములు
శివపదంబునఁ బొంది ♦ శివసుఖం బంది - శైవుల మహిమఖ్యా♦తిముగా నొసఁగు

ధ్యానించి హృదయాబ్జ♦మధ్యంబున శివుని - పూనికతో నిల్పి ♦ పూజింప రతియు
సత్తుగా నిట్టియుప♦చారములు సెన్న - నుత్తమంబయినట్టి ♦ యుపచారములను
పూవిక నట్టియా♦పురసంహరునకు - భూనాయకుండు సం♦పూర్ణత మెఱసి
గౌరకొని దీపంబు ♦ మొదలుగా గలుగు - గరిమతో డుతి నిట్టి♦కార్యంబు లన్ని
మునుకొని నైవేద్య♦మును తుదగాగ - ననురక్తిఁ జేయు న♦త్యంతపూజలను
ప్రవిమలభక్తి తోఁ♦ద్పరతఁ జెన్నొంది - శివు భజింపుచును పూ♦జింపు చెన్నఁడును
పరిమాణమ్మఁ డాలేరి ♦ భావంబునకును - పరదుఁడై ద్వారిక♦వాటములుఁ దనకు
దా విడఁజేయు సం♦తతము నీరీతి - భావజ్ఞుఁడైన నా♦పార్థివేశ్వరుఁడు

విక్రమచోళుఁడు ఈశ్వరాలయమున కరుగుట

శివున్ని భజింపుచు♦ చిత్తంబునందుఁ - దవిలి యీరీతి స♦త్యస్వరూపునకు
శశిమౌళి తనయాభా♦క్రమమున మెఱసి - యనిరళప్రాణ దే♦హార్థంబు లతని
సొమ్ములుగాఁ జేసి భా♦సురకీర్తు లలర - సమ్మతిఁ గొలుచు ♦ సత్యాత్మ లిలను
కలరొకో! యని భక్తి ♦ కాంక్షఁ దలపోసి - మలహరు సర్థి సే♦మమునఁ బూజించు
రతి నెమిడిరి యాప్పటి ♦ రాజసంబునను - అతిప్రేమాయు పంచమ♦హాశబ్దములను
మంగళగీతములను ♦ మహిమఁ దోలు కాడ - సంగతి నీశ్వరు ♦ సదనంబు కేగి
ద్వారకవాటము ♦ దగ్గఱ నిల్చి - ఆరాజవరుడు ని♦ష్ఠాపరత్వమున
హరుని బగాత్పరుని ♦ నఖిలైకగురుని - నరుదొందఁ గీర్తించు ♦ నవసరంబునను

ఈశ్వరుఁడు పూసలనయనారి సాన్నిధ్యము నొందుట

అంతకునుత్న్న భా♦స్వద్భక్తియుక్తి-వంతుఁడు శాశ్వత♦వైభవోన్నతుఁడు
లాలితలింగవి♦లాసవిస్తార - శైలాంతరంగుండు ♦ స్థిగకరయశుఁడు
భావనమ్యుఁడు స్వయం♦భావవినోది - సావయవలింగైక్య ♦ సావధానుండు
భ్వ సురసుగాచారి ♦ భక్తానుసారి - పూసలనయనారి ♦ భక్తుఁ డాచారి
యీక్రమంబున మెఱసి ♦ యీశ్వరున కర్థి - విక్రమచోడుఁడు ♦ విభవంబు దనర
గుడిగోపురములు మ♦హత్త్వగాఁ గావించి - తడయక యాతని ప్రా♦త్యక్షంబు గడచి
అతనిఁ బూన్చుచుఁ బర♦మానంద మనెడి - రతిఁ బాయు కున్నట్టి ♦ రాజసం బుడిగి
తలపోసి తలపోసి ♦ తాత్పర్యలీల - నలరార నాత్మలో ♦ నప్పుడి ట్లనియె
స్ఫురణమై విక్రమ ♦ చోడభూవరుఁడు - అవిలేక మణిమయా♦లంకృతము గాఁగ
కరమర్థితో శివా♦గారంబుఁ గట్టి - పరమేశుఁ బూజించు ♦ భావమున నేను
బ్రహ్మాండనిలయునకును ♦ శూలాత్మునకును - బ్రహ్మేశుఁ డగు పర♦బ్రహ్మంబునకును

స్థిరత నద్వ్యాత్మ్మని ♦ దినముగాఁ జేసి - కరి మర్థి నర్చింతు ♦ గౌరవంబునను
అని మహాదేవుని ♦ కాత్మసమ్మోద-మునను శివాగార♦మును గట్టఁబూని

స్థూల సూక్ష్మదేహ విచారణము

అట్టి బ్రహ్మాండనిల ♦ యాధ్యక్షునకును - ఇట్టిదేహము సూక్ష్మ♦ మేరీతి యగను?
ఆనియందువేని నీ♦కా నతిచ్ఛేదను - వనచి బ్రహ్మాండంబు ♦ నమగల విధివి
పిండాండమందుఁ ♦ క్రియపూర్వకముగ - నిండియుండెడియట్టి ♦ నిలుక ణెట్లనిన
ఈయాత్మయాకాశ ♦ మీప్రణవ మెలమి-వాయువు మెఱయుఁ బా♦వకము హుంకార
మాయుదకము మనసు ♦ నంగంబుఁ బృథివి - ....
ఈమనస్సే చంద్రుఁ ♦ డినుఁడు చక్షువులు - ఈమహేంద్రియములు ♦ నెల్లలోకములౌ
అందులఁ బరిపూర్ణుఁ♦డగు మహాదేవుఁ - డిందుపరిపూర్ణుండు ♦ నిదియు సత్యంబుగా

పంచేంద్రియాది వివరణము

విరచించిచూడనా ♦ వెలనుండు బయల - అవికళ......ల ♦ నంటి యాశివుఁడు
బయలులో బయలైన ♦ పరిపూర్ణమూర్తి - అయిదింద్రియము లెట్టి♦వని యంటివేని
తెలఁగొప్ప త్వక్కు రు♦ధిరము మాంసంబు - కగవర్ధి గాత్రవి♦కారంబు లివియును
సారమౌ నస్థులు ♦ స్నాయువు మజ్జ - కూరిమిఁ జైతన్యక ♦ గుణములు నివియు
ధ్రువమగు మాతృ పి♦తృ వికారములును - కవఁగూడి పట్కారఁ♦కములునాఁ [illegible]
అలయసచరాచరా♦వళికని నివియు - చాల స్త్రీపుంనపుం♦సకములు మఱియు
శల్యముల్ మాంసము ♦ చర్మంబు నరము - నెల్ల నారోమము ♦ లివి పృథివిగుణము
సలలితమౌ శుక్ల ♦ శ్లేష్మమూత్రములు - దలర రక్తంబు పి♦త్తం బుదకగుణము
చరయ నాకలిదప్పి ♦ నిద్రయాలస్య - మరియు సంగసుఖంబు ♦ లవి యగ్నిగుణము
గమన మాగమనంబు ♦ కంపంబునోద - నము ధావనము నైదు ♦ ననిలగుణములన
బలియరాగద్వేష ♦ భయములు లజ్జ - నలరుమోహము నైదు ♦ నాకాశగుణము
పంచభూతముల ను♦ద్భవ మగునట్టి - పంచపంచకములుఁ ♦ బరువడి నివియు
నలయసచరాచరా ♦ వళికిని నివియు - స్థూలశరీరప్ర♦స్తుతము గావునను
అవని జలానిలా ♦ నలనభంబులును - నవికళపంచమ♦హాభూతములును
వలనొప్ప శ్రోత్రముల్ ♦ వాక్కు-నేత్రములు-కలయంగ రసనంబు ♦ ఘ్రాణంబు లివియు
ఇల నొప్ప పంచబు♦ద్ధీంద్రియంబులును - మానుగాఁ బ్రాణంబ♦పానంబు మఱియు
వ్యానకోదానస♦మానంబు లర్థిఁ - బ్రాణవాయువులు శు♦భంబుగాఁ దెలియ
భూనుతంబుగ మనో♦బుద్ధియుఁ జిత్త - మును నహంకారంబు ♦ మును నివి నాల్గు
మొనసి యంతఃకరణ♦ములు ననఁగ బరఁగు..........................

పరికింప వీటితోఁ ♦ బ్రాణంబుఁ గూడి - ధఁ బంచవింశతి ♦ తత్త్వంబు లయ్యె
కలయ జ్ఞానేంద్రియ ♦ కర్మేంద్రియములు - నెలమి మనసునుగూడ ♦ నేకాదశేంద్రి
యము లనఁగా బరఁగు ♦ వాయింద్రియములఁ గ్రమమొప్ప బుద్ధ్యహం ♦ కారములుగూడి
రమణ షోడశవికా ♦ రములనఁ బరఁగు - వశిగొని మఱియు శ ♦ బ్దస్పర్శరూప
రసములు గంధంబు ♦ రమణగా నివియు - విషయేంద్రియము లాత్మ ♦ విషయాత్మయనఁగ
నలర పంచప్రాణ ♦ ముల మనోబుద్ధు - లలర దశేంద్రియము ♦ లన్నియుఁ గూడి
లీయమైన స్తద ♦ లింగభౌతికము - నయ్యది సూక్ష్మదే ♦ హం బనఁగఁ బరఁగు
అట్టిదగుటకు నాత్మ ♦ కాత్మ దానయ్యె - పట్టుగా నివిగాక ♦ భావజ్ఞ వినుము

సాత్త్వికాది గుణ విచారణము

సత్యంబు జ్ఞానము ♦ త్సాహంబు తపము - నత్యంతమగుధర్మ ♦ మతిసాహసంబు
ఱుమియును హర్షంబు ♦ శ్రమ...వనంబు-విమలమా నివియు సా ♦ త్త్వికగుణము లగును
గర్వంబు క్రోధంబు ♦ గరిమ నహంకార - మర్విఁ బ్రలాపంబు ♦ మదితరంగంబు
రవణింప నక్రమము ♦ డంబమచ్చరము - అవని రాజసగుణము ♦ లవి యెన్ని చూడ
మొఱయు నజ్ఞానంబు ♦ మోహంబు నిద్ర - స్ఫురణ చాపల్యంబు ♦ బుద్ధిహీనతయుఁ
దామసగుణములు ♦ ధర నెన్ని చూడ - ధీమతి సత్త్వాది ♦ త్రిగుణంబు లివియు
వరధర్మసంతాన ♦ వర్ధన క్షీణ - పరిపాక నాశములఁ ♦ బరువడి నెన్న
నరయ దేహంబుకు ♦ నాత్మకు లేవు - పరికింపఁగా క్షుత్పి ♦ పాసములు లేవు
ప్రాణగుణములును చో ♦ ప్ప డజరామరణ - ములు దేహగుణములు ♦ మోహదుఃఖములు
నల వొంద మనసు గు ♦ ణంబులు దెలియ - నిల షడూర్మ లటంచు ♦ నెన్నికఁ బరఁగు
నది గాక జన్మాద్య ♦ వస్థాత్రయంబు - ....
మొనసి భూతగ్రామ ♦ ములు నాఁగఁ బరఁగు - అనరక్తివిను మవ ♦ స్థాత్రయంబులును
పాదుగా శ్రోత్రాది ♦ బాహ్యకారణము - లాదిగా మానసా ♦ ద్యంతఃకరణము
లును నాత్మయందుఁ జె ♦ ల్వుగఁ బ్రజ్వరిల్లు - చును దృఢంబగుచుఁ ♦ స్ఫురణవిఖ్యాత
మై తమతమవిష ♦ యములఁ బ్రత్యేక - మై తరితరి యనుభ ♦ వంబుఁ జేయుటయు
వలనొప్ప జాగ్రద ♦ వస్థ యన బరఁగి - బలసి శ్రోత్రాది స ♦ ద్బాహ్యకరణములు
అందమై మానసా ♦ ద్యంతఃకరణము - లందుఁ బ్రవర్తించి ♦ యాయింద్రియముల

అంతఃకరణాద్యనుభవము

పూని చరించిన ♦ పూనికఁ దనరి - లేనివస్తువుల గ ♦ ల్గినయట్లుఁ జాలి
అరలేక మానసా ♦ ద్యంతఃకరణము - లరయుఁ గాంచుటయు ♦ స్వప్నావస్థ యదియు
రమణ బాహ్యాంతఃక ♦ రణము లన్నియును - క్రమమొప్పఁగాను ని ♦ క్కముగ వటు

ములనున్న వృత్తంబు♦లును గహనమునఁ - బొలిదమిస్రమును నీ♦మ్ముగ నున్నయట్లు
మఱియు సుఖించి తను♦మఱచిన నిద్ర - హర్షంబునను సుషు♦ప్త్యావస్థ యయ్యె
ఇది యవస్థాత్రయం ♦ బిదిగాక వినుము - శ్రేయస్కరంబుగాఁ ♦ జెప్పెద నీకు
అన్నవ షట్కాంశి♦కంబైన తనువు - నన్న కోశం బని ♦ యల నతికెన్క

పంచకోశ విచారణము

ప్రాణాదివాయువుల ♦ బద్ధమై నిలిచి - ప్రాణమయకోశభా♦వంబునఁ దనరు
సరవి నీరెండుకో♦శంబులయందు - నలర శబ్దాదివిష♦యముల సూచించి
కప్పి సంకల్పవి♦కల్పంబుఁ జేయు - నప్పు డయ్యది మనో♦మయకోశ మగును
చెదరక మూఁడుకో♦శముల వ్యాపించి - తుదికోశధర్మములు ♦ దోఁపకయున్న
ఆయాత్మచైతన్య ♦ మటు ప్రకాశింప - నయ్యది విజ్ఞాన♦మయకోశ మగును
ఈనాల్గుకోశంబు ♦ లివి తననుండి - యైనవి యని యవి♦ద్య న్వివేకించి
వానిఁగూడనుఁ జూచి ♦ వర్తించుటయును - నానంద నామకి♦మయకోశ మగును
అలర నీదేహబా♦హ్యాంతరములను - విలసితమహిమల.♦ వెలయుచునుండు
బలసి పృథివ్యాది♦పంచభూతములు - నలి త్రిలోకము పద♦నాల్గు భువనములును
సప్తభూధరములు ♦ సరళమై పరఁగు - సప్తసాగరముల ♦ సాక్షాత్కరించు
నల త్రిమూర్తులును త్రి♦యజ్ఞ కాలములు - ....
గరిమ వేదములు నే♦కాదశరుద్రు - లిరవుగా ద్వాదశా♦దిత్యులు సకల
సురులును సప్తఋ♦షులు నాదియైన - వరఋషీశ్వరులును ♦ స్థిరత నుండెదరు
మోదమున గంగాయ♦మున సరస్వతియు - నాదిగా సకల మ♦హానదులందు
నరయ బ్రహ్మాండపిం♦డాండసూత్రమున - తెలలక మధ్యవ♦ర్తిత మేరు వుండు
గట్టిగా నష్టది♦గధిపతుల పురులు - అట్టి మేరువకువల♦యంబుగా నుండు
అలర బ్రహ్మాండంబు♦లందుల విరివి - నెలమి పిండము నింద్రి♦యమ్ముగా నుండు
కావున నిట్టి శ్రీ♦కంఠునిభక్తి - భావభృత్యుండ వై♦భవచరిత్రుండు
భాసురశివయోగి ♦ పరతత్త్వభాగి - భూసలనైనారి ♦ పుణ్యవిచారి
కందువనట్టు లా♦కరణముల నెప్పుడు - సందడి బాసి నే♦పంబున దాసి
శ్రేష్ఠత్వమున నట్టి ♦ శ్రీలింగమూర్తి - నిష్ఠ నెఱుంగు పూ♦రిక యెట్టి దనిన
ధరను విశిష్టగ♦తయుతంబు లనఁగ - సరవి తమోరాజ♦సగుణంబు లరయ
శీలసంశిష్ట సు♦శీలంబు లనఁగ - వాలాయమగు సత్త్వ♦...ము నిర్గుణము
అవి నాల్గువస్తువు♦లందు లోపలను - తవిలి శిష్టగతా♦యుతంబులు నగుచు
పొందెడు నిప్పుడు ♦ పొదవి యీమనసు - ....

నింద్రియంబులకును ♦ నిది యధిష్ఠాత – ....

ఘనత మనస్సు సం♦కల్పస్వరూప – మైన యాగుణములు ♦ నవి యెట్టి వనిన

ఘ్రాణమా స్త్రోత్రాది♦బుద్ధేంద్రియముల – విరివిగా శబ్దాది ♦ విషయేంద్రియములు

నెలమి రాగాది క♦ర్మేంద్రియంబులును – నలర కామాదిమా♦త్సర్యాంత మయ్యె

షడ్భ్రమలు – షడూర్ములు

సరవి నొందుచున్న ♦ షడ్వర్గములును – పరిపాకనాశముల్ ♦ పరువడి నెన్న

గరిమ షడ్భావవి♦కారములు మఱియు – స్ఫురణ క్షుత్పిపాస♦శోకమోహములు

నరయ జరయును లయ ♦ మా షడూర్ములును – సలరఁగా జాతి వ♦ర్ణాశ్రమంబులను

కులగోత్రనామముల్ ♦ గూర్మి షడ్భ్రమలు..........................

తరి నెన్నఁ గులశీల♦ధనరూపములును – ధరయౌవనము రాజ్య♦తపము లనంగ

నష్టమదంబులు ♦ నవియును గాక – శ్రేష్ఠత్వమున బుధుల్ ♦ జెప్పంగఁ బరఁగు

ఆధ్యాత్మికాధిభౌతిక వివేచనము

అదియ యాధ్యాత్మికం ♦ బదియ భౌతికము – యది యధిదైవిక ♦ మని చెప్ప నొప్పు

తాపత్రయము లాది ♦ తనరఁగాఁ గలుగు – ప్రాపైనయట్టి ప్ర♦పంచగుణములను

భావింప నవియు భా♦వనవికారములు – వావిరి వాయువు♦వలనఁ బుట్టినవి

లలి నెన్నఁ బ్రాణ నీ♦లంబును మొదలు – నల ధనంజయవాయు ♦ వది తుదగాఁగ

వలనొప్పుచుండు దశ♦వాయువుల్ దాన – చలన నాకుంచన ♦ సలిలప్రసార

ణమునయోగము వియో♦గము మొదలుగాను – క్రమమొప్పు వాయువి♦కారగుణములును

సరవి మనఃపవన♦సంబంధములను – పరఁగు సర్వేంద్రియ ♦ పద్ధతుల కావు

నిలుకడెట్లనినఁ బూ♦నికను సంశ్లిష్ట – సులినంబు లనఁగఁ బ్ర♦స్తుత మైనయట్టి

యాయవస్థలు రెండు ♦ ననురాగమునను – ధీయుక్తి నెన్నంగ ♦ స్థిరత వహించి

పదిలంబుగా మనః ♦ పవనంబు దానఁ – గదిసి సంయుక్తంబు ♦ గావున నవి బోరలు

ఇది సత్య మిది క్రియ ♦ యిది తీర్థయాత్ర – ఇదియ మోక్షోపాయ ♦ మిది పుణ్యమార్గ

మిదియ నిత్యత్వంబు ♦ నిదిగాదె ప్రజ్ఞ ....

బలసి సంసార మను ♦ భ్రాంతిబలమునను – నలర నీ దేహబా♦హ్యాభ్యంతరములఁ

బ్రమదంబునను మనః♦పవనములు రెండు – రమణ బాహ్యాంతఃక♦రణములఁ గూడి

చరియింపుచుండు పూ♦జ్యత లేక మనసు – చరియింపనీక నిశ్చలత నిలుపుటయు

సాధనోపాయంబు ♦ సర్వసిద్ధియును – ఆదరణీయకో♦పాయంబు లెలమి

బంధమోక్షములు

విహితావిహితములు ♦ వివరించిచూడ - సహజంపు బంధమో♦క్షముల హేతువులు
తెలియఁజిత్తంబున ♦ తీర్చి చరియించి - అలర సుఖదుఃఖ మో♦హ స్వరూపము
సంసారమే యగుట ♦ సరవిఁ బెంపొంద - సంసారసుఖముల ♦ సర్వేంద్రియములఁ
దగులక నిశ్చల♦త్వమ్మున నున్న - నగణితంబుగ మోక్ష ♦ మని ప్రసిద్ధంబు
అటుగాన నిశ్చల♦త్వంబునఁ గాని - పటుతరంబగు మోక్ష ♦ పదవొందఁ గాదు.
సరవిగాఁ బరతత్త్వ ♦ సాధకుఁడైన - పరమపురుషుని సుఖము ♦ పాటింప నలవె
భావింపఁగా క్షణ♦భంగురములైన - ఆవిషయసుఖము ♦ లస్థిరములై తోఁచు
గతిఁబూని ధ్యానధా♦రణ మార్గమైన - అతికర్మరహితమై ♦ యవ్యయం బయ్యె
ఆనాదబిందుక♦ళాతీత మయ్యెఁ - బూనిక వెలుఁగొందు ♦ పూర్ణతత్త్వంబె
నెఱిఁగి యాసింపుఁడీ ♦ యిహమందు సుఖము - ....
అతిమనోపావన స♦మాధాన మైన - రతినిష్కళజ్ఞాన.♦ రాజసంబునను
నెఱయ వెలుఁగొంది స్వ♦యంప్రకాశముగ - పరమకైవల్య స♦ద్బ్రహ్మ యష్టాంగ
యోగంబుననయుండు ♦ యోగి శివయోగి - ....
ఆపరబ్రహ్మ ♦ మష్టాంగయోగములు - ప్రాపొందగా నిల్పు ♦ పద్ధతు లిట్లు.

యమనియమాద్య వివేచనము

అమితమౌ దేహేంద్రియ♦ముల గెల్చుటయు-ప్రమదంబలర యమము ♦ పరతత్త్వమందు
ననురక్తి గలుగుట ♦ యదియు నియమంబు - పనిగొన నిట్టి ప్ర♦పంచవస్తువులు
నిరసనభావమై ♦ నియతాసనంబు - ....
కల్పింపఁబడిన జ♦గంబులయందు - అల్పసుఖంబు ని♦త్యంబు గా దనుచు
సరవిగా నిష్ప్రపం♦చక నిరాకార - పరశివమూర్తిలోఁ ♦ బ్రాణవాయువులు
క్రమముగా నిఁకను నే♦కంబుగా నిలుప-నయ మొప్పుచుండఁ బ్రా♦ణాయామ మగును
ఎలమి చిత్తంబు బ♦హిర్ముఖం బయ్యె - ....
అంతంత విషయేంద్రి♦యములఁ గనరాక - అంతరంగంబున ♦ ననురక్తి నిలిపి
అంతనిత్యానంద♦ మనుభావమునను - సంతతంబుగఁ దృప్తుఁ♦డై నిలిచెనేని
ఆరూఢమైన ప్ర♦త్యాహార మదియు - ....
ఆలయాలయముల ♦ కాలయంబైన - నాలయంబున నిట్టి ♦ యమితస్వరూపుఁ
గడు నర్థిఁ దనయందు ♦ కమలజాండములు - వెడలునవ్వు డొకింత ♦ వెలితియుఁగా
కనుఁగొనినయట్టి జ♦గంబు లన్నియును - తనయందె నణఁగినఁ ♦ దా ఘనము గాక
హానివృద్ధులులేని ♦ యాపరాత్పరుఁడు - తాను సోహంబను ♦ తత్త్వప్రకాశ

ముననాదమయమైన ♦ మూర్తిఁ జిద్దృష్టిఁ - గనుఁగొని యంతరం♦గమున బాహ్యమున
గలఁడను నెఱుకలోఁ ♦ గలుగుచిత్తంబు - నిలుపుట ధ్యానసంప్ర♦సిద్ధ యోగ మది
ధ్యానంబు సేయ స♦త్యస్వరూప మగు - నానందమయుని ♦ భావాతీతరూపు
ఆరూఢనిమిషార్ధ♦మైనఁ బాయనిది - ధారణయోగము ♦ తథ్యంబుగాను
రతిఁబూని ధ్యానధా♦రణములయొక్క - ప్రతిభ సమ్యగ్జ్ఞాన♦పరిపూర్ణుఁ డయ్యె
ఆమహానిజమూర్తి ♦ యందుండి తనను - మైమఱచుట దివ్య స♦మాధియోగంబు
ఆరీతియోగంబు ♦ లవియును రెండు - నారూఢమతిని నీ♦ కానతిచ్చెదను

సంకల్ప వికల్పస్వరూపములు

ఘనమతి ♦ సంకల్పవి♦కల్పంబు లనఁగ - మనసుచుండు నాయొక్క ♦ మహిమ మెట్లనిన
సాఁగ దృశ్యాదృశ్య♦భావములగూడ - కరమర్థి నదియు సవి♦కల్పసమాధి
మహిని వికల్పస♦మాధి యెట్లనిన - విహితంబుగా నీకు ♦ వెలయించువాఁడ
భూప వెలయఁగ సాన♦భూతి నీకసము - ఆప........శ్రోత్రవిషయంబు
లగు నత్యర్థశబ్ద ♦ జాలంబులందు - సుషుమ్నప్రకాశిత♦శోభితం బయ్యు
జనకఁ డెందుకను మనో♦న్మని జనితసూక్ష్మ - మను సుషుమ్నాద్వార♦మందు లీనంబు
గాఁ జేసి యిట్టి జ♦గజ్జాలమంగు - ప్రజ్వరిల్లెడునట్టి ♦ ప్రపంచరూపములు
వీక్షించి యిటు బహు♦విధదృశ్యములను - సత్యచిద్రూప♦మై ప్రకాశించు
నా నిజంబైన స్వ♦తంత్రప్రకాశంబు - తానె దృగ్రూప జ♦గత్పరిపూర్ణ

స్వయంప్రకాశధ్యాన రీతి

స్వయముగ వెలుఁగు సా♦క్షాత్కారమైన - నా యిష్టలింగంబు ♦ నందులఁగూర్చి
ఆయిష్టలింగ ని♦రంతర ధ్యాన - స్వానుభూతి సత్ప్రకా♦శం బగునట్టి
ఘనమనోమూర్తిలిం♦గమునంగు ననిచి.........................
నట్టిమనోమూర్తియై♦న లింగమును - పట్టుగా సత్ప్రాణ♦పదముఁ గావించి
అవిలిప్రాణాంతర్గ♦తం బైనయట్టి - యవిరళపరమదివ్యా♦నందమయుని
భావస్థలంబైన ♦ భరితముఁ గావించి - భావగమ్యంబైన ♦ పరమలింగమును
పరమసద్భుల ని♦ర్భావస్థలమున - పరఁగనీవాత దీ♦పంబుసంగతిని
నిరవధి లింగసా♦న్నిధ్యాత్ముఁ డయ్యె - ధరనెన్న దృశ్య శ♦బ్దముల బొరయకయు
చలనంబులేక ని♦శ్చలయోగమునను - బలసిన నిర్వికల్ప ♦ సమాధి మఱియుఁ
చలనంబు లేకునికి ♦ జాడయెట్లనిన? - అలవాద విషయేంద్రి♦యారామమునకు
నరుగనీయక నిర్మలేంద్రి♦యమ్ము లనియేటి - తొలఁగుత్రోవఁబోక ♦ దృఢచిత్తమునను
స్తంభించి యట్టుల ♦ సంద్రాన నోడ - కంబంబుతుది నున్న ♦ కాకంబురీతి

అనురక్తి నిర్విష♦యధ్యాననిష్ఠ - గొనకొని యాత్మత♦గ్గను మెుగ్గఁగాఁక
అరయ శబ్దాదివిష♦యములు మొదలైన - స్థిరతఁ జతుర్దశేం♦ద్రియముల భ్రమలు
తగులక మనసు పర♦తత్త్వం బనేటి - అగణితంబైన స్తం♦భాగ్రంబునందు
తరలకుండుటె శాశ్వ♦తంబైన ముక్తి - తరలుచున్నతాన బం♦ధమునకు హేతువగు.
పనుగొనఁగా మనః♦పవనసాధనక - మును నొంది బలవంత♦మునఁ బ్రవర్తించు
ఘనశరణాత్మ నా♦కారంబునందు - ననురక్తి నూర్ధ్వము♦ఖంబయి యున్న
కుండలియందు మ♦కుటావేఁ బ్రభావమున - దండిహంసలనేటి ♦ రెండువర్ణములు
కూడ శివశక్తి స్వ♦కోటియౌ వాని - గూఢార్థ మదియును♦ మఱియు వ నెట్టు లనిన
ఆసదాశివబీజ♦ముగు నహం కార - సంశక్తిబీజంబు ♦ సన్నుతి మెఱయ
ధరను నాదస్వరూ♦పము నహంకృతియు - మునువుగా సావర్ణ్య♦మును బిందు వౌను
కర మర్థి బిందుయు♦క్తముగ నాకార - మునుదండగా శివా♦క్షరమును గూడి
అలరి హంసలనేటి ♦ యాత్మప్రసాద - మలవడియును జీవ♦హంసనాఁ బరఁగు
నారూఢముగ జీవ♦హంస సుషుమ్న - ద్వారంబనేటి స్వ♦స్థానమున నుండి
ఇలజీవహంస బ♦హిర్గతం బయ్యె - నలిగురువాక్యంబు ♦ నను నిష్ఠ మెఱసి
చెలువొంద విపరీత ♦ చింతనం బనఁగ - నలరారఁగాను సో♦హంసోహ మనెడి
యానందమునను పర♦హంస మంత్రంపు - ఘనికయోగమునఁ ♦ బరికొని బలిసి
నమితమౌ నరుణోద♦యంబున నుండు - రమణ నొప్పుచు దివా♦రాత్రములు గూడ
నరుదొంద నరుణోద♦యంబగు దనుక - సరసియుచ్ఛ్వాస ని♦శ్శ్వాసరూపముల
విరివి నిరువైయొక్క ♦ వేయునార్న్నూరు - నరలేక యజపగా♦యత్రిజపంబు
పెనుపొందఁగా నెఱుఁగ ♦ బెట్టుమాత్రమున - తనరఁ దానగుచుండు ♦ తన్మయింతయుచు
అనురక్తి యోంనాథ ♦ యను శివాక్షరము - తనవినోదార్థమునఁ ♦ దనశక్తి వాఁగ
పంచబిందుస్వరూ♦పము నయ్యె మిగుల - నింపలరఁగా నకా♦రమ్మున గూడి
శివమంత్రమును సదా♦శివమంత్ర మెన్న - నవిశేషముగ మహే♦శ్వరమంత్ర మనెడి
రూపుగా నిజగ♦ద్రూపులయందు - ప్రాపుగా నాత్మరూ♦పముబింబమందు
క్రీడావినోదియై ♦ క్రీడించుచుండు - ప్రౌఢి నాబింగవు ♦ బౌనివయపుడు
భావింపఁగా స్వయం♦భావమున మెఱసి - కేవలనాదసం♦జ్ఞయ ముట్టియుండు.

నాదానుభవ వినోదము

కేవలనాద స్వ♦కీయ వినోద - భావజ్ఞుఁడై వైభ♦వము లలరుచున్న
శరణులనీవు...... ♦ శరణనఁగ - స్ఫురణమై వెలుఁగు సు♦షుమ్నంబునందు
కర మర్థి శూన్యచ♦క్రంబునఁ గలదు - సురుచిరంబుగ నట్టి♦శూన్యచక్రంబు

ధన్యతఁ వెలయు నా♦దాలియల బనఁగ – మాన్యల పట్టి యా♦శూన్యచక్రమున
పొంకంబుగా మనో♦బుద్ధులుఁ జిత్తా-హంకారజ్ఞానంబు ♦ లన నివి యైదు
చెలువొందు నుత్పత్తి♦స్థితిలయంబులను – కలిగియుండుటను న♦ఖండితజ్ఞాన
పరిపూర్ణకళగనుండు ♦ భావకమ్యుండు – స్థిరలింగకళ యెడ ♦ తెగని చిన్మూర్తి
తుర్యాత్మఁ బాయని ♦ ధ్రువచరిత్రుండు – పరమపావనుఁడు స♦ద్భక్తవర్ధనుఁడు

పూసలనయనారు యోగధారణచేత నీశ్వరు నాకర్షించుట

సతతశివాచారి పూ♦సలనయనారి – మతిఁ బూని యిట్టి సా♦మ్రాజ్యవిభవమున
వలరఁ జతుష్పథం♦బున మతికెక్క – నలి వాల్గువీథుల ♦ నదులలోనుందు
ప్రసిద్ధ గంగాస♦రస్వతీయమున – వాసమైన త్రివేణి ♦ వాసంబునందు
పట్టుగా రవిశశి♦స్థానము లొక్క – పట్టున వెలుఁగు నా♦ప్రాంతంబునందు
అపరాత్మగుణమ ♦ నఖిలైకపతికి – దీపించి మెఱయు మం♦దిరమున కపుడు
నివాసమందు విషయమ♦హేంద్రజాలమున – బహువిఘ్నములఁ బాసి ♦ భక్తితో దాని
భాసురశివయోగ♦పారవశ్యమున – నాశూన్యచక్రంబు ♦ నటుమీఁదఁ గలుగు
నిరవయవలింగంబు ♦ నిజమైన నెలవుఁ – గరికొని యట్టు ల♦ఖండితైశ్వర్య
సంపన్నుఁడయ్యెఁ బశ్చిమమార్గమునను – ముప్పిరి బలవంత♦మున నొంది యపుడు
తరలని యావడా♦ధారంబు లెత్తి – కరపుష్టి స్తంభముల్ ♦ గా నమరించి
అలవారఁగా బ్రహ్మ♦మష్టాంగయోగ – ముల నపుడు కీల్గోల♦ములుగాగ బఱపి
అలరి షడ్విధలింగ ♦ సావధానంబు – కలిమి నెన్నఁగఁ జిప్ప♦కప్పులుఁ జేసి
నెలవైన సవికల్ప ♦ నిర్వికల్పములు – బలువైన సముఖమంట♦పంబులఁ జేసి
అగణితాగణితమై ♦ నాద్యత నెన్నఁ – దగునూర్ధ్వదృష్టుల ♦ ద్వారములఁ జేసి
అపిరళనాహాల♦యస్థాన మదియు – సవిశేషమున భేరి♦శాలఁ గావించి
అరుదంప సచ్చిదా♦నందైకనిత్య – పరిపూర్ణముల ద్వార♦బంధములఁ జేసి
సలలితంబైన ని♦శ్చలమైన తలఁపుఁ – దెలుపుఁ జిత్తం బను ♦ తాళి నమరించి
తవిలి యాత్మోన్మది ♦ స్థలవిశేషముల – ప్రవిమలగోచులఁ ♦ బ్రఖ్యాతి దనర
సరవి సౌవర్ణకల♦శము లమరించి – మెఱయఁగా శిఖరంబు ♦ మేకొనఁ జేసి
పట్టిసహస్రదళ ♦ పద్మములమేలు – కట్టుగా నమరించి ♦ ఘనసుధారశ్మి
కాయంబు నమితప్ర♦కాశంబు గాఁగ – జేయుదీపంబును ♦ స్థిరతఁ బుట్టించి
వెలయ నిరువైయొక్క ♦ వేయిన్నూరు – బలువైన జపములు ♦ ప్రఖ్యాతిఁ దనరఁ
సంఖ్యవాద్యంబుల ♦ సరవి ఘోషించి – ఝంకించి యష్టదళా♦బ్జంబులమధ్య
తుదురైన కన్యకా ♦ కుహరమధ్యమున – సదమలజ్యోతిని♦శ్చయలింగమునకు

కోయనిపుష్పంబు ♦ సేయనివలువ - తీయనిగంధంబు ♦ జేయనిజపము
పాయనిరతిసుఖా♦ర్పణమున శివుఁడు - ధీయుక్తి నతనిలో ♦ స్థిరత వహించి

ఈశ్వరుఁడు నయనారులో స్థిరతవహించుట

అతనిపరవశమున ♦ నఖిలంబు మఱచి - ఇతరేతరము మాని ♦ యీశానమూర్తి
అతనితుర్యమునఁ దు♦ర్యావస్థ నొంది - అతిశయంబైన తు♦ర్యాతీతమునను
పాయకుండినయంతఁ ♦ బార్థివేశ్వరుఁడు - ధీయుక్తి మెఱసి ♦ ప్రార్థించుచున్నట్టి
స్తుతులనాకర్ణించి ♦ నూటినిఁ దగిలి - హితవొకించియు మది ♦ నూహింపకున్న
శుభమూర్తి విక్రమ ♦ చోడభూవరుఁడు - ప్రభుఁ బరాత్పరుని నా♦భక్తవత్సలుని
ఇరవొంద నాత్మలో ♦ నిట్లనిపలికె - దురితవిదూర! ప్ర♦స్తుతసదాచార!

విక్రమచోడు డీశ్వరుని యుపేక్షకు చింతించి స్తుతించుట

శాశ్వతసువిచార! ♦ సత్యప్రచార! - భాస్వత్ప్రభాకార ♦ భక్తసాకార!
దీనజనాధార! ♦ త్రిమలనిస్సార! - మానితసచ్చిదా♦నందస్వరూప!
పరిపూర్ణపరమాత్మ! ♦ పరతత్త్వవేద్య! - గురుమూర్తి యిట్లుత♦గునె చేయఁగాను
నన్ను మన్నించి మ♦న్నన గారవించి - పన్నుగా బోధించి ♦ భక్తిఁ జేఁ బెంచి
ఎంచి యీరీతి నల♦యించి నన్నిట్లు - కొంచెంబు సేయను ♦ గూడునా నీకు?
మెప్పుగా...... ♦ మిన్నించిన బాస - తప్పకుమయ్యా మము ♦ దరిఁజేర్పుమయ్యా!
నే వచ్చి నిలిచిన ♦ నీకవాటములు - భావింపఁ దమకు ♦ దామే వీడుచుండు
ఇంతప్రొద్దయ్యె నే ♦ నిటువచ్చి నిలిచి - ఇంతయిఁక నాపాత ♦ మీడేర్ప వహహా!
తలుపులు తెఱచి నా♦తలఁపులో నిలిచి - వలపున్నయట్టి నా♦వాంఛ లీడేర్చు
కాల మెప్పుడుఁ దప్పఁ ♦ గారాదు భక్తి - శీలసంపన్నులు ♦ చేయుపూజలకు
నా మొఱాలించవు ♦ నన్నుఁజేకొనవు - స్వామి! నామీఁది వి♦చారంబు లేదు
అరువొందయుద్ధంబు ♦ కరిగిన భటుఁడు - వెఱచి ముందటియడుగు ♦ వెనుకకు నిడఁడు
పట్టుగా భక్తులు ♦ పట్టినపట్టు - రట్టుసేయక మాన ♦ రదియు సత్యంబు
పూజింప వేళ యి♦ప్పుడు మీకు వచ్చె - రాజశేఖర యేల ♦ రట్టుఁజేసెదవు
నినుఁజూసి తృణమైన ♦ సేనోర్వలేను - నన్నెడసేయుట ♦ న్యాయమా నీకు?
రవణింప కీకవా♦టంబులు తెఱువు - భవపరాత్పర యంచుఁ ♦ బ్రస్తుతిసేయ
నట్టికవాటంబు ♦ లవి వీడకున్న - గట్టిగా చోడవి♦క్రమచక్రవర్తి
తెగి మహాదోషమున ♦ దేవతారాధ్య - నగధనుర్ధరు నుమా♦నాథు కెట్లనియె

చోళుడు గండకత్తెర వేసికొనబోవుట

ప్రొక్కుఁగ నుదురెల్ల ♦ మోరలుగట్టె – అక్కటా! యిక్కునీ♦వని మొఱల్ వెట్టి
నోరు కాయలుగాచె ♦ నూరన నేల? – మీ తెఱ శివార్చన ♦ మితి వేళదప్పె
వరకీర్తి నిట్టిక♦వాటములు నీవు – తెఱచుటవలన సం♦క్షేపింప కెపుడు
ధారుణి నావ్రతముఁ ♦ దప్పకమున్నె – యోరాజశేఖర! ♦ యొప్పుగా నీకు
ప్రాణంబునిత్తు త♦ప్పను ఇదెమాడు – ప్రాణేశయనుచు – నా♦పార్థివేశ్వరుఁడు
తనశిరంబున కలుఁగఁ ♦ దత్క్షణమ్మునను – ననఘుఁ డనామయుఁ ♦ డఖిలైకమూర్తి

ఈశ్వరుడు ప్రత్యక్షమగుట

ననచి యాపూసల ♦ నయనారి హృదయ – వనజంబునందు పా♦వనమైనయట్టి
నవనాంతరమున వై♦భవము లందుచును – అవిరళపరవశా♦నందమును నొంది
నమ్మికే పూసల ♦ నయనారి కపుడు – సమ్మతి నెఱిఁగించి ♦ చయ్యన వచ్చి
అట్టికవాటంబు ♦ లతివేగఁ దివిచి – గట్టిగా చోడభూ♦పతి కెట్టయెదుర
పుట్టఁ,బుట్టినసొమ్ము ♦ పుడమివృత్తమునఁ – బుట్టనిపువ్వంబు ♦ పులివన్నె వలువ
ముమ్మొనవాలు దే♦హమ్మునడాలు – కమ్మవిల్తునిభూతి ♦ ఘనతఁ బ్రఖ్యాతిఁ
దలవియద్గంగాంబుఁ ♦ దలసరిఫణియు – ....
వాసిగా దాపట ♦ వలపటబ్రహ్మ – కేశవాదులు గొలువ ♦ ఖేచరులు దలువ
పరమభట్టారకుఁడు ♦ భక్తవత్సలుఁడు – అరుదొందఁ బ్రత్యక్ష♦మై యట్టిచోడ
భూపతి నప్పుడు ♦ పూజ్యతఁబలికె – ....

ఈశ్వరుడు విక్రమచోళుని వారించుట

ఓరాజ! ఇట్లు మ♦హోగ్రుఁడ వగుచు – దూరవోనామీఁద ♦ దూరువేయుటకు
తెగియింతపనిసేయఁ ♦ దివిరితి వీవు – తగదు నీ కిట్టి పు♦త్రాశం బదెట్లు
లని యంటివేని ♦ నీకొనతిచ్చెదను – ననుఁ బ్రాణముగఁ బడ♦సినవాఁడ వీవు

ఈశ్వరుడు తన యసాన్నిధ్యమునకు నాయనారు ధ్యానయోగాకర్షణము కారణ మనుట.

నిన్నెడబాయఁగ ♦ నేర్తునే నేను – సన్నుతిమెఱయు పూ♦సల నయనారి
గావుగ నీవిట్లు ♦ గట్టినయట్టి – దేవాలయముఁ జూచి ♦ ధీయుక్తి మెఱసి
అనురక్తిఁ దనయాత్మ♦యను పట్టణమున – ఘనశివాలయమొండు ♦ గావించె నందు
బరిపూర్ణుఁగా నిజ♦భావనఁజేసి – కరిగొన నన్ను బ్ర♦ఖ్యాతముగఁ బడసె

నిగవయస్థానంబు ♦ నిలుకడగాను - మఱుపులేకుండ సం♦బంధమ్ముఁ జేసి
భూమిమాయని చెలమఁ ♦ బుట్టిని జలము - శ్రీమయంబగు నభి♦షేకముఁ జేసి
కరిగొని దురితాంధ♦కారంబు ౘఱుఁపు - పరమప్రకాశము ♦ భసితంబు నిండఁ
బ్రసరించునట్టియా♦పరమానురాగ - రస మను గంధంబు ♦ రమణ ధరియించి
అనురక్తి మెఱసి ♦ ధర్మార్థంబు లనెడి - ఘనతరాక్షతలఁ ♦ బ్రఖ్యాతిగా నిడుచుఁ
దేహగుణంబు ల♦స్థిరత వైరాగ్ని - దహియించి ధూపంబుఁ ♦ గాలిమి నొసఁగి
మమత సద్భక్తిపరి♦మళియుక్తమైన - సుమనంబులనెడి ప్ర♦సూనములఁ బూన్చి
తద్జ్ఞత నజ్ఞాన♦తమ మెడలించి - ప్రాజ్ఞతజ్ఞానదీ♦పము లారతులను
అచలితపరమత♦త్త్వానుభావములు - సుచిరనైవేద్యముల ♦ జూడ్కుల మెచ్చి
అరుదందఁ ద్రిగుణంబు ♦ లనెడి తాంబూల - మరుదొంద నొసఁగి మ♦హాత్మతఁ దన్మది
మహిమ నెన్నంగ ని♦ర్మలభావ మనెడి - విహితస్వశయ్యఁ గా♦వించి యటుమీఁద
నరవిఁ దనేక ని♦ష్ఠాపరత్వమున - పురికొల్పి నన్ను నే♦పున భజింపుచును
ఆనందమునన్నుఁ ♦ దానంత మఱచి - నానట్టు బెనఁగొని ♦ ననుఁ బాయనీని
కారణంబున నతని ♦ ఘనతసద్భక్తి - కూరిమి నీ పెను ♦ గుఱుతు మఱచితిని
అయినను నీనిజ ♦ మణుమాత్రమైనఁ - బూనికఁ గట్టిన ♦ బూర్ణసద్భక్తి
నిరతుఁడవీవు నీ♦నిష్ఠ మెచ్చితిని - అరుదు నీభక్తియు ♦ నదియంతె చాలు
అనిన విక్రమచోడఁ ♦ డనురక్తి మెఱసి - వినయంబు దైవాఱ ♦ విశ్వేశుపాద
వనజంబులకు మ్రొక్కి ♦ వలనొప్పనిక్కి - పనిగొనిబత్తితోఁ ♦ బలికె నిట్లనుచు.

విక్రమచోళుఁ డీశ్వరు నుతించి పూసలనయనారిఁ జూపుమనుట

శివ! మహాదేవ! ♦ దేవాదిదేవ - సేవిత! యభవ! ♦ యాశ్రితకల్పవృక్ష!
నాకేశనుతచరణ ♦ నాగరాడ్భరణ! - ఆకాశకేశ! స♦ర్వాధ్యక్ష యీశ!
సర్వజ్ఞ! సర్వాత్మ! ♦ శాశ్వతైశ్వర్య! - శర్వ! సర్వేశ్వర! ♦ శమనసంహార!
పూసలనయనారి ♦ పుణ్యశరీర! - భాసురసువిచారి ♦ భక్తానుసారి!
ఆమహాభక్తుని ♦ యంఘ్రిపద్మములు - శ్రీమయమనుచును ♦ సేవింతు నేను
కన్నులపండుగ♦గాఁ గృపఁజూపి - మన్నించు టదియు నీ♦మన్ననవరము
అన నాపరాత్మరుం♦ డంబికాధవుఁడు - వినియు విక్రమచోడ♦విభునిఁ దోడ్కొనుచు

విక్రమచోడుడు నీశ్వరుడును నయనారియొద్దకు జనుట

ననురక్తిఁ బూసల ♦ నయనారికడకు - చనుదేర నంత నా♦జనకులాధిపుడు
మానుగానక్కడ ♦ మహిజాగ్రిమొక్క - బూనియుండినయట్టి ♦ భూపతిఁ జూచి
స్ఫురణను విక్రమ♦చోడభూవరుని - కరముల శేనెత్తి ♦ గారవంబునను

పుడమి సర్వాంగముల్ ♦ బొందంగ మ్రొక్కి - ఈడురాజధరుని♦సన్నిధి నుండునంత
కరమర్థిఁ గొనియాడి ♦ కరుణతో ననియె - వరవీరశైవ శి♦వానుభవసార!

నయనారు విక్రమచోళుని ప్రస్తుతించుట

విక్రమచోడేశ! ♦ విమలప్రకాశ! - విక్రమచోడభూ ♦ వరుఁడవు నీవు
శాశ్వతగుణశీల ♦ సత్కృపాజాల! - భాస్వత్ప్రభాకార ♦ భక్తశృంగార!
భరితమైనట్టినీ ♦ భక్తిసాహసము - కర మర్థి వర్ణింపఁ♦గా నగోచరము
నేమించి శివునకు ♦ నిలయంబుఁ గట్టి - ప్రేమతోడుత నెప్డు ♦ పెంచి పూజించి
నీమంబుఁ దప్పక ♦ నియతి నుండెదవు - నీమహామహిమ నా♦కెన్నంగ వశమె?
అనుచుఁ బ్రార్థనసేయ ♦ నవనీశ్వరుండు - ననిచి యాపూసల ♦ నయనారి కనియె

విక్రమచోళుడు నయనారును నుతించుట

మహి నెన్న నసమాన♦మహిమనీభక్తి - సాహసంబున నెన్న ♦ శక్యమే నాకు
అతఁడు నిర్మించిన♦యట్టివస్తువులు - అతని కర్పించి హి♦తార్థంబు వడయు
పట్టు నీకే చెల్లె ♦ ప్రభుత చొప్పడుట - పుట్టక పుట్టిన ♦ యట్టివస్తువులు
పుట్టువెఱుంగని ♦ పుట్టుయోగికిని - పట్టుగా నాత్మలో♦పల నివాసంబు
కంటియందుల నిలిపి ♦ గరిమఁ బూజించి - ....
అనయమునఁ దన్నును ♦ నఖిలంబు మఱచు - పూనికశివున కీ ♦ పూనివతంత్రి!
పట్టుగా మానుష♦పరిచారరీతి - గుట్టుగా నీవును ♦ గుఱుతుగా నెఱిఁగి
కలసిభాండంబులో ♦ ఘనతనిశ్చలత - వెలుఁగొందునట్టి సం♦విజ్జ్యోతి యట్లు
బయలుమాపకయ ♦ లోపలవెల్గుచుండు - జయశాలి నిన్నెన్న ♦ శక్యమేనాకు
ఈపరమాత్ముఁడి♦ట్లెలమినీమహిమ - చూపెఁగావుననిన్ను ♦ చూడఁగావశమె?
అనఘ! ఆత్మవిచార ♦ అంచితాకార! - జననుతాచార! పూ♦సలనయనారి!
అనుచుఁ బ్రార్థనఁ జేసి ♦ యనురక్తిమెఱసి - అనిచి యాపూసల ♦ నయనారి దాను
మనములఁగూర్చి ♦ సమ్మతినేకమగుచు - పనుగొన భక్తిసం♦పదలఘునమగుచు

చోళుడును నాయనారును ఈశ్వరు స్తుతించుట

త్రిభువనారాధ్యుని ♦ ధీజనయుతుని - అభవు నవ్యయుని యా♦భక్తవత్సలుని
ఇరువాగులను నిలిచి ♦ యిష్టలాభములఁ - బరమేశునప్పుడు ♦ ప్రార్థనఁజేసి
దురితవిదూర ప్ర♦స్తుతశుభాకార - శరణుజనత్రాణ ♦ జలజాక్షబాణ!
దక్షాధ్వరధ్వంస♦దక్ష! దేవేశ! - ఈక్షణతయ భవ♦యీాశైకనాథ!

కృపఁజూచి మమ్ము మ♦న్నింపఁ గటాక్షించు - నిపుణుఁడవైనయో♦నిఖిలలోకేశ
భక్తియాధిక్యంబు ♦ పరఁగ సౌఖ్యంబు - భక్తియాధిక్యంబు ♦ భవబంధహరము
భక్తికన్నను వేఱే ♦ భాగ్యంబు లేదు - భక్తిమార్గమును నీ♦పట్టుఁజేసితివి
విదితంబుగా చతు♦ర్విధపదంబులను ♦ పదవులు బ్రదుకులు ♦ భ్రాంతియుక్తములె
భక్తులసద్గోష్ఠిఁ ♦ బాయకుండుటయు - ముక్తిమార్గమునకు ♦ మూలము గనుక
నీభక్తులను జూచు ♦ నిష్ఠ నొసంగు - మోభక్తమందార ♦ యోభవదూర!
చూపవే భక్తుల ♦ శుద్ధసద్భక్తిఁ - జూపవే భక్తుల ♦ సువ్రతనిష్ఠ
చూపవే భక్తుల ♦ సుస్థిరపదము - చూపవే భక్తుల ♦ శోభితమహిమ
శరణుల శ్రీపాద♦జలజముల్ గనుట - కరతలంబునముక్తిఁ ♦ గనుట సత్యంబు
శావృశరణుల ♦ ఘనమహాత్వంబు - భావజ్ఞ! చూపవే ♦ పరమార్థముగను

ఈశ్వరుడు ప్రమథగణములతోఁ బ్రత్యక్షమగుట

అనుచుఁబ్రార్థనసేయ ♦ నంబికాధవుఁడు - ఘనతరప్రియపూర్వ♦కంబుగా నపుడు
అనుపమప్రమథ♦గణాడంబరముతో - ప్రమథేశ్వరుండెచటఁ ♦ బ్రత్యక్షమైన
శరభశార్దూలకే♦సరులును మహిమ - కరికిటిసారంగ ♦ గండభేరుండ
మృగములాదగుబహు ♦ మృగవిహంగములు - అగణితాగణితము ♦ లత్యద్భుతములు
బహువక్త్రబహుజిహ్వా♦బహుసులోచనులు- బహుపాదచరులును ♦ బహురూపధరులు
పర్వతాంబరధరులు ♦ బ్రహ్మాండధరులు - గీర్వాణవంద్యులు ♦ కేశవార్చితులు
మృత్యుకోలాహలుల్ ♦ ముజ్జగమువారు - సత్యస్వరూపులు ♦ శాశ్వతయశులు
కంకణధారులు ♦ ఘనులు సాక్షాత్మ - లంకార్ధశేఖరు ♦ లళినీలకులును
తాండవమూర్తులు ♦ ధవళదేహులును - ఖండితైశ్వర్యులు ♦ కాయజహరులు
కరిచర్మధరులు వ్యా♦ఘ్రాజినాంబరులు - స్ఫురణమైఁ దనరు ♦ నోంకారఖట్వాంగ
ధరులును సారూప్య♦ధరులును భస్మ - ధరులును త్రిపురసం♦హారులును వహ్ని
నేత్రులు మహులు స♦న్నిత్యులు దివ్య - గాత్రులు వాసుకి♦కంకణుల్ బ్రహ్మ
మస్తకధరులును ♦ మఖవినాశనులు - హస్తసారంగులు ♦ నఘవిదూరులును
నాదేయశిరులు పి♦నాకపాణులును - త్రిదశేంద్రవంద్యులు ♦ దివ్యులనేక
ముఖ ముఖద్వితీయ త్రి♦ముఖచతుఃపంచ - ముఖకషడ్దశశత ♦ ముఖసహస్రములు
విశ్వతోముఖులును ♦ విశ్వతోభుజులు - విశ్వతశ్చక్షులు ♦ విశ్వాధికులును
శ్రీనందిశివకర ♦ శ్రీనందికేశ్వ - రానందభృంగీశు ♦ లానందమయులు
ధారకరేణుక♦దండులు మఱియు - వీరకషణ్ముఖ ♦ వీరభద్రాది
నానాప్రమథగణము ♦ నానాముఖులును - నానందమున గొల్వ ♦ నంబికాధవుఁడు

అనఘుఁ డనామయుం ♦ డఖిలైకగురుఁడు – తనప్రసన్నత్వ మం♦దఱకుఁ జూపుటయుఁ
వాసి విక్రమచోడ ♦ వసుధాధిపతియుఁ – బూసలనయనారి ♦ పూజ్యత నొంది
ప్రమథగణాధ్యులఁ ♦ బ్రస్తుతింపుచునుఁ – బ్రమథేశు మ్రోలనుఁ ♦ బాయకున్నంత

ఈశ్వరుఁడు ప్రసన్నతతో విక్రమచోళ పూసలనాయనారులను కైలాసమునకు గొనిపోవుట

పరమేశ్వరుండును ♦ భక్తశంకరుఁడు – వరమణిఖచితసు♦వర్ణపుష్పకము
నరుదొంద నిద్దఱ ♦ నర్థి నెక్కించి – సురదుందుభులు మ్రోయ ♦ సొరదిగా పుష్ప
వర్షంబెలమిఁ గురియ ♦ వైభవంబుననుఁ – బ్రమథగణాధ్యులుఁ ♦ బలసి తనుఁగొల్వ
ప్రమథేశ్వరుఁడు విశ్వ♦పరిపూర్ణమూర్తి – ఇరువురఁ దోడ్కొని ♦ ఇష్టసంసిద్ధి
కనిపింపె నాహహా ♦ కైలాసమునకు – చనుదెంచె నట్టు ♦ లాసర్వేశ్వరుండు
భక్తికి మెచ్చి వై♦భవములఁ దనర – భక్తైకతనుఁడగు ♦ పరమేశ్వరుండు
ప్రమదంబు దైవాఱ ♦ ప్రత్యక్షముగనుఁ – బ్రమథులలోపల ♦ బట్టంబుఁగట్టె.

ఆశ్వాసాంతము

శివకథామృతసేవ ♦ శివతత్త్వభావ – ప్రవిమలరవితేజ! భైరవరాజ!
అని పండితస్వామి ♦ యోగీంద్రునకు – వినిపించె నీకథా♦వివరమంతయును
వరమహోద్దామ స♦ర్వగ దేశికేంద్ర – చరణసంసేవిత ♦ వరపుణ్యమూర్తి!
ప్రత్యక్షసువిచార ♦ భక్తిసంచార! – సత్యప్రసాదాంగ! ♦ చకిలాలలింగ!
ఈమహామహుచరిత ♦ మెవ్వరేనియును – ప్రేమతోఁ జదివినఁ ♦ బేర్మిని విన్న
వ్రాసినఁ జూచిన ♦ వారికి నెల్ల – ఈశానుఁ డొసఁగు మ♦హేష్టసంపదలు

గద్య

ఇది పరమవీర మ♦హేశ్వరదివ్య – పదపద్మమకరంద ♦ పానమధూక!
భవ్యజంగమలింగ ♦ భక్తినిస్తావి – సంసేవ్య! సాధన ♦ సంయుతయుక్తి
కన్నడమతపాద ♦ గరగురుశిష్య – చన్నబసవన్న ప్ర♦సాదసత్కావ్య
వరలబ్ధభాసుర ♦ వాక్ప్రౌఢి దనర – నిరతమై శోభిల్లు ♦ నిత్యసౌభాగ్య
సారశంకరదాస ♦ సద్వంశజాత – వీరవ్రతాచార ♦ వినయప్రచార
మాలవరాశ్రీగురు ♦ ముఖ్యసంశ్రీల – లీలమను సోకెట్టి ♦ లింగనామాఖ్య
రచితవరా నవచోడ ♦ రాజులచరిత – మందలితంబుగ ద్వితీ♦యాశ్వాస మయ్యె.

శ్రీ

నవచోళచరిత్రము

తృతీయాశ్వాసము

శ్రీ గురుపద సర◆సీరుహభృంగ - బాగొందుజంగమ ◆ భక్తహృత్సంగ
పరమ ఉద్దామ స◆ద్భృగిరాముపల్లి - కరపద్మజనిత శ్రీ◆కర పుణ్యచరిత్ర
పంచాక్షరీమంత్ర ◆ పఠనభాషాంగ - సంచితగుణలింగ ◆ చకిలాలలింగ
భైరవన్నపునకు ◆ ప్రఖ్యాతమహిమ - నారూఢమతిఁ బంది◆తారాధ్యుఁ డెలమి
ఉత్తుంగచోడ మ◆హోర్వీశుచరిత - మత్యంతప్రీతిచే ◆ నానతీఁదొడఁగె

ఉత్తుంగచోళుని కథ

ఆకథావృత్తాంత ◆ మెట్టిది యనిన - శ్రీకంఠభక్తుఁ డా◆శ్రితపుణ్యమూర్తి
అకుటిలహృదయుండు ◆ సనఘవర్తనుఁడు - ప్రకటదీపప్రభా ◆ భాసురమతిని
బరఁగుచుఁ దనరాజ్య ◆ భారమంతయును - స్థిరకీర్తిధర్మ ప్ర◆తిపాలనంబు
చేయుచుఁ జాలవి◆శేషంబు లలర - హాయక చతురంగ ◆ బలములతోను
బలవంతుఁడైనయా ◆ పార్థివేశ్వరుఁడు - విలసితకీర్తుల ◆ వెలయుచునుండి.
సతిపతు లిద్దఱు ◆ సమరసానోన్య - హితమాచరింపుచు ◆ నిష్టగోష్ఠులను
తలఁపుచు పుత్రసం◆తానంబు తనకు - తలఁపునఁ గాంక్షించి ◆ దద్దయుఁ బలికె.

ఉత్తుంగచోళుఁడు సంతానము లేదని కుందుట

దానంబు సేయని ◆ ధనధాన్యములును - జ్ఞానంబులేని యా◆ర్చనల డంబములు
ధ్యానంబులేని యో◆గాభ్యాసములును - సూనులు లేనట్టి ◆ సుఖసంపదలును
మానుగా నిష్ఫల స◆మానంబు లండ్రు - కావునఁ బుత్రులఁ ◆ గాంచుట వెలమి
సావధానతతోడ ◆ సాంబమూర్తికిని - వేవేలతెఱఁగుల ◆ వినతు లొనర్చి
భావజసంహారుఁ ◆ బ్రార్థనల్ సేసి - సేవించెదను చాల ◆ శీలవ్రతిమున
ననుచు నారాజేంద్రుఁ ◆ డనురక్తితోడ - మనమున దలపోసి ◆ మహాదేవుఁగూర్చి
తపమాచరించినఁ ◆ దరుణేందుధరుఁడు - కృపఁబూని నృపతికిఁ ◆ గృపఁజేసె సుతుని

ఈశ్వరుకృపచేత అహీవరచోళుఁడను పుత్త్రుఁడు గల్గుట

అతిమోదమును బొంది ♦ మతి సంభ్రమింప — నాతికి గర్భమై ♦ నవమాసములును
నిండినసుతుఁగాంచె ♦ నిర్మల......ల — మండెడిసూర్యుని ♦ నొప్పగాఁ గల్గు
పుత్త్రునిగని కడుఁ ♦ బొంగుచుఁ దల్లి — అత్యంతప్రీతిచే ♦ ననురాగమునను
బెంచఁగఁ బెరిఁగి యా♦పృథ్వీశసుతుఁడు — అంచితవేదవి♦ద్యల నభ్యసించి
వీరావతారుఁడై ♦ విక్రమంబునను — మారారిభక్తి స♦మగ్రతఁ దనరి
అరసి జంగమపూజ ♦ లాచరింపుచును — గురుతరసత్కీర్తిఁ ♦ గొనకొని మెఱసి
చరియించుచున్నట్టి ♦ సమయంబునందు — ....
ఆపట్టణంబున ♦ నద్భుతంబుగను — ఆపార్థివుని.........గజము

పట్టపుటేనుగ విశృంఖలమై వెడలుట

.... — విడివడి వేవేగ ♦ వీథిలోఁ జనుచు
మదమునఁ దన్నుఁ దా ♦ మఱచి క్రోధమున — పొదలున నగ♦పడఁ బోనీక చాల
పశువుల హాయముల ♦ బహుమనుష్యులను — కసిమెసంగుచుఁ గడి♦కండలు సేయ
అప్పుడు పురజను ♦ లతిభయమునను — చెప్పిన రాజు ని♦శ్చేష్టుఁడై చాల
మావటీలను వెక్కు ♦ మదగజంబులను — వారిరిఁ బంపిన ♦ వడి మతంగంబు
మఱలి వారణములు ♦ మదమురా మించి — కఱకంఠుమావంటి ♦ గమి నిలఁగూల్చి
కొదలేనికాటుక ♦ కొండయో నాఁగ — మదమునఁ దన్నుఁదా ♦ మఱచి మార్మలసి
ఊరుముఖములఁ దజిమి ♦ హుంకరింపుచును — కరకరి కచ్చరుఁ ♦ గాలుద్రవ్వుచును
మచ్చరింపుచును మా♦ర్మలయుచుఁ జాల — విచ్చలవిడితోడ ♦ వీథిలోఁ రాఁగ

అహీవరచోళుఁడు మత్తగజంబును పట్టఁబోవుట

బలియుండు భక్తకృ♦పాలుండు పుణ్య — శీలుండు నుత్తుంగ ♦ క్షితిపతేశ్వరుని
వరసుతుఁడైన యహీ ♦ వరచోళుఁ డపుడు — కరిమదోద్రేకంబు ♦ ఖండింతు ననుచు
అతులకోపోద్రిక్తుఁ ♦ డై విజృంభించి — ప్రతిభతోడుల మహా♦భైరవాకృతిని
కరిదైత్యుపైన నా♦ కాలకంధరుఁడు — నరిగినగతి భీక♦రాకృతి వేఁగి
కొండ.............ముమఁ జూచి — తుండాగ్రమునుబట్టి ♦ త్రో,సిరాఁ దివిచి
వడినురువడిగఁ బడ♦వైచిన నదియు — వడి వీథికేఁగి కా♦వరమునఁ బురము
కోటలవలెఁ బెద్ద ♦ కొండయో యనఁగ — మేటిగజేంద్రంబు ♦ మేదినిఁ గూలె.

ఉత్తుంగచోళుఁ డహీవరునికి పట్టముగట్టుట

అట్టులుత్తుంగ ♦ చోడావనీశ్వరుఁడు — పట్టుగాఁ దనయుని ♦ ప్రతిభకు నపుడు
పరితేరటుని చాల ♦ సన్నుతిఁజేసి — పరికింపఁ దననిజ ♦ పట్టి మాతనికి

హార్షంబుతో నొసఁగి ♦ యవనీశ్వరుండు - పరమయోగానంద ♦ భావజ్ఞుఁ డగుచు
స్థిరతరమహిమ వ♦ర్ధిల్లుచు శివుని - పరమకైవల్యంబుఁ ♦ బడసె నంతటను.

అహివరుఁడు దిగ్విజయయాత్ర వెడలుట

అహివరచోడ మ♦హామహిముండు - మహిమతో రాజ్యంబు ♦ మాన్యత నేలి
చతురంగబలములు ♦ సందడి గొలువ - నతులితంబైన ప♦రాక్రమంబునను

పరరాష్ట్రాధిపతులు తాళలేక పారిపోవుట

పరరాష్ట్రపతులకై ♦ బవుపడి నరుగ - కరమర్థి నిలని రా♦కయు నెఱిఁగి "ముష్ణ
కందుకచంబంబ తెగుదఁ♦గా వేయునట్టి - చందంబునను మద ♦ గజమును బట్టి
గగనాంగణము ముట్టఁ♦గా నాహవమున - నెగుర వేసినలావు ♦ నెఱిఁగి యాతనితో
విరస మాఁకటికి నై♦విధమునఁగొన్నట్లు - తరముగా దితనిపై ♦ దండెత్తుటయును
అని భయభ్రాంతులై ♦ యవనిపాలకులు - చనిరి తమతమ నిజ♦స్థానములు వదలి
ఇట్టివృత్తాంతంబు ♦ నెఱిఁగియుఁ జాల - ....కారుణ్యమునను
అహివరచోడుఁ డీ ♦ యవనిపాలకుఁడు - పాటించి నాత్మల ♦ భక్తిని నరియె

అహివరుని మంతనము

ధారుణీపతులు నా♦ధాటికి నిట్లు - పారిపోయిరి భయ♦భ్రాంతులై యిట్లు
నాపౌరుషంబేమి? ♦ నాజయంబేమి? - ఈపార్థివుల గెల్చి ♦ టిదియొకో ఘనము?
ఇది గెల్పు కాదు ♦ మహేశ్వరుఁగొల్చి - తుదిముట్ట భవములఁ ♦ గోలుటయు గెలుపు!
అని రాజులకు నభయా♦హ స్తంబు నొసఁగి - అనురక్తి రావించి ♦ యహివరచోడ

అహివరుడు పరరాజులకభయము నొసంగుట

ధరణీతలేశుండు ♦ తగవొప్ప ననిరె - స్థిరవైభవముల మీ♦సీమ లేలుచును
కరలకుండుఁడు ♦ ప్రశస్తంబుగా మెఱసి - పరమార్థ మిది యని ♦ పార్థివేశ్వరుఁడు
అరుదెంచి పురమున ♦ కహివరచోడ - ధరణీతలేశుండు ♦ ధన్యత మెఱసి
శ్రీమహామహిమునకు ♦ శిష్టపావనుకు - సోమార్ధధరునకు ♦ శోభితాంగునకు
వలనొప్పఁ గోటులు ♦ వాహనంబులును - విలసితభక్తిచే ♦ వెలయఁ గావించి

అహివరుడు కోటిలింగార్చనముల చేయఁబూనుట

కోటిలింగములఁ జే♦కొని నిష్ఠతోడ - సాటిగా నిలిపి ♦ శుభం బలరార
నితోత్సవంబును ♦ నిత్యనియమంబు - సత్యంబె తనజన ♦ సంపద గాఁగ

రేయుఁబగళ్లు ♦ హరస్మరణముల -ఁ బాయనిరతిసుఖ ♦ పరవశంబునను
వలపారఁ గోటిదేవాలయంబులకుఁ - దలకొని చేయు ♦ ప్రదక్షిణవర్య
నస్పర్శనములు మనఃప్రాణములను - బ్రస్తుతింపుచు సదా ♦ భక్తియోగమున
నిలిచియుండిన మహా ♦ నీలకంధరుఁడు - వలరారఁ బ్రత్యక్షుఁడై ♦ యప్పు డనియె

ఈశ్వరుఁడు ప్రత్యక్షుఁడై కోటిలింగములతో అర్చనల గొనుమనుట

అహివరచోడ మహావనీనాథ - ఇహమున నీభక్తి ♦ కేమనవచ్చు
కరమర్థిఁ గోటిలింగముల నర్చించు - గరిమ నీకునుఁ జెల్లె ♦ ఘనత వర్ధిల్లె
కరిఁ గొని యిన్నిలింగంబులయందు - స్థిరమైనమూర్తిఁ బ్రసిద్ధుండ నేను
అన్నిముఖంబుల ♦ ననుభవంబులును - అనువుగా నాకుక్షియందుల నుండు
ఇంతభూభారంబు ♦ ఏమిటి మాని - వంతలఁబడి యిట్లు ♦ వెతల నీకేల?
కోటిలింగములు మక్కువ నొక్కమాటు - పాటించి పూజించు ♦ భావశుద్ధియును
నెట్టన నీకొసఁగ నేర్తు నెట్లనిన - కోటిలింగముల నొక్కువమైనఁ దాల్చి
కోటీశ్వరుండనై ♦ కోర్కె దైవారఁ - జాటువ కెక్కి ప్రసన్నత్వమునను
ముంగిటినిక్షేపములఁబోలి నీని - జాంగణంబున నిలుతు ♦ సర్వపృథ్వీశ?
నీప్రాణలింగముగ ♦ నిజముగా నమ్ము - ఈప్రమాణముఁదప్ప ♦ నీరాత్రి నీవు
మనసు నైక్యముఁజేసి ♦ మాకెదుట నిల్వు - మని మహాదేవుఁ డిట్లానతిచ్చియును
మునుకొని కైలాసమున కేఁగె నంత - ....
ఆయహివరచోడ ♦ కావనీశ్వరుండు - స్వాయతభక్తి నిశ్చలతఁ బెంపొంది
పరమాత్ముఁ డవ్యయుఁడు ♦ భక్తవత్సలుఁడు-కరుణావిధేయుండు ♦ కల్మషహరుఁడు
మితిచేసి తన్ను నమ్మించినయట్టి - ప్రతిభఁ జేకొని ♦ దమభక్తినిఁ బూని
చూపొక్కచో నిలిపి ♦ చూపున్నచోట - నేపదమానంబు ♦ నెమ్మిఁ గీల్కొలిపి
మనసుఁ బవమానమున ♦ మక్కువ నిలిపి - మనసు నాపవనసమాధానమునను

అహివరునికి ఈశ్వరుఁడు కోటిలింగాకృతిగాఁదోఁచుట

పరమేశ్వరునిఁ బ్రాణపరముగా నిలిపి - కరిఁ గొని ధ్యానింపఁగా నంతలోన
దేవతారాధ్యుండు ♦ దేవసన్నిభుఁడు - భావజహరుఁడు శుభప్రదాయకుఁడు
కోటిమెఱుపులయొక్క ♦ కోలఁదిని మీఱి - పొటిల్లునసల స్తంభమో యనఁగ
ధగధగధగలను ♦ తగి భాసురముగఁ - దగఁ గోటిలింగములుఁ ♦ దనువునఁదాల్చి
రమణ నహివరచోడ ♦ రాజుసన్నిధిని - ప్రమథాధినాయకుఁడు ♦ ఫాలలోచనుఁడు

రహస్యంబుతో నపుడు ♦ రాజశేఖరుఁడు – మహిమ లింగాకార ♦ మై నిల్చె నంత
ఆమహామహుఁ గని ♦ యహివరచోడ – భూమీశ్వరుండు సం♦పూర్ణత నొందె
హరునిఁ ద్ర్యంబకుని ♦ నఖిలైకగురునిఁ – బరమేశ్వరుని నిట్లు ♦ ప్రార్థింపఁదొడఁగె

ఈశ్వరుని అహివరుఁడు నుతించుట

అహివరాభరణ భ♦క్తాత్మసత్కారణ – ఇహలోకమందిర ♦ ఈప్సితాకార
ఉద్ధృతలింగాకార! ♦ ఊర్జితాకార! – రుద్రావతార! ని♦రూఢవిచార!
బుద్బుదకేళ ♦ పుణ్యార్థ్యతుష! త్ర్యక్ష! – శ్రీలింగమూర్తి సు♦స్థిరయశస్స్వాంత!
మహితతటిత్కోటి స♦మప్రభ వెలుఁగ – మహనీయమూర్తినీ ♦ మహిమఁ గాంచితిని
కోటిలింగములనుఁ ♦ గొమరొప్పఁ దాల్చి – వాటిల్లునీమూర్తిఁ ♦ బరమాత్మ కంటి
పరమాంతమహాస్తంభ ♦ వపుషాంతరంగ – ....మగ్నిస్తం♦భప్రకాశమగు
యురులింగమూర్తి నీ ♦ యొప్పుఁ జూచితిని–హరియు బ్రహ్మయుఁ జూడ♦నలవిగానట్టి
గురుమూర్తి నీయొక్క ♦ గుణుతుఁ జూచితిని –....... ....
ఇహపరంబుల నమ్మ ♦ లేదన నేల – ఇహపరాధ్యక్ష మ♦హేశ్వర! త్ర్యక్ష!
నాయిలవేల్పువై ♦ నా పాల నుండి – ధీయుక్తి వెలసిన ♦ దేవదేవేశ!
ఈపరమసుఖము నా♦కిహలోకమునను – ఏపారె ననుచు నే♦నోలలాడెదను
కోటీశ్వరునకు మ♦ఖ్యమౌ శివాలయముఁ – బాటిల్లఁ గావించి ♦ పరమహర్షమున
నావాహనం బాస♦నంబుఁ బాద్యంబు – సరవి నర్ఘ్యంబు నా♦చమనంబు స్నాన
మలర వస్త్రములు పు♦ష్పములు గంధాక్ష – తలు ప్రసూనములు గీ♦తములు ధూపంబు
కవితసన్నుతి నమ♦స్కారప్రదక్షి–ణలును గంధము దర్ప♦ణము.........
పాయసాన్నము మంచి ♦ ఫలరసంబులును – ధీయుక్తి నొసఁగి సు♦స్థిరకీర్తు లలర
బాహ్యాంతరముల నే♦ర్పాటుగా శివుని–స్నేహంబు సేయ నా♦శివుఁ డొక్కనాఁడు

ఈశ్వరుఁడు అహివరచోళుని పరీక్షింపనెంచుట

రమణ నహివరచోడ ♦ రాజేంద్రుభక్తి – క్రమమంతయునుఁ దెలిసి ♦ గౌరవంబునను
ప్రమథత్వమొందింతుఁ ♦ బ్రఖ్యాతి ననుచు – నామహాదేవుండు ♦ నఖిలైకగురుఁడు
ఆపట్టణమున వ♦నాంతరంబులనుఁ – బ్రాపుగా నవ్యపు♦ష్పములు లేకుండఁ
జేసినయంత నా ♦ క్షితితలేశ్వరుఁడు – వాసిగాఁ దన నైజ ♦ వ్రతముఁ జెల్లింప
స్వామిసన్నిధి కేగి ♦ స్వామిసహస్ర – నామముఁ బఠియించు ♦ నంతలోపలను
రుద్రాభిషేకంబు ♦ రూఢిగాఁ జేసి – భద్రంబుగాఁ బుష్ప ♦ పత్రములచేత
నర్చింపఁబూను స♦మ్యగవసరంబునను – అర్చనపుష్పముల ♦ కరిగినవారు

దొరకొని పూవుల ♦ తోఁటలఁ జొచ్చి - ఇరవొంద శోధింప ♦ నిరులు లేకున్న
అక్కజంబును బొంది ♦ నవనీశుకడకు - మక్కువ నేతెంచి ♦ మనుజేశు కనిరి

పువ్వులవారు పుష్పములు లేవని రాజునకు జెప్పుట

అవనితలాధీశ! ♦ యాత్మప్రకాశ! - భువి నెన్న నిదియు సద్భుతచరిత్రంబు
పట్టుగా నేఁడు ♦ పుష్పములు నేతోఁటఁ - బుట్టవియ్యాదియనుఁ ♦ బురహరుమహిమ
కావలయు నిన్నాళ్లఁ ♦ గల వపారముగ - భూవలయాధీశ ♦ బొంకు లేదిందు
అనిన, నహీవరచోడుఁ ♦ డనఘవర్తనుఁడు - తనయాత్మలోపలఁ ♦ దా నిట్లు పలికె.

అహీవరుఁడు పూవులు దొరకమికి వగచుట

శివశివా యిది యేమి ♦ చిత్రంబు నేఁడు - దవిలి ప్రసూనముల్ ♦ దేఁబోయి కీర్తి
కరముల వచ్చిన ♦ కారణం బేమి - అఱలేక పుష్పవ ♦ నాంతరంబులను
శంకర మర్థిఁ గలవు అక్కజము దీపింప - పరమాత్మ ఇదియు నా భక్తికిఁ గొదవ
ఇరవొందఁ బౌదార ♦ విందములఁ బూన్ప - విరులు లేనట్టి యావిధ మేమివిధము
పూజించువేళ యిప్పుడు మీఱవచ్చె - రాజశేఖర గుఱు కాయ నాబుద్ధిఁ
దోఁపదు దరి యేమి ♦ దొరయదు భక్తి - యోచింపఁ బనిలేదు ♦ ఓహో మహాత్మ!

స్వశిరమును ఖండించి ఈశుఁ బూజింపనెంచుట

అటుయ సహస్రదళంబుల నాదు - శిరమునఁ గలయట్టి ♦ స్థిరకీర్తు లలర!
తడవు సేయుమి నాకుఁ ♦ దగ దీక్షఁ బెంబ! - మృడమూర్తి నీపాదములను బూజింతు
భక్తియుఁ దుదముట్ట ♦ భవములు గిట్టు - ముక్తియుఁ జేకూఱు ♦ ముక్కంటిఁ జూడ
సత్యంబు రంజిల్ల ♦ సత్కీర్తిఁ జెల్ల - నిత్యత్వ మలరార ♦ నిష్ఠ చేకూఱఁ
గరవాలమున శిరము ♦ ఖండింపఁబూన - హరుఁడు గజాజినాంబరుఁడు శంకరుఁడు
దురితదూరుండుఁ బ్రస్తుతచరిత్రుండు - హరియు బ్రహ్మేంద్రాదిమరాదులుఁ గొలువ
నరిమురిఁ బ్రత్యక్షమై యపుడు పుట్టి - ధరణీతలాధీశు ♦ తగ నిట్లు లనియె

ఈశ్వరుఁడు ప్రత్యక్షమై అహీవరు నభినందించుట

భళిర! యహీవరచోడ ♦ పార్థివేశ్వరుఁడ! - భళిర నీసద్భక్తి ♦ పంతంబు చెల్లె
అలరులు లేక ♦ సహస్రదళాబ్జ - మలడిన శిరము పూజార్హము గనుక
కరవాలమున నిట్లు ♦ ఖండింపఁబూని - మెరవడి కెక్కితివి ♦ మేదినీనాథ!
మెచ్చితి మెచ్చితి ♦ మేలు నీభక్తి - కిచ్చెద నడుగుమా ♦ యేవరం బనిన
అహీవరచోడేశుఁ ♦ డాపహామహుని - మహి వెలయ భక్తి సమ్మతి నిట్లు లనియె.

అహివరుఁ డీశుని ప్రస్తుతించుట

దేవచూడామణి ♦ దేవసద్భావ – భావజహారవీర ♦ భద్రావతార!
తారాధిపతిమౌళి ♦ ధర్మసంచార – చారిత్రనిగమాస్య ♦ శరధితూణీర
కారుణ్యమూర్తి లో♦కత్రయాధార – ధారణీధర ధను♦ర్ధర వ్యోమకేశ!
కేశవార్చితభరణ ♦ కీర్తివిస్ఫురణ – ఈశ ప్రమథేశ మ♦హేశ సర్వేశ
నీపాదములు గంటి ♦ నిజముద్ర గంటి – ప్రాపుగా నీభక్త ♦ పదముఁ గైకొంటి
ఏవరంబుల త్రోవ ♦ లెన్న నేమిటికి? – శ్రీవిశ్వనాథ యా♦శ్రితపారిజాత!
నీవాఁడ భృత్యుఁడను ♦ నీడింగికీడ – నీవెకా నితరంబు ♦ నే నెఱుఁగనేర
వరములపై నాకు ♦ వాంఛయే దేవ – స్థిరముగా నినుఁ బూజ♦ సేయుటకంటె!.
నీభక్తి నాకొసగు ♦ నీసేవ యొసఁగు – ప్రాభవంబుగ ననినఁ ♦ బరమాత్ముఁ డపుడు
అహివరచోడ మ♦హావనీనాథు – సహజమౌ భక్తికి ♦ సమ్మోద మంది

ఈశ్వరుఁ డహివరుని కైలాసమునకు గొంపోవుట

పరువడి దివ్యపు♦ష్పకము నెక్కించి – దొరఁకొని నిర్జర ♦ దుందుభులు మ్రోయ
బ్రహ్మాదు లిరువంకఁ♦ బ్రస్తుతుల్ సేయ – బ్రహ్మేశ్వరుఁడుఁ బ♦రాత్పరుఁడు శంకరుఁడు
మునుకొని కైలాస♦మునకుఁ దోడ్కొనుచు – చనుదెంచె నట్టు లా♦సర్వేశ్వరుండు.
రమణతో నహిచోడ ♦ రాజేంద్రు నపుడు – ప్రమథులలోపలఁ ♦ బట్టంబుఁ గట్టె
ప్రమథైకమూర్తి వై♦భవపుణ్యమూర్తి – స్థిరకరతేజ యా♦శ్రితకల్పభూజ!
పరమభక్తసమాజ ♦ భైరవరాజ! – వరదయాయుతశీల ♦ వనధిగంభీర!
అమ్మహామహీవరు ♦ ననఘుమౌ చరిత – సమ్మతి వ్రాసినఁ ♦ జదివిన వినిన
సిరులును నాయువు ♦ స్థిరతఁ జెన్నొందఁ – బరమవైభవములఁ ♦ బరఁగుచుండుదురు.

వరధర్మచోళుని కథ

మఱియును వినుము ని♦ర్మలచరిత్రుండు – దురితదూరుఁడు బుధ♦స్తోత్రపాత్రుండు
కరకరి రిపుగజ♦కంఠీరవుండు – వరధర్మచోడభూ♦వరుఁ డను రాజు
పసవడి కరియూరను ♦ పట్టణంబునను – ఇరవొంద రాజ్యంబు ♦ నేలుచునుండె

వరధర్మచోళుడు ధర్మాసనమున గంటను గట్టించుట

స్థిరకీర్తి ధర్మ ప్ర♦తిపాలనమున – కరమర్థి నడివీథి ♦ ఘంటయుఁ గట్టి
ధ్వని విని ఇట్టి యు♦ద్దండ మేమనుచు – జనవరేణ్యుండు నా♦తఱిమున నిలిచి
ధర్మంబుఁ బాలించు ♦ దయగలబాస – ధర్మంబు లేశంబు ♦ దప్పఁడు బాస

అతనిసత్పుత్రుఁ ♦ డనఘవర్తనుఁడు – నీతివిచారుండు ♦ నిర్మలయశుఁడు
సత్యావతారుండు ♦ సత్యసంధుండు – నిత్యశిష్టాచార ♦ నిష్ఠాపరుండు
సాహసవిభవుండు ♦ సారవర్తనుఁడు – బాహుబలాఢ్యుండు ♦ బహుదానపరుఁడు

వరధర్మని కుమారుడు బాహ్యాళికేగు సమయమున గోవత్సము మృతినొందుట

ఒకనాఁడు బాహ్యాళి ♦ కొగి నేఁగఁబూని – ప్రకటవకా తురగములు ♦ భద్రేభములును
రాకొమారులు భటులు ♦ రాహుత్తు లెలమి – ఢీకొని కొల్వ సు♦స్థిరకీర్తు లలర
తా విభవము మెఱసి ♦ ధాత్రీశసుతుఁడు – కావున నేఁగ న♦క్కడఁ గొంతమేఱ
కరవొంద నప్పుడ ♦ యీనినలేఁగ – తఱిరాలేకున్న ♦ తత్తఱంబునను
ఆ ధ్యార్భటంబుల ♦ కడలి బిట్టులికి – ఆయెడ నొకచోటి ♦ కఱిగె నాగోవు
ఆరాజసుతుఁడు ర♦థారూఢుఁ డయ్యు – వారణరథభటు ♦ వ్రాతంబుతోను
వచ్చుచున్నట్టి పెన్♦వడిని యాగోవు – వత్సంబు నున్నయా ♦ వరుసను గనక
రథముఁ బాతింపఁ దీ♦వ్రముగ నాలేఁగ – రథచక్రహతిని శి♦రం బటు తునిసి
ఆయావులేఁగ దా ♦ నటు మృతింబైన – ఆయవనీశసుతుఁ ♦ డటుఁ జూచి చాల
భయమును జెంది హా ♦ పరమేశ యనుచు – రయమునఁ జనియెఁ దీ♦వ్రమున నాగోవుఁ
చనుదెంచి తనదు వ♦త్సంబును జూచి – మనసున వెతలంది ♦ మమతలఁ గుంది
ఆలేఁగపై మోహ ♦ మంతటఁ బోక – చాల వాపోవుచుఁ ♦ జయ్యన వచ్చి

వత్సమును గోల్పోయిన ఆవు ధర్మము దీర్పఁగోరి ధర్మాసనపుగంటను మ్రోయించుట

కావుగా నడివీథిఁ ♦ గట్టినఘంట – వేవేగఁ గొమ్ముల ♦ వేయఁగా నంత
గణగణ గణగణ ♦ గణగణ మనుచు – ప్రణుతముగ మ్రోయ వా♦పార్థివేశ్వరుఁడు
వూని యాఘంటారవ♦పూర్ణనాదంబు – వీనుల విని భృత్య♦వితతి కిట్లనియె.
వారికి నీఘంట ♦ వాయించినట్టి – వార లెవ్వరో! చూచి ♦ వర్తమానంబు
ఎఱిఁగింపు మనిన న♦య్యవనీశునాజ్ఞ – నరిగిన ధేనువు ♦ నచ్చటఁ గుఁడి

భృత్యులు వరధర్మచోళున కావార్త నెఱిఁగించుట

మహితగతి నాగంట ♦ మఱల వాయించఁ – విహితమగు నాగోవు ♦ వివరమంతయును
చనుదెంచి వార లా ♦ జనపశ్రేష్ఠునకు – వినిపించినంత వా♦రివిరి నిట్లనియె.
తలఁపగా ధేనువు ♦ ధర్మావతార! – ఆలరార దీనిమొఱ ♦ నాలింపవలయుం

వరధర్మచోళుఁడు విచారము సేయుట

నేరీతి నెఱుఁగుదు? ◆ నేమి సేయుదును - ధారుణి తనదువృ◆త్తాంత మి ట్లనుచు
చెప్ప నేరదు ఏమి◆ సేయుదు నిఁకను - చెప్పిన వివరంబు ◆ చేయుదుఁ గాక
చెప్ప నేరని మొఱఁ ◆ జేసె నీగోవు - ఇప్పుడు ఈమొఱ ◆ యేర్పాటు గాఁగ
ఆహారనిద్రల ◆ కాసింపఁదగునె? - ఊహ పుట్టునె తన ◆ యున్న కార్యమున
రతి నీటఁ బాల మ◆ర్గాళంబురీతి - క్షితి నేర్పాటుగాఁ ◆ జేసినయట్లు
ధర్మం బధర్మంబుఁ ◆ దలపోసిచూడ - ధర్మావతారంబు ◆ తా నయ్యు నాకు
తెలియని మొఱఁ జేసె ◆ దేవదేవేశ! - వలనొప్ప నిందలి ◆ వర్తమానంబు
కరతలామలకంబు◆ గా మనస్సునకు - పరమార్థముగఁ దెల్పు ◆ పరమేశ యనుచు
వరధర్మచోడభూ◆వరుఁడు చింతించి - శివునిఁ బ్రార్థనఁజేసి ◆ శివపూజఁజేసి
ప్రవిమలభక్తిచే◆ భవముల డాసి - కగమర్థి నడువీథి ◆ గంటను దేను
వును గాంచి యప్పుడే◆ యుర్వీశ్వరుండు-వినయోక్తి మెఱయ వా◆విరి నిట్లు లనియె
కంటకం బిది యేమి? ◆ కనిపింపనట్టి - గంట వాయించిన◆ కారణం బేమి?
తుదమొదలిది యని ◆ తోఁపదు నాకు - ఇదియు నిక్కండిగా ◆ నేర్పాటుగాదె

ఆవు సైగలతో రాజుఁ గొనిపోయి శవమును జూపుట

అనిన యాగోవు ప్ర◆త్యక్షంబు గాను - గనిపింపఁ దా మూడ ◆ తావుకు వచ్చి
తనలేఁగ కొఱకు సం◆తాపంబుచేత - మనుజేశ్వరునకు స◆మ్మతిఁ దెలుపునట్లు
వాపోవుచును తన ◆ వస్సము నన్న - వైపుకు నేగఁగా ◆ వసుధేశ్వరుండు
వెనువెంట నేఁగ వా◆విరి నట్టిమొదవు - తనలేఁగ కడ కేఁగి ◆ తానిలిచె నంత
రథచక్రమునఁ దునిసి ◆ రక్తధారలతో - హతమైనలేఁగను ◆ అచ్చోటఁ గాంచి
కటకట! తనబండి ◆ కారణంబునను - ఇటువను వచ్చి కు◆య్యిడఁగ నీమొదవు

చోళుఁడు హంతకు నరయఁగోరుట

నీలేఁగ నెవ్వఁడు ◆ ఈరీతిఁజేసి - చాలవిరోధియై ◆ చనె నెట్టివాఁడో
ఎవ్వఁడు వాఁడు నా ◆ కెఱిఁగింపవలయు - క్రొవ్వడఁగింతు నె◆క్కువ తక్కువేల
వానిఁ జెప్పు డటంచు ◆ వసుధేశ్వరుండు - ఆనాయకుల భటుల ◆ నఖిలమంత్రులను
మత్సరంబునఁ బల్కి ◆ మలసి కోపమున - నచ్చట నిలిచిన ◆ నతిభయంబునను
రాచకుమారుని ◆ రథచక్రమునను - ఈచందమునఁ దునిసె ◆ నీపశువులేఁగ
చెప్పినఁ గావఁడు ◆ క్షితితలాధిపుఁడు - చెప్పకుండిన మనకుఁ ◆ జేటు సిద్ధించు
రాచకుమారుని ◆ రవ్వసేయకను - దాఁచుట యిది యస◆త్యంబును నైన

మనప్రాణముల నిచ్చి ♦ మనుజేశసుతుని – ననురక్తిఁ బ్రతికించు♦టది ధర్మ మరయ
అని తారు నాయకు ♦ లామంత్రివరులు – మనమునఁ దలపో♦యుచును నుండి రప్పుడు
వరధర్మచోడభూ♦వరుని తనయుండు – స్థిరకరయశుఁడు సు♦స్థిరమానసుండు
భూవరుకడకు న♦ప్పుడు చనుదెంచి – ఆవసుధాధీశు ♦ కప్పు డిట్లనియె.

మంత్రులు వరచోళునితో విన్నవించుట

ఇలనాథ! వినవయ్య ♦ నీయాపులేఁగ – అలర నాచక్రంపు ♦ హాతిఁ ద్రెళ్లె నిజము
ఈయాపులేఁగకు ♦ హితముగునట్లు – నే నిత్తుఁ బ్రాణంబు ♦ నీయాజ్ఞ మెఱసి
ఆదొరలనాయకుల ♦ నామంత్రివరుల – మేదినీశ్వర విడువు♦మీ ప్రాణములతో
ననిన వారల విడిచి ♦ యవనీశ్వరుండు – తనకుమారుం డను ♦ తలఁ పింతలేక

అహీంవరచోళుఁడు తన కుమారుని దూడకుబదులుగ యుంచి చంపు డని యాజ్ఞనిడుట

పక్షము లేక యే♦భయమును లేక – దక్షత మెఱసి య♦ర్థావాదమునను
ధర్మపక్షముఁ బూని ♦ తలఁపులఁ దివిచి – ధర్మంబుఁ దప్పక ♦ ధారుణీశ్వరుఁడు
తనపుత్రుఁ డెక్కు ర♦థముమీఁదటను – తునిసినలేఁగను ♦ ధ్రువముగా నిలిపి
పట్టుగా లేఁగ దు♦ర్భరమునఁ బడిన – యట్టిరీతిని సుతుని ♦ నలరఁగా నునిచి
అరుదొంద రథచక్ర ♦ మతనిపైఁ బోవఁ – దఱుముడీ యనుచు నా♦ధాత్రీశ్వరుండు
రథికులఁ బురికొల్పె ♦ రవమూళి యప్పుడు – రథతురంగముల బో♦ర్లనఁ దఱిమినంత
శిలలు తుమురై పాఱ ♦ క్షితి గాడిపాఱ – బలువేగరథము నా♦ర్భటమునఁ బాఱ

వరధర్మచోళుని కుమారుఁ డందుకు సమ్మతించుట

వరధర్మచోడభూ♦వరకుమారుండు – నరయ భయమొందక ♦ హా శివా యనక
మనసు చలనములేక ♦ మాయలఁబోక – తనప్రాణమునకునుఁ ♦ దత్తఱపడక
ఇక్కడిదోసంబు ♦ నిక్కడే పాసి – ముక్కంటివరలోక♦మును జూడఁ గలిగె
బ్రతికితిరా జన్మ♦ఫలముఁ జేకూరె – హితపుణ్యచారిత్ర ♦ యీశ సర్వేశ!
అనుచుఁ దదేక ని♦ష్ఠాపరత్వమున – జనవరేణ్యునిసుతుఁడు ♦ సద్భక్తిహితుఁడు
కరణముల్ చరణముల్ ♦ కరమూర్తిఁ బరఁగు – నురము లలాటంబు ♦ నున్నతభుజము
ఇనువుగా ధాత్రిపై ♦ నిడినసద్బుద్ధులు – అరుదొంద సాష్టాంగ♦మంద్రు ఆరీతి
పరమేశ్వరునకుఁ ద♦ప్పని వైభవమున – వరధర్మచోడభూ♦వరకుమారుండు
దండనమస్కృతుల్ ♦ తగ నాచరింప – నుండినగతి నుండ ♦ నున్నతి నతని
పై రథం బురువడిఁ ♦ బాఱ నత్తఱిని – గౌరీమనోహరుఁడు ♦ కాలకంధరుఁడు

ఈశ్వరుఁడు ప్రత్యక్షమగుట

పరమాత్ముఁ డవ్యయుఁడు ♦ భక్తవత్సలుఁడు - హరుఁడు గజాజినాం ♦ బరుఁడు శంకరుఁడు
రవిశశివహ్ని నే ♦ త్రంబులతోను - భువి నెన్నఁదగు చతు ♦ ర్భుజములతోను
మనుజకపాల సు ♦ న్మాలికలతోడ - ననుచు హస్తమున పి ♦ నాకంబుతోను
చూపులవాలించు ♦ సొమ్ములతోను - గోపతిగమనుఁడై ♦ గోపాలసుతుఁడు
వరధర్మచోడభూ ♦ వరునకు నపుడు - నరుదొంద ప్రత్యక్ష ♦ మై యప్పు డనియె.
చోడావనీనాథ ♦ శుభకరచరిత - పాడిదప్పని ధర్మ ♦ పాలనచేత
మతికెక్కితివి చాలు ♦ నా అననేల? - వితరణ నీకొప్పె ♦ విఖ్యాతి యొప్పె
పసిలేఁగకై జగ ♦ త్ప్రభువగు సుతుని - పశువుగాఁ దగనాజ్ఞఁ ♦ బఱిచితి వీవు
మెచ్చితి నీకీర్తి ♦ మెఱవడికెక్క - ఇచ్చెద నడుగుమా ♦ యేవరంబైన
అన వరధర్మచో ♦ డావనీశుండు - వినయోక్తి నప్పుడు ♦ విశ్వైకనుతిని
అనురక్తిఁ గీర్తించి ♦ యప్పు డిట్లనియె - ....

చోళుడు నావుదూడఁ బ్రతికింపుమని గోరుట

దక్షదక్షాధ్వర ♦ ధ్వంస దేవేశ - యక్షేశపక్ష మ ♦ హేశ మహోక్ష
వాహన లోకపా ♦ వన సత్కృపాళూ! - దేహజమదభంగ ♦ దివ్యోరులింగ!
బాలేందుధర యుమా ♦ భర్త విన్నపము - ఈలేఁగకును బ్రాణ ♦ మిచ్చి రక్షింపు
నామీఁదఁ గృప నుంచి ♦ నన్ను మన్నించు - సామజాజినచేల ♦ సద్గుణాలోల
అనుచుఁ బ్రార్థనసేయ ♦ నమ్మహామహుఁడు - మనుజేశువాక్యప్ర ♦ మాణంబునకును
భావంబునం దొంది ♦ పరమహర్షములఁ - నావులేఁగకుఁ బ్రాణ ♦ మప్పుడ యొసఁగె

ఆవుదూడ ఈశ్వరకృపచే బ్రదుకుట

అంగోపకాంగంబు ♦ లన్నియు నిండి - ఇంగితంబుగ లేచి ♦ యీశ్వరుకృపను
రిక్కలుబెట్టి ది ♦ క్కెక్కి నడుచుచును - నిక్కలుగొనుచు వె ♦ న్నిచ్చి పాఱుచును
చక్కని తనతల్లి ♦ చన్నులపాలు - గ్రుక్కగ్రుక్కనుచును ♦ గ్రుక్కలుగొనుచు
దిక్కరివాలంబు ♦ ద్రిప్పుచుఁ జెవులు - నిక్కించి కన్నుల ♦ నిలిపిచూచుచును
తరలక తల్లియొ ♦ ద్దను బాయకున్న - ఆవత్సమునుఁ గాంచి నిహర్షంబుతోడ
భావించి మొదవు సం ♦ భ్రమచిత్తమునను - ఏపున మోహంబు ♦ నెచ్చించి మిగుల
చేపిరి చన్నవసి ♦ క్షీరధారలును - కురియంగఁ బనిచి ♦ కీల్కొనుచు అక్రేపు
నివురుచు మోహంబు ♦ నివ్వటిలంగ - నవిరళంబుగఁ దనువు ♦ నం దలముకొనుచు
కన్నులపండువు ♦ గాఁగఁ జూచుచును - అన్నన దనవెన్ను ♦ నరసి హర్షమున

తామరతంపరై ♦ ధవళాంశుకృపను - కామించి కడుపులఁ ♦ గలసి వర్ధిల్లె.
ఆమహాదేవుండు ♦ నఖిలైకగురుఁడు - సోమార్ధశేఖరుఁడు ♦ శోభితాంగుండు
వరధర్మచోడభూ♦వరుని నాఘనుని - వరకుమారుని పరమ♦వైభవంబులను

ఈశ్వరుఁడతని కైలాసమునకు గొనిపోవుట

ఇరవుగఁగూర్చి మ♦హేచ్ఛ సద్భక్తి - తుర్యంబునకు మెచ్చి ♦ ధూర్జటి యపుడు
వెలుఁగొందు దివ్య♦విమానంబులందు - నలరార నెక్కించి ♦ యాశ్చర్యత మించి
దేవదుందుభులును ♦ దివినుండి మ్రోయ - పువులవర్షంబులు ♦ పూజ్యతఁ గురియ
బ్రహ్మమురారులుఁ ♦ బ్రస్తుతి సేయ - బ్రహ్మేశ్వరుఁడు పరా♦త్పరుఁడు శంకరుఁడు
వరధర్మచోడభూ♦వరు నతని సుతుని - నగవితోఁ గైలాస ♦ శైలంబునకును
బెరువడిఁ దోడ్తెచ్చి ♦ ప్రమథులలోనఁ - గరమర్థిఁ బట్టంబుఁ ♦ గట్టించె శివుఁడు
భైరవరాజ స♦ద్భక్తిసమాజ! - గౌరీశుభక్తుల ♦ కలరు ఈరీతి!

సత్యేంద్రచోళుని కథ

సత్యేంద్రచోడభూ ♦ జనవరేణ్యుండు - అతనిపుత్రుఁడును స♦త్యావతారుండు
మితవచనుండును ♦ మేటిమానిసియు - అమితమనోల్లాసుఁ ♦ డమితమోదమున
వితరణగరిమచే ♦ విఖ్యాతినొంది - చతురంగబలములు ♦ సందడి గొలువ
మంత్రికుమారుండు ♦ మహితపుణ్యుండు - మంత్రలక్షణుఁడు సా♦మాన్యుఁడు దాను
వరజనంబునపూర్ణ ♦ వాహినులఁగడవ - నుఱక నోపినయట్టి ♦ యుత్తమాశ్వముల
హర్షంబుతో నెక్కి ♦ యవిరళప్రీతిఁ - దఱుముచు నున్న నా♦దారిని నిలిచి
యుఱికిపోలేక యా♦యురువడిధ్వనుల - త్వరితంబునను జాల ♦ తత్తఱింపుమను
బయలున నొకపేద♦రాలి సుతుండు - దయవార నేగాక ♦ తబ్బిబ్బుపడఁగ
నరగునమంత్రి ల♦క్షణుఁ డనుమంత్రి - తురగంబు త్రొక్కి కు♦త్తుకతెగిన శిరము
ధరఁ గూలె నపుడు ప్ర♦ధానిసుతుండు - పరితాపమునఁ జాల ♦ భయపడి రాజ
తనయుండు నట్టి ప్ర♦ధాని యాత్మజుని - మనసులో పమువా♦మఱియు నిట్లనియె
కరకరి నాతురం-గమున డింభకుఁడు - ధరఁ గూలుటదియు స♦త్యంబు నీ కేల
భయపడనని యలని ♦ భయముఁ దీర్చి - దయతోడ నతని తన♦తప్పునఁ గాఁగ
నాపరివారంబు ♦ నందఱుఁ జూడ - భూపతిసుతుడు న♦ప్పుడు తురంగమును
పంచత్వముఁబొందు ♦ బాలునిపైని - మించి యశ్వముచేత ♦ మెఱసి త్రొక్కించి
ఆతప్పు తనదని ♦ యవనీశసుతుఁడు - చిత్తజహరుఁడైన ♦ శివునిఁ దలచుచును
ఆమంత్రిసుతునితో ♦ ననురక్తి మెఱసి - తిమహీశునిసూనుఁ ♦ డటుమంటి చనియె.

తురగంబుచే శిరము ♦ తునియ నాభూమి – దొఱగిన తనదు పుత్రుని గాంచి మిగుల
పరితప్తయైతల్లి తన పట్టిని నపుడు – ధరణీశుకడఁ జేర్చి ♦ తా మొఱఁ బెట్ట
విని రాజు ఇది యేమి ♦ విస్మయంబనుచుఁ – జనవిచ్చినట్టియా ♦ జలజాక్షి కనియె

పేదరాలు తనకుమారుని మృతిని రాజున కెఱింగించుట

నీపేరు ఎవ్వరు ♦ నీవు ఈరీతి – నీప్రపూర్వము నాకు ♦ నెఱిఁగింపు మనుచు
నాపార్థివుం డడుగ ♦ నాయింతి యపుడు – నాపేరు తిరుకాళి ♦ నాంచారియండ్రు
ఈపట్టణంబున ♦ నీపేదరాల – భూప! కాఁపురముందు ♦ ....
కూలినాలియుఁ జేసి కొని మత్సుతుండు – బాలశంకరుఁడను ♦ బాలుని నొకని
ననచి యెద్దడయుఁగా ♦ నమ్మిక చేసి – కొనియున్న నీయొక్క ♦ కూర్మినందనుఁడు
పేదరాలిసుతుండు ♦ బీదవీఁడనక – ఆదరణయులేక ♦ అతనిపై నిపుడు
తురగంబుఁ దఱిమి త త్తురగంబుయొక్క – ఖురమున నాతని ♦ కుత్తుక తునియఁ
ద్రొక్కించి చాలమ దోద్రిక్తుఁ డగుచు – నక్కటా! చనియె నన్నలనటుఁ బెట్టి
ఏమిసేయుదు నాకిఁ ♦ కెవ్వరు దిక్కు? – ఏమని చెప్పుదు ♦ నేరీతిఁ బ్రాణ
ములఁ బట్టి తరియింతు ♦ ముప్పు తప్పులను – కలకొడుకొక్కఁడు ♦ గారవింపుదును
నాశరిరం బేల? ♦ నాబ్రదు కేల? – గాసిల్లు బాలశంకరునితో నేను
ప్రాణంబు విడుతు నీ ♦ ప్రాణంబదెంత? – మానుగా నగునొక్కో! ♦ మహిపతి యనుచు
దీనవృత్తిని బొంది ♦ తెఱవ వాపోవ – నానరనాయకుం ♦ డాత్మలో వగచి
శివశివా! ఇది యేమి ♦ చేసెను ఇట్లు – వివరింపరానట్టి ♦ విపరీత మిదియు
వ్రతనిష్ఠుఁడును సుపావనచరిత్రుండు – తతగుణయుతుఁడునై ♦ తానె యిటు తప్పెఁ
దప్పుకుఁ దగినట్టి ♦ దండనసేయ – తప్పినతప్పు ఈ తప్పు నీలాగు
పోరక మనసులో పల రెండుఁగాక – కూరిమితోడ సద్గురుకటాక్షంబు
వడయుట ధర్మప్రవర్తనం బిదియు – తోడొకింతయులేక ♦ దొడరదు ధర్మ
పాదవర్తనుఁడైన ♦ ప్రఖ్యాతి మెఱసి – వదలక నక్తని స్థాపరత్వమున
భావంబు తప్పక ♦ భావశుద్ధతను – నావారు వీరివారలు నాక, ధర్మ
పాటికి తప్పనియట్టి ♦ పంతంబు నాది – చూడ నొప్పియు నుండు...............
ఇహమున సత్యసాహిత్యుండునైన – అహిరాజకంకణుఁ ♦ డభవుండు మెచ్చు
అని తలపోయుచు ♦ నవనీశ్వరుండు – మనసున మఱియున్న ♦ మమతలు మాని
క్రమమొప్ప శ్రీగోదకముల నేర్పఱచి – రమణఁ బ్రొవ్పుణ్మ రాశింబులరీతి
పరువడి సత్యసంపాదనంబునను – ఆరాజు నంత నద్భుతలీల మెఱయ
నెల్లైన నాపేద ♦ రాలిపుత్రునకు – పట్టుగా తనసుతుని ♦ ప్రాణ మొప్పింతు

నని యాత్మఁ దలపోసి యవనీశ్వరుండు - తనప్రధానులలోన • ధన్యుఁ డైనట్టి
..........................అనుప్రధానినిఁ దలఁచి • యాప్రొద్ద యిట్లనియె

సత్యేంద్రచోళుఁడు తనకుమారుని వధింప నుత్తరువు నొసంగుట

ఈ పేదరాలిసుతు • నిట్లు ద్రుంగించు - నాపాతకుని కాచు • టది మేరగాదు
పట్టుగా నట్టి యా • బాలశంకరుని - పట్టికై గొప్పగా • పరవీథి నట్లు
కరవాలమున శిరము • ఖండింపుఁ డనుచు - ధారుణీశ్వరుఁ డాత్మ • నెడఁబాటు లేక
సుతుఁ డను మోహము • సుంతైన లేక - ప్రతిభయముఁ జేకూడఁ • బట్టి తెప్పించి
పట్టున నప్పు డా • పార్థివుఁడు సుతుని - కట్టుల నుగ్రుఁ డై • కరకరింపుచును
ఆమంత్రి కొప్పించె • నామంత్రివరుఁడు - నా మహారాజేంద్రు • నానతి నపుడు
పట్టుకవచ్చి యా • పార్థివసుతుని - నెట్టన శిక్షింప • నియమించె నంత
ఏమి సేయుదు నిన్ను • నెట్లు కాఁగాతు - భూమీశునాజ్ఞ ద • ప్పుట కొఱగాదు
అక్కటా నీకార్య • మఱితప్పివచ్చె - ఒక్క మనస్సున • కొనరదు నిచట
ఏమిబుద్ధియొ నాకు • నెఱిఁగింపుమయ్య - నేమింపుమయ్య మము • నియమమున ననుచు
పాదపద్మంబుల • పయిఁ బడి మ్రొక్క - మేదినీశ్వరసుతుఁడు • మితవచనుండు
ఆమంత్రివరునితో • నప్పు డిట్లనియె..............................
స్థిరముగా నుత్పత్తి • స్థితిలయంబులకు - పరమాత్ముఁ డైన యా • భవ్యుండు దక్క
కలరొకో మఱి వేఱె • కర్తలు దెలియ - నలరార నిది యంత • నతనిప్రపంచ
మదిగాక వినుము • నా యంతరంగంబు - సదయాత్మ నీ కవ • శ్యంబు దెల్పెదను
ఇట్టుగా నా పేద • రాలి యాత్మజుని - గిట్టించినట్టి యా • కీడు నిచ్చటను
తీరుచుకొనవన్న • తీఱదు నాకు - ధరణీశ్వరుఁడు స • ద్ధర్మవర్తనుఁడు
పాపాలఁ గలుగుట • నాతప్పు గాఁడు - పాపియు శివలోక • ప్రాప్తినిఁ జేసె
మాతండ్రి నీకు సమ్మతిఁ జెప్పుమనిని - ఓతండ్రి కావింపు • మొగి నీక్షణంబ
అని మితవచనుఁ డి • ట్లానతిచ్చినను - విని మంత్రివరుఁడు వా • నిని సేయఁకొనియు
శౌరిమి మెలఁసి • మనసు కావభక్తిఁ జేసి - ఆనాథుఁ బామాత్మ • నర్థి భజింపు
గురుమంత్ర మాత్మఁ జే • కూర్చ నతింపు - నిరతశివధ్యాన • నిర్మలజ్ఞాన
మని యానతిచ్చు న • వ్వ్యవసరంబునను - మనుజేశు సుతుఁ • డకడకు మనస్కుఁడవ మెచ్చి
సరగున మంత్రి ల • క్షణుఁడు నేతెంచి - వంపు వెలయ ధర్మప • ద్ధతి నిట్లు పలికె

మంత్రి లక్షణుఁ డడ్డుపడుట

వినుము మహాశూర! • పిరావతార! - వినమితసువిచార! • వీరప్రతాప!
వాఁడొకఁడైన ప్రాణ • ములు శంకరునకు - చేకొని యొసఁగఁగా • జెల్లునా నీకు?

ఇటు వలదయ్య నీ ♦ కింతవిరక్తి – కటకటా నీ కిది ♦ కార్యము గాదు
నా విన్నపము వినుము ♦ నన్నుఁ జేకొనుము – భావజ్ఞ నాకొఱకు ♦ ప్రాణ మీవలదు
ధృతి దూలి నాదగు ♦ ఉరగంబుచేత – హతుఁడయ్యెఁ బేదరా ♦ లగునింతిసుతుఁడు
నీ కేమికారణము ♦ నాకు కారణము – ప్రాకటంబుగ నిట్టు ♦ బొలున కీయ?
నా ప్రాణ మిత్తు మ♦న్నాథ నాకొఱకు – నీ ప్రాణ మిచ్చుట ♦ నీతియే వలదు
అనుచు బోధింపంగ ♦ నవనీశసుతుఁడు – వినక ఆమంత్రితో ♦ వినయమునఁ బలికె
నా యాత్మబంధుఁడ ♦ నా కూర్మిసఖుఁడ! – న్యాయమా? నీవు న♦న్నాదు కీదియెల్ల
తనగ నాతప్పు నీ ♦ లెప్పుఁగాఁ జేసి – కొని నన్ను బ్రతికించు♦కొని నీవు ప్రాణ
ములనిచ్చు నాకిహ♦ములునుఁ బరంబుఁ – గలుగునే? యిట్టు చీ♦కటిఁ బెట్టనేల?
వలదు పట్టినపట్టు ♦ వదలనెన్నఁటికి – మలహరునాన శ్రీ♦మన్మహాదేవు
భక్తుల శ్రీపాద ♦ పద్మంబులాన – యుక్తు లిందుల కిఁక ♦ నూహింపవలదు
అని మితవచనుండు ♦ హర్షంబు దనర – మనసిజసంహారుని ♦ మదిలోనఁ దలఁచి
శ్రీలింగమూర్తి న♦ర్చించి భజించి – మూలమౌ గురుమంత్ర♦మును జపింపుచును
భావింప నప్పుడా ♦ బాలశంకరుని – తావున నిలిచి దృఢం♦బుగా నపుడు
అలరారఁ బద్మాస♦నాసీనుఁ డగుచు – నా సుమంత్రునిఁ బిలిచి ♦ యప్పుడి ట్లనియె
వరసత్యబోధభూ♦వరునాజ్ఞ మెఱసి – కరవాలమున శిరము ♦ ఖండింపు మనుచు
నలరఁ దదేకని♦ష్ఠాపరత్వమున – బలిసియుండిన మంత్రి♦భటులు నంతంత
ఆ మహాత్ముని శిరము ♦ కలుగంగఁ బూని – తామసం బడర స♦త్త్వగుణంబుఁ బూని
ఆతని శిరమున ♦ కలుగంగ భక్తి – రతి బాయకున్న నా♦రాకొమరుండు

రాకొమరుఁడు తనశిరమును తానే ఖండించుకొనుట

కరమున శస్త్రంబుఁ ♦ గైకొని యపుడు – పరమపంచాక్షరీ♦పఠనము సేసి
తనశిరం బపుడు ను♦ద్దండత మెఱయ – ఘనమైన శస్త్రమున ♦ ఖండించుకొనఁగ
ధరణిపై మూర్ధంబు ♦ తడయక నిలిచి – గురుమంత్ర మెలమి పే♦ర్కొనుచుండె నంత
ఆమంత్రిలక్షణుం ♦ డా శిరముఁ జూచి – శ్రీమన్మహాదేవ ♦ శివశివదేవ!
తడయక నాదగు ♦ తప్పున కిట్టు – లోడఁబడి మితవచనుఁ ♦ డొగి ప్రాణ మిచ్చె
నా జన్మమిది యెంత ♦ నాధైర్య మెంత? – ఈజననాథసుతుఁ ♦ డిట్లు చనె నిఁక నే
ప్రాణంబుతో నేను ♦ బ్రతుకుట గాదు – ప్రాణేశ! శివశివా! ♦ పరమాత్మ యనుచు

మంత్రి లక్షణునికుమారుడు నట్లే చేయుట

భసితత్రిపుండ్రముల ♦ బాగుగాఁ దాల్చి – శశిధరు నభవుని ♦ శంభుని శివుని
ఆసలారఁ బూజించి ♦ హర్షంబు దనర – నిశితఖడ్గకరాబ్జ♦నిరతుఁడై యపుడు

పంచాక్షరంబుల॥పఠన సేయుచును – వంచన లేక కర॥వాలంబుతోను
ఖండింప శిరము స॥క్కజ మిది యనఁగ – నిండారుశివభక్తి ॥ నిశ్చయో నాఁగ
మహి నెన్నఁగా నో న॥మశ్శివాయ యని-నహహ శివాయనుచు॥హరహరాయనుచుఁ
సిరవొందమంత్రి ల॥క్షణుని మితవచను – శిరములు వేడ్క సు॥స్థిరకీర్తు లలర!
నగుమోముదృష్టులు ॥ నాసాగ్రములును – తెగిలి వీక్షింపుచు ॥ ధన్యత మెఱసి
కర మర్థితోడ శం॥కరనామధేయు – శిరమును దవిలి హ॥ర్షించి చూచుచును
అనురక్తి మెఱసి శి॥వానందమునను – తనువులు మఱచి మూ॥ర్ధములు నటింప
తనపుత్రు కొఱకు నీ॥ధాత్రీశమంత్రి – తనయుల శిరములు ॥ ధరఁ గూలె నకట
॥నాశరీరం బెంత ॥ నాబ్రదు కెంత? – ఆసీనులను జంపి ॥ యరయుట గాదు
ఇప్పుడు నాశిరం ॥ బిత్తుగా ననుచు – నప్పరమాత్మ్మని ॥ నాత్మలో నిలిపి
మహి వెలయఁగా నోన్న॥మశ్శివా యనుచు – రమణతో నా పేద॥రాలు తా నపుడు

పేదరాలును తనంతఁ దాఁ దెగుట

కరవాల మురువడి॥గా జళిపించి – కరకరి తనశిరము ॥ ఖండించుకొనిన
ధరణిపై వ్రాలి యా॥దవ్వులఁ గలసి – అరుదుగా గురుమంత్ర ॥ మపుడు తలఁచుచును
స్థిరకీర్తు లలరఁగా ॥ దృఢత వహించి – పరమానురాగమునఁ ॥ బాయకున్నంత
వరసత్యచోడభూ॥వరుననునింత – పరమార్థముగఁ దెల్పఁ ॥ బఱతెంచి యపుడు
గణుతింప భావింప॥గా నగమ్యుచుగు – ప్రణుతపంచాక్షరిఁ ॥ బఠన సేయుచును
శివకళ లొప్పుచు ॥ శివశివా యనుచు – అవనీశు నెదుటఁ బర॥మానందమునను
చెలువొందుచున్న యా ॥ శిరమును జూచి – ఇలనాథుఁ డామంత్రి ॥ కిట్లనిపలికె
కర మర్థి బాలశం॥కరు మూర్ధమునకు – స్థిరమితవచనుని ॥ శిరము దా నొప్పె
ఈమంత్రిలక్షణుఁ ॥ డాయెలనాఁగ – ఏ మేరకు శిరము ॥ లిచ్చిరో నాకు
నెఱిఁగింపుమాయన్న ॥ యిలనాథుతోడ – నరుదొంద మంత్రితా ॥ నటుఁ జెప్పఁదొడఁగె
వరసత్యచోడభూ॥వరమహారాజ! – కరుణావిధేయ ॥ దుష్కల్మపాపోహ!
గూపితసత్యస్వ॥రూపప్రదీప – ఈపూర్వ మంతయు ॥ నేర్పాటుగాను
మచ్చికతోడ స॥మ్మతి విను పూస – గ్రుచ్చినయట్లు వా॥క్రుచ్చెద నిపుడు
రతి నెన్న నీ పేద ॥ రాలిపుత్రుండు – మృతుఁడయ్యె నాచేత ॥ మూలంబు నింత
నెఱిఁగి యిట్టివిరక్తి ॥ యేటికి నీకు? – ధరను నేఁ జేసిన ॥ తప్పు ఈతప్పు
నే నిత్తుఁ బ్రాణంబు ॥ నేరమి నైఁపు-మని మంత్రిలక్షణుఁ ॥ డాడువాక్యములు
వినక మితవచనుండు ॥ వినయమునఁ బలికె – ....

మితవచనుఁడు తనశిరము ఖండించుకొనుట

ఆడితప్పఁగరాదు ◆ హరహరా యిట్లు - ఓడింపవచ్చుటు ◆ యుచితమా? వలదు
జాణతనము గాదు ◆ సజ్జనులకును - ప్రాణంబుమాట ప్రమాణ మెక్కుటయు
తప్పరా దీమాట ◆ తప్పితే నీకు - తప్పినవాఁడ మం◆త్రసులకుఁజాశ్య!
అనుచు నా ప్రణవపం◆చాక్షరంబులను - ననుగ్రాఁ దలఁచుచు ◆ నఋపరలేక
తనచేతిఖడ్గంబుఁ ◆ దాన జళిపించి - ఘనవేగమున శిరము ◆ ఖండించుకొనిన
మహిమీఁద వ్రాలియు ◆ మహితవిఖ్యాతి-మహిమ చెలయుమ నోన్న ◆ మశ్శివాయనుచు
స్మరణఁజేయుచునున్న ◆ సమయంబునందు - సరవిగా మంత్రి లం◆కిణుఁడు వీక్షించి
హరహరా! ఇతఁడు నా◆కై ప్రాణమిచ్చి-హరపురంబునకును ◆ నరుగుచున్నాఁడు
అతనిసాయంబున ◆ నరిగినవారుఁ - బ్రతిభయుఁ జేకూరు ◆ బరతత్త్వ మొదవు
అనుమాన మేమిటికి ◆ కనుచు సంతోష-మునఁ దుర్లభమాగుచు ◆ ముఖ్యతమెఱసి
ఘనశస్త్రమున శిరము ◆ ఖండనచేసి - కొనిన నాశిరము మ◆ఱుక్కవ నోన్నమశ్శి
వాయ యోం నమః శివా............. - వాయని తలఁచు ◆ వరమంత్రిలకు
ణుని మస్తకంబు న◆న్నుతు లొప్ప శివునిఁ - గొనియాడుచున్నా ◆ కొమరు వీక్షించి
హరహరా తనపుత్రు◆కై రాజమంత్రి - తనయులు గూలిరి ◆ తా నెంత యనుచు
మానమారఁగా నోన్న◆మశ్శివా యనుచు - ....
ఈకరవాలంబు ◆ లీరీతిఁ బూని - చేకొని కంఠములఁ ◆ జేరిచి యిట్లు
మురియుచు వీర లీ ◆ ముదితయు నిచట - కరకరి నిట్టులు ◆ ఖండించికొనిరి
అని చెప్పి తనశిరం ◆ బపుడు ఖండించు - కొనె మంత్రిలకుణుఁడుఁ ◆ గొమరు దీపింప
హరగురుమంత్రప◆రాయణత్వమున - హరహరా శ్రీమన్మ◆హాదేవ యనుచు
శిరములు శిరముచ్ఛేఁ ◆ జెన్ను వహించి - హరుని పంచశిరంబు ◆ లన నుతికెక్కి-
కరమర్థి శుభమగు ◆ కాలంబునందు - సరవి నిడుపంచకల◆శంబులో యనఁగ
షాతకహర మయ్యెఁ ◆ బ్రఖ్యాత మయ్యె - జ్యోతిర్మయము లన ◆ శోభిల్లుచున్న
అవనీశ్వరుండు తా ◆ హర్షంబుతోను - వివరించిచూచుచు ◆ విస్మయం బంది

రాణి మంత్రి భార్య మున్నగువారు శిరములు ఖండించుకొనుట

అవసరోచితమెఱిఁగి ◆ యారుదెంచి యపుడు - తవిలి మితవచను ◆ నర్ధాంగియుఁ దాను
తన నాయకునిశిరముఁ ◆ దడయక చూచి - అనుపమపంచాక్షు◆రములఁ బ్రార్థించు
తెఱఁగునకును మహా◆తేజంబు నొంది - స్థిరవైభవంబును ◆ జెందుచుఁ బలికె
నామనోనాథుండు ◆ నా నాయకుండు - శ్రీమయం బలరారు ◆ శివపురంబునకుఁ
బ్రస్తుతితోఁ జేరఁ ◆ బనుపడె నంచు - స్థిరవైభవంబును ◆ జెందుచుఁ బలికె

అతిపుణ్యమతి నట్లు ♦ చూతు నేననుచు – నతఁడు కరవాలంబు ♦ హస్తమునఁ బూని
తనపవునిశిరంబు ♦ సన్నిధిఁగూర్చి – మున్నన శ్రీయోన్న♦మ శ్శివా యనుచు
గురుమంత్ర మేమఱకఁ ♦ గోర్కెలఁ జోరక-కరవాల మురువడిఁ♦గాఁ బూని యపుడు
తనశిరము ఖండింప ♦ ధాత్రిపై వ్రాలి – యొనరంగారెఁ దేజమున ♦ నోంశివా ! యనుచు
పరిధర్మచోడభూ♦వరు నిజరాణి – నిరతశివధ్యాని ♦ నీలాలవేణి
ఆయమ్మ చనుదెంచి ♦ యాద్యంతములను – ధీయుక్తిఁ దెలిసి సు♦స్థిరకీర్తు లలర
ఇదిగదా సత్యంబు ♦ ఇదిగదా సేవ – యిదిగదా సద్ధర్మ మిదిగదా షేర
కాలశంకరునకుఁ ♦ బొట్టిల్లె సుతుఁడు – నాలలనకుఁ గోడ ♦ లనురక్తిఁ బరఁగు
సరవిగా మంత్రి ల♦క్షణునకు నేను – సరిమూఁగితిని యిందు ♦ సందేహ మేమి !
అక్షయత్రిభువనా♦ధ్యక్ష సర్వజ్ఞ! – దక్షదక్షాధ్వర♦ధ్వంస దేవేశ !
అని కరవాలంబు ♦ నటు జళిపించి – తనశిరం బపుడ యు♦ద్దండత మెఱసి
తెగవ్రేయ నంతటఁ ♦ దెగి నేలవ్రాలి – తగిలి పంచాక్షరిఁ ♦ దలఁచుచునుండె
అప్పుడు పుడమిపైఁ ♦ దక్కటా యనక – ఇప్పుడు మనధర్మ ♦ మీడేరె ననుచు
అచ్చుగాఁ గ్రొత్త నీ♦రటు ముచ్చిపోఱ-మత్స్యంబు లెదురెక్కు ♦ మాడ్కిని మెఱసి
సువిచారి యైనయా ♦ .... – తవిలి నాయొక్క మూ♦ర్ధము తత్సమంబు
అపరాధములు దీఱె ♦ హరహరా నేఁడు – అపరిమితేచ్ఛలు ♦ నలవడె దేవ !
శిష్టత మెఱయు నీ♦యష్టశిరములను – అష్టతనువులు గాఁగ ♦ హరుఁడ! చేకొనుము
అనుచు మనంబున ♦ నణుమఱలేక – మనుజేశ్వరుండు శ్రీ♦మన్మహాదేవు
చంద్రశేఖరు నాత్మ ♦ సన్నుతింపుచును-చంద్రహాయుధముఁ బూని ♦ జడియక యపుడు
కంఠంబుఁ దెగవ్రేయఁ♦గా నంటుకొనుచు – కంఠంబు కంఠమై ♦ కలసిపోరుచును
నలి నెన్నఁగా నీళ్ల ♦ నడుమఁ గొట్టినను – నలరార రెండు గా♦నట్టు లాశిరము
తనువున నెడఁ దెగక ♦ తఱుగు దేర్పడక – ఘనముగా నోన్నమః ♦ కంజాక్ష యనుచు
మిగుల నాకాశంబు ♦ మీఁదఁ బడ్డట్టు – లాగిఁ దచ్చిరములు ♦ నుప్పొంగుచున్న !
అవనీశ్వరుండు దా ♦ నాత్మఁ జింతించి – శివశివా ! యిదియేమి ♦ చిత్రంబు నేఁడు
మెఱవు వాటిల్లెనో ♦ వెరవుఁ దప్పితినో ? – గురుభక్తి యందుల ♦ కొంచెముఁ బడితో
తగవొకో ధైర్యంబు ♦ తరలదో మనసు – తెగదు మూర్ధ మదేమి ♦ దేవదేవేశ
ధర్మంబు నాయందుఁ ♦ దతిఁగొనె నేని – నిర్మలజ్ఞానంబు ♦ నిలిపితి నేని
హరగురుభక్తిప♦రాయణత్వమును – గుఱిచేసి యాత్మలోఁ ♦ గొనియుంటి నేని
శిరము మహాదేవు ♦ శ్రీపదాబ్జముల – పరువడి సహస్రదళ ♦ పద్మములా నాఁగ
వెలుఁగొందుచుండు నా♦వివిరి నీక్షణంబ – నలరార ననుచు నా♦యవనీశ్వరుండు
కరవాల మురువడి♦గా జళిపించి – శిరమొందఁ దనయొక్క ♦ యిష్టలింగమును

కరతలామలకంబు♦గా నింపుకొనియు – హర మహాదేవ పర♦మాత్మ సర్వేశ!
మలహర శ్రీరామ న♦మశ్శివా యనుచుఁ – బలుతెఱంగుల వారుని ♦ బ్రస్తుతించుచును
కరవాల మురువడి♦గా మెఱయఁద్రిప్పి – శిరము వేయఁగఁబూన ♦ శివుఁడు శంకరుఁడు

ఈశ్వరుఁడు ప్రత్యక్షమై అందఱఁ బ్రదికించి కైలాసమునకుఁగొంపోవుట

ఆగూఢి బ్రహ్మవి♦ష్ణ్వాదులతలల – పేరులు తలలతుం♦పిసలాడు సేరు
వలరాజురూపు ర♦వ్వలబాపు...చు – మలయుఱంకెలడాలు ♦ మదమెచ్చుజాళు
సురలయాకఁటిపంటు ♦ జూటంపుజంటు – గిరిజరూపౌక సగము ♦ కెంగేల మృగము
అలరారు వ్యాఘ్రాసు♦రాజినాంబరుఁడు – వలనొప్పఁ బ్రమథులు లిరు♦వంకలఁ గొలువ
బ్రహ్మాదు లొకవంకఁ ♦ బ్రస్తుతుల్ సేయ – బ్రహ్మేశ్వరుఁడుఁ బరా♦త్పరుఁడు శంకరుఁడు
సుషమపాండురవర్ణు ♦ శ్రుతినుతపూర్ణు – వృషభేశ్వరుని నెక్కి♦ విఖ్యాతమహిమ
సరవి సత్యేంద్రభూ♦వరుచేత మెఱయు – కరవాల మురువడిఁ♦గాఁ బట్టి యనియె.
చాలు చాలింపు ని♦జంబుగా నిట్టి – పాలనతో ధర్మ♦పథము నిలిపితివి
తుదఁ బేదరాలి పు♦త్రునకు నీపుత్రు – నిదె చూడ సరిచేసి ♦ యిచ్చియు మీఁద
ఆలునుఁ బుత్రుని♦ల్లాలును నీవు – పాటి తప్పక పేద♦రాలును మంత్రి
వరమంత్రిలక్షణా♦హ్వయుల సరితూఁగి – శిరము లిచ్చితిరేమి ♦ చెప్పఁ జిత్రంబు!
మెచ్చితిమీనియ♦మితభావములకును – ఇచ్చెద నడుగుము ♦ ఏవరం బనఁగఁ
బరమభట్టారకుని ♦ భక్తవత్సలుని – కరము సత్యేంద్ర భూ♦వరుఁ డిట్టు లనియె
దేవ! మహాదేవ! ♦ దేవతారాధ్య! – దేవీమనోల్లాస! ♦ దివ్యప్రకాశ!
కాయజసంహార ♦ కల్మషదూర – ధీయుక్తిసువిచార ♦ త్రిజగత్సాకార
నీవు ప్రత్యక్షమై ♦ నిలిచినయంత – భావింప మా కొండు ♦ పదవు లింక నేల ?
సరవిగా నీబాల♦శంకరునకును – దిరుకాళి నాచికి ♦ దివ్యప్రధాన
వరునకు నామంత్రి♦వరలక్షణునకు – నిరవొందఁ బ్రాణంబు ♦ నిచ్చి రక్షింపు
మనుచుఁ బ్రార్థనఁ జేయ ♦ నమ్మహేశ్వరుఁడు – ప్రాణంబులొసఁగిన ♦ భవ్యత మెఱయఁ
కరమర్థి బాలశం♦కరుఁ డతనితల్లి – యామంత్రిలక్షణుఁడు ♦ నటుల సత్యేంద్ర
భూవరునిజరాణి ♦ పుడమి మితవచనుఁ – డావరారోహయు ♦ నట్టుల బ్రదికి
పాదపద్మములకు ♦ భక్తితో వ్రాలి – ఆదేవతారాధ్యు ♦ నప్పు డిట్లనిరి
దర్వీకరాభరణ! ♦ దక్షసంహరణ! – శర్వాణీహృదయేశ ♦ శర్వ! మహేశ!
ధర్మావతార! దు♦స్తరభవదూర! – సామజాజినచేల! ♦ సద్గుణలోల!
అని పెక్కుభంగుల ♦ నర్థిఁ గీర్తింప – మనసిజహరుఁడు ని♦ర్మలుఁ డవ్యయుండు
వారలఁ దోడ్కొని ♦ వైభవం బలర! – శ్రీరజతాచల ♦ శిఖరమున కేఁగె

అరయ సత్యేంద్రచో◆డాదు లాధక్త్తు — నిరవొంద శక్తులై ◆ యొసఁగి రచ్చటను
అని పండితారాధ్యుఁ ◆ డనురక్తి మెఱయ — వినిపించె సత్యేంద్ర ◆ విభుని చరిత్ర
పరమ.! ఉద్దామ! సం◆ద్ధగిదేశికేంద్ర! — కరపద్మజనిత శ్రీ◆కర పుణ్యచరిత!
సత్యవాక్యగభీర! ◆ సత్ఫలసార ! — ప్రత్యతుసువిచార ◆ భాగ్యసంపూర !
ముదితమానసగేహ ◆ మృగుపదస్నేహ — సుదయప్రసాదాంగ ◆ శకిలాలలింగ !

ఆశ్వాసాంతము.

ఇది పరమవీర మ◆హేశ్వరదివ్య ! — పదపద్మమకరంద◆పానమధూక
శమ్ల జంగమలింగ ◆ భక్తినిష్ఠైక — కన్నడపుర సదా◆గారగురుదివ్య
చిన్నబసవన్న ప్రసాదసత్కావ్య — పాలబ్ధభాసుర ◆ వాక్ప్రౌఢిఁ దనరి
నిరతమై శోభిల్లు ◆ నిత్యసౌభాగ్య — సారశంకరదాస ◆ సద్వంశజాత
శీరవ్రతాచార ◆ వినయప్రచార........................
మకాలమా శ్రీగురు ◆ మోదసంశీల — శీలసుముపోశెట్టి ◆ లింగాఖ్యసుకవి
రచితమకా నవచో◆డరాజులచరిత — ...చలితంబుగఁ దృతీ◆యాశ్వాస ముర్యో.

శ్రీ

నవచోళచరిత్రము

చతుర్థాశ్వాసము

శ్రీగురు మంత్రార్థ ♦ సిద్ధాంత...... - భోగభాగ్యనిధాన ♦ భూనుతజ్ఞాన
ప్రవిమలభక్తవై ♦ భవపుణ్యమూర్తి - అవధరింపుము లింగ ♦ ఆర్యప్రసంగ
ఆశైవవేంద్రుఁడు ♦ కనురక్తి మెఱసి - ప్రాభవవిభవుండు ♦ పండితస్వామి
మనుజేంద్రచోడని ♦ మహితచరిత్ర - వినయోక్తిదై వాఱ ♦ వినుతింపఁ దొడఁగె
విరసభవత్యాగ ♦ విమలాత్మయోగ - పరమభక్తసమాజ ♦ శైవరాజ
మహితసదాచార ! ♦ మార్గప్రచార ! - మహిమానురాగుండు ♦ మహితయశుండు
మనుజేంద్రచోడఁ డీ ♦ మహితలాధిపుఁడు - తనయేలు రాజ్యమం ♦ తయు ధర్మమరని

మనుజేంద్రచోళుని కథ

ప్రఖ్యాతి నారూరఁ ♦ ఒరువడి మెఱసి - ముఖ్యత శివలింగ ♦ ములఁ ప్రతిష్ఠించి
పూజలు నడపుచుఁ ♦ బూర్ణభావమున - భూజనవద్యుండు ♦ పూనికఁ దనరి
తన పట్టణంబునఁ ♦ దాత్పర్యలీల - అనలాక్షునకుఁ ద్రిభువ ♦ నాధ్యక్షునకును
గరిమఁ జేకొని శివా ♦ గారంబుఁ గట్టి - కరమర్థితో నట్టి ♦ గౌరీశ్వరునకు
పసుపడి లక్షదీ ♦ పముల నేమంబు - నిరతంబుఁ జెల్లించు ♦ నిష్ఠ గావునను
తిల లపారము విత్తి ♦ తిలలఁ బండించి -. తిలయంత్రములు పెక్కు ♦ తీరుగాఁ గట్టి
తైలంబ యా శివా ♦ ధవుని గేహమున - చాల దీపములు ను ♦ జ్జ్వలమానముగను
వెలుఁగొందుఁ గాన భూ ♦ విభుఁడు పూనికను - అలశివాలయము దీ ♦ పారాధనముల
నా వృషాధీశ్వరుఁ ♦ డగు నీశు పేర - నువ్వుచేలను విత్తి ♦ నువ్వుఁ బండించి
అవి శివుని యంబార ♦ మని రాసిఁబోసి - అవిరళశివముద్ర ♦ నటుపైని వ్రాసి
కావలి కాళ్లనుఁ ♦ గలిగియున్నంత - ....

మునిపాలుఁడు డంబారముపోసిన నువ్వులను భక్షించుట

మునిపాలుఁ డను నొక్క ♦ ముఖ్యవర్తనుఁడు - అనఘుండు శివభక్తుఁ ♦ డకుటిలాత్మకుఁడు
తనుగుణంబులఁ జిక్కఁ ♦ దగులును లేని - వినయవిధేయుండు ♦ విమలమానసుఁడు

మునుకొని యొకమార్గ ♦ మునఁ బోవ నపుడు – ననురక్తిఁ దెరువున ♦ నరుగుదెంచుచును
నువ్వుచే నొగిఁ గాంచి ♦ నువ్వులరాశి – వేవేగమునఁ జూచి ♦ వేవేగ దూసి
తన దోసిటను దీసి ♦ తడయక నపుడు ♦ కొని పుక్కిటనుఁ బోసి ♦ కొని నమలఁజూచి

పసరపుపుణతి నవ్వుట

వైపుగా నప్పుడు గా ♦ వలిఁబెట్టినట్టి – ఆపసరపుపుణతి ♦ నప్పుడు నగిన
నది చూచి తెరువరి ♦ యాశ్చర్యమనుచు – మదిఁ దలపోయఁగా ♦ మతిమంత నగిన
ఈనగిన కారణం ♦ బేమిటి కనుచుఁ – బూనిక నను నపుడు ♦ పుణతి వానితోడ

మునిపాలునకు నవ్విన కారణమును పుణతి యెఱిఁగించుట

జనమతింబుగఁ బూర్వ ♦ జన్మంబునందు – మనుజుండవై బహు ♦ మన్ననల్ వడసి
మఱియు నేమమిగల ♦ మానమంతయును – పరికింప మాలల ♦ పాలుగాఁ జేసి
ఆశజాతిన నొక్కఁ ♦ డలికిన నవ్వు – చేనిలోపలఁ జొచ్చి ♦ చిఱుతవై యేను
వెలయు నువ్వుల ననుభ ♦ వించుటఁ జేసి – బలువేగ వానింటఁ ♦ బసువురూపమున
జనియించి యష్టక ♦ ష్టంబులఁ బడుచు – పనిచేసి పెట్టితి ♦ బహుమార్గములను
అట్టిచందంబున ♦ నాబుణశేష – మెట్టునుఁ దీఱక ♦ యీగతి నేను
యీచేని కావలి ♦ నిట్లున్న దాన – ఈచంద మెఱుఁగక ♦ యీతిలలు నీవు
అపహరించియు నేమి ♦ యార్జింపఁగలవు – ఉప మెఱుంగవు నీవు ♦ ఊరకపోవు
చెనసి నువ్వుల బుణము ♦ చెడ్డది యనుచు – వినియు నెఱుంగవు ♦ వేదులు గావు
చనుమన్న నువ్వులు ♦ జల్లున విడిచి – చనియె నచ్చటనుండి ♦ సారమార్గమున
నింతయు విని మది ♦ నింత నూహించి – పంతంబునను ముని ♦ పాలుఁ డిట్లనియె
అవని నెవ్వని నువ్వు ♦ లనుభవించినను – భవమొందు వాని బుణ ♦ భావంబుచేత
అని పుణతమాటాడు ♦ టదియు నిశ్చయము – అనుమాన మిట లేశ ♦ మంతయు లేదు
క్రమమెట్లో యని తిలలఁ ♦ గైకొనె నేని – భయముదప్పదు బుణ ♦ భారంబుచేత
అనియని తలపోసి ♦ యమ్మునిపాలుఁ – డనురక్తి దనదు గృ ♦ హంబున కరిగి
ఒకనాఁడు పనిఁబూని ♦ యొద్దిక మెఱసి – అకలంక హృదయుఁడై ♦ అరుగఁగా నంత
మనుకేంద్రచోడుఁడు ♦ మక్కువ మెఱసి – అనురక్తి శివుని దీ ♦ క్షారాధనలకు

మునిపాలుని తిలభక్షణము

శివునివశంబునఁ ♦ జేసినయట్టి – ప్రవిమల తిలల యఁ ♦ బారములఁ జూచి
ఇవి శివునిసొమ్మురా ♦ ఈతిలలప్రోవు – నవిరళంబుగ నాకు ♦ నబ్బె నిచ్చోట
అది యెట్టు లనిన మ ♦ హాదేవుఁ డిపట – ఇది యతనియంబార ♦ మిందు వ్రాసినది

శివముద్ర తప్పదు ♦ సిద్ధ మింతయును - అవిరళంబుగ శివ ♦ యపహరించియును
అనుభవింపని నీ మ♦హాత్మ్యని సేవ - ననిచియుఁ బలువురు ♦ ......నయ్యా
పుట్టుదు నతని సం♦పూర్ణ సేవలకు - పట్టు గాదన్నను ♦ పశువు నేనయ్యా
పరిచారకుఁడ నగుచు ♦ బంటునైయుందు - ననుచు మునిపాలుండు ♦ హర్షంబు మీర
త్రినయుని తిల లర్థిఁ ♦ దీసి చేఁబట్టుకొని నమలఁజూచిన ♦ కావలివారు
శివునిసొ మ్మపహరిం♦చిన దుర్జనుండు - కవఁగూడఁగా వానిఁ ♦ గావంగరాదు
పట్టుఁడీ యిటనుండి ♦ పారిపోకుండఁ - గొట్టుఁడీ బడితలఁ ♦ గొట్టాడుఁ డనుచు
నతిభయంకరులునై ♦ యపుడు రౌద్రమునఁ - బ్రతిఘతో నట్టి ముని♦పాలునిఁ బట్టి
పరికింపఁ బిడికిటఁ ♦ బట్టిన నువ్వు - లరుదొందఁ బలువుగా ♦ నట్టె పట్టించి
నమలెడు నువ్వులు ♦ నమలకు మనుచుఁ - గ్రమమొప్ప ఫక్కి ట♦క్కలముగా నిల్పి
విడువక పరిపరి ♦ విధముల నతని - పిడికిళ్ల వేయుచు ♦ బీర మణఁచుచును
వడివడి దాఁటుచు ♦ నొడిసిపట్టుచును - పుడమీశుకడకు ♦ నద్భుతగోల తెచ్చి
అవనీశ్వరునితోడ ♦ నప్పు డిట్లనిరి. - ప్రవిమలసువిచార ♦ భాసురాకార!
శివభక్తివిస్తార ♦ సింధుగంభీర! - అవిరళనిత్య స♦త్యాయతచరిత
ఈదురాచారుండు ♦ నేపున మీఱి - మది శివుతిలల మ♦హారాశి డాసి
పొనకొని యవిదీసి ♦ దోసిటఁబోసి - కొనుచుఁ బుక్కిట నింపు♦కొని నమలఁ జూచి
పట్టుకోలుగఁగొంచుఁ ♦ బార్థివ యిచటి - కిట్టున్న భంగిని ♦ నేగుదెంచితిమి
వీని శిక్షింపక ♦ విడిచితివేని - మానుగా నిట్టి దు♦ర్మార్గవర్తనులు
శివునిద్రవ్యముల కా♦సింపంగఁగలరు - అవనీశ యని యతని ♦ కప్పగించినను
ఆవసుధేశుఁ డా♦మునిపాలుఁ జూచి - ....
మాతనియందు శు♦భచిహ్నములను - కనియును మిక్కిలి ♦ కౌతూహలంబు
నను దుగ్గదూగుచు ♦ నరనాథుఁ డనియె - అలరార నీమహాత్మ్యఁ ♦ డధికుఁడైగాని
దొఱకొని యిపుఁడు మ♦ర్త్యులలోనయొక్క - చర్యవాఁడనుచును ♦ జర్చింపరాదు
తస్కరుఁ డని యెట్లు ♦ దండింపఁదగు య-శస్కరుఁ డితఁడు ని♦జవ్రతుఁ డితఁడు
అని యాత్మ నుప్పొంగి ♦ యవనీతలేశుఁ - డనురాగహృదయుఁడై ♦ యప్పు డిట్లనియె

మనుజేంద్రుఁ డతనిని కారణ మడుగుట

శివుని నువ్వులరాశి ♦ శీఘ్రమున డాసి - ఈవి యర్పించు వి♦ధం బిది యేమి
అణుమాత్రమును దాఁప ♦ కాన తిమ్మనిన - ప్రణుతింప నట్టి భూ♦పాలునితోడ
ఆమునిపాలుఁ డి ♦ ట్లానతీఁదొడఁగె - భూమీశ వినుము నా ♦ బుద్ధికుశలతయు
స్థిరత నెన్నఁగ పరుల♦తిల లనుభవించి - అరుదొంద ఋణశేషి♦నైమె వారియింట

పుట్టి యవశ్యంబు ♦ భూతలంబునను – నెట్టనఁ బుట్టును ♦ ననచిని యేను
శ్రీమహాదేవుని ♦ శివుని శాశ్వతుని – సోమార్ధధరుని వా♦సుకివిభూషణుని
తిల లనుభవించి సు♦స్థిరత వహించి – అలరార శివుని ఋ♦ణస్థుఁడ నగుచు
పుట్టెద నని మన♦స్స్ఫూర్తిగాఁ బూని – పట్టుగాఁ దిలల స♦ర్పణఁ జేసినాఁడ
శివునిఋణం బిచట ♦ సిద్ధించె నాకు – శివభక్తిపరుల సు♦స్థిరమందిరముల
పుట్టుచు జన్మప♦రంపరలందు – ....
మన్ననశివుని స♦మ్మదమునఁగాని – అని యిట్లు మునిపాలుఁ ♦ డానతిచ్చుటయు
ఆమ్మునిపాలుని ♦ ననఘువర్తనుని – సమ్మతిఁ గొనియాడి ♦ సదయుఁడై యపుడు
ఓహో మహాత్మ అ♦హో నీదుమహిమ – సాహసంబునఁ దెలియ ♦ శక్యమే నాకు
అస్పృశ్యమగుభవము ♦ నందనియట్టి – నిస్స్పృహుండవు నీవు ♦ నిష్పాపుఁడవు
ధీమంతుఁడవు నీవు ♦ త్రిభువనాధ్యుఁడవు – నీమహత్త్వముఁ దెలియ ♦ నేనెంతవాఁడ
భాశిజ్ఞ మునిపాల ♦ భవ్యసంశీల – కావునను నాకొక్క ♦ కాంక్ష యున్నదియు
విను మీశుతిల లనుభ♦వించియుఁ జాల – ననిచిన శివుని ఋ♦ణస్థుఁడ వీవు
ఆరూఢి నీశేష♦మగు తిలలఁగొనిన – నే ఋణస్థుఁడ నగుదు ♦ నిఖిలంబు నెఱుఁగు
స్వామి ప్రసాదింపు ♦ చయ్యన ననుచు – ఆమహాత్మునివర్త్రి ♦ మఱుం బలిమిఁ దెఱచి
హర్షముగ నతని ప్ర♦సాదమగు తిలలు – స్ఫురణతో మనుజేంద్ర♦చోడభూపతియు
కర మర్థిఁ గొనఁగ ♦ నక్కడ మహాదేవుఁ – డరుదొంద ప్రత్యక్షు♦డై యప్పుడేనిరొ
ప్రణుతింప నామునిపాలునియొక్క – ఋషివైతి విప్పుడు ♦ రూఢిగా నీవు
నీఋణస్థుఁడ నగుదు ♦ నిఖిలంబు నెఱుఁగ – ధారుణి నీదువ♦ర్త్రిములోనితిలలు
నా కొసఁగు మనుచు నా ♦ నగజాతవిభుఁడు – వైకొని యామహా♦గరళకంఠుఁడు
ఉరగభూషణమును ♦ నగ్రలోచనము – సరవిగా వ్యాఘ్రాజి♦నాంబరంబులును
స్ఫురణమౌ డమరు త్రి♦శూలముల్ మఱియు – ....
ఘనత పినాక మృ♦గంబులతోను – అనురక్తి నీయుత్త♦మాంగంబుతోను
బహ్మాదులిరువంకఁ ♦ బ్రస్తుతుల్ సేయ – బ్రహ్మేశ్వరుఁడుఁ బర♦మాత్మరుఁడు శంకరుఁడు
గౌరీసమేతుఁడై ♦ గణములు గొలువ – ఆరూఢిఁ బ్రత్యక్షు♦డై యప్పు డనిరొ
స్ఫురణగా మనుజేంద్ర ♦ చోడభూనాథ – ....
వినుతింతు నీభక్తి ♦ విఖ్యాతికెక్క – మునిపాలుఁడును నీవు ♦ ముదము దీపింప
అనురక్తి ప్రమథాల♦యం బుండవలయు – నని దేవదుందుభు ♦ లర్థి మ్రోయంగ
ఘనపుష్పవర్షము ♦ కడఁకతో గురియ – ....
దివ్యవిమానముల్ ♦ స్థితి నెక్కించి – భవ్యతరంబుగ ♦ పరమేశ్వరుండు
ఆమునిపాలుని ♦ యవనినాయకుని – శ్రీమయంబుగను శా♦శ్వతవిభవములను

కైలాసమునకును ♦ ఘనతఁ దోడ్కొనుమ - శైలజేశ్వరుఁడు నిర్జరకోట్లు గొలువ
వచ్చి యామునిపాల ♦ వసుధేశ్వరునకు - నచ్చుగాఁ బ్రమథత్వ ♦ మప్పుడు నొసఁగ
ప్రమథగణములతోన ♦ ప్రమథాఖ్యఁ గొలిచి - ప్రమదంబు దైవారఁ ♦ బాయకున్నారు
మనుజేంద్రచోడుని ♦ మహితచరిత్ర - మనురక్తిఁ జదివిన ♦ నర్థితో వినిన
వ్రాసినఁ జూచిన ♦ వారికి నెల్ల - నీశానుఁ డొసఁగు మహేష్టసంపదలు
వీరభవత్యాగ! ♦ విమలాత్మయోగ! - పరమభక్తసమాజ! ♦ భైరవరాజ!

వీరచోళుని కథ

వసుధయందు భక్తసమంచితకీర్తి - నిరతుండు పరతల్పవిష్ఠాపరుండు
దురితవిచ్ఛేది సుస్తుతప్రమోదియును - కరకరి షడ్వర్గగర్వసంహారి
పాటిదప్పని గురుభక్తుండు వీరచోడావనీశుండు ♦ శుభచరిత్రుండు
తా నేలు రాజ్యమందలి సద్భక్తి - సాయులఁ జేసి విశ్వాసులఁ జేసి
గంభీరమతి నిధిగ్రామశివాలయం బని నిగమాగమాంతములు మ్రోయఁ
గావున నట్టియాగమము మానముగ - దేవేశుఁ డగు మహాదేవదేవునకు
నరవిగాఁగను నిజాశ్రయములఁ గట్టి - వరుసడి యర్చనల్ ♦ వసువుగాఁ జేసి
భక్తు లలరఁగఁ జేసి ♦ భవ్యులఁ జేసి - ....సాయుక్తులఁ జేసి
మురియుచు నటు నిత్యమును శివాధవుని - కరమర్థితోడ పట్కమలముల మెఱసి

వీరచోళుని ఈశ్వర కైంకర్యములు

పరమాత్మునకు విన్నపములు సేయుచును - దరుణిశియుఁ దానొక్క ♦ తాత్పర్యమునను
హార్షంబు దవర సహస్రనామముల - కరవీరపుష్పముల్ ♦ ఘనతఁ బూన్చుచును
నమ్మికతో మహానైవేద్యములను - ఇమ్మలరఁగా సమర్పింపుచుఁ జాల
స్థిరమతి శివుని గోష్ఠిప్రసంగమున - దరలకయుండియు ♦ ధరణీశ్వరుండు
ఎప్పటియట్లు మహేష్టసద్భక్తి - అప్పరమాత్ముని ♦ నర్చించుతఱిని
ఒక్కొక్క నామమునకొక్కొక్క పుష్ప - మక్కజంబుగ బూన్ప ♦ నప్పుడు నియమించి
సహస్రనామముల ♦ సహస్రపుష్పముల - సాహసంబునఁ బూన్ప ♦ సర్వజ్ఞుఁ డప్పుడు
వీరచోడేశ్వరుని ♦ వితరణఁ దెలిసి - వారక కైవల్యవాసునిఁ జేయఁ

సహస్రపుష్పార్చననియమము నీశ్వరుఁడు పరీక్షించుట

కరుణించి యప్పుడా ♦ గౌరీశ్వరుండు - అరుదొంద నతఁడు దా ♦ నర్చించునట్టి
ప్రసవజాలములోని ♦ ప్రసవంబు నొకటిఁ - గానిలఁ దక్కువఁ గాఁ జేసె నంత
వీరచోడుఁడు మహావిక్రమంబునను - ధీరత మెఱసి ప్రార్థింపును నప్పుడు

హా విశ్వపతి మిమ్ము ♦ నర్చించునట్టి - యావిరులు తక్కువ ♦ ఎటువలె వచ్చె?
భక్తి పంతము గాదు ♦ పరమాత్మ యిదియు - భక్తియు గా నొరల ♦ భక్తులు విన్న
హార మున్న మిమ్ము సహస్రాబ్జములను - గరమర్థిఁ బూజింపఁ ♦ గంజమొక్కటియుఁ
తక్కువయైన నేత్రంబుఁ బూన్చి - గ్రక్కునఁ గన్నుఁ ♦ జక్రంబునఁ బడసె
ఆతనిసాటి కన్న ♦ లర్పణసేయ - బిరుదముం బొంగి గాదు ♦ విశ్వైకనాథ!
అరయ సహస్రము ♦ లబ్జములు గలుగు - శిర మిత్తు నీకు సుస్థిరదివ్యమూర్తి
శ్రీమహాదేవ! విశిష్టప్రభావ! - హైమవతీ నాథ! ♦ అఖిలైకనాథ!

వీరచోళుఁడు పుష్పము తగ్గినందులకు తనశిరమున కలుగుట

అని తన శిరము చేయ్యనఁ గరవాల - మనురక్తి జళిపించి ♦ యిపుడు డీకొనియుఁ
అపరిమితాత్మతో ♦ నంకెకాఁ డగుచు - నేపు దీపింప సయ్యాలతలాధిపుఁడు
నిరుపమసద్భక్తి ♦ నిష్ఠ నాయందు - పరిపూర్ణ మగునట్టి ♦ భావ మగు నేని
శిరమును స్థిరత నిక్షేపించినయట్టి - కరవీరపుష్పమై ♦ ఘనతఁ బెంపొంద
చేర్పింప నీయొక్క ♦ చరణపద్మముల - నర్చన కొప్పుట ♦ యది నాకు సాక్షి
అటువలెఁ గాక మహోగ్రత్వమునఁ - బటుతరంబై తెగి ♦ పడుచు రక్తమున
జొత్తిల్లి నొకవంక ♦ సొఱగ నేనియును - చిత్తంబు వైరిని ♦ శిశువునుఁ గాను
నని పరాక్రమమున ♦ నభవుని యెదుట - ఘన సేకముగఁ బూని ♦ మనుజవల్లభుఁడు
కరవాలమున శిరము ♦ ఖండింప నపుడు - ఇరవొందఁ జప్పు ♦ డొక్కింతయు లేక
శిరము నాళంభుని ♦ శ్రీపాదములను - కరవీర మగుచును ♦ ఘనతఁ బెంపొందె.

ఈశ్వరుఁడు ప్రత్యక్షమై వరము లిచ్చుట

వీరచోడుని భక్తి ♦ వెలితియుఁ గాక - ఆరూఢి నెప్పటి ♦ యట్టుల నుండె
ఆతనిభక్తికి మెచ్చి ♦ యంబికాధవుఁడు - ప్రతిభయుఁ జేకూఱఁ ♦ బ్రఖ్యాతిఁ బొంద
హరిహరు లిరువురు ♦ నర్థిఁ గీర్తింప - బరమేష్ఠియును జాల ♦ ప్రఖ్యాతిఁ గొలువ
గౌరీసమేతుఁడై ♦ గంగోత్తమాంగుఁ - డారూఢిఁ బ్రత్యక్షమై యప్పు డనియె
వీరచోడేశ్వర ♦ వీరప్రధాన - పేరుగా నన్ను మెప్పించితి వీవు
అనఘ నీయొక్క భక్తికిని మెచ్చితిని - ....
నను డాసియుండుము ♦ నాకు మెప్పిడియు - ననుచు మహాదేవుఁ ♦ డా మహామహుని
మహి నెన్న దివ్యవిమాన మెక్కించి - యిహలోకమునునుండి ♦ యీశ్వరేశ్వరుని
క్రమ మొప్ప ప్రమథలోకమునకుఁ దెచ్చి - ప్రమథులలోపలఁ ♦ బట్టంబుఁ గట్టి
ఆవీరచోడేశుఁ ♦ డనురక్తిఁ బొంది - భోవజహాసునిఁ డాఁ ♦ బాయకున్నాఁడు

ఉత్తమచోళుని కథ

మఱియును వినుము ని♦ర్మలచరిత్రుండు - పరమశివాచార♦పరవర్తనుండు
సత్యస్వరూపుండు ♦ సదయుండు మహితుఁ - డుత్తమచోడ మ♦హోర్వీశ్వరుండు
సతతంబు గురులింగ ♦ జంగమభక్తి - ప్రతిభఁగాఁ జేకూరె ♦ ప్రఖ్యాతి మెఱసె
తనయేలు రాజ్యమం♦తయును విస్తారముగ తగ నేలుదు ♦ మొనసి దీవింపు
ఆరాజశేఖరుఁ - డనురక్తి మెఱసి - మారి ప్రవర్తన ♦ మరియును కాల

ఉత్తమచోళుఁడు గండపెండేరము ధరించుట

మరణంబు క్షామంబు ♦ మరియు రోగములు - కారాదు నరియును ♦ గవిసె నేనియును
ప్రణవస్వరూపునకు ♦ ప్రణవాత్మునకును - ప్రాణంబు నిత్తును ♦ ప్రణుతభావముగ
అని గండపెండార ♦ మపుడు ధరించె - అనఘాత్ముకుండు శ్రీ♦మన్మహాదేవు
పరమాత్ము నాత్మలో♦పల పాదుజేసి - సదయాత్ముఁ డగుచు రా♦జ్యం బేలుచుండె
కరకరి యైనట్టి ♦ కఠినరోగములు - ఘనదోషములును ద♦గ్గఱ కుండెనపుడు
ఉత్తమచోడమ♦హోర్వీశునాజ్ఞ - నత్తఱి నతని రా♦జ్యంబున ....
ప్రజ లతిమోదమునఁ ♦ బరిణామముననను - భజనచే నపుడుండెఁ ♦ బార్థివేశ్వరుఁడు
మారహరు రుద్రుఁడై ♦ మహి నేలుచుండ - మారారి యప్పుడు ♦ మహిపతి భక్తి
.... - జంగమవేషంబు ♦ సరగునఁ దాల్చి
కావివస్త్రంబులు ♦ కరిమర్ధిఁ దాల్చి - వావిరి రుద్రాక్ష♦పళులు ధరించి
గరిమఁ గేదార కం♦కణముల దాల్చి - కరమర్థితో భూతి ♦ ఘనతగాఁ బూసి
ఖాతిదండము కక్ష♦పాలవిభూతి - తీరుగా బురల నె♦త్తిలి చుట్టినట్టి
మకుటంబు రుద్రాక్ష♦మాలికలు దాల్చి - అకలంకమూర్తి యగా ♦ యనఘాకారమునను
ఎలమి నుత్తమచోడు ♦ నిలాతలాధిపుని - నిలయంబుకే మెచ్చి ♦ నెనయైనయట్టి

ఈశ్వరు డుత్తమచోళుని పరీక్షింపనెంచి తపసివేషమున వచ్చుట

బలువైనరోగంబు ♦ బట్టె తన్ననుచు - చలనమున కపటవే♦షంబు ధరించి
నానసుచు సొక్కుచు ♦ సొమ్మబోవుచును - పరితాప మొందుచు ♦ భయము నొందుచును
అట్టియుత్తమచోడ ♦ భువనిపాలకుని - మందిరంబునకు నా♦మహిముఁ డేతెంచి
వసరుచు నిల్చున్న ♦ వసుధేశ్వరుండు - గని హర్షించి తన♦కాంతయు దాను
గరిమ విభూతి యుద♦కంబులు దెచ్చి - హర్షమున పాదప్ర♦క్షాళనము సేయ
హేళనంబుల నట్టి♦ వేషంబు తపసి - చాల ని ..... ♦ జననాథ కనిరొ
కరకరిబలువు ♦రోగంబునఁ జాల - పరితాప మొందుచు ♦ బఱతెంచినాఁడ

ఈవ్యాధి మాన్పి న◆న్నిట్టు గటాక్షించి - కావు భువనాధీశ ◆ కల్మషనాశ
అని దీనవృత్తిచే ◆ నవధిఁ బొందుచును - తనపాదపద్మములు ◆ ధరణి నిలుపకయ
జననాథుపై వ్రాల ◆ సతియును బతియు - చనవున నొక మృదు◆శయ్యపై నునిచి

ఉత్తమచోళుని విచారము

సత్తించి యద్భుత◆పర్యుక్తులై యనిరి - పంతంబునను మము◆బట్టిన వ్రతము
కొదవ గాఁగాదు చే◆కొని విచారింప - నిది తుదగా వెనుక ◆ కెన్ని చూచినను
క్షరకరిక్షామం బ◆కాలమరణంబు - మఱియున్న వ్యాధులు ◆ మారివర్తనము
నాదురాష్ట్రంబున ◆ ననుఁ బొందరాదు - క్రమమున నీమూర్తి ◆ కఠినరోగమున
నొగి దీనవృత్తిచే ◆ నుండినవాఁడు - నగుబాటు గాదె వి◆న్నను ఈప్రతిజ్ఞ
హరహరా యిది నాకు ◆ ఆసిడి వచ్చె - పరమాత్మ యేరీతి ◆ బలు......వచ్చు
కందువ యిట్లు ము◆క్కంటిభక్తుండు - సౌందర్యనాచయ్య ◆ సారవైభవుఁడు
కరకరియైన రో◆గంబులు కావు - మరణంబు జరయు మా◆ర్మలసి దేహమున
జారదానముచు ని◆స్త్రాపరత్వమున - ధీరత మెఱసి ప్ర◆తిజ్ఞఁ జేకొనియు
కాలుని శిరము డా◆కాల దప్పించె - ఘూలిపట్టణము దా◆చూరచేకొనియె
అని విని వరసంగ◆నాహ్వయుం డెలమి - మదిలోను దలపోసి ◆ మఱియు నూహించె

భక్తమహిమానుకీర్తనము

మునుకొని జరమరణ◆ములు దనదేహ-మునను బొందని యునికి ◆ ముక్కంటిభక్తు
నికి ఘనం బని చాల ◆ నొప్పింపరాదు - ప్రకటింపఁ దనయొక్క ◆ భవనాంతరమున
కలవారలకును ని◆క్కముగ నీధాత్రి - కలయ నిర్జర నిరో◆గంబు నిత్యత్వ
మును గలిగి ప్రఖ్యాత◆ముఁ బొందుటయుఁ - జను నెన్న భక్తుని ◆ సాహసం బిదియు
ముదమున తనమాత్ర◆మున ముక్తిగనుట - యది గాదటనియు సం◆గాహ్వయుం డెలమి
అగణితవీరశై◆వాచారమార్గ - మగునట్టి పథమున ◆ నమితుఁడై నిలిచి
కాలమృత్యువునోర ◆ గండణంగించి - కాలుని భీకరా◆కారంబు ద్రుంచి
పరమశివాచార ◆ పారవశ్యమునఁ - గరతలాగ్రంబునఁ ◆ గనియె మోక్షంబు
అట్టి మహాత్ముని ◆ యసమసాహసము - పట్టుగా వినియు న◆ప్పరమేశు భక్తిఁ
పరఁడు నిశ్చలభావ◆భరితుఁ డాఢ్యుండు - నిరతశివధ్యాన◆నిష్ఠాఘనుండు
సగరదబ్రహ్మస్య ◆ శరణుఁ నాయయ్య - అగణితభక్తి సా◆మర్థ్యంబు మెఱసి
మనమునఁ దలపోసి ◆ మఱియు నిట్లనియె - తనయింటివారల ◆ దరిఁ బూన్పవచ్చుఁ
దనయూరివారల ◆ దరిఁ జేర్పఁదగదె - అనఘుండు భక్తని◆ష్ఠాపరాయణుఁడు
సుమశంక్రసిద్ధుండు ◆ గురుకృపాయుతుఁడు - పరమశివాచార◆పట్టభద్రుండు

ఇంతేమి అంతేమి ♦ యిచ్చు దాతలకు - కొంతి వెలితియుఁ జేసి ♦ కొన్న మేఘాన్న
చిరుతొండభక్తుండు ♦ స్థిరశ్రద్ధ మహిమ - కడకింరు మెప్పించి ♦ కాంచనంబు
వీరు వారన కెల్ల ♦ వారలతోను - మారారిబూరఁడై ♦ మక్కువ మెఱసి
నిమ్మవ్వ యనఁగఁ బూ ♦ నిక భక్తరాలు - యిమ్మహి మెఱసి పా ♦ పేశ మెప్పించి
పొదిరి కొల్లగఁ గొంచుఁ ♦ బోయె కైలాస - ముదిసూరిగొనియె పెన ♦ మహేశ నేశప్రుడు
బరువడి......రు బర ♦ వారిల చేకి - యెరుక జెట్టఁగ రాను ♦ సాంశుభక్తుకుడు
భక్తు లున్నట్టి యా ♦ పట్టణం బెలమి - ముక్తిస్థలం బని ♦ ము న్నెన్ని వాని
అటుగాన భక్తాళి ♦ కగ్గలమె తెనదు - ఘటవేదనంబు శివ ♦ పురముఁ జెప్పుటుగొమ్ము
అని సగర బ్రహ్మ ♦ మాహ్యంబు తనదు - అమరక్తి పురము పా ♦ వనముగాఁ జేసి
కాలంబుల జయించి ♦ కాలు నణఁచి - తనరాయ కర్మవా ♦ రుఁ గున మాడి
తన నిజపట్టణాం ♦ తరము వారలతో - మునుకొని ...... ♦ ముదు బట్టిగొనియె
అట్టి సద్భక్తుల యా ♦ దివ్యమహిమ - పట్టుగాఁ బట్టి ♦ ప్రఖ్యాతమునను
కరకరియైన రో ♦ గంబు లకాల-మగణంబు తాపంబు ♦ ....నను
రాష్ట్రిమునను బా ♦ రాని ప్రతీవు - క్రమముదప్పిన బ్రదుక ♦ గావచ్చు నెట్లు
మునువడి......దా ♦ ముదిసెనో నేఁడు - పనుగాన మునుస ♦ భక్తిమతంబు
పరువుదప్పియు బండి ♦ పలు కవాటమున - దారయాసన్నమై ♦ తోఁచునో నేఁడు
రోగినాయకు... యడ ♦ రోధనపడుచు - రోగంబుమాన్పమని ♦ రోఁజ చుండఁగను

ఉత్తమచోళుఁడు భార్యతో నాలోచించుట

ప్రాణంబుతో నెట్లు ♦ బ్రతుకంగవచ్చు - ప్రాణేశ శివ శివా ♦ పరమాత్మ యనుచు
జనకులాధిపుఁడు ని ♦ శ్చలభక్తిరతుఁడు - తనదేవితోఁ గూడి ♦ తా నిట్టు లనియె
హరుఁడె దైవంబు పుర ♦ హరుఁడె భక్తుండు - పరమపావను లనఁ ♦ బ్రఖ్యాతి మెఱసి
భువి జమ్మి కామని ♦ ప్పలు గట్టి వెలసి - తవిలి శ్రీపతి పండి ♦ తారాధ్యమూర్తి
హరుఁడె దైవం బని ♦ ఆ జైనవేల్పు - ధరఁ గొల్చె శంకర ♦ దాసు దేవయ్య
వడిఁ గదిసి జైన ♦ చార్వాకు లేతెంచి - గడుసరులై పెక్కు ♦ గాఱులాడినను
సరకుగొనక వారి ♦ సమయంబు ద్రుంగ - మఱియు వేదాగమ ♦ మాదిమానముల
పరమేశ్వరుఁడె జగ ♦ త్పతి యని తెలిపి - యటమీఁద దృష్టంబు ♦ యది చూడమనుచు
కుటిలచిత్తుల సమ ♦ కూరి యిట్లనియె - హరుఁడె దైవం బని ♦ యఖిలంబు లెఱుఁగ
కరవాలమున శిరము ♦ ఖండించి యట్టి - శిర మరచేత సు ♦ స్థితిఁ జేకొనియు
పురవరుఁ బొగిడెొచ్చి ♦ బొబ్బ లిడుచును - జైనవిగ్రహము భ ♦ స్మీకృతం బైన
అనలలోచనుఁడె పర ♦ మాత్ముఁడగుటకును - సాక్షి మీకయ్యెడు ♦ వనుఁడని చెప్రుడు

జినవిగ్రహములు భస్మీకృతంబైనఁ - జినమును లత్యర్థి జేరి మ్రొక్కుచును
కావు కావుము మమ్ముఁ గరుణింపు మనుచు - వేవేగ వెనువెంట నేఁగుచు రాఁగ
హరుఁ డుత్తమునకును పార్శ్వ మునఁ జేరి - శిర మెప్పటట్లు సుస్థిరతఁ గీలించి
వరదుఁడై యద్వైతవాద మీరీతి - కరమర్థి గెలిచె నేకాంత రామయ్య
భక్తు లీరీతినిఁ ప్రతిభలు గెలువ - శక్తిమంతులు వారి జయ మపారంబు
ప్రత్యక్ష శివరూప భక్తి ప్రదీపు - సత్య......గభీర ....ప్రచార
భవిజనదర్శన స్పర్శ సంభాష - కవివర్జితుండును ఘనవ్రతస్థుండు

గణపాలుని వృత్తాంతము

గణపాలుఁ డను! శుభాకారుఁ డొకరాజు - ప్రణుతింప తన రాజ్యభారంబునందు
భవుల నందఱ శివభక్తులఁ జేయు - భవులు కొందఱ కొడఁబాటు గాకున్న
వేదశాస్త్రాగమ ఘటుల మెప్పించి - అది చూపి మహాత్మ్య నా ననిపించి
పడయక వృత్తులు తగిన గ్రామములు - అడిగినధన మిచ్చి ఆశ్యత మించి
శివభక్తులను జేయ చేకొనకున్న - భవుల ఖండనఁ జేయు బాస గావునను
యీరీతి గణపాలుఁ డేపున మెఱసి - మారారి సద్భక్తి మహిమ పెంపొంది
సరవిఁ దశేకని స్త్రాపరత్వమున - ధరణిఁ బాలింపుచు తడయక లింగ
జంగమారాధనలు సలుప నామహుని - మంగళసత్క్రియామహిమఁ బెంపొంది
భాసప్రమాణంబు పట్టిచూచుటకు - నీశానుఁ డభవుండు నిందుశేఖరుఁడు
పొడవు దంతంబులఁ బొల్చు దేహంబు - నిడుపైన హస్తముల్ నిక్కుపాదములు
శ్యామలాంగము నుదుట జఘనంబు గొప్ప-లైమించు కన్నులు అలరారుకప్పు
గడ్డంబు తలపంచకటియందు చాల - దొడ్డుగఁ జుట్టిన తోరంపు వలువ
అచ్చునట్లని గంగతలమీఁదఁ దాల్చి - అచ్చుగా కాపువే డన నుతికెక్క
ఆగణపాల మహారాజవరుఁడు - బాగుగా నుండు నాభవ్యస్థలమున
ఆవేషధారి శివుఁడున్న ద్వారములు - దౌవారికుల తనవిధ మెఱుఁగకుండు
ఆరాజవరుని సమ్ముఖంబునందు - భోరున నిల్చి యప్పు డిట్టులనియె.
ఓపార్థివేశ్వర ఒనర నీభూమి - కాపుదనము చేసి గాసిఁ బొందితిమి
మీక...లు యిదెచూడు మీ మేర దప్పి - తాకించుకొనిన విత్తె చిందగాక
చవులాలు దుగులాలు చాలుగాఁ గొనిరి - అవనీశ సుంకంబు లరియప్పనములు
వెట్టివేములు చాల వేసటయ్యెడిని - పట్టు నీవని విన్నపంబుఁ జేసితిని
కవులు దప్పగ మమ్ము గాచిరక్షింపు - మవనితలాధీశ యని మొఱలిడగ
ఆరాజశేఖరుఁ డాకపటవిప్రు - ....తండ్ మాకర్మలని యిట్లనియె

వాకిటి కావలివా రెఱుఁగకుండ - ఓకోప కేరేతి ♦ నోదిగి వచ్చితివి ?
బద్ధభవివి నీవు ♦ పరఁగనీతో విరుద్ధంబు భాషింప ♦ రూఢంబు గాదు
నీవు భక్తుఁడవైన ♦ నిన్ను మన్నింతు - నే విచారము లేల ♦ ఎలమి మాయింగి
పై బ్రతికె నావాఁడవై నిరంతరము - ప్రాభవంబునఁ జాల ♦ బ్రఖ్యాతిఁ బొందుఁ
డన విని కపటవేషమున నాశివుఁడు - మనుజేశ్వరునితోడ ♦ మసుడ నిట్లనియె

ఈశ్వరుఁడు కపటవేషమున చోళుని పరీక్షించుట

ఆట తాతలు తాత ♦ లావలితాత - లిట వారితరములం ♦ దెన్నఁడు లేచు
వమ్మదు అర్గంబు ♦ వమ్మదు భక్తి - వమ్మదు ది......లు ♦ వమ్మవు క్రియలు
అనురక్తి లింగాంగులై తమయందు - మనిన వాడలుపేరు ♦ మహీతలాధీశ
అరుదొందవంద్లువెల ♦ ......టికా తల్లి - దొరకొని సుతు నింపి ♦ మూలంబమీఁద
నెక్కించువిధ మిది ♦ యిలాతలాధీశ - అక్కట......... ♦ ల్యామున ♦
దాఁగ వచ్చినచోట ♦, తారొకని మున్నె - వేగువారలయున్న ♦ విధ మిది కాదె
సోరిదివప్పియు గోరుచుట్టుమీఁదటను - బరువుకోఁకటివెట్టు ♦ పాటిది గాదె
చేరి నేఁ జెప్పవచ్చినవిధం బొకటి - ధారుణీశ్వర నీవు ♦ తలఁచు టొక్కటియు
ఇది మాకుఁ దగ దిఁక ♦ నెట్లంటివేని - తుదముట్ట బ్రతికిరి ♦ తొతరిమావారు
బహుభూషణము... ♦ బరఁగమిఁజేసి - ....డుమాకు
తల్లిదండ్రులు నడుచు ♦ ధర్మమార్గంబు - చెల్లఁబో ! తప్పింపఁ ♦ జెల్లునా నాకు
గట్టిగా లింగంబు ♦ గట్టితివేని - నింటింటిదేఁగళ్ల ♦ ఇంటి కమ్ముదును
బరకతు భాగ్యంబు ♦ పొడిచియుఁ బంట - స్థిరముగా నొసఁగు మా ♦ దేవతలెల్ల
విడిచి లింగము గట్ట ♦ వెజ్జినా నేను - నడవదు నీమాట ♦ నరనాథ వినుము
కవులు కట్నము లిచ్చి ♦ ఘనతరతీంపు - మవనీతలాధీశ ♦ అప్పు డిట్లనిన
ఆకారవేషధారైన యాశివుని - ధీకొని యట్టి పార్థివుఁ డిట్లు పలికె

చోళుని ప్రత్యుత్తరము

మఱల నుత్తరమియ్య ♦ వెఱవవు నీవు - బరువుడై బదివేలు ♦ బ్రహ్మకల్పములు
ననిలెన్న భక్తిహీనత బ్రతుకుకంటె - ....
అటు లొక దివసంబు ♦ ఆభవుని గొల్చి - భయభక్తి బ్రతికిన ♦ బ్రతుకు కావునను
అది యెట్టులనిన నీ ♦ కాగమార్గముల - కడిసి తెలుపఁగ నీవు ♦ ఘనుఁడవు గావు
మెలఁకువగా శుద్ధ ♦ మిశ్ర సంకీర్ణములు త్రిభేదంబులు ♦ మునుకొని చోడ
తద్దయు లింగ ♦ మాత్రంపు గురుపూజ - శుద్ధంబునందు బ్రస్తుతముగా వినుము

చతుర్థాశ్వాసము

వాసిగా శివశక్తి ♦ వలగూఢ దన్న - ఆసదాశివుపూజ ♦ అదియును మిశ్రంబు
ప్రతిమరూపము పూజ ♦ పరఁగ సంకీర్ణ - మతిశయం బగు దీని ♦ యాఖ్యాత వినుము

లింగధారణ మహిమను ప్రస్తుతించుట

ఈరీతి దేవిసంహితమైన యాలింగమూర్తుల్లు పూజించి ♦ మతి కెక్కు ఫలము
ఏకదినంబున ♦ నేకలింగములు - చేకొనియును బూజ ♦ చేసినఫలము
పరికచ్చు నిందుకు ♦ సంశయము లేదు - ....
కోమరొప్ప గానూలు ♦ కోట్ల యంగములును - క్రమ మొప్పఁ బ్రతిమయా ♦ కారము సుదృష్టి
స్థిరకీర్తులను పూజ ♦ చేసినఫలము - కరమర్థి నేకలిం♦గమునకు నొప్ప
♦నలరారఁ బూజించు ♦ నంతమాత్రమున - కలుగునిశ్చయము ప్ర♦ఖ్యాతంబుగాను
వలనొప్పి సర్వదే♦వతలచే నొప్పు - అలరార నిరులింగ ♦ మాకారమైన
యీశానుఁ బూజిరిచి ♦ హితపుణ్యమూర్తి - వాసిగా సర్వదే♦వతలను బూజ
జేసెడి వాఁడును ♦ స్థిరగతితోడ - వలనొప్పగా పృథి♦వ్యాదిభూతముల
తలఁప స్వర్గంబు మ♦ర్త్యంబు పాతాళములు నెన్నఁగా దివ్య♦మూర్తి......
అలరఁ బరంజ్యోతియై ♦ వెలుఁగొందు - రతి నందె లింగప♦రం దైవ మనుచు
అతిప్రీతి శ్రుతులు గొని♦యాడుచు నుండ - కావున లింగంబు♦కంటెఁ బరమైన
దేవుండు లేఁడు సు♦స్థిరతను నొప్పు - అట్టి శ్రీలింగంబు ♦ నలరఁ బూజించు
పట్టెయుంగగ నస్య♦భావంబు దలఁచి - యితరవైభవముల ♦ కడే మనసుంచి
యితరవేల్పుల గొల్తు ♦ రిల మానిజనులు - నలి నెన్న దేవదా♦నవులు గంధర్వు
లిల సిద్ధకిన్నరులు ♦ యక్షులు వీరు - మొదలయిన దేవతలు ♦ ముఖ్యత నిచ్చ
పొదలుచు లింగములఁ ♦ బూజింతు రెలమి - నిత్యంబు క్రతువులు ♦ నిత్యదానములు
ప్రత్యక్షముగ నిత్య♦వతు వచ్చుక్షణము - సేయు మండిన ఫలము ♦ క్షితి లింగమునకుఁ
జేయు సత్కారంబు ♦ చేయంగ మాటు - పూజించు ఫలమునకుఁ ♦ బూర్ణంబు గాదు
అనురక్తితోడఁ బ్ర♦యాగమందునను - మునుకొని గంగాయ♦మునసంగమమున
కరమర్థి మెఱసి సా♦గరసంగమమున - అ.........ద్ద తపము సే♦యఁగఁ గల్గు ఫలము
కల వేడ్కతోడ నొ♦కానొకమాటు - అలర శివలింగమును ♦ నర్చించు ఫలము
సమమని కొనియాడు ♦ సర్వశాస్త్రములు - క్రమ మొప్ప నరుఁడు నొ♦కానొకమాటు
శివలింగమూర్తిఁ బూ♦జింపఁ డెవ్వాఁడు - అవనికి భారంబు ♦ సన్నంబునకును
శత్రుండు వాఁ డని ♦ సకలశాస్త్రములు - శాస్త్రిమై జాటుఁ బ్ర♦త్యేకంబుగాను

శివలింగమును పూజించిన పురాతనభక్తులు

మున్నె యగస్త్యుండు ♦ మొదలయిన ఋషులు – ఆనందికేశ్వరుఁ ♦ డమ్మహాకాళుఁ
డును దధీచియు పాణి♦ని మునినాథుండు – ....
విదితషణ్ముఖ భృంగి ♦ వీరభద్రుండు – మొదలయిన ప్రమథగ♦ణాహాంబ మఱియు
వాణీశు విష్ణుండు ♦ వాసవుఁ డెలమి – బాణాసురుండును ♦ పంక్తికంధరుఁడు
మునుకొని శివలింగ♦మును నిరంతరము – పనిగొన సం...... ♦ భరితాత్ము లయి
ఆసలారఁ బూజింతు ♦ రాధ్యత మెఱసి – రసికత......... ♦ నగ వసిష్ఠుండు,
కరమగ్గి మొదలుగాఁ ♦ గల యట్టివారు – పరమశైవులు ♦ వీరు ప్రఖ్యాతి నెన్న
జానొంద పరమ ప్ర♦సాదసేవనను – పనిగొని సంతోష♦భరితాత్ము లయ్యు
ఆసలారఁ బూజింతు ♦ రాధ్యతి మెఱసి – ....

కపటవేషమున నున్న ఈశ్వరుని లింగముఁ గట్టికొమ్మనుట

వినుమయ్య నామాట ♦ వివరంబు లౌట – వినవోయి యిచ్చోట ♦ వట్టిచెరలాట
మేటికి లింగసా♦హిత్యుండ వయ్యు – పాటిగా శివభక్తి♦పరుఁడవు గమ్మ
నీకు గ్రామము లిత్తు ♦ నీకు నెయ్యెడల – సాకారినై యుందు ♦ చనవు చేకొందు
ఆలర నీ సాంప్రదా♦యకమైనయట్టి – లీలఁ బుత్ర మిత్ర క♦ళత్రంబుతోను
మనుటు నాభారంబు.........నీవు – మనసుఁ బూని ♦ దుర్మతిని బొంపవద్ద
కొ మర్థితోడ లిం♦గాంగివి గమ్మ – వెఱవకు లేలెమ్మ ♦ వెలయ నీ వనిన

ఈశ్వరుఁడు లింగముకట్టుకొనుట కొల్లకుండుట

కావలె నని నాకుఁ ♦ గాంతు గల్గినను – భూవర నీవును ♦ బొంగంపఁదగును
పేరుగా మునుపటి ♦ పెద్దలు దిరిగి–నారు వారలు వెట్టి♦వారలా నాకు
వారు నడ్చిన నడక ♦ వసుధేశ తప్పి – కారుత్రోవల నడుచు♦కారణం బేమి
చలమున వేదశా♦స్త్రంబులు నాకుఁ – దెలిపెదవేల నా ♦ తెరవున కేల
రూపింప మేరా మొ♦ఱోయనగ లింగ – మెడగట్టు నా రిల ♦ నెందుఁ గలుఁ
పతితోడ నెయ్యగా♦దనినను వెన్న – ....
చేయని శాస్త్రములు ♦ చెప్పనేమిటికి – రాజేంద్ర లింగధా♦రణమును జేయు
యీజగజ్జ్యోతి మీ♦కేటిపలాదు – పురములు నా కేల ♦ భూమి నా కేల
వరహాలు నా కేల ♦ వస్త్రంబు లేల – కర మర్థి లింగంబు ♦ గట్ట నా కేల
వెరదుమిద్దెలకు భూ♦విభుడు మము బెట్ట – వలదు అలిగెద మనిన ♦ నవనీశుఁ డనియె

చోళుని నిర్బంధము

చలము నాతోఁ జేయఁ ♦ జనదురా యోరి – నా మేర దప్పక ♦ నని-చిన భక్తి
సామర్థ్య మిది నీకు ♦ జూడఁ జూపితిని – వినిన బ్రతికితి వింకె ♦ వినకుంటి వేని
ఘనశస్త్రముల శిరము ♦ ఖండించినైతు – ననుచుఁ గోపాక్రాంతుఁ ♦ డై భూవరుండు
కనలుచు లేచి ♦ భీకరమున డాసి – అనుచొందఁ గపటవే ♦ షమున నాశివుని
కరవాలము వేయఁ ♦ గాఁ బూనినంత – నెరి త్రినేత్రములు మి ♦ న్నేరు జూటమును
వరుభూతిపూఁతయు ♦ మలకల సొమ్ము – తల నెలవంక ♦ ర్యుగాణి యొకచంక
కరివ్యాఘ్రచర్మములు ♦ కరమున లేడి – స్ఫురణవా డమరు త్రి ♦ శూల ఖట్వాంగ
ముల బ్రహ్మకపాల ♦ ముల చెన్ను మీఱి – గళమునఁ బెంపొందు ♦ గరళపు కందు
వృషవేంద్రగమనుఁడై ♦ పరమేశ్వరుండు – అసలారఁ బ్రత్యక్షుఁ ♦ డై నిల్చె నంత

ఈశ్వరుఁడు ప్రత్యక్షమగుట

ఆయెడ గణపాలుఁ ♦ డామూర్తిఁ జూచి – ....
హైబడు క్రూరస ♦ ర్పమునకు నజని-కై బూనినట్లు భీ ♦ కరమునఁ బూని
యెత్తిన కరవాల ♦ మెత్తిన ట్లనిచి – అత్తఱి గణపాలుఁ ♦ డా విభు కనియె
ఆహా! నీ వెంత మ ♦ హాత్ముండ వైన – సహజంబు లింగ... ♦ సమితు జేయఁగ్గాను
నిను బోవనిచ్చిన ♦ నే గణపాలుఁ – డనిపించుకొన వాడ ♦ హాస్యంబు గాదె
పురణింపు యీ నాల్గు ♦ భుజములు గాక – మరినాల్గు భుజములు ♦ మఱిత్రినేత్రములు
అదిగాక నీదు మ ♦ హా పౌరుషంబు – తుదముట్టఁ జూచిన ♦ దొడ్డది గాదు
హరహరా అది యెట్టి ♦ దని యంటివేని – గురు నెన్నఁదగిన శ్రీ ♦ గురులింగ జంగ
ములఁ జూచు చూపు ♦ సమమును గాదు – సరవిని బృథివి పం ♦ చాచారములను
బలసినగాని స ♦ ద్భక్తుండు గాఁడు – మలహర యీ రూపు ♦ మా భక్తవరులు
తలరి వీక్షించి యా ♦ సానలఁ బొరయ – అల చతుర్విధ ఫలా ♦ పేక్షయుఁ గలదె
ఆశలు గీశలు ♦ అదియును మాకు – లేశమాత్రము లేవు ♦ లెస్సగా వినుము
సమగతుండవు నీవు ♦ సర్వేశ్వరుఁడవు – సర్వాత్మనిలయుఁడవు ♦ శర్వాణిపతివి
వాలాయముగ గజ ♦ వ్యాఘ్ర చర్మాక్షి – భూమికాధరుఁడవు ♦ ....
.........గాని ♦ యాహారము దాల్చి – రహాలించి చంద్రధా ♦ రణమును గలుగు
బహునాటకుఁడవు యీ ♦ బహునాటకముల – శరణులతో పొత్తు ♦ సమకూఱు నెట్లు
అరయ భక్తాత్ముండ ♦ వై గురులింగ – జంగమాకార భా ♦ స్వన్మూర్తి వగుట
సంగతి భక్తులకు ♦ సమరసం బదియు – కావున నీ నిజము ♦ గప్పి వేషోక్త-
భావన వచ్చిన ♦ భక్తితో మెఱసి – నిన్ను వేఁడినయట్టి ♦ నిర్ఘోషి గలఁడె

న్న నీ విధిగాక ♦ మూర్ఖభావమున - నన్ను నా హింసన ♦ మానంబు దెలక
విను నీవు ... ♦ విశ్వరూపమున - చనుదెంచి యట్టి వేషంబు ధరియించి
శారదంబులు పలికి ♦ కడకు పోరాదు - పోరా దడెట్లన్న ♦ భోగిభూషణుఁడ
యీ యేడు లోకంబు ♦ లివియును గాక - ఆయూర్ధ్వలోకంబులను దూరినాను
వెంటాడి నీభక్తి ♦ వెలితియుఁ గాక - కంఠంబు నను నిన్ను ♦ గడచిపోనీను
యీరూపు లిటువూని ♦ యిందుశేఖరుఁడు - క్రమమొప్ప నాకు వేకస్సపాటుగాక
రమణమా లింగధారణము చేకొనియు - ....
చేను మన్న యా మహా ♦ జగదేకమూర్తి - అనురక్తి గణపాలు ♦ కప్పు డిట్లనియెం
ఓరోరి గణపాల ♦ ఒప్పె నీమేర - వీరశివాచారవిధికంబు నీవె
చెల్లించుగొంటివి ♦ చెలఁగి నీ విపుడె - బల్లిదుండవు భక్తిపట్టభద్రుఁడవు
మెచ్చితి నీభక్తి ♦ మెరవణికెక్క - యిచ్చితి మోక్షంబు ♦ నిట్టి వైరాగ్య
మెట్టులు నా నిజం ♦ బేర్పాటుగాను - పాయగా వినుము గణపాలుండ నీవు
అమరక్తి పీఠంబు ♦ నవనిస్థలంబు - ఘనత మూర్ధ్నంబు నాకాశంబు జాలు
గ్రాలుచు నచరాచరావళి కెల్ల - ఆలయాలములకును ♦ ఆలయంబైన
లింగమూర్తిని నేను ♦ లింగావధాన - లింగంబునకు వేరె ♦ లింగంబు గలదె
నేనె లింగంబును ♦ నేనె జంగమును - నేనె సద్గురురూపు ♦ నేనె భక్తుఁడను
ఇందుల భేదంబు ♦ నింతైన లేదు - సందేహమున భక్తి ♦ సాకర్థ్య మెఱిఁగి
లింగాంగిఁ జేయ చేర్చించి నీవిట్లు - కంగచే పెద ఏది ♦ యెఱుఁగవా నీవు
వయ్యన యేక ♦ యెవరు ద్రోసద్వితీయ యనుచు శ్రుతి ♦ దెలిపెడుఁ గాన
ఏకమూర్తిని జగదేకనాయకుఁడ - ఏకమౌ వస్తువు ♦ యేకమే గాక
అందు రెం డేర్పడక ♦ సందును గలదె - కందువ నట్టి యాకాశగుణంబు
కరికరి రెండుగా ♦ ఖండింప నతని - తరమగు నీవు నుద్దండత మెఱిని
గల నాకు లింగము ♦ గట్టితి నమచు - గణగి నీ విట్లు వైఖరిఁ బొందువేళ
నా మెచ్చు గైకొనుము ♦ నా వియోగమును - ప్రమథులలోపల ♦ ప్రమథత్వమందు
అని పరమేశ్వరుఁ ♦ డాడు వాక్యములు - విని గణపాలుండు ♦ వికవిక పలికె.
వినుము నామాటలు ♦ విని వెఱ్ఱినైన - పనుగొనఁగా భక్తి ♦ పంతము విడియు

గణపాలున కీశ్వరుఁడు ప్రత్యక్షమగుట

వితరణగా చదువ ♦ జేసిన నన్ను-మళ్ళి దరలుటయూ నన్ను ♦ మాటలు నాకు
ఆడంబరము చూడ ♦ నక్కటా నన్ను - ఓడించు టిదిగదా ♦ యదురాజ మౌళి

గుఱుతు సెన్నఁగ మ♦ద్గురుమూర్తి మొదల - అరలేని వీరశై♦వాచారమహిమ
కరమర్థి నెన్నఁగా ♦ గలిపియు నగ్గు - అరుదొంద లింగస♦మర్పణముగాను
పంపుగా కప్పచి♦ప్పను రంగరించి - నింపెను వివితిగా ♦ నింపె నానాఁడు
నేడు నాడనకను ♦ నెద నింప వచ్చి-నాఁడవా నన్ను భి♦న్నత్వంబుఁ జేయ
నిట్టి నీబుద్ధులు ♦ యిది నాకుఁ దగవు - వట్టిమాటలు పొద్దు ♦ వాలంగవచ్చె
యెఱుఁగుదు నీమహిమ♦యెఱుఁగుదు నిన్ను-మఱువుచేసిన యొరుక♦మఱుపు రానగునె
స్థలలిభా తిప్రకా♦శం బున్నచోట - కలుగునె చీఁకటి ♦ కావలె ననిన
సారవీరవ్రతా♦చారవర్తనుఁడు - వారక తనప్రతిభ♦వలన వర్ధిల్లు
పట్టున అయ్యతుది ♦ ముట్టింపలేక - గుట్టునే మర్లనె ♦ కుద్రజాధీశ
కావున నీతోటి ♦ కథలేల చెప్ప - యీవేగ లింగ స♦హితుఁడవు గమ్ము
కాకున్న నీతోటి ♦ కదనంబు నాకు - చేకూర్చు టిదియు వి♦శేషమా నీకు
రయమున మున్ను చా♦రమ చక్రవర్తి - కైలాసమునకు ను♦త్కృష్టముగాఁ బూని
తనదళంబులతోడ ♦ చాడివెళ్లినాను - ఘనులు సద్భక్తుల ♦ కడ కేగుదెంచి
విభూతిముందుగా ♦ వినతులై యపుడు - ప్రాభవంబుగ నట్టి ♦ పరమపావనుని
కరమర్థి వొక్కొక్క ♦ కణములయిండ్ల - సరవొంద లింగావ♦సరములచేత
అట్టి చారముని కో♦పాలాప మణఁచి - పట్టుగా ధిక్కరి ♦ పటుభక్తి మెఱసి
అభక్తవరు ... ♦ ...రాకయున్న - అభక్తవరుల స♦మతమున నీవు
నిలువంగలేవు పూ♦నిక నెట్టు లనిన - గెలుపు భక్తులది యీ♦క్రియ యెఱిఁగి నీవు
యెఱుఁగనియట్ల నా ♦ కెదిరింపఁదగునె - ప్రమథాత్మ మునుపటి ♦ భావమున నిలిచి
ర..........................నశ - విడువను వి వను ♦ విడిచిన నేను
కడు నర్థి సద్భక్తి ♦ గణముల యాన - మీఱినవాఁడను ♦ మేదినీస్థలిని
మారారి యనుచని ♦ మఱుచ మిత్రుండు - అంకింబునకుఁ బూల ♦ పాట్టగా నిలువ
శంకరుం డభవుండు ♦ శమనసంహారుఁడు - అగణవాయకుం ♦ డభవుఁ డాఢ్యుండు
అగణపాలుని ♦ యాత్మ దాఁ దిరిగి - భక్తుల విశ్వాస♦ఫలదాయకుండు
భక్తుల రక్షింప ♦ పరమపావనుఁడు - పసుగొన భక్తుల ♦ ప్రతిభ లేనైన
ఘనతతో గెలిపించు ♦ కారణుఁడు గనుక - ఆచతుర్భుజములు ♦ నా త్రినేత్రములు
ఆశేతి లింకయు ♦ ఆచంక గౌరి - ఆగజవ్యాఘ్రచ♦ర్మాంబరులాను
ఆగాలి అహోర మగు♦భూషణములు - డమరుశూలములును ♦ జడలలో గంగ
రమణమౌ చంద్ర♦ధారణమును నంత - ఘనతగాఁ దనయందె ♦ గంభీకరించి
అనురక్తి మునుపటి♦యట్లు......చె - గణపాలుఁ డప్పుడు ♦ కర మర్థిఁ బలికె
ప్రణుతింప నీరొక్క ♦ భక్తిచే నన్ను - లింగాంగిగాఁ జేయు ♦ వియ్యమున దాయె

మంగళసత్క్రియా ♦ మార్గంబు చూపు - మనిన నాగణపాలు ♦ డప్పుడు మార్గమున
ఘనశత్రమున విడిచి ♦ కరుణ చేకొనియు - వాసిగా తనకు పూ♦ర్వాచార్యుడైన
శెలవు రప్పించి దేవ♦దేవునకు భక్తి - మహి నెన్నదగు భక్త ♦ మాహేశ్వరులను
బహుళంబుగా గూర్చి ♦ ప్రఖ్యాతముగను - మకరశాస్త్రస♦మ్మతముగా నపుడు
ఎక్కువలింగ♦సాహిత్యని జేసి - భక్తిపంతంబున ♦ పసవడి మెఱసి
భక్తవత్సలుని శ్రీ♦పాదాబ్జములకు - అరుదొంద సాష్టాంగ ♦ మర్పించి పలికె
పరమభట్టారక ♦ పరమస్వతంత్ర - పావనసద్భక్తులు ♦ పట్టిన యట్టి
ప్రతిభ నీప్రతిభ త♦ప్పగారా దదెట్లు - అతిశయంబున మేను ♦ సటు గుటీ జేసి
యొప్పిన బాణప్ర♦యోగంబు నచట - తప్పిపో నేర్చునె ♦ ధాత్రీతలమున
నిను గుటీ జేసి పూ♦నినయట్టి పూన్కి - కనుమాన మున్నదా ♦ హాహారా యనుమే
గణపాలు డప్పుడు ♦ గౌరతి మెఱసి - ప్రణుతింప నంతి యా. భావజాంతకుండు

గణపాలుని ప్రత్యుత్తరము

ప్రమదంబు.........సురగరిమ - ప్రమథులతోను వై♦భవములతోను
ప్రత్యక్షమై గణ♦పాలు కి ట్లనియె..................................
సత్యసదాచార ♦ సచ్చిదాకార - వీరశివాచార ♦ విభవంబు నీవు
ఆరూఢి నిలిపితివి ♦ యోర మాయన్న - ధరను నూతనపుర♦తనులలోపలను
గుఱుతు కెక్కితివి పె♦క్కులు చెప్పనేల - ....
కన్నుల పండువు♦గా నిన్ను జూడ - పన్నగా జిహ్వల ♦ పండువు బొగడ
నాకు ప్రియంబు మ♦న్నన గణపాల - మహితపుణ్యశీల............
............................డు - అనురక్తి గణపాలుం ♦ డప్పుడు మెఱయ
ఘనమణిమయపుష్ప♦కంబు నెక్కించి - మునుకొని శివలోక♦మునకు దొడ్తెచ్చి
ప్రమదంబుతోడ వై♦భవములతోడ - ప్రమథులలోపల ♦ పట్టంబు గట్టె
గణపాలు మహిమ ♦ శ్రీకరము లలరార - ....
వ్రాసిన జదివిన ♦ వరకీర్తి వినిన - ఈశాను డిచ్చు మ♦హేష్టసంపదలు
ఇటువంటివీరమా♦హేశ్వరాచార - పటుభక్తినీతు ల♦పారంబు గలరు
వారి గొల్చినవాడ ♦ వారిసేవకుడ - నీరంబు రారాదు ♦ నేడును నాకు
అని త్రికరణంబు ♦ కటు నెటు కెక్కి - పనుగొన నప్పు డా♦పార్థివుం డరియె
హరుడు దైవంబు పుర♦హరు భక్తవరులు - పరమపావను లని ♦ ప్రఖ్యాతముగను
ధరణిపై నాడు స♦త్యస్వరూపమున - చరమూర్తిధవము జై♦త్యోగ్ర బ్రారం జేతు
అని తనయాగ్రాంగ♦నయు పుణ్యశీలయును దాను నప్పుడు ♦ నరుకరభక్తి

నానమహేశ్వరునిమీఁద ♦ హస్తాబ్జ...... – ధీమతి నతని సు♦స్థిరభక్తి ప్రతిభ
పావనంబై జగ♦త్ప్రఖ్యాత మయ్యె – ఆవిశ్వపతియుఁ దా ♦ నవనీశుకడకు
మాయఁ బన్నుకవచ్చి ♦ మాయశివునకును – సాయంబుగాను స♦త్సారమై చనియె
శర్వుఁ డామాయ చె♦చ్చెరఁ బాసి తొలఁగ – నిర్వహింపఁగలేక ♦ నిజమున నిలిచి
తనగెలు పోటమై ♦ ధవళదేహుండు – వెనుకకు నరుగ భూ♦విభుఁడు వెంటాడి
ఓహో మహాత్మ ♦ అహో నీదు మాయ – సాహసంబును భక్తి ♦ జను లెఱుంగుదురు
దాఁగకు దాఁగకు ♦ తక్కుచేతలను – నాగచర్మాంబర ♦ నాగేంద్రహార
నడుగ సారూప్యంబు ♦ నుడుగ సామీప్య – మడుగ సాలోక్యంబు ♦ నడుగ సాయుజ్య
మడిగితి నీభక్త ♦ కది వెలితి నాకు – మృడమూర్తి యనుచు న♦మ్మేదినీశ్వరుఁడు
.... – అన్నరేంద్రునకు ప్ర♦త్యక్షమై యపుడు .
ఎక్కువకన్నను ♦ నెఱజూటమును – మక్కువపులితోలు ♦ మదనునిభూతిఁ
బ్రహ్మమురారులు ♦ ప్రస్తుతులుసేయ – బ్రహ్మేశ్వరుఁడు ♦ ....
ఉత్తమచోడుని ♦ యురుతరభక్తి – సత్యంబు శుభము ♦ న............బలికె

ఉత్తమచోళుని కైలాసమునకు గొంపోవుట

ఉత్తమచోడ ♦ మహోద్ధత మే...... – సత్తగుభక్తి ని♦స్తాపకత్వమున
మెప్పించితివి నన్ను ♦ మెచ్చితి నిన్ను – ఇప్పుడు ప్రమథత్వ ♦ మిచ్చెద నీకు
కావున ననుచు నా♦గౌరీశ్వరుండు – దేవదుందుభులును ♦ దివినుండి మొఱయ
పలిలమై పుష్పవ♦ర్షంబులు గురియ – వలనొప్పఁ జోడభూ♦వరు నతని నితని
మహిమఁ జెన్నొందు వి♦మాన మెక్కించి – బహువిధంబుల సురలు ♦ ప్రస్తుతులు సేయ
కైలాసమునకు శ్రీ♦కర మలరంగ – శైలజేశ్వరుఁడు ని♦శ్చలతఁ దోడ్తెచ్చి
ప్రమదంబుతోడ దం♦పతులకు నపుడు – ప్రమథులలోపల ♦ పట్టంబు గట్టె
వారలు నా ప్రమథ♦వరులలోపలను – ఆరూఢి శివునిఁ బా♦యక యున్నవారు
ఈపుణ్యచారిత్ర ♦ మెవ్వరేనియును – నేపునఁ జదివిన ♦ నిష్ఠమై వినిన
వ్రాసినఁ జూచిన ♦ వారలకెల్ల – నీశానుఁ డొసఁగు మ♦హేష్టసంపదలు
అనుచు ఖైరవరాజు ♦ శాపండితయ్య – వినిపించె నీకథ ♦ వివర మిట్లనుచు
పరమాత్మఁ డుద్దామ ♦ బగిరాముపల్లి – కరతలజనిత శ్రీ♦కరపుణ్యచరిత
అకలంకహృదయ స♦దానందవిభవ – చకిలాల లింగప్ప ♦ సత్యసంకల్ప

గద్య

ఇది పరమవీర మ♦హేశ్వరదివ్య - పదపద్మమకరంద♦పానమధూక!
భవ్యజంగమలింగ ♦ భక్తినిష్ఠాక - దివ్యసదానంద ♦ ధీయుతయుక్తి
కన్నెరమఠ నదా♦గారగురుశిష్య - చన్నబసవన్న ప్ర♦సాదసత్కావ్య
వరలబ్ధభాసుర ♦ వాక్ప్రౌఢిఁ దనరి - నిరతమై శోభిల్లు ♦ నిత్యసౌభాగ్య
సారిశంకరదాసః♦ సద్వంశజాత - వీరవ్రతాచార ♦ వినయప్రచార
మూలమహా శ్రీగురు ♦ ముఖ్యపుంశ్రీల - లీల మనుపోశెట్టి ♦ లింగనామాఖ్య
రచితమహా నవచోడ♦రాజులచరిత - మచలితంబుగఁ జతు♦ర్థాశ్వాస మయ్యె.



శ్రీ

నవచోళచరిత్రము

పంచమాశ్వాసము

భైరవరాజు కథ

శ్రీగురుమూర్తి సు•స్థిర యశఃస్ఫూర్తి - ప్రాకటసువిచార • భక్తసాకార
ప్ర. శ్వర్యని శుద్ధామ • బగిరామపల్లి - దివ్యక్షేత్రనివాస • ధీయుతోల్లాస
మృత్యుంజయుని నిజ•మూర్తి శ్రీగురువు - మృత్యుంజయుని పాద•ముల నిమ్మఁగొలుచు
సత్యవార్ధిగభీర • సచ్చిదాకార - ప్రత్యక్షసువిచార • భక్తివిస్తార
అకుటిలహృదయ...... వర్య - చకిలాల లింగప్ప • సత్యసంకల్ప
భైరవరాజునకు • పండితస్వామి - శైలజేశ్వరు భక్త•చరిత లిట్లనుచు
ఆనతిచ్చుటకు పర•మానందమునను - తనదేవితోఁ గూడి • తా నిట్లుపలికె.

భైరవరాజు నిత్యానిత్యవిచారణ సేయుట

భక్తమానస వసా•దేహులై చాల - భక్తిహీనతఁ బొంది • పదివేలు బ్రహ్మ
కల్పములు బ్రదుకుట • గాదిది బ్రతుకు - అల్పఫలంబుల • కాసింపఁ దగదు
శివజన్ముఁడై సదా•శివుని సద్భక్తి - ప్రవిమలుఁడై బ్రదుకు • బ్రదుకు గావునను
పాలు గలయప్పుడె • పాయసాన్నములు - పాలు లేనప్పుడు • పాయసం బేది
కాయంబు గలవేళ • కాయజాంతకుని - పాయని సద్భక్తి • పద మెఱుఁగవలయు
తనువు లస్థిరములు • తడసినఁ గాదు - పనుగొన లింగసం•బంధంబు వలయు
నిది సత్య మిది నిత్య • మిది తపోనిష్ఠ - యిది ధ్యాన మిది జ్ఞాన • మిది ముక్తిపంథ
యిది ధర్మ మిదిమర్మ • మిది పుణ్యఫలద - మిదిభక్తి యిదిశక్తి • యిది భుక్తి ముక్తి
యిది పురాతనపాటు • ఇదిగదా పాటు - యిది తత్త్వనిర్ణయం • బియ్యది స్వాయమా-
ఎప్పుడెప్పటి కబ్బు • నీయుపాయంబు - యప్పటప్పటి కబ్బు • నీమహాత్వంబు
అని యని తలపోసి • ఆరాధ్యదేవు - ....
చరణపద్మములకుఁ • జాఁగిలి మ్రొక్కి - వరవస్త్రభూషణా•లొసఁగునంత
ఆనఘాత్ముఁ డగు భైర•వార్యాయు హర్ష - మునుచి దాదిత్య సి•ర్మశిచిత్తప్రా ౯

మున నాత్మ నిండి ◆ యిమ్మగను బ్రహ్మాండ-మునను ఖండంబయ్యె ◆ ముఖ్యతేరము
అలర ననంత సూ◆ర్యప్రకాశమున - వెలుఁగంగ సరిరాక ◆ వెడలె నన్నట్లు

సంధ్యావర్ణనము

పనుగొను సూర్యుండు - పడమట వ్రాలె - మునుకొని సారసం◆బులు ముకుళించె
వికసించె కుముదముల్ ◆ విభవ మొప్పారుచును - సకలవిహంగముల్ ◆ సంచార ముడిగి
కోకముల్ ◆ బుట్టలకును బోసె - ....నెరికంజ◆ములలోనఁ జిక్కె
అలర సంధ్యారాగ ◆ మటుపర్వె తమము - దిశదిశల్ నిండెను ◆ దివిని రేలుపు
వర చకోరకపక్షి◆వర్గంబు విందు - నొయఁ దాఁబర్వె వె◆న్నెల గాయఁబోడఁగ
అట్టివేళల భైర◆వాహ్వాయుఁడప్పుడు - పట్టుగా తనయొక్క ◆ భావశుద్ధమున
సాసల సోమేశు ◆ సత్యప్రకాశు - వాసవార్చితు నీశు ◆ వైభవోల్లాసు
నిలయంబు కరిగి ◆ ఘనిక నిష్ఠ మెఱసి - తలకొని యతని పా◆దంబులు గొల్చి
కావునఁ బాదోద◆కప్రసాదములు - సేవించి మించి సం◆సిద్ధి పెంపొంది
తనమందిరమునకుఁ ◆ దడయక యేతెంచి - తనదేవియును దాను ◆ తాత్పర్యమునను
మనసిజహారుని శ్రీ◆మన్మహాశివు - మనమునఁ దలఁచు ◆ మక్కువ మెఱసి
సరపొందఁ గానక ◆ శయనంబుపైని - నెఱవొంద నిద్దుర ◆ నిల్చెదుతఱిని

భైరవరాజు స్వప్నముఁ గనుట

సాసలపురవాసు ◆ సద్గుణోల్లాసు - భాసురసువిచారు ◆ భక్తసాకారు
అలరారఁగా నట్టు ◆ లవనీశ్వరునకు - కలలోన నప్పుడు ◆ గరిమ దీపింప
కావివస్త్రంబులు ◆ ఘనతగాఁ దాల్చి - వావిరి రుద్రాక్ష◆వసలు ధరించి
మునుకొని సర్వాంగముల ◆ భూతిఁ బూసి - అమరక్తి కోటిసూ◆ర్యప్రకాశమున
తపసులరాజొక్క ◆ తపసివేషమున - అపరిమితే...... ◆ నరుగుదెంచియును
భైరవేశ్వరుని ◆ చొప్పడ నిట్లుపలికె - వీర! భైరవరాజ! ◆ వినయువిధేయ
పట్టైన నీరాజ్య ◆ భారమంతయును - గట్టిగా నిస్సృహ◆గావిడు ప్రచేసె
శిరుదండ ......బు ◆ భీకరంబైన - బిరుదు ధరియించియు ◆ పెంపువహించి
నిశితాయుధంబులు ◆ నెరవొప్పఁబూని - అసహాయవీరభ◆ద్రావతారమున
నీవును నీయొక్క ◆ నిజకులాంగనయుఁ - గావున నిష్కళం◆కత్వంబుతోడ
మల్లాపురంబునకు ◆ మహానీశులీల - సలలితంబుగా... ◆ చనిన యచ్చటను
వసుధేశు నెదుట వి◆వాదమున మెఱసి - అసహాయశూరుని ◆ ఆటు పడనేయ
ధీరవర్తనుఁ డని ◆ ధీయుత నిన్ను - ఆ రాజు మన్నించు ◆ నంత నొకనాడు

మృగములఁ బీడింప ♦ మృగములనోంప – నొగి నరణ్యమున ♦ కుర్వీశుఁ దరిగి
వేటాడ నొకమృగము ♦ వేగ నీచేత – వేటునఁ బడి గట్టి ♦ వెడలును రెండు
లింగంబు లవిప్రా ♦ లింగముల్ గాను – సంగతి ధరియింతు ♦ సరసత మీకు
తె.........ము ని♦ధానమందుఁను – చెప్పెద భైరవ♦క్షితితలాధీశ
వరకీర్తి విశ్వవసం♦వత్సరంబునను – పరువడితో భాద్ర ♦ పద మాసమందు
...కృష్ణపక్షమి ♦ దశమిందువార – ....♦లేకనె వచ్చి
... .♦హర్షంబుతోడ
అనఘాత్మ మిమ్ము లిం♦గాంగుఁగాఁ జేతు – అని యానతిచ్చియు ♦ నరిగినయంత
వారఁ దధ్యాన సమ♦యం బిది యనుచు – ధరణీశు మేల్కొలు♦పఁ దా వచ్చినట్లు

ప్రాతఃకాలవర్ణనము

మక్కువ సల్కుళ్లి ♦ మలయుచుఁ బూల – చొక్కంబుగా వేగు♦చుక్కయుఁ బొడిచె
కుక్కుటంబులు చెలఁగి ♦ కూఁతలుగూసె – చుక్కలు కనుమూసె ♦ సోముండు కళల
మాగురువారె ఝం♦ఝుమ్మనుచు తుమ్మెదలు – మోయంగదొడఁగె ప♦ద్మములువికసించె
కలువలు సొక్కె కో♦కంబు లింపెక్కె – వలసి చల్లనిగాలి ♦ మక్కువ విసరె
పక్షులు చెలరేఁగె ♦ ఫలరుచులు గొనుచు – వృక్షముల కెగురుచు ♦ విహరింపుచుండె
హరుఁడు స్వప్నావస్థ ♦ నవధరి చియును – పరువడిఁ జెప్పిన ♦ పద్ధతి నీవు
మల్లాపురమునకు ♦ మక్కువ మెఱసి – సల్లలితంబుగాఁ జను ♦ భైరవేంద్ర
అని రాజు కెఱిగింప ♦ నరుదెంచునట్లు – అనఘ సూర్యోదయం ♦ బాయె నంతటను
అవనిపతి మేల్కొని ♦ అంగనామణికి – వివరించి కలగన్న ♦ వివరంబు దెలిపె
తన రాజ్యభారంబు ♦ తనమందిగంబు – తన నియోగంబును ♦ ...లఁపును లేక
హరుఁడు చెప్పినయట్లు ♦ అసహాయమైన – బిరుదులు ధరియింపఁ♦ బేర్కొని యపుడు
నిశితాయుధంబులు ♦ నెరవొప్పఁ బూని – అసహాయ వీరభ♦ద్రావతారమును
తానును తనయొక్క ♦ తరుణీలలామ – పూని యానందమునఁ ♦ బొదలుచు నపుడు
పాలుపొంద సాసల ♦ పరమపుడు వెడలి – సలలితమా నదుల్ ♦ శైలముల్ గడచి

భైరవరాజు మల్లాపురమున కేగుట

రక్షించి మల్లి ప♦ట్టణమున కరుగ – ప్రవిమలంబుగ న... ♦ పట్టణం బేలు
ధరణీతలేశుం ♦ దండివిక్రముఁడు – కరి రథ భట తురం♦గంబులతోను
నవరత్న సకలభూ♦షణముల మెఱసి – వాహ్యాళి కరుగఁ బొ♦... చరిత్రుండు
భైరవరాజును ♦ బన్నియుఁ దాను – .... ♦ ...శంబు గాఁ బంబు
బిరుగండపెండేరంబు ♦ పెన్నాని మెఱసి – మెఱుపులకం... ♦ మెఱయుచు నుండి

వసుపుణ్యశ్లోకులు దొడిగి ♦ ప్రఖ్యాతి మెఱసి – అసహాయశూరుం డై ♦ అపదేయసత్ప్రభు
జయసిద్ధి చేకొని ♦ జననాథునొద్ద – భయదోగ్రుండై వీర♦భద్రుం డొక్కరుండు
వావిరిం దనయొక్క ♦ వసుధేశు నెదుట – ఆవీరభైరవా♦హ్వయున కిట్లనియె

వీరభద్రుఁడు భైరవరాజు నెదుర్కొనుట

రాహుటుంచియు వేయ♦ రానట్టిబిరుదు – ఆవహంబునం దాల్చి ♦ యసహాయునట్లు
వచ్చినట్లుగు రాదు ♦ వాసియుం గాదు – ఇచ్చట నిబిరుదుం ♦ లిన్నియుం దివిసి
మురిపెంబు గాం బ్రాణ♦ముల బ్రతుకుమన్న – హర్షించి భైర♦వాహ్వయుం డిట్లు పలికె
వసుధేశ నేఁడు కా♦వమున నీవు – కసరు దొరలంగ నాడ♦గా పరాక్రమమె
బంటైనవాఁడవు ♦ పలుమాట లేల – దంటవై నాతో యు♦ద్ధము చేసి గెలిచి
అసహాయమున నిట్టి ♦ యవనీశు నెదుటం – బొసంగ నీబిరుదులు ♦ పుచ్చుకొమ్మనిన
విని మది నవ్వుదు ♦ వీరత్వమునను – తనకరవాలంబుం ♦ దడయక పూని
వెలుపున నాచెయ్యి ♦ వెళ్లిపేనియును – తిరుగుడు లేదు యె♦త్తైరగవు నీవు
విరుగుము నాతోడి♦ విసరంబు వలదు – తిరుగ వేనియు ♦ దండు దిప్పియు నిన్ను
మననీయ నాదు సా♦మర్థ్యంబుం జూడు – అని విక్రమము మెఱసి ♦ ఆహవోత్సాహ
మున భైరవుని నడిద♦మున జిమ్మతతిని – మొనతప్ప కరవాల♦మున దూరి యప్రదు
ఘనమృగేంద్రంబు మద♦కరి గొన్నయట్లు.........................

భైరవుని భటుండు వీరభద్రుని గెల్చుట

అట్టిసాహసి నడంచి ♦ యసహాయమునను – నెట్టన ధాత్రీశు♦ నెదుట నిల్చినను
యిట్టిసాహసిం జాల ♦ రేభటులైన – పట్టుగా నితనిం జే♦పట్టుట మేలు
ఇందఱిలోపల ♦ నితని మన్నింతు – కంటువ నతనిమూ♦కలలోన ఘనుని
గాం జేతు ననుచుం బ్ర♦ఖ్యాతంబు దనర – రాజేంద్రుం డట్టి భై♦రవవీరభటుని
దగ్గఱ రావించి ♦ దయ చాల నుంచి – తగ్గు లేనట్టి యు♦ద్దండశౌర్యమున
అరుదెంచునట్టి యస♦హాయుండ వీవు – సరి యేరి నీకు భూ♦స్థలి నెన్నిచూడ
అని భైరవాహ్వయు ♦ నతి గారవించి – పసగొని వస్త్ర మా♦భరణంబు లొసగి
గజము నెక్కించి య♦క్కజము దీపింప – ధ్వజమెత్తి నిజపుర♦స్థలిం గొనిపోవుచు
వచ్చి నివాసంబు ♦ వల నొప్ప నొసఁగ – సచ్చరిత్రుండు ని♦శ్చలగుణాఢ్యుండు
తానును దనదేవి ♦ ధవళాంగుభక్తి – పూనికతో డనొ♦ప్పుచు ధాత్రినాస
వంశమున గొల్చుచు ♦ వాహినిం బరంగి – భసితత్రిపుండ్రములు ♦ బాగుగాం దాల్చి
వేమారు దండము♦డ్యారంబుం బెట్టి – వీరభద్రాచార♦విభవంబు మెఱసి
భైరవేశ్వరుఁడు త♦ప్పని వైభవముల – ధీరతతో సుఖ♦స్థితి నుండునంత

ఆరాష్ట్రమంత ♦ మృగావళియొక్క - ఘోరాటమునఁ జాల ♦ నారాటపడుచు
కారణిప్రజ లెల్లఁ ♦ దల్లడించుచును - ఆరాజవరుఁ జేరి ♦ యప్పుడి ట్లనిరి.

ప్రజలు భైరవరాజుతో మృగముల బాధలు చెప్పుట

రాజేంద్ర నీయొక్క ♦ రాష్ట్రమంతయును - ....
మేఁకలకదుపులు ♦ మెదలంగరావు - ధీకొని పశువులు ♦ దిరుగాడరాదు
పసగొను సస్యముల్ ♦ ఫలితంబుగాను - మన నీవు మనుజులే ♦ మటి తిరుగరాదు
శ్రేయవరోధన మాన్పు ♦ మిలతలాధీశ - యీయాప దణఁగింపు ♦ మీ పుణ్యశాలి !
ఆ వెక్కు-భంగుల ♦ వాజనవాథు - కొనియాడునపుడును ♦ కువలయాధిపుఁడు

భైరవరాజు వేట బయలుదేరుట

తనుఁ గొల్చునట్టి యు ♦ ద్దండసాహసులు - ఘనమైన భీకరా ♦ కారులైనట్టి
రాజపుత్రులును పరా ♦ క్రమశాలులును - బాహుబలాఢ్యుల ♦ బలువిడి రిపుల
గాడిచి పోటునఁ దూరి ♦ పోయిరాఁగలుగు - వడిగలయట్టి తీ ♦ వ్రపువీరభటుల
రప్పించి వేఁటాడి ♦ రమ్మనినంత - నుప్పరము లెగయఁగ ♦ నుబ్బియార్చుచును
అడిదము లరగత్తు ♦ లరిగలజోళ్లు - విడిగలకుంతములు ♦ విల్లు నమ్ములును
గండ్రగొడ్డండ్లు చ ♦ క్రములు గాకులును - భిండివాలంబులు ♦ బిరుదుకత్తులును
ముసలములు నీటెలు ♦ మొనయాయుధములు-నిశితాంకుశంబులు ♦ వెరయగాఁబూని
సింహంబులైన ♦ శార్దూలకగాఁ బట్టి - గంహ్వరంబణఁపఁగాఁ ♦ గల చనువారు
గవిజొచ్చి బెబ్బులుల ♦ గబ్బుఁ బూరించి - చేపట్టి యీడ్చి తె ♦ చ్చెద మనువారు
మొగి కారుపోతుల ♦ ముక్కు-లం బణఁచి - యెగిరి కొమ్ములుపట్టి ♦ యీడ్తుమనువారు
తటిమి యాక్రోడముల ♦ దంష్ట్రములఁ బట్టి - వెగవక పెకలించి ♦ వేతు మనువారు
మలవి సింగముల ది ♦ మ్మగబుచ్చునట్టు - మెలఁకువగల పాగ ♦ మేయముల........
గోలుముల బిగఁబట్టు ♦ కొని వెంట శిఖల - తులరించుపట్టుబొం ♦ దులు వర్ద్రాళ్లు
చెలువైనవొం టెట్టు ♦ చెప్పులు దొడిగి - వల...వురిగొలుచు ♦ వాళ్లబల్లెములు
శాపరమపిబూయు ♦ కరణి దేహముల - ......మృగవ్యాధ ♦ యూథంబు కాల
కింకరు లనఁగ భీ ♦ కరముగ చాల-........................
రావించి పరమాను ♦ రాగంబుతోడ - ఆవీరవిక్రముం ♦ డగు భైరవుండు
తానును గూడి యా ♦ దళములతోను - మానుగా గానన ♦ మార్గంబు కేగ
కొరలి మృగంబులు ♦ కినిసిమార్కొలని - యొరిగివూకలమీద ♦ నుప్పరంబెగసి
పైకొని యప్పుడా ♦ పార్థివు భటులు - కాళికాభీకరా ♦ కారులై మెఱసి
కరకరింపుచు కొండ ♦ గవులననోర్లు - తెఱచుచు మార్కొనుచు ♦ తెరలుచు నపుడు

బొబ్బలింపుచు వచ్చు ♦ పులులమొత్తముల - గొబ్బున లంఘించి ♦ గుండెల సందు
గొందిబారగ మొన ♦ కత్తుల గుమ్మి - వాడికొమ్ముల నురు ♦ బడి కరాళించి
పోరులు మీఁదికిఁ ♦ బరువడి వచ్చు - కారుపోతుల నినుప ♦ గదలను నణచి
అంపకోలలు ♦ తూఁగునట్లు మూకలను - పంపుసేయఁగవచ్చు ♦ బహుళవరాహముల
బల్లెములను నీటెల ♦ పందిగాటులను - ద్రెళ్లించి మించి మ ♦ త్తేభయూథంబు
కొండల నడిచె మ ♦ రుక్కువ ననఁ దగిలి - తుండములనేయుచు ♦ తూలికోలలను
చిరుముచు మచ్చరిం ♦ చియనేగుదేర - తెరలక నిశితాయు ♦ ధంబులఁ బూని
జంకెనసేయుచు ♦ జలము రెట్టించి - సుంకళంబులనేసి ♦ సాక్కుణఁగించి
సరవి సివంగుల ♦ సారమేయముల - పురికొల్పి వాటినియే ♦ పునఁ జక్కుచేసి
పూని దుప్పుల మను ♦ బోతుల లేళ్ల - కాననంబునఁ గల ♦ ఘనమృగంబులను
శరముల గొరకలఁ ♦ జంద్రాయుధముల - విరివిరి పొడవఁగ ♦ వీరభైరవుఁడు
పరివారముల నెడసి ♦ పరువడి మెఱసి - అగయ నిశ్చలభావ ♦ మనెడిచాపమున
జ్ఞానంబుగాను చల ♦ నము లేనిమనసు - బాణంబుగాఁగూర్చి ♦ భక్తివైరాగ్య
మనుదృష్టిఁ బురికొల్పి ♦ మక్కువనిల్పి - ఘనలింగమూర్తి......రిగా ♦ గనుపొడసి
వేఁటాడ నప్పుడా ♦ వీరభైరవుని - పాటు శివధ్యాన ♦ భావభూరుహము
ఫలితమై తద్దిశఁ ♦ బఱతెంచునట్లు - అలరార శివుని మా ♦ యానినాదమున
సారంగ మొక్కటి ♦ చనుదెంచి వీర - భైరవుదప్పి లో ♦ పల మెరసిపో...
అప్పుడు భైరవుఁ ♦ డనురక్తి మెఱసి - తప్పక యా శివా ♦ ధవుఁడు స్వప్నమున
చెప్పినమృగ మిది ♦ శివశివాయనుచు ♦ నుప్పొరి సంతోష ♦ మున దుల్లదూఁగి
యుఁవొందగా దృష్టి ♦ యేకంబుఁ జేసి - కూరిమివిల్లు చే ♦ కొద్దిగాఁ దివిసి
ధీరమృగంబును ♦ డీకొని యనియె.................................

....

కంటిఁ బూజలుగొన్న ♦ కారుణ్యమూర్తి - గంటినిరెండు లిం ♦ గముల దానయ్య
జ్యోతిర్మయంబుగా ♦ శోభితంబైన - ధాతుగా వెలుఁగు స ♦ త్యస్వరూపమున
తేజంబుతో నుండు ♦ దివ్యలింగముల - భ్రాజితకీర్తి భై ♦ రవపుణ్యమూర్తి

వేటయందు లింగములు కన్పడుట

అట్టిశ్రీభైరవుఁ ♦ డఘవినాశనుఁడు - నెట్టన శివభక్తి ♦ నిపుణోత్తముఁడు
కల నిక్కమాయె శ్రీ ♦ వర దివ్యమూర్తి - ఫలియించె నానోము ♦ ఫలము నేఁడనుచు
అప్రియత్వము లేని ♦ యానందమునను - అప్రతిమాకార ♦ మగులింగములను
ఘనముగా తనువెల్ల ♦ కన్నులగాను - కనుఁగొని గనుఁగొని ♦ కాంతుచెన్నొంది

కాయంబు జిహ్వాళ♦గాఁ బ్రమోదమున – ధీయుక్తి మెఱసి ప్రా♦ర్థించి ప్రార్థించి
అంగమల్లను కరము ♦ లగుచు నుప్పొంగి – లింగములకు అంజ♦లియుఁ జేర్చినంత
ఆదివ్యలింగంబు ♦ లభనిహా స్తములు – పాదుగా నిల్వనా ♦ భైరవేశ్వరుఁడు
ఇదిగదా సత్యంబు ♦ యిదిగదా వ్రతము – యిదిగదా నా పుణ్య ♦ మీడేరె ననుచు
లింగంబులను గొల్చి ♦ లింగేంద్రియుండై – సంగతి తన నిజా♦శ్రమము కేతెంచి
తనదేవిఁ గనుఁగొని ♦ తాత్పర్యలీల – ఘనలింగమూర్తుల ♦ కథముల కొసఁగ
అసమానగాంభీర్య ♦ మలరి మోదమున – అసమలోచనుని ని♦త్యానందమయుని
కృప గలుగుటను ♦ నిది గుఱిగదా మనకు – విపులపుగాంతిజ♦నిపుణులభక్తి
ఫలితమగుటను యిది ♦ ప్రతిభగా మనకు – అలర నీలింగముల ♦ నర్థిగా వునను
ధరియించుమదేశి వో♦త్తముఁడు నన్యుండు – పరమాత్మ నాపరమ ♦ భట్టభద్రుండు
ప్రతిమ లుబ్బగనట్టి ♦ ప్రమథేశ్వరుండు – భాతి నాసలపుర ♦ ప్రాంతమునుండి
తా వెచ్చు దివసంబు ♦ తడయక వచ్చె – భావజహరుఁడు నా♦పరమేశ్వరుండు
వరకీర్తివిభవ సం♦వత్సరమునను – పరికింపఁగా భాద్ర♦పదమాసమందు
ధరఁ గృష్ణపక్షమి ♦ దశమిందువార – మిరవొందఁ జనుదెంచె ♦ నీశోడఁ దపము
శివశివా హరహరా ♦ శివదేవ యనుచు – భవహర సర్వజ్ఞ ♦ పరమాత్మ యనుచు
సతిపతు లిద్దఱు ♦ సమరసానోన్య – హిత మాచరింపుచు ♦ యిష్టలాపముల
పరమేశుఁ దలఁపుచుఁ ♦ బ్రస్తుతింపుచును – స్థిరమనోల్లాస సం♦సిద్ధిఁ బెంపొంది
పరిపూర్ణులైయున్న ♦ భావశుద్ధి పని – వరకీర్తి మితిసేయు ♦ వాసరంబునను
భైరవేంద్రుని భక్తి♦పరుని గాఁ జేయ – ....
ఆరూఢి శివదేవుఁ ♦ డఖిలైకగురుఁడు – శరణాంతరంగుండు ♦ శమనసంహరుఁడు
పల్లమ్రకూడల ♦ పగిదిఁ బెంపొంది – మల్లెజట్టున జటా♦మకుటంబుతోను

ఈశ్వరుఁడు భైరవరాజునకుఁ బ్రత్యక్షమగుట

సలలిమై పశిరిపు ♦ చర్మంబుచేల – కళమిచ్చి జిలుగుచెం♦గావిగాను యొప్ప
తలఁప మన్మథభస్మ♦ధవళలేపనము – సలి త్రిపుండ్రధార♦ణంబును గాఁగ
పనుగొన బ్రహ్మక♦పాలమాలికలు – తవమేన దివ్యరు♦ద్రాక్షలు గాఁగ
కర మర్థిఁ బన్నగ♦కంకణంబులును – మురిపమైన పశిణి ♦ మువ్వలు గాఁగ
బాలచంద్రుండు నా♦పరమేశ్వరునకు – మౌళిఁ దాల్చిన కుసు♦మంబులు గాఁగ
ధరియించి దేశికో♦త్తముఁడు దా నపుడు – పురణింప సాసల♦పురనివాసుండు
సోమార్ధశేఖరుఁడు ♦ సోమేశ్వరుండు – కామితఫలదుండు ♦ గౌరివల్లభుఁడు
చనుదెంచి భైరవే♦శ్వరు మందిరమునఁ – గనిపించినంత దిగ్గన లేచి యాపుడు

తనపుణ్యసతియును దాను ♦ నుప్పొంగి - అనురాగహృదయులై ♦ హర్షాశ్రు లొదవ
కరములు మోడ్చి శ్రీ♦కరముగా నపుడు - అరుదొందఁ గొనియాడ ♦ నాపరాత్పరుఁడు

ఈశ్వరుఁడు భైరవరాజునకు దీక్ష నొసంగుట

ఆదంపతులను శా♦స్త్రార్థసమ్మతిని - పొందుగా లింగసం♦బంధులఁ జేసి
త్రివిధదీక్షల నొసఁగి ♦ దీయుతోక్తులను - ప్రవిమలమతి బోధ♦పఱుపంగఁ గోడఁ
పరసతి పరధన ♦ పరమర్మకర్మ - పరనింద లను లేక ♦ భైరవరాజ !
గురుభక్తి చేకూఱు ♦ గురుమంత్ర మెపుడు - పరువుగా నాత్మలోపలఁ ♦ బాగు గొల్వ
సారవీర వ్ర♦తాచార ధర్మంబు - కూరిమి దప్పక ♦ గుఱి నెన్నఁదగిన
భక్తులఁ గొలువుము ♦ భక్తులఁ నెపుడు - భక్తి నేమఱకను ♦ బ్రస్తుతులు సేయు
నావారె భక్తులుఁ ♦ నే వారివాఁడ - కావున మనుచు ని♦క్కంబు బగుభక్తి
భావశుద్ధిని దీనిఁ ♦ బాయకుమయ్య..............................
మారాగిభక్తుల ♦ మన్నన నీకు - మీఱినపదవి సు♦మీ భైరవేంద్ర
పొందుగా శరణుల ♦ ప్రతిబలమైన - మేదిని నెలిపించు♦మీ భైరవేంద్ర
ఉత్తమభక్తుల ♦ నోడించు బలుల - మృత్యువుగతిఁ ద్రుంపు♦మీ భైరవేంద్ర
ఘనను నీబిరుదు ప్ర♦తాపంబు మెఱసి - పరువడి సాసల♦పట్టణంబునకు
కగపర్ధి నేగ శ్రీ♦కరముగా నచట - శరణులు నడుచు ని♦జశ్రీల నరసి
కాయికార్థంబు ని♦క్కంబుగా మెఱసి - ఆఘతంబుగ వి క్ర♦యంబార్చి జంగ
మార్చనసేయు ని♦త్యానందలీలఁ - జర్చింప జంగమా♦ర్చన లేక సేయు
పూజలు భవభవం♦బులకు హేతువులు - రాజిల్ల జంగమా♦ర్చనలను జేసి
ప్రమథత్వ మందిరి ♦ ప్రమథులందఱును - ప్రమథైకమూర్తి ని♦త్యాపరత్వమును
ఇంతయు మఱవకు♦మీ భైరవేంద్ర - కంతుసంహారుకృప ♦ గలుగు నిశ్చయము
అనుచు ప్రార్థించి నె♦య్యం బలరించి - వినయోక్తులను గారి♦వించి దీవించి
అపు డదృశ్యం బయ్యె ♦ నా భైరవాంకుఁ - డపరిమితేచ్ఛపగ♦మానందమునను
తనదేవియును దాను ♦ తాత్వర్యలీల - మనసిజహరుని ♦ శ్రీమన్మహాదేవు
పరవశంబున నొంది ♦ భక్తి పెంపొంది - గురుపరతత్వ...♦గురునానునాగ
పూనిక సకల..:♦ పురవరంబునకు - మానితకీర్తి స♦మ్మతి దొలుకాడ
బిరుదుపందెముఁ బెట్టి ♦ భీకరంబైన - కరవాలుఁ బట్టి య♦ఖండితమహిమ
లొనును దనదేవి ♦ తడయక నపుడు - పూనిసాసల పురం♦బునకు నేగుచును
నదులు శైలంబులు ♦ నదములు గడచి - పదిలుఁడై చనఁగ నా♦భైరవేశ్వరుని
కడ కేగి యప్పుడు ♦ గౌరవం బలర - తోడరి దేవేంద్రుని♦తో నిట్లు పలికె

భైరవుం డనఁగ శివ♦భక్తుం డొకండు – వీరత్వమునఁ జాల ♦ విభవంబు మెఱసి
తన కెదు రెవరని తా ♦ గర్వమునను – గొనకొని కానఁడు ♦ గుండియపిఱికి
కండయు లేక యఖండితమహిమ – నిండినసద్భక్తి ♦ నిష్ఠతోడుతను
చనుచున్న వాఁడు సా♦సలపురమునకును – పనుగొన నతని స♦ద్భక్తిపంతంబు
గనిపించుఁగాక యా♦ఖండల నీవు – ఘనప్రళయకాలమే♦ఘంబులఁ బన్ని
పనుగొన వర్షంబు ♦ బ్రహ్మాంబుముట్ట – గురియింప నాతఁడు ♦ కొఱుకుడుపడక
ధరజార నతని యు♦ద్దండత చెల్లు – పురుహూత యనిన నే♦ప్పుడు సురేంద్రుండు

భైరవునిభక్తిని పరీక్షించుటకై ఇంద్రుఁడు ఘోరముగా వర్షించుట

కరకరి కాలమే♦ఘంబులో యనఁగ – తఱుచుగాఁ బడుచు భూ♦స్థలి నఖండముగ
వర్షంబు భోరున ♦ వడిచేసె నపుడు – ....
పాములు ద్రేలాడఁ♦బడినచందమున – ఆమిన్ను రంధ్రంబు♦లై కారుకొనుట
తొడ బడ మెఱయు వి♦ద్యుల్లతంబులును – పిడుగులధర్జన ♦ భీకరంబుగను
భోరునఁ గురియంగ ♦ ......తరముగను – వారక యేఱులై ♦ వఱదలై పార
ఘోరాటమున మహా♦ఘోరవర్షమున – భైరవాంకుఁడు దన♦పత్నియును దాను
అసహాయఖడ్గంబు ♦ హస్తమునఁ బూని – బసవేంద్రగమనునిఁ ♦ బ్రస్తుతింపుచును
నిత్యోత్సవంబు పూ♦నిక నాత్మయందు – సత్యస్వరూపుని ♦ సమ్మతి నిలిపి
యిది విపిన మిదివర్ష ♦ మివి పిడుగు లనక – యిడిపంపు యిదిగుంపు ♦ యిదిలొంపు యనక
మది చులుకాడ స♦మ్మదమున నొంది – ముదితయుఁ దాను బ్రియ♦మునఁ జనుదేర
...............................వర్షంబు పువ్వుల♦వర్షంబు గాఁగ
ఘనతపువ్వుల కందు♦కంబులు గాఁగ – నీవినోదంబున ♦ నిలభైరవేంద్రు
నావర్షమునకు భ♦యంపడకయున్న – దేవేంద్రుఁ డప్పుడు ♦ దైన్యతఁ బొంది
వావిరి పలిసేయు ♦ వచ్చెను......... – అపరాధ మిదిగదా ♦ హరహరా యనుచు
తపసిమాటలు విన♦దగదుగా యనుచు – వేవేగమునఁ దాను ♦ విశ్వమునకు వచ్చి
తవిలి యారాజుకు ♦ తాత్పర్యమునను – తనయపరాధ మా ♦ ......వినిపించి
తనరార నిర్మల ♦ ....నమొంది – దివిజేశుఁ డరిగె నా ♦ దేవేంద్రపురికిఁ
అవనీశుఁ డంతట ♦ నావిపినంబు – గడచి ముందట నేగ ♦ గాకింతదొట
పుడమీశుఁ డొకఁడు ♦ తనభూములు వెడలి – పరరాష్ట్రములుదోఁచ ♦ పరువడి రాఁగ
సుర......డు ప్రజలు ♦ బ్రసుక్కుచు నపుడు – అట్టిభూపతి♦......తనవరోధమున
బెట్టుపడి పారంగ ♦ భీతిచే నంత – నారతి ♦ లేలాడి నడినల రేగి
పరమగు విపినంబు ♦ దవిలి యేతేర – పరువిడి నేతెంచు ♦ ప్రజలకు త్త...

కరమొప్ప నొకరోజు ♦ ఘనతరంబుగను – తరము గాకియు రెండు ♦ బెదలు పెంచి
పచ్చగండలతో స♦భంబును ముట్ట – వచ్చెడి రోజువా ♦ రంతటఁ జూచి
......భయపడి ♦ త త్తఱపడుచు – చకితమనస్కులై ♦ ...ముగ చెదరి
నవని ముంచుకవచ్చు ♦ నది నటు గాంచి – భువిఁ దత్తరింపుమఁ ♦ బోఁ గ్రోలీక♦
మొఱలు పెట్టుచును మా ♦ మొఱయాలకించి – అరసి రక్షించువా ♦ రెవ్వరు మాకు
కరుణఁ బ్రోవను కర్త ♦ గలఁడొకో యింకను – ....
అని ప్రలాపించుచు ♦ నాగ్భటించుమను – చనుదెంచువారల ♦ జననాయకుండు
గనుఁగొని వీరలఁ ♦ గావకుండేను – మనశౌర్య మెంతని ♦ మహాజేశ్వరుండు
ముదితయుఁ దానును ♦ ముదము దలిర్ప – యిది మహాంబుధికిని ♦ నీడునవచ్చు
తగుఁ దగు నని మహా♦శైర్యంబు మెఱసి – ....
వావివారెలు... ♦ వాక్యంబు లేల – తెరలి రక్షింతు నీ ♦ దీనుల నెల్ల
అని ప్రతిజ్ఞలు సేయ ♦ నాభైరవుండు – తనకరవాల మ♦ త్తతి.........
తమముఖంబులు బలు♦తీవ్రమున మెఱసి – .... ♦ నారున ట్టేలు
తలకొని వచ్చి యు♦ద్దండత మెఱసి – గలయఁగా సప్తసా♦గరము లింకించు
కరణి బడబాగ్ని క♦ల్కము దాల్చినట్టి – శరణుల శ్రీపాద♦జలములు గొనుచు
బిరుద్రుప్రతాపమునఁ ♦ బేరైనయట్టి – దీనులఁ బాలింప ♦ దీనరక్షకుండు
ఈనరుఁ డప్పుడు ♦ నిలాతలాధిపుని – తఱుముమచేత త♦ త్తఱపాటు నొంది
పరితాప మొందుచు ♦ భయమునఁ జాల – ......యొక్క ♦ సామర్థ్యమునను
చిరుగులై యీరీతి ♦ చెల్లుచున్నారు – తెరువిచ్చి నిలుపు మీ ♦ తెఱఁగుమానియును
పరమభక్తులయాన ♦ ప్రవహించినాను – ....

భైరవరాజు ప్రభావము

అని భైరవాంకుఁడు ♦ అతిరౌద్రమునను – ఘనమైన భైరవా♦కారమున నిలువ
అప్పుడు... ♦ శి...గ్లను వెఱచి – అప్పరమభక్తుని ♦ గూనతిఁ జేసి
పారకమానియె ♦ పారినొకవంక – మెఱుపువలె నిలిచెను ♦ మేదినీస్థలిని
అప్పుడునప్పుడు ♦ నాజనావళిని – అప్పరమభక్తుని ♦ యానతిఁ జేసి
మించిపారెడియేఱు ♦ మెఱసి యొకవంక – కొంచక నిలిచె నె♦క్కువ నెక్కువనుచు
నితడు దేవుఁడు గాఁగ ♦ నితఁడె......– బ్రతికించె మనల నీ♦ భవ్యాత్ముఁ డనుచు
పదివేలభంగులఁ ♦ బ్రస్తుతింపుచును – సదయాత్ముఁ గొలిచి య♦చ్చట నేఱు గడచి
అటు చన భైరవుం ♦ డావలి కరిగి – పటువుగా నెప్పటి♦వలెఁ బారు మనిన
నుత్తుంగభంగభీ♦మోగ్రనాదమున – బిత్తరి తుంపిళ్ల ♦ బెరయుచుఁ జాల

కిరమర్థి మునుపటి•క్రమమున నెఱిసి - వఱలి పారుదమనుండె • మఱియద్భుతముగ
నీవార్త వినియు సంయ్యలతలాధిపుఁడు - రామెఱచి లేనదురా•ష్ట్రంబున కరిగె
అట్టియమాభైరవుఁడు • అతులవిక్రముఁడు - పట్టిసద్భక్తి•పరుఁడు కారణుఁడు
ఆరీతి రాష్ట్రంబు • లన్నియుఁ గడచి - సారస్యముఁ దన • సాసలపురము
కరుదేర సద్భక్తు•లకు నెదుర్కొనియు - సరుదొంద నర్ఘ్యపా•ద్యాదుల నొసఁగి
ననసోక్తి నిజనివా•సమునకు నర్థి - వెరవునఁ దోడ్తెచ్చి • కెలయఁగా నపుడు
స్నానానులను జేయ • నతియును బతియుఁ - బ్రస్తుతింపుచుఁ బరమ•భక్తుల కనిరెయ
మీకటాక్షంబున • మేదినియందు - శ్రీకంఠుభక్తి సం•సిద్ధిఁ బొందితిని
అతనియానతి నిచట • కరుదెంచి భక్తి - ప్రతిభయుఁ జేకూఱ • భవములఁ దూల
శరణులమందిర•స్థలముల కరిగి - అరుదొంద నూఁడికా•యిక మర్థిఁ జేసి
కాయికదగ్మమున • కలుగు...... - పాయక జంగమా•ర్చణము సేయుచును
నరపొంద వీరదా•స్యంబు నడుపుచును - పరువడి నిందుల • ప్రఖ్యాతి నాకు
అని భైరవాంకుఁడు • హర్షంబుతోడ - వినుతింపుఁ డిప్పుడు • విజ్ఞానమూర్తి
పండితారాధ్యుఁడు • బహుశాస్త్రమతుఁడు - ఖండేందుమకాళిపద•కమలసేవితుఁడు
చిక్క...ర్యుడు సం•చ్చితగుణాఢ్యుండు - మక్కువ సద్భక్తి • మాన్యులలోను
ప్రాభవుండనుచు సం•ద్భక్తి నెంపునను - ఆభైరవాంకున • కప్పుడిట్లనియె
వినుము భైరవరాజ • విబుధసమాజ - యినకోటిసమతేజ • హితకల్పభూజ
జననుతంబగు సత్య•శరణులు తొల్లి - అనురక్తి నిత్యకా•యకలబ్ధ మెలమి
అవిరళంబుగ జంగ•మార్చన చేసి - శివుని మెప్పించిరి - సితకీర్తి మెఱసి
నిత్యకాయకము పూ•నిక తప్పరాదు - సత్యం బదెట్లన్న • సదయాత్మ వినుము

కైకూలి కేతయ్యకథ

అనఘవర్తనుఁడు ధ•రాన్కవతారుఁడు - తనర కైకూలికే•తయ్య యనఁగ
గరిమ భక్తులయిండ్ల • కైకూలి చేసి - యిరవొందఁగా వారి • లిచ్చులబ్ధమున
పరువడి జంగమా•ర్చనము సేయుచును - నిరతంబ యట్లు • పూనికఁ దప్పనట్టి
పరమపావనుఁడును • హరగురుభక్తి - పరపరాయణ... • ....
సతతంబు నీరీతి • సతిపతు లొక్క - మతిఁ బూని కలరి నియ•మము సల్పి రంత
కైలాసమునఁ బ్రమథ•గణనాథుఁ గొలువ - శైలేంద్రజాతను • జనుదేర నంత
బ్రహ్మాదు లిరువంకఁ • బ్రస్తుతుల్ సేయ - గహ్వారంబన బ్రమథ•గణముల డాసి
సారూప్యధారులై • చనవున మెఱసి - మారసంహారుని • మక్కువఁ గొల్చి
సర్వమంగళ యపుడు • సమ్మోద మలర - సర్వేశు మ్రోల భా•స్వరతఁ గూర్చుండి

శివునిభక్తులమీఁద ◆ చిత్తంబు నిలిపి – అవిరళమతి నుండు ◆ నాశ్యతతోడ
వావిరి తలపోసి ◆ వా......నపుడు – భావించి యాత్మలో◆పల నిట్లు పలి
వలనొప్ప శీతోష్ణ◆వర్ష కాలముల – నిల తరుల గిరులన ◆ నేఱులయందు
ఫలముల పర్ణముల ◆ పవనాహారముల – యుగయుగంబుల తపము ◆ లున్నట్టివాని
మిగుల భావింపఁడు ◆ మెచ్చు గైకొనఁడు – వాఁక సద్భక్త◆వరుల నిరీతి
కూరిమిఁ దగిలి చే◆కొనియున్నవాఁడు – అరలేక నాల్గుదివ◆సంబులభక్తి
అరుదొంద నిల్చిన ◆ యంతమాత్రమున – నియ్య నోడఁడు వారి ◆ కిభచర్మధరుఁడు
యెఱిఁగినచో తెలుఁగు ◆ యెఱుఁగనిచింత – యెఱుఁగ దేమనవచ్చు ◆ నిందుశేఖరుని
అని యాత్మఁ దలఁప శ◆ర్వాణివల్లభుఁడు – అనఘుఁ డనామయుం ◆ డఖిలైకమూర్తి
స్థూలసూక్ష్మములను ◆ స్తుతికెక్కి... – మూలమైనను నాది◆మూర్తి శంకరుఁడు ◆
సర్వజ్ఞుఁ డభవుండు ◆ శమనసంహరుఁడు – శర్వాణి... ని◆శ్చయముగా నెతి
ధీయుక్తి మెఱసి యా◆దేవదేవుండు – ఆయంబికాదేవి ◆ కనియె నిట్లనుచు ◆

గౌరీశంకరుల సంవాదము

సర్వమంగళ హిమ◆శైలతనూజ – యుర్విస్థలంబున ◆ నొక్కభక్తుండు
అతనివ్రతం బెట్టి ◆ దని యంటివేని – ప్రతిభమీఱఁగ శివ◆భక్తులయిండ్ల
కూలినాలియు జేసి◆కొని వార లియ్యఁ – దలఁచినయర్థంబు ◆ తప్పక దేవు
ఆదివసమున జంగ◆మారాధనంబు – పాదుగాఁజేయు నే◆పటికనియుంచు
సారసచ్చరితుండు ◆ సచ్చరిత్రుండు – ....
కావున నతని ప్ర◆ఖ్యాతసద్భక్తి – భావంబు నాకు వి◆భవ మిందువదన
అని యానతిచ్చుటకు ◆ నద్రితనూజ – మనసున నొకవింత◆మార్గంబు దోఁచి
హరునితో నిట్లు ◆ యానతిఁ దొడఁగె – గురుమూర్తి◆నీ చిత్త మెదురాడరాదు
గారాదు వారల ◆ ఘనముగాఁ జేసి – ఆరూఢమతిఁ గొని◆యాడుట గాక
మాయలు పన్ని యే◆మతిచినతండు – చేయు కాయికము వే◆ంటల లేకుంచ
చేసిన నేరీతి ◆ చేయునో జంగ – మేశుల కనినఁ బర◆మేశుఁ డిట్లనెను
నీవు ఆడినమాట ◆ నేఁడియ్యరాదు – కావున నావెంటఁ ◆ గైకొనిరమ్ము
అతనిభక్తియు నరసి ◆ యామహామహుని – ప్రతిభ నీకొప్పింతు ◆ పద్మాయతాక్షి

పార్వతీపరమేశ్వరులు కేతయ్యను పరీక్షింప వచ్చుట

అని శాంభవియును దాను ◆ నతఁడున్నపురికి – చనుదెంచి యట్టియా◆సర్వజ్ఞమూర్తి
జంగమలింగవే◆షంబొప్ప దాల్చి – సంగతి కేతయ్య ◆ శరణుండు నున్న
భవనంబునకును ప్ర◆భాతకాలమున – అవిరళంబుగ చని ◆ యటు నిల్చినంత

సంగతి కేతయ్య ♦ శంభుమూర్తికిని - అంగుగా సాష్టాంగ ♦ మంది విభూతి
యుదకంబులిచ్చి కాంవున ప్రియోక్తముగ - సదయుడు కైకూలి శరణుఁ ♦ డిట్లనియె
ఓదేవ కైకూలి ♦ కొంగనేది నేను - అదిటు మాకాయి ♦ కార్థంబు దెత్తు
అని సతిపతులు ప్రియంబొనరించి - వినయంబు చేసిన ♦ విశ్వేశ్వరుండు
.... - పరువడి మన్నించి ♦ పలికె నిట్లనుచు
అరుదొంద నవసరం ♦ బగువేళఁ దనుప - తిరుగాడి వచ్చెద ♦ ధీయుత వినుము
అని భూతి గైకొని ♦ యచ్చటినుండి - చనిరె జంగమమైన ♦ శర్వుఁ డీశ్వరుఁడు
తనదేవి కతని యుత్తమ భక్తిమహిమ - ఘనము నేర్పాటుగా ♦ గనిపించునట్లు
ఆదేవియును దాను ♦ నాపట్టణమున - పాదుగాఁ బమమాఘుఁ ♦ బన్నినయపుడు
కూలినాలియును జే ♦ కూలికయుండ - నాటింపనేయ నచ్చట ♦ భక్తిపరుఁడు
ఘనమాగిగను వెడలి ♦ తనదేవి తాను - అనురక్తి కాయికము ♦ కరిగినయంత
కైకూలి పుట్టక ♦ కఠినమై తోఁచి - వైకొని మరియొక్క ♦ పల్లెకుఁ జనియు
కూలిపుట్టక చాల ♦ కొదుకుడుపడుచు - జాలిఁ బొందుచు నాత్మ ♦ చాలగుచుచును
ఇసి తుదగామున్న ♦ యన్నతుకూల్లు - కొదవపడకయుండు ♦ కుప్ప తెప్పలును
ఇది యేమిచోద్యమో ♦ యీశ్వరా యనుచు - ముదితయుదానుని ♦ మ్ముల దలఁచుచును,
మందిరంబునకు సమ్మతి నేగుదెంచి - కందర్పహరుని లోకత్రయగురుని
మాయయో యిది ♦ నిజమాయ తోఁతలప - హాయని మనసులో ♦ నలమటపడుచు
ధరలోన కాయికార్థంబున మనము - చరలింగమునకు నర్చన సేయవలయు
స్వయమైన జంగమార్చన తప్పెనేని - క్రియదప్పు టదియు ♦ ముక్తిని దప్పుటదియు
క్రియ జంగమార్చన ♦ క్రియలకు మొదలు - క్రియ కాయికంబు ♦ నా క్రియ దప్పరాదు
కాయికంబును దొరకదాయె హా యనుచు - నేయుపాయం బిందు ♦ కీశ్వరా యనుచు
తలపోసి తలపోసి ♦ తనదేవితోను - అలవార కేతయ్య ♦ అప్పు డిట్లనియె

కేతయ్య తనతలను ఖండించి కుదువయుంచి జంగమార్చన చేయుమనుట

కరమర్థి మూర్ధంబు ♦ ఖండించి నీదు - కరముల కిత్తు సద్గుణముల యిండ్ల
భయహారంబున కుదువఁ ♦ బెట్టించి నేటి - ....
క్రియనిల్పి రేపటి కైకూలి తెచ్చి - ప్రియమున శిరము స్థాపితము చేసెదము
ఇదిసత్య మిదినిత్య ♦ మిది క్రియకు సాటి - ఇది భక్తి యిదిముక్తి ♦ యిది తపోనిష్ఠ
అని కులాంగనకు ని ♦ ట్లానతి యిచ్చి - అనఘుండు నిత్య సత్యస్వరూపుండు
కరవాల మునువడిఁగా ద్రెంపి తనదు - శిరము ఖండింపఁగా ♦ ......రుహనేత్రి
తనువెల్ల శిరమునై ♦ ధరఁజాఁగి మ్రొక్కె - మనసిజాంతకు భక్తి ♦ మహిమ నిలిపితివి

నా ప్రాణనాయక ♦ నాయిష్టమూర్తి - నా ప్రియవల్లభ ♦ నామనోనాథ
తల తాకటయము సెట్టు ♦ ధర జంగములకు సప్పనేయము ♦ ముఖ్యత నీకు
తగుతగు నీకు నా ♦ తరలాయతాక్షి - నీకంబు ముట్టుచుఁ ♦ గణములమహిమ
తలపోయుచును విభునితల తనహస్తతలమున నిల్పి చిత్తంబందు నిల్పి
గరిమ నీశిరము తాకటుఁ బెట్టినట్టి - శరణుఁ డెవ్వఁడో యని ♦ జలజాయతాక్షి
ఆశిరంబును శుద్ధమగు వస్త్రమునను - సారస్యమునఁ గ్రిందిడి ♦ దయ్యాన నతఁడు

కేతయభార్య శిరము నమ్ముట

పరమసద్భక్తుల ♦ భవనాంతరముల - కరిగి యాశిరము భవ్యంబుగాఁ జూపి
పరమపుణ్యంబు సద్భక్తిచర్యుఁడు - దురితదూరుండు ప్రశస్తచరిత్రుండు
ఖండితకాయుఁడు ♦ అఖండితవ్రతుఁడు - ఖండేందుమౌళి పదకమలసేవితుఁడు
ఈప్రొద్దు కాయకం ♦ బిటు పుట్టకున్న - ప్రాపుగా జంగమార్చనము సేయుటకుఁ
వెర వేది యని పంపె ♦ వేగ నీశిరము - కర మర్థితోడ తాకటు వెట్టి మీరు
నేటికాయకము పూనిక నిత్తురేని - పాటిల్లు జంగమార్చనసుఖం బపుడు
క్రమమొప్ప నీపు నెక్కుడైన కాయకము చేసి మీయప్ప ♦ గ్రక్కునఁ దిద్దు
శిరము గైకొనిపోరు ♦ శివభక్తులార - శిరము సాక్షాత్పరశివుని సన్మూర్తి
శివకరం బగు పరంజ్యోతిస్స్వరూపు - అభినవంబుగ వీని నాశ్రయింబునను
ఒక దినమేమున్న ♦ నొసగిన మీకు - నెక్కువఫలము నానేకపుణ్యములు
అని యానతిచ్చిన ♦ నతివమూర్ఖమును - గని కొందఱయ్యగారు ♦ జని మోము వంచి

లోకులు ఆక్షేపించుట

యిది యేమివిపరీత ♦ మేమనవచ్చు - ముదితయుఁ దనమొక్క ♦ మొగనితలంబు
కొంచక ఖండించుకొని వీథియందు - నించుకైన భయంబు ♦ నెఱుఁగక యిట్లు
తల తాకటున బెట్టు ♦ తడయక జంగములకుఁ జెట్టె నావారు ♦ నలరె లోకములు
బెదరైమె తానును ♦ బెట్టక జంగమౌ దేవాకు లేవో ♦ మహి భక్తులెల్ల
తలఁ బట్టి లనకు విత్తం బిచ్చువాఁడ - కలదయ్యో! మాకు నిక్కంబుగా ననుము
మనమోఅూ............ ♦ నాడువారు - ప్రాణంబు ప్రాణమై ♦ సత్పిస్క్రమాలు
ప్రాణము గాక సద్భక్తుల కిలను - ....
అటుగాన క్రియదప్ప ♦ కాను మాహేశ్వరుఁడు - ఇటువలె తలను తాకటుపంచి ప్రొద్దు
తన జంగమార్చనఁ ♦ దప్పకున్నాఁడు - ఒనఁగూడి సతిపతు ♦ లొక్కభావమున
నిప్పుడే శివపురి ♦ కేఁగఁగలరు - తప్పను ఇదియు ♦ సత్యంబును వారు
తానకంబుగ నిట్టు ♦ తాఁ దాకటుంచి - గాని యీప్రొద్దుటి కైకూలిఁ బట్టు

ఈపాపము సోకని ♦ యీ పతివ్రతయు - నీపుణ్యసంజాత ♦ యీ యుభయాన
నిష్ఠకు పెట్టిన ♦ భక్తులమాట - పట్టుచేసిన పనలు ♦ పట్టు గావునను
ఎంచి నదిఁ దలపోసి ♦ అతిభక్తి డాసి - చనుదెంచి పతియొక్క ♦ శరణుంచి గాంచి
హస్తరాలు తా ♦ నడిగిన యంత - ప్రాభవంబుగ చేతి♦పటుముచు బట్టి
నిడిపళ్లెంబులో♦పల హారతు లను - అసలార నొసఁగి భ♦వ్యంబగు శిరము
నేఁ బాపఁగొని యింతి ♦ చేకూలి యిచ్చి - ....
తెచ్చుక నిజగృహాం♦తరమున నునిచి - జడియక శివభక్తి ♦ శరణు సేయుచును
భక్తుని సతియుఁ దాఁ ♦ బరమహర్షమున - భక్తి భయంబున ♦ భవనంబు కేగి

కేతయభార్య శిరమును గుదువనుంచి జంగమార్చనముఁ జరుపుట

వెచ్చ సద్యంబులు ♦ వేవేగఁ దెచ్చి - అచ్చోగఁ దగిన ప♦దార్థంబు లెలమిఁ
జేయుచుండఁగా ♦ శివదేవుఁ డపుడు - ఆ యంబికాదేవి ♦ కనురక్తి మెఱసి
కైకూలి కేతయ్య♦గారి మహాత్త్వ - మైకొనియును జెప్పఁ♦గాఁ దొడఁగె నిట్లు
వింటివా దేవి నీ ♦ వీరలమహిమ - కంటివా వీని య♦గమ్యవర్తనము
అరుదొందఁజేయు కా♦యికము నెచ్చటను - దొరకకుండఁగఁ జేయుఁ♦తుదిగానియపుడు
శిరము ఖండించి........గుదువపెట్టి - పరవొంద జంగమా♦ర్చనఁ జేయఁదొడఁగె
పరమభక్తులయొక్క ♦ ప్రఖ్యాతి మహిమ - యిరవొందఁ గొనియాడ ♦ నెవ్వరివశము
ఆశక్త్యనాధిక్య మ♦దియునుగాక - యీ భక్తురాలిమ♦హిమయుఁ ♦ జూడు మనుచు
కరమర్థిఁ గేతయ్య♦గారి మందిరము - కరుదెంచినంత న♦య్యంగనామణియు
గరిమ విభూతి ను♦దకంబును తెచ్చి - శరణు శరణని మ్రొక్కి ♦ చరలింగమునకు
నుచితాసనం బిచ్చి ♦ యుమరాజవదన - యచలితప్రీతిచే ♦ సన్నదానములు
గావించి యప్పుడా ♦ ఘనుని సన్నిధికిఁ - దా నచ్చి భక్తిభా♦వంబున కనిరె
మంగళసద్భక్తి ♦ మహితప్రవృత్తి - సంగతగురులింగ ♦ జంగమమూర్తి
నామాహాత్మ్య ప్రాజిష్ణు ♦ నాయిలవేల్పు - దీయుతసర్వజ్ఞ ♦ ధీయుతారాధ్య
ఆమనొందఁగా జంగ♦మయ్యలతోను - సమసతో లింగావ♦సరము చెల్లింపు
మనిన నాయింతికి ♦ హాసఁ డట్టు లనిరె - ...... - ....

రాజసామమగు శిరస్సు కేతయ్య లేనిదె లింగావసరము జెల్లింపననుట

పోఁడిగా మాకు వి♦భూతి నర్పించి - రాఁడు మాదగ్గఱ ♦ రాజీవనేత్రి
ఆతఁడు మాఁకుఁపంక్తి ♦ నర్పితము గొనఁగ - హితవుగా నర్పించి ♦ యిందీవరాక్షి
చెప్పింపు మనిన నా ♦ రాజశేఖరుతో - ముప్పిరి సంతోష♦మున నిట్లు పలికె
చరలింగమూర్తి రొం♦డ్పాటికిఁ బోయినను - పురణింప చేకూలి ♦ పుట్టకుండినను

కవగూడి శిరము తాఁకటుఁబెట్టి యిట్టు - లవసరంబును మీరు ♦ నర్పింపఁబూనె
అంగంబు మా నిలయ ♦ మందుల నుత్త-మాంగంబు సద్భక్తి ♦ మాన్యులయొక్క-
మందిరంబునఁ గలదు ♦ మత్ప్రాణనాథ - యిందుకు సందేహ ♦ మింతైన లేదు
అర్పించు నాయయ్య ♦ అర్పించు జియ్య - అర్పించు నాస్వామి ♦ అటచు నటికిని
అనుచు ప్రార్థన సేయ ♦ నాశివమూర్తి - వినయోక్తితోఁ జనవిచ్చి యిట్లనియె
హరహరా మాకొఱ ♦ కతివ యీరీతి - శిరము నిచ్చెనుగదా ♦ శివభక్తిపరుఁడు
ఇట్టిభక్తియు వినము ♦ నిల నెన్నఁడైన - నట్టిభక్తుని విడిచి ♦ యర్పింపఁ దగను
ప్రాపగు భయభక్తి ♦ భక్తుఁ డిమ్మహిని - రూపింపఁ గాంతును ♦ రూపు జంగమము
పాదుగా దేహంబు ♦ ప్రాణంబు జంగ-మాదేవరయు భక్తి ♦ మాన్యుఁ డిమ్మహిని
అటు గాన భక్తిని ♦ ప్రాపరాయణుని - కటకటా శిరము తాఁకటు బెట్టి కుడువ
చెల్లఁబోయేరీతి ♦ చేవచ్చు నాకు - తల్లడం బయ్యెడిఁ ♦ దరలాయతాక్షి
కలదు నాచేత రొక్కము గొంచపోయి - తల దెచ్చి యిచటను ♦ స్థాపితముఁ జేయు
మతడు మేమును పంక్తి ♦ నర్పితము సేయ - హితవు.........యి దేవర క్షి.
ఆశివమూర్తితో ♦ నతివ యిట్లనియె - ఓస్వామి తమకు మా ♦ యుత్తరం బియ్య
శక్తి చాలదు వినుము ♦ జగదేకనాథ - భక్తులు పట్టిన ♦ ప్రతిన లేవైనఁ
దప్పుదురే యింత ♦ తరలనాడుదురె - తప్పిన నిదియు ప్రమ ♦ థత్వమే దేవ
మా కాయకంబు నేమము దప్పకుండ - పాయక భక్తుల ♦ భవనాంతరముల
వావిరిఁ గైకొని ♦ యలనొప్ప రేపు - గావించి వారి రొక్కం బిప్ప కిచ్చి
భావజ్ఞ యాశిరము ♦ పటుశక్తిఁ దెచ్చి - స్థాపితంబును జేతు ♦ తడయక నప్రాతు
ప్రాపుగా ననిన నా ♦ పరమపురుషుండు - ఆపూర్ణశశిముఖి ♦ కప్పు డిట్లనియె
ఈప్రొద్దు నప్పుగా ♦ నిచ్చెద నీకు - చేకొనిపోయి యా ♦ శిరము దెచ్చి నను
ప్రాకటంబుగఁ బోయి ♦ బాగుగ నీవు - తాకటు విడిపించి ♦ లెమ్మ వేవేగ
ఆరగింపఁగరాదు ♦ అబ్జాక్షి యిపుడు - పరఁగ వేగమె పొమ్ము ♦ నైక మిచ్చెదను
అని జియ్య పలికిన నా ♦ యబ్జముఖియు - మనవి చేకొనుమయ్య ♦ మద్గురుస్వామి
మనసున వాక్కున ♦ మర్యాద గలదు - నగర కైకూలిచే ♦ నిచ్చు నర్థంబు
చరలింగములకును ♦ చెల్లింతు ననుచు - అరయ మాప్రతి యిది ♦ అయ్య మాస్వామి-
అప్పుచేయను మాకు ♦ నొప్పునా క్రియకు - తప్పుగాఁ జూతురు ♦ ధర భక్తవరులు
అని యిట్లు పలికిన ♦ నాజంగమయ్య - వినుము చెప్పెద నీకు ♦ వినయంబుగాను
జంగమవాక్యంబె ♦ సారవాక్యంబు - జంగమమూర్తి భా ♦ స్వన్మనోపీఠ
నడచుట యర్థంబు ♦ నాతిగోయనిన - మృడమూర్తికిని మ్రొక్కి ♦ ముదిత యిట్లనియె
మీకెద్ది యిష్టంబు ♦ మిగుల నేఁ జేతు - కాకున్న మీయాజ్ఞ ♦ గడవంగరాదు

యనుచు నాజంగమ • మున్నతటు నవ్వి - తనయొద్ది మాల్యంబు • తడయక యొసఁగఁ
గైకొని యాతన్వి • గ్రక్కునఁ బోయి - చేకొన్న శిరము నీ • కిచ్చి యాశిరము
చేకొనివచ్చిన • శశిముఖిఁ జూచి - యిరవొంద శిరము......... • శిరము గల్పించి
తరలాక్షి నొత్తిరా • తా నిట్టులనియె - కలికి నీ విటునంటి • గయ్యాళి వోటు
తెలియదు నీగుట్టు • తెలిసె నిప్పుడును - తల గలిగి పురు......మందిరమున
తలయుం......డేని • తల నీవు దెచ్చి - తలయైనపురుషుని • తడయక నిపుడు
తలను తాకటుఁ బెట్టి • తనుచు కొండంత - ....
కొంకుబొంకియును ని•ప్పుడు మమ్ము దోచి - కొంకొక నైకంబు•గొనిపోయి మాయ
తల దెచ్చితివి మగని•తల యిది యనుచు - తలయు భూతలమున • తాకటుఁబెట్టి
తనుచుఁ గొండంత... • గలవారు గలరు - ....
తెలియంగ శక్యమె • దేవునికైనఁ - దల యెక్కడిదో యిది • తలఁగుము నీవు
వెలతుము [illegible]లము • వెలఁదిరో యనిన - తరుణి యప్పుడు విని • తడఁబాటు గాక
తల లేనిపురుషుని • తాఁ జూచునంత - తల గలిగియున్నయ• త్తతి భీకరమున
హరహరా యిది యేమి • హాడు సిద్ధించె - పరువడి నాయొక్క • ప్రాణేశు శిరము
ఇరవొంద భర్తని • యింటనే యుంచి - సరగన నె దెచ్చు......యంబునందు
నాయమా వేశె మూ•ర్ధం బిట్లు దెచ్చి - మాయ బన్నినయట్టి • మర్మి యెవండో
మాయాసంహారులు • మాభక్తవరులు - మాయలు గీయలు • మా సమతమున
నిలుచునే నిలిచిన • నిలుకడ యేది - బలవంతమున శివుఁడు • ప్రతిన చేసికొని
మాయఁ దాఁ బన్నిన • మాయ యాఁ గాక - నో యని భక్తుల • నోడింపఁగలదె
సత్యస్వరూపులు • శరణు లెచ్చటను - సత్యంబు గెలువ నా • సత్యంబు గలదె

నిజసతీమహాత్మ్యమున కేతయ్య బ్రదుకుట

మహితశివాచార • మార్గంబు నేను - సహజంబుగా నడుప•జాలితి నేని
ఘన మగు రా దధి•కంబును శ్రుతులు - తనరఁగా నాకు సత్యం బగు నేని
గురుమంత్ర మాత్మఁ జే•కొనియుంటి నేని - పాయక మాయచేఁ • బన్నిన శిరము
మాయమై యీ నిజ•మస్తకం బపుడు - స్థాపితం బగుచు ని•శ్చలత వహించు
నాప్రతిన యిది యని • నాతి పలుకుడును - ఆమాయశిరము •, నానపు......
ధీమతి నప్పుడు • దివ్యతేజమున - శిర మెప్పటట్ల సు•స్థిరత వహించె
అఱలేనిభక్తని•ష్ఠాపరత్వమున - సంగతి కేతయ్య • చయ్యన లేచి
జంగమేశ్వరుఁ డగు • శంభుమూర్తికిని - చరణపద్మములకుఁ • జాఁగిలి మ్రొక్కి
అఱలేక యుండ నా • అయ్య.................ఏఱుజాటంబున • నెక్కువకన్ను

మారు..............................,భసితంబు ♦ మలకలసొమ్ము
కరమున జింక శ్రీ♦గౌరియుఁ జంక - కరిదైత్యచర్మంబు ♦ గరళకంధరము
పశుపతిగనున్నడై ♦ పరమేశ్వరుండు - అసలారఁ బ్రత్యక్షు♦మై యిట్లు లనియెం.

ఈశ్వరుఁడు ప్రత్యక్ష మగుట

కైకూలికేతయ్య ♦ ఘనుఁడ నీమహిమ - కైకొని వర్ణింపఁ♦గా మాకుఁ దరమె
కైకూలిపుట్టిక ♦ కరమర్థితోడఁ - గైకొని శిరము తా♦కట్టుఁ బెట్టి యిట్లు
జంగమార్చనసేయఁ ♦ జాలితి వీవు - జంగమభక్తుఁడవు ♦ సచ్చరిత్రుఁడవు
సంతతమును భక్తి ♦ సతిపతులయొక్క - అంతరంగంబుల ♦ సరసిమాచితిని
మీభక్తి కెదు రేది ♦ మేదినీస్థలిని - ప్రాభవంబుగ మీ ప్ర♦భావంబునకును
మెచ్చితి ప్రమథత్వ ♦ మిచ్చెద మీకు - మెచ్చుగైకొనుమన ♦ మెలఁతయుఁ బతియుఁ
పరమేశ్వరుని పరా♦త్పరుని శంకరుని - చరణంబులకు మ్రొక్కి [illegible]
హే సుభట్టారక ♦ పరమేశ భవ - పరమపరాత్పర ♦ పరతత్త్వరూప
మెచ్చుట మాకేల ♦ మెచ్చుగోమ్మనిన - హెచ్చుగా దది వినుము ♦ యీశ సర్వేశ
సమకూఱంగా నెట్లు ♦ జంగమారాధనమునకు మేము కా♦యకముగాఁ జేసి
కరమర్థి రేపటి ♦ కాయికార్థమున - స్థిరమతి మీయప్పు ♦ దీర్చుంచుకొనుటె
మాకు నిచ్చిన యీవి ♦ మఱి దీనికంటెఁ - బ్రాకటంబుగ నేది ♦ పరమేశ యనుచు
ఈశరూప మిదిమాని ♦ యీశ సర్వేశ - యీ......న మొదల నీ♦వేలెంచునట్టి
జంగమరూపమున ♦ సమకూఱు దేవ - జంగమార్చన కిది ♦ సమను మరియ్యెడిని
నాయంబికాధవుఁ ♦ డద్రితనూజ - నాయెడ వీక్షించి ♦ యప్పుడి ట్లనిరె
వీరల సద్భక్తి ♦ వీరల మహిమ - వీరల సత్యంబు ♦ వీరల ప్రతిభ
ఆరూఢి శేషుఁ♦ డైన వాక్రువ్వ - వారలఁ బొగడ నె♦వ్వారికి వశము
పురణింప కైకూలి ♦ పుట్టికయున్న - శిరము ఖండించి ♦ చెచ్చెర కుదురుఁబెట్టి
జంగమారాధన ♦ సమకట్టె ననుచు - అంగనచేతికి ♦ నందించినంత
పరమార్థముగ సతని ♦ ప్రతిభ చేకొనియు - కరమర్థి గావింపఁగా ♦ సంతె మనము
మాయఁ బన్నినయంత ♦ మాయ నణంచి - పాయంగఁదోలె నీ ♦ పావనచరిత
అని యానతిచ్చె మ♦హాదేవదేవుఁ - డనరక్తి దృశ్యమై ♦ తొల్లి త్రియట్లు
జంగమలింగవే♦షంబున మెఱసి - అంగుగా వారింట ♦ నర్పణచేసి
మఱినాఁడు వారలు ♦ మన్నన మెఱసి - అరుదొంద కాయికా♦ర్థము చేసి తనను
అప్పు దీర్చుకొని జంగ♦మార్చన చేసి - అప్పరమేశ్వరుఁ ♦ డఖిలైకగురుఁడు
ఆదంపతుల దివ్య ♦ మగు విమానములఁ - దోడుకొని దేవదుం♦దుభులు మ్రోయఁగను

ప్రమదంబులై వారు ♦ పార్వతీశ్వరుఁడు – ప్రమథులలోపలఁ ♦ బట్టంబు గట్టె
నని చిక్కనాయ్యండు ♦ ఆ భైరవేంద్రు – కనురాగమునఁ దెలిపి ♦ యప్పు డిట్లనియె
భరణెన్నఁ గాయకా♦ర్థమ్మైన భక్తి – లఱలేక శివపురి ♦ కరిగిరి మున్ను

కాయికార్థపు మహిమను వర్ణించుట

కాయికార్థంబు దా ♦ కల్పభూరుహము – కాయికార్థంబు దా ♦ కడతేరువిధము
కాయికము సద్భక్త♦ దాయకం బెలమి – కాయికలబ్ధమున ♦ ఘన గురులింగ
జంగమారాధన ♦ సలుపుము నీవు – మంగళప్రదముగా ♦ మహి భైరవేంద్ర !
అన భైరవుం డంత ♦ ఆత్మ నుప్పొంగి – వినయమున విభూతి ♦ విడియంబు లొసఁగి
రమణ వారల మంది♦రమ్మైన కనిపి – ప్రమదంబు దైవాఱ ♦ భైరవేంద్రుండు
తన్నతి [illegible] ♦ తాను నిత్యమును – జంగమార్చనమును ♦ సేయఁగాఁ బూని
వర శివధ[illegible]మును ♦ దారంబునందు – స్ఫురణ సుజ్ఞాన మగు ♦ సూది నెక్కించి
ధ[illegible]భావ♦దృష్టి సమకొల్పి – ఆయెడలా నేలి ♦ అనెడి వస్త్రములు
రెండును నాకస♦మ్మనను దా నొక్క – నిలుకడతోఁ జేర్చి ♦ నిష్ఠచే నపుడు
అఱలేక సూది ♦ కాయికము జేయుచును – వారిచ్చు నర్థంబు ♦ వలనొప్ప జంగ
మారాధనంబుల ♦ నర్థిఁ జేయుచును – నిగతంబు నీరీతి ♦ నిశ్చలభక్తి

భైరవు నీశుఁడు పరీక్షింపఁదలఁచుట

చరితార్థుఁడై బుధ ♦ బుధులు నుతింప – నలవొంద భైర♦వేశ్వరుఁ డొక్కనాఁడు
పరమభక్తులయొక్క ♦ భవనంబు కేగ – హర్షంబుతో భక్తుఁ ♦ డంగంబుపాటు
అరచట్టగాఁ జేయు♦మని వస్త్ర మొసఁగ – ఆ భైరవేశ్వరుం ♦ డనురక్తి మెఱసి
ఆభక్తవరునకు ♦ అరచట్ట యపుడు – గావించి యియ్య నా ♦ జ్ఞానుఁ డనంత
శివుఁడు జంగమరూపు ♦ చేకొని వచ్చి – వారంబుగను భైర♦వాంకునిఁ జూచి
అతనిలోపలిభక్తి ♦ నరయుటఁ జేసి – ....భక్తుని♦కని చేసినంటుఁ
అరచట్టయును జూచి ♦ అతిచోద్య మంది – హర్షాన భక్తున ♦ కప్పు డిట్లనియె
నిది శివార్పణముగా ♦ నిచ్చితివేని – ముద మొప్ప నీయంగ♦మున భూషణముగ
తొడుగుదు ......♦తో మమయ్యెడిని – గడపకుమని భూతి ♦ కరమున బట్టి
ధరియింప భైరవుఁడు ♦ తన మదిలోన – వెఱ పింతయును లేక ♦ విజ్ఞానమునను
తనువు సద్గురునకు ♦ ధనము జంగమునకు – మనసు లింగమునకు ♦ మక్కువ నొసఁగి
భక్తుండు తాఁ బర♦బ్రహ్మంబు మట్టి – ముక్తుఁ డయ్యెను కాయ♦మున సుఖం బలరి
కావున భక్తుండు ♦ కలఁడు లేఁ డనెడి – భావంబుఁ బెట్టిన ♦ భక్తస్థలంబె
సరవొందఁ జెలమలో ♦ జలనిధి గలదె – అలపట్టంబులో ♦ నన్నంబు గలదె

తాలిమి లేవంగ ♦ తా నుండుఁగాక - భక్తులలో వేఱె ♦ పసిఁడియుఁగలదె
భక్తిభయంబున ♦ పాటిల్లుఁగాక - చరలింగమునకు భా♦స్వద్భక్తి మెఱసి
అరచట్ట యొసఁగుదు ♦ హరునిభక్తునకు - మురిపెంబుతో నిత్తు ♦ మునుపటివట్ల
అఱిమఱియేమిటికి ♦ కనుము నామూర్తి - కనుదోయిఁ గానిచ్చి ♦ యలమి మ్రొక్కుడును
అప్పుడు చరమూర్తి ♦ యయిన శంకరుడు - ఇప్పుడు గావలె ♦ యీనగ యనుచు
అలర నిచ్చిన భక్తుఁ ♦ డడిగె నేనియును - గలఁడొకో వీని య♦గమ్యమగు భక్తి
అరసి మాచెద నంచు ♦ అదృశ్యుఁ డగుచు - నెఱుఁగనిచు ట్లుండె ♦ నిందుశేఖరుఁడు
ఆరెడ భైరవుఁ ♦ డటు భక్తి మెఱసి - శ్రేయస్కరంబుగాఁ ♦ జేయు నాయికము
నొకజంగమంబు రా ♦ నొప్పించికొనియు - నకలంకముగ నేగ ♦ అక్కటా యనక
హరహరా జంగమా♦ర్చన కెట్టు లనక - పరవరంబున బహి♦ర్భానంబులేక
పరమగమనప్రాణ♦పద్ధతు లొక్క - పరము నాత్మ ....నిల్పి [illegible]
బయటవస్త్రంబుగాఁ ♦ బరమభక్తునికి - స్వయముగఁ దొడుగ నె[illegible] గా[illegible]
ఆభక్తుఁ డడిగిన ♦ యప్పుడె యొసఁగె - ఆభక్తుఁ డిచ్చిన ♦ యర్థంబు గొనుచు
నిజగృహంబునకు పో♦నిక నేగుదేర - దీనమందారుండు ♦ దివ్యచరితుండు
శ్రీమహాదేవుండు ♦ శివుఁడు శంకరుఁడు - ఆమహాత్మునకు ప్ర♦త్యక్షమై యపుడు
ఓహో మహాత్మ అ♦హో నీదుభక్తి - సాహసం బొరసిన ♦ సడి యింత లేక
................స్థిరతఁ ♦ జేసినయట్టు - అరచట్టజంగమ......గన యిచ్చి
భక్తుని కరచట్ట ♦ బయలును లోను - భక్తియు నొసఁగిన ♦ భవ్యాత్మ నీవు
నీకుఁ గాయకసిద్ధి ♦ నిజముగా నిత్తి - చేకొను మనుచును ♦ స్థిరకీర్తు లడఁగ
ధరణీశ వినుము తా♦త్పర్యంబుతోను - గరమర్థిఁ గాయికా♦ర్థంబును మెఱసి
చరలింగకోట్లకు ♦ సంతుష్టిగాను - నరసి యిష్టాన్నపా♦నంబుల నిడుచు
హరుఁడు గంగాధరుఁడు ♦ అంబికాధవుఁడు - వీరమాహేశ్వరుఁడు ♦ విశ్వైకగురుఁడు
అలవి బ్రహ్మ మురారు ♦ లర్థిఁ గీర్తింపఁ - దలకొని రజతభూ♦ధరమున కరిగె
అంత నాభైరవుం ♦ డధికసంప్రీతి - నెంతయు ముద మంది ♦ నాప్రసాదమున
అఱలేక నిత్యకా♦యకము సద్భక్త - వరులయిండ్లను జేయ♦వచ్చు లబ్ధమున
భయభక్తితోడను ♦ భక్తవరులకును - ప్రియముతో పూజలు ♦ పూనిసేయుచును
అంగజహరుఁడు నా♦కానతి నిచ్చె - జంగమకోట్ల క♦ర్చన సేయు మనుచు
హరుఁడు ప్రత్యక్షమై ♦ యభయంబొసంగె - చరలింగమూర్తుల ♦ సేవింతు ననుచు
పరువడిఁ జని వారి ♦ పాదపద్మముల - కెరఁగి ప్ర......సి ♦ కోర్కెలు మీఱి
తనర నాసీనులై ♦ తనయిష్టమూర్తి - ననురక్తికరపీఠ ♦ మందుల నిల్పి
పొరయక జంగమం♦బులఁ బూజచేసి - స్థిరముగా శ్రీపాద♦తీర్థములు గ్రోలి

ఆనందమగ్నుఁడై ♦ యచలసమాధి-తో నుండె నటమీఁద ♦ దివ్యమై వెలుఁగు
~యాఁగా జ్యోతిర్మ♦యం బైనయట్టి - పరమలింగంబందు ♦ భావయుక్తముగ
కర్పూర దాఁటి యా ♦ కమలంబునందుఁ - బరువడి గతి నిలిపి ♦ పరవశత్వమున
బాయనియోలుక సం♦పాదనఁ దవిలి - తన్నుఁ దా మఱచి పర♦తత్త్వంబు ముట్టి
భైరవాహ్వయునితోఁ ♦ బ్రేమసద్భక్తి - పురణింపఁజేయ న♦ప్పురసంహరుండు

భైరవరాజును పరీక్షించుటకీశ్వరుఁడు జంగమాకారమున వచ్చుట

అహిరాజకంకణుఁ ♦ డభవుఁ డాద్యుండు - తనప్రకాశతయు ద్వి♦ష్టప్రత్యయముగ
ఘనలింగజంగమా♦కారములు దాల్చి - ధర నెన్నఁబడిన రు♦ద్రాక్షమాలికలు
తీరుగా జడలనె♦త్తరియట్టి సహజ-చుచుటముల రుద్రాక్ష♦మణిమండలముల
ప్రకటమై జడల భ♦స్మాంగరాగముల - కటు............త్రములను
[illegible].. ♦ పట్టువస్త్రముల - కక్షపా లలరఁగ ♦ కంధలగేల
అక్షమా[illegible]ను కా♦షాయవస్త్రముల - పసిఁడిపావాల యొస♦పరిబాగులార
నసలార మెట్టుచు ♦ లగన్నడముల - ధవళాంగు లవ♦......లై యపుడు
భువి యీనినట్టు ను♦బ్బుచు లింగ - కోట్ల పరియంతమును ♦ కొని చనుదేర
పరవశంబునఁ గాంచి ♦ భక్తిచే మించి - చరలింగమూర్తులు ♦ ....నన్ను
కరుణింప వచ్చిరి ♦ ఘనుఁడ నేనైతి - గురుభక్తి నా కబ్బె ♦ గురులింగజంగ
ముల సేవ ఫలియించె ♦ ముదము వహింప - నలరారఁ ద్రికరణా♦త్మలు నొక్కటయ్యె
బ్రతికితి నేను నా♦పరమ.... .లకు - హితమున నెదురేగి ♦ రొమలమిఁ బ్రార్థించి
వారల శ్రీపాద♦వనజంబులకును - ఆరూఢి సాష్టాంగ ♦ మర్పణఁజేసి
ఆ మహామహుల ని♦జాలయంబునకు - ధీమతిఁ దోడ్తెచ్చి ♦ దృఢచిత్తమునను
గరిమ వి......♦ఉదకంబు లొసఁగి - చరలింగమూర్తుల ♦ ...నపుడు

భైరవుఁడు వచ్చిన చరలింగముల నందఱిని పూజించుట

చనవునఁ బాద ప్ర♦క్షాళనఁ జేసి - మనసేకముగ వారి ♦ మన్నన వడసి
వారిపాదోదక♦వార్ధిఁ దేలాడి - ఆరూఢి వారి కా♦మ్యార్థంబు లెట్టు
లారీతి.........యతిభయభక్తి - వారిమనస్సు ప్రియ♦వాద మున్నట్లు
వారలఁ బూజించి ♦ వారి నుతించి - వారలభక్తి రస♦వార్ధిఁ దేలించి
ఉపమింపఁగా షోడ♦శోపచారములఁ - .... ♦ నర్చన లిచ్చి
యిష్టాన్నపానములు ♦ నీప్సితార్థములు - వృష్టిగా నిచ్చి సం♦పూర్ణ......మున
నిరతంబు నీరీతి ♦ నిర్మలభక్తిఁ - జరితార్థ మొదవ సు♦స్థిర మైనపదవి
పాయక యున్న యా♦భైరవేశ్వరుని - ధీయుక్తి.........లకు ♦ దిక్కు-దిక్కులను

విని భక్తవరులు వా♦విరి వచ్చువారు – ……………… ……
మాచుచుండెడివారు ♦ శుభచిహ్నములను – ఏచినసద్భక్తి ♦ నేతెంచువా॥
అతని నిష్ఠకు మెచ్చి ♦ యహో యనువారు – ఇతఁడు సాక్షా ద్భవ♦వేషుఁ డనువా॥
ఇదిగాక చేయుకా♦యికము దా నెంత – కదలకయున్న జం♦గమసంఘ మెంతె ♦
వైఖరి సరిసూక్ష్మ ♦ వటబీజ మూర్వి – శాఖోపశాఖలు ♦ సమకూఱునట్లు
నెరయ సూక్ష్మంబైన ♦ నిజకాయికమున – అరయ జంగమకోటి ♦ కప్పణచేయు
టుక్కుజం బక్కజం ♦ బధికసద్భక్తి – ఎక్కడఁ జూడ మే ♦ మెక్కడ విను
అని భైరవాహ్వయు ♦ నధికమహాత్మ్య – వినుతింపఁ జొచ్చిరి ♦ వీరు నాగసక
అంత భైరవుఁడు పూ♦మానురాగమున – కంతుసంహారు నిజా♦కారు లైనట్టి
చరలింగములపూజ ♦ సల్పు నయ్యెడను – అఱలేక నొకనాఁడు ♦ ఆలింగమూర్తి ♦
అరుదొంద వనవీథి ♦ కరుగ నిచ్చటను – విరవొంది తింత్రిణీ♦వృక్ష మొక్కటియు
తరుచైన కొమ్మ………దిశల పర్వి – యిరవొందుచున్న మ♦[illegible]లనిడ
ఆసనాసీనులై ♦ హర్షంబు దనర – భాసురశివయోగ♦పారవశ్యమున
అనుభవసారంబు ♦ నాగమార్థములు – వినయోక్తిఁ జదువుచుఁ ♦ వినుచుఁ దేలుచును
……రాగసం♦భరితాత్మ లయ్యె – చరలింగమూర్తు ల♦చ్చట నుండుతఱిని
పటుతరజ్ఞానాను♦భవుఁడు భైరవుఁడు – నిటలాక్షు పదభక్తి♦నిరతమానసుఁడు
జంగమేశ్వరు లుండు ♦ జాడ నేతెంచి – పొంగుచు భూతి తాం♦బూలంబు లొసఁగి
చరణాబ్జములకును ♦ జయ్యన మ్రొక్కి – నరుదొంద భైరవే♦శున కప్పు డనిరి

జంగములు అకాలమున మామిడిపండ్లఁ గోరుట

అరుసమున నీభూరు♦హము నిజచ్ఛాయ – లిరవొందఁగా మాకు ♦ నిష్టంబుగాను
మామిడిఫలములు ♦ మాధుర్యములుగ – …న్నట్లు ♦ బ……వేళ
మించి మా కామ్యార్థ ♦ మీడేర్పు మనిన – అచ్చట భైరవుఁ ♦ డాత్మలోపలను
లాలన చూతఫ♦లంబుల కిదియుఁ – గాలంబు గాదు అ♦కాలంబు గాన
స్వాదుగా దని యెట్టు ♦ జం……మధలో …నుతించిన ♦ దొరయుగు భక్తి
కడునర్థితోడ జం♦గమును నేతెంచి – యడిగిన యర్థంబు ♦ లెడపని బాస
లింగార్చ నడిగిన ♦ లేదంటినేని – భంగంబు నాయొక్క ♦ భక్తియు నేఁడు
హరహరా మహాదేవ ♦ హరహరా యనుచుఁ–బరమాత్మఁ దలఁచుచు ♦ భైరవేశ్వరుఁడు
అలర నా భక్తిక…… ……… – ఫలితమై కామ్యార్థ♦ఫలములు గలుగ
ఒక చూతఫలముల ♦ నొప్పింపనేని – నికరంపు నాభక్తి ♦ నిలుకడ యగునె
అడిగినప్పుడె లే♦దనేటి……ఏము – నుడుగగ ధైర్యంబు ♦ న్యూనంబుఁ గాక
యీమహాత్ములకు నే ♦ నీక్షణంబునను – మామిడిఫలములు ♦ మక్కువతోడఁ

భైరవుఁడు చింతచెట్టున మామిడిపండ్లఁ గాయించుట

దింత్రిణీ♦భూరుహంబునను - పట్టుగా నాయొక్క ♦ భక్తిచే నను మ
సుఱువడి♦గా జలిపించి - అలతింత్రిణీ భూరు♦హంబట్టె చూచి
పొంద నిది చూత♦భూరుహం బగుచు - ఫలములు గురియుచుఁ ♦ బ్రభవిల్లఁగాత
ప్రతిభ త♦గ్గాయె నేనియును - ఈకరవాలమున ♦ నీక్షణంబునను
ఁడించి సు♦స్థిరకీర్తు లలర - పరమమహేశ్వరుల ♦ పాదములమీఁదఁ
ఫలకల్పభుసని చాల ♦ భీకరంబునను - పట్టుగా నప్పుడా ♦ పరమభక్తుండు
పొంగఁగా గరవాలు ♦ చేర్చి నత్తఱిని - అగదొంద నావృక్ష ♦ మపుడు సహకార
నీలమేఘుఁ ం బయ్యె న♦భోవీథిముట్ట - నాసుధీఫలముల ♦ నతిశయంబుగను
... హస్తలి ప్రాలుచును - అవ్వీరమాహేశు ♦ లర్పితంబునకు
తన ఘుణ లుచు ♦ తండతండములు - నెఱిపింప నెండుగు ♦ నెరిపినయట్లు
ఘుఱుకఁ లపొరంబుఁ ♦ బాయకయున్న - అల.....మూర్తు ♦ లామ్రాతఫలము
ఫణికోభవింపుచుఁ బర♦మానురాగమున - ననిలాత్ము నిజభక్తుఁ ♦ డైనభైరవుని
తల మనసునఁ దలపోసి ♦ మఱియు నిట్లనిరి - ....
భళిర భైరవరాజ ♦ భళిర నీభక్తి - ....
నిలుకడ మనిచెప్ప ♦ నిజముల గొప్ప - యీతింత్రిణీవృక్ష ♦ మిదియును చూతంబు
గావించి ఫలములు ♦ గావించి మాకు - భావజ్ఞ యొసగితి ♦ పటుభక్తి మెఱసి
అని భైరవేంద్రుని ♦ హర్షంబు దనరఁ - గొనియాడుచును జాల ♦ కోర్కెదైవాఱ
ఫలము లర్పించి యా♦.........కుని - నిలయంబునకును పూ♦నిక వచ్చినంత
ఈమహామహిమ విని ♦ యిల భక్తవరులు - ధీమతితోడఁ గీ♦ర్తించి యిట్లనిరి

జంగములు భైరవరాజును ప్రశంసించుట

దురితదూరుండు ప్ర♦స్తుత చరిత్రుండు - మె.......... ♦ కయ్యముఖ్యుండు
నాచేడు పత్తిరి ♦ మహివట్టికోట - సారస్య నులరాగ ♦ సమకూఱఁ జేసి
మదొందఁగా గొడ్డు♦టాలను బితికి - పమవడి నా... ♦ పత్తిరియొక్క
వరలింగమున కిచ్చె ♦ చయ్యన నపుడు - బరికింప.........♦ప్పగ విందు మింతె
యీభైరవమహాత్ముఁ ♦ డిప్పుడు మహిని - బ్రాభవంబుగ జూపు ♦ ప్రఖ్యాత మెప్పె
అని భక్తవరులు ని♦త్యానందమునను - జనుదెంచువారలు ♦ చనవు చేకొనియు
అనురక్తిఁ బాయ♦.........నంబులును - విసయంబుతోడుత ♦ వినుతించువారు
ఈరీతి భక్తుల ♦ నిల భైరవుండు - కోరినకోర్కెలు ♦ కొనసాగునట్లు
ధర వీథు స్పర్శన ♦ ధ్యానములు పూని - యిరవొందఁ గామ్యంబు ♦ లీడేర్చుచుండె

ఈశ్వరుఁడు భైరవరాజును పరీక్షింపవచ్చుట

........వుని నిజాలయంబునకు – కంసుసంహారుఁడు నా ♦ గౌరీశ్వరుం...
వెలయంగ జంగమ ♦ వేషంబుతోను – అలరార నేతెంచి ♦ యప్పు డిట్టు లనియెంత
భైరవేశ్వర భక్తి ♦ పాత్రుండ వీవు – ధరణిని నీపుట్టి ♦ ధన్యులు గలరె
జంగమభక్తి ని ♦ ష్ఠాపరత్వమున – జంగమార్చన సేయు ♦ ...నీవు
అడిగినయర్థంబు ♦ నెడప కేదైనఁ – దొడరి సమర్పించు ♦ ధుర్యుండ వీ...
కావున నా కొక్క ♦ కాంక్షయే గలదు – భావజ్ఞ ముదమొసఁగు ♦ ...
పనిగొని తనకత్తు ♦ పాలలో వెదకి – అనపవిత్తన మొకటి ♦ అప్పుడరా...
యిచ్చిత్తు మొలపింపు ♦ మెసఁగ గాయింపు – మాపటికిని మాకు ♦ మన... మూర్తి
కాయ గావించి పాకంబును జేసి – ధీయుక్తి నిడుము సు ♦ స్థితి...
నని యానతిచ్చిన ♦ నపుడు భైరవుఁడు – తనలోన వెఱఁగొంది ♦ తా...
ఇది మొలపించి ఫల ♦ మింపు గావించి – కొదలేక జంగమ ♦ కోట్లలోఁ ద...
నర్పితంబును నిడు ♦ మనుచు నీమూర్తి – యేర్పాటుగా నెట్లు ♦ నెఱుఁగఁజె...
ఊరకుండుట నాకు ♦ నుచితంబు గాదు – మారారిభక్తుల ♦ మన......పి
యీ...... పుడ యిల విత్తి – భాసురభక్తిప్ర ♦ భావం బనేటి
చైతన్య మొదవ ని ♦ శ్చలనోదకంబు – హత్తుగా నింపి త ♦ జేకభావముఁ
బలసి యిష్టప్రాణ ♦ భావలింగ... – మొలకలు హరి... ♦ మొదల నానా...
పదమహా...ంబుల ♦ బరఁగు నయ్యారు – విధలింగములను వా ♦ విరి చొప్పల...
భావించి యందు ల ♦ పారు కృత్యముల – సాగస్యము.................
ప్రారంభమునను బరి ♦ పక్వంబు లైన – ఫలము లపారంబు ♦ ఒలియఁగాసి
అలరార నవియు పు ♦ రాతననాటి – ననుభవంబుగఁ దెత్తు ♦ ....మల...
అనుమ.......................................దుకని భైరవుండు

భైరవుఁడు తన భక్తిమహిమను జూపుట

ఆయనపవిత్తు దా ♦ నవనిపై నిడి... – పాయక తవభక్తి ♦ ప్రతిష నిష్ఠి...
ఈక్షణంబున నంకు ♦ రించి మారారు – లీక్షితి నుదయించి ♦ యిటుపిమ్మట...
కరిగొని పూలతోఁ ♦ గాయలచేత – పరఁగ సుమాభక్త భ ♦ క్తవరులకును
చరలింగ... ♦ వరులకు నిపుడు – అరుదొంద నర్పి... ♦ తావధానము...
దామరతంపరై ♦ తనరు నిట్లనుచు – ఆమహాభైరవే ♦ శ్వరుఁడు హస్తముఁ
కరవాల మొగిని.............శరణుని వాక్య ప్ర ♦ సాదంబుచేత
అంకురించియు మలక ♦ లై లతలఁ బొదలి – పొంకమై కుట్మలం ♦ బుల ప్రసూనా...

ఘిట్టికాయలు ♦ లెస్సగా బలిసి - భ్రాజిల్లుచున్న నా♦భైరవేశ్వరుఁడు
.........స్వభూరుహము - ంగాయమై ఫలియించు ♦ నీరీతి ఎచుము
నటుగోయ♦గా నాత్మణంబె - శ్రీకంఠుఁ డఖవుండు ♦ శివుఁడు శాశ్వతుఁడు
మూర్తియు ♦ నైనశంకరుఁడు - సోమార్ధశేఖరుఁడు ♦ శోభితాంగుండు
ప్రాభవభక్తి ప్ర♦భాకరుఁడైన - యీభైరవేశ్వరు ♦ నతులకాశ్వాస

ఈశ్వరుఁడు భైరవునకు ప్రత్యక్షమగుట

ఫలకల్పభూజము ♦ ఫలితమై యపుడు - నిలచియుండినయట్టి ♦ నిష్ఠకు మెచ్చి
పొంగఁగా కటు ♦ ...ఱదు ఫురిత - రంగుబెడంగు చె♦రంగులతోను
నీలమేఘంబుల ♦ నెతిమించుకళల - చాల నొప్పెడునిభ ♦ చక్కంబా.....
....
ఋష్మాకు♦రంగంబుతోను - కరమొప్ప గుత్తుక♦గరళంబుతోను
చుఱుకుచూపుల మరుని ♦ జుఱ్ఱుకొన్నట్టి - నెరిగల యాయూర్ధ్వ ♦ నేత్రంబుతోను
ఫణికాది మణిగణ♦ప్రభలు, వెలుఁగొందు - ప్రణు......నటిరాజ♦భూషణములతోను
తలమీఁద సేఱునె♦త్తల నెలతీరు - తులకించు మేనను ♦ నైలతనూజ
గల్గి యొప్పుచుశైల♦కన్యకతోను - విలసితకీర్తుల ♦ వృషభేంద్రు నెక్కి
బ్రహ్మమురారులు ♦ బ్రస్తుతులు సేయ - ....
భైరవేంద్రునకుఁ బ్ర♦త్యక్షమై యపుడు - ప్రాభవంబుగ మెఱసి ♦ పలికె నిట్లనుచు
ఓభైరవేంద్రుఁడ ♦ ఒవర మీయొక్క - సాహసచుహిమ కా♦శ్వాసంబునకును
గనుపించ...♦...దితభక్తి - వినయువిధేయంబు ♦ విజ్ఞానసరస
యిప్పుడు వి త్తిము ♦ నిపుడు మొలపించి - యిపుడు గాయించితి వీ♦జంగమముల
కర్పింపఁ దొడఁగితి ♦ వసమాత్మభక్తి - యేర్పాటుజేసిము ♦ నెన్న శక్యంబె!
మెచ్చితి నీభక్తి ♦ మేదిని మెఱయ - నిచ్చితి ప్రమథత్వ ♦ మిపుడు చేకొనుము
అన విని భైరవే♦శ్వరుఁడు హరుపాద - వనజంబులకు మ్రొక్కి ♦ వైభవం బలర
గద్గదకంఠుఁడై ♦ కరములు మొగిచి - సద్గతి మూర్తైన ♦ సర్వేశు కనిచె
శ్రీకంఠ శాశ్వత ♦ శ్రీమహాదేవ - లోకరక్షణ గావ♦లోల సర్వజ్ఞ
దక్షదక్షాధ్వర♦ధ్వంస దేవేశ - యక్షేశు పక్ష త్రి♦యక్ష మహేశ
సర్వేశ్వరా! సుర♦సన్మునిస్తోత్ర - ......దానవభంగధీ... ♦ ...జనసంగ!
క...... మాయాఘోర ♦ కర్మవిదూర - నీరజాసనవినుత ♦ నిర్మలచరిత
నారదార్చితపాద ♦ నగజాధినాథ - ....
భవదుఃఖనాశక ♦ ప్రవిమలాకార! - ....
అంకతో నీదు క♦టాక్షంబువలన - చేకొని నన్ను ర♦క్షించితి వింతె

సాకారమనుచు ని♦రాకారమనుచు - నేకారణంబున ♦ నెఱుఁగరానట్టి
నీమహిమ నెన్నఁగా ♦ నే నెంతవాఁడ - నామీఁద కృప యుంచి♦ నాఁడవ్వు
నిప్పుడు నేఁ జేయు ♦ నీయవసరంబు - నొప్పించుకొనుమయ్య ♦ యుదురాజకాంత
నీయీవి నా కిది ♦ నిజము నీయాన - కాయజాంతక యనిన ♦ గౌరీశుఁ డప్పు
.........భైరవు ననురక్తి మెఱసి - కావించు నవసరము ♦ కాంతుఁ జేకొనియు

ఈశ్వరుఁడు భైరవరాజును కైవల్యమునకుఁ గొనిపోవుట

ఆభైరవుని సతిని ♦ యంగనామణిని - ప్రాభవం బలర పు♦ష్పకము లెక్కించి
హరిసురబ్రహ్మాదు ♦ లర్థి సేవింపఁ - బరమమునీశ్వరులు ♦ ప్రస్తుతులు సేయ
...............లోకమాదియైనట్టి - లోకంబు ....లోకాంతమైనఁ
లోకంబులను మీఁది ♦ లో.......... - ప్రాకటం బగునట్టి ♦ ప్రమథలోకంబు
అది మొదలునయ్యు ♦ నదే తుదయయ్యు - అది యధికమునయ్యు♦ ....యై
కావలెనని చూడ♦గా వచ్చుమయ్యు - ....బ్బభ ♦
హరియు బ్రహ్మాదుల♦ కాధారమయ్యు - ...అరయఁగా నదియు జ్ఞా♦నాతీతమయ్యు
అదె నాద బిందు క♦ళాతీతమయ్యు - అదె సూ.........♦అదె స్థూలమయ్యు
.... - కరమర్థి విలసిల్లు కైవల్యమునకు
ప్రమదమునఁ దోడ్తెచ్చి ♦ భైరవేశ్వరుని - ప్రమథులలోపల ♦ పట్టంబుగట్టి
ఆమహాభైరవుఁ ♦ డతనిపత్నియును - క్షేమస్థులై యుండ్రి ♦ శివునిసన్నిధిని.
....................ను బగిరాముపల్లి - దివ్యక్షేత్రనివాసు ♦ ధీయుతులైన
మర్త్యుల భక్తిస♦మర్థులఁ జేయు - మృత్యుంజయునిపాద♦ములు ప్రస్తుతించి
భక్తివార్ధిగభీరు ♦ భాగ్యసంపూర్ణు - భక్తిని,..............చాగ సాగ
చకిలాల లింగప్ప.................................హ్వయుచరిత
నరుదొంద నే నెఱిఁగి♦నంత చెప్పితిని - ఈమహాత్ముని చరిత ♦ మెవ్వరేనియును
ప్రేమతోఁ జదివిన ♦ ప్రియముగ విన్న - యీశానుఁ డొసగు న♦భీష్టసంపదలు.

ఆశ్వాసాంతగద్య

ఇది పరమవీర మ♦హేశ్వరదివ్య ! - పదపద్మమకరంద♦పానమధూక
భవ్యజంగమలింగ ♦ భక్తినిష్ఠైక - కన్నడపుర సదా♦గారగురుశిష్య
చన్నబసవన్న ప్ర♦సాదసత్కావ్య - వరలబ్ధభాసుర ♦ వాక్ప్రౌఢిఁ దనరఁ
నిరతమై శోభిల్లు ♦ నిత్యసౌభాగ్య - సారశంకరదాస ♦ సద్వంశజాత
వీరవ్రతాచార ♦ వినయప్రచార.................................
మూలవకాశ్రీగురు ♦ మోదసంశీల - లీలమను పోశెట్టి ♦ లింగాఖ్యసుకవి
రచితమగు నవచోడ♦రాజులచరిత - మచలితంబుగఁ బంచ♦మాశ్వాస మయ్యె.

ఆంధ్రపత్రికా కార్యాలయము, మద్రాసు.

సంబోధామృతము అను భక్తిపాటలు	0-4-0
రకము	0-10-0
రీరములపైపరిసరముల ప్రభావము	0-12-0
శ్వచరిత్ర (ద్విపద కావ్యము)	0-12-0
శమంతకమణి	0-8-0
మచంద్రిక	1-0-0
చింతామణి	0-12-0

జీవితములు గల శతకములు, మంచిఅచ్చు, దళసరికాగితములు)

ధిప శతకము	0-4-0
శ్వర శతకము	0-4-0
నందన శతకము	0-4-0
మిట్ట రఘువీరశతకము	0-4-0
రాయణ శతకము	0-4-0
ళహస్తీశ్వర శతకము	0-4-0
శరథి శతకము	0-4-0

పోస్టుఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్రపత్రికా కార్యాలయము,

(తపాలపెట్టె 212.) 7 తంబుశెట్టి వీథి, మద్రాసు.

వెల స్వల్పము! ప్రతియింట నుండదగినది!!

అమృతాంజనము

అన్ని నొప్పులకు పరమామృతము.



తామర తైలము

మోహిని తైలము

దంత మార్జనము

అమృతాంజనము డిపో,